అదే విధంగా హైదరాబాదులో చక్కటి వాతావరణ పరిస్థితులు ఉండడం, ఇక్కడ సొసైటీ కూడా ఎవరినైనా అడాప్ట్ చేసుకునే మంచి కల్చర్, దాదాపు 350, 400 సంవత్సరాల నుంచే తెలంగాణా రాష్ట్రం, హైదరాబాదు సిటీ మత సామరస్యానికి, కాస్మోపాలిటన్ కల్చర్‌కు పెట్టింది పేరు. అదేవిధంగా, ఇక్కడ ఉన్న సొసైటీ లేబర్, భూములు ఇతరత్రా విషయాలన్నీ హైదరాబాదులో ఉన్నాయి. ఈ విషయం ప్రపంచం అంతటికీ తెలుసు, నేను కూడా తమ ద్వారా గర్వంగా తెలియజేస్తున్నాను. భారతదేశంలో మనం ఏ సిటీకి వెళ్ళినా రకరకాల పేర్లు చూస్తాము. కానీ గుజరాతీ గల్లీ, సింధీ గల్లీ, పార్శీగుట్టలు హైదరాబాదులోనే ఉంటాయి. ఇటువంటి కాస్మోపాలిటన్ కల్చర్‌కు శతాబ్దాల తరబడి మన నగరం నెలవుగా ఉన్న విషయం ఈ సందర్భంగా తమ ద్వారా సభకు మనవి చేస్తున్నాను. ఇందులో మనకు అన్నీ బాధున్నాయి. పాలసీ ఒకటి బాగుండులసి అవసరం ఉంటుంది. గతంలో ఉన్న ప్రభుత్వాలు అప్పటి పరిస్థితులకు అనుగుణంగా కొన్ని ప్రయత్నాలు చేసి, ఏకగవాక్ష విధానాన్ని ప్రవేశపెట్టారు. వాటిని అభినందించవలసిందే. కానీ, అవన్నీ ఆశించిన స్థాయిలో పనిచేయలేదు. ప్రస్తుతం పెడుతున్న ఈ సింగిల్ విండో విధానం ఏదైతే ఉందో, it is going to be world's best single window. అది మన రాష్ట్ర ప్రజానీకం పక్షాన ప్రపంచానికి నేను మనవిచేస్తున్నాను. ఈ సందర్భంగా నేను ప్రపంచానికి, పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడిదారులకు నేను పిలుపు ఇస్తున్నాను. ఇంతకు ముందు ఉన్న సింగిల్ విండోలు విత్ గ్రిల్స్ ఉన్నాయి. కానీ ఈ సింగిల్ విండో తప్పనిసరిగా తు.చ. తప్పకుండా - this is going to be the single window without grills. గ్రిల్స్ లేనటువంటి సింగిల్‌విండో లాగా చాలా అద్భుతంగా ఇది ఉంటుంది. పారిశ్రామిక వర్గాలు మమ్మల్ని కోరారు, దానికి సంబంధించి సంప్రదింపులు జరిపారు, ఆ సందర్భంగా వారు చెప్పింది ఏమంటే, వారికి పవర్ కోసం ప్రత్యేకమైన డిస్ట్రిబ్యూషన్ కంపెనీ పెడతారా అని అన్నారు. ఒకసారి రాష్ట్రంలో పవర్ బ్యాలెన్సు అయిన తరువాత పవర్‌కోసం ప్రత్యేకమైన డిస్కమ్‌లను కూడా ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా పారిశ్రామిక వర్గాలకు నేను తెలియజేస్తున్నాను.

ఇక బడ్జెట్‌కు సంబంధించి చూసినట్లయితే, పెద్దలు శ్రీ కె. జానారెడ్డిగారు రూ.2,400కోట్లు బ్యాలెన్సు ఇచ్చామని అన్నారు. అందులో చాలా బకాయిలు కూడా ఇచ్చారు. ప్రోత్సహకాలను చూసినట్లయితే, దాదాపు రూ.600కోట్ల పై చిలుకు డబ్బులను గత

ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఆ బకాయిలు అలాగే ఉండిపోయాయి. ఈ సంవత్సరం మేము అందులో సుమారు రూ.522కోట్ల బకాయిలను పారిశ్రామిక వేత్తలకు ఇచ్చే ప్రోత్సాహకాల క్రింద ఇచ్చే బకాయిలు ఏవైతే ఉన్నాయో, వాటన్నింటిని నేను చెల్లించబోతున్నానని ఈ సందర్భంగా యువ, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మీ ద్వారా నేను సంతోషంగా తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఈ రాష్ట్రంలో పారిశ్రామిక విధానాన్ని ప్రోత్సహించడానికి గత ప్రభుత్వం సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లోనే 2013-14 సంవత్సరానికి పారిశ్రామిక అభివృద్ధికి బడ్జెటులో పెట్టుబడులు రూ.953కోట్లు ప్రతిపాదిస్తే, 10 జిల్లాలతో రాష్ట్రం విడిపోయిన తరువాత ఆ జిల్లాలతో కూడిన ఈ రాష్ట్రానికి రూ.1165.74కోట్లు పారిశ్రామిక విధానం కోసం కేటాయించాము. పరిశ్రమలను ప్రోత్సహించడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదానికి ఇది ఒక సంకేతమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ప్రోత్సాహకాలకు సంబంధించి సమైక్య ఆంధ్రప్రదేశ్‌కి గతంలో రూ.562.84కోట్లు ఉంటే, తెలంగాణా రాష్ట్రంలో 2014-15 సంవత్సరానికి గాను, రూ.832.74కోట్లు అంటే పాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంటే కూడా ఎక్కువ ప్రోత్సాహకాలను ఇస్తామని ఈ సందర్భంగా నేను సగర్వంగా, సంతోషంగా ప్రకటిస్తున్నాను. వీటన్నింటితోపాటు భౌగోళికస్థితి, వనరులు, నైపుణ్యత, ముడిసరుకుల లభ్యత, అవకాశాల కల్పన ప్రస్తుత తయారీ విధానాలు వీటన్నింటి దృష్ట్యా పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తారు. తెలంగాణా ప్రభుత్వం ఇచ్చే ప్రయారిటీ ఏదైతే ఉందో, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిణామాల క్రమంలో కొన్ని రంగాలను గుర్తించాము. ఇంకా కొన్ని రంగాలను గుర్తించి ముందుకు పోవడానికి మేము సిద్ధంగా ఉన్నాము.

3.15 ము. అందులో లైఫ్‌సైన్సెస్, బల్క్‌డ్రగ్స్, ఫార్ములేషన్లు, వ్యాక్సిన్లు, న్యూట్రాసూటికల్స్, బయోలాజికల్స్, ఇంక్యుబేషన్ సెంటర్లు, ఆర్&డి సదుపాయాలు, వైద్య పరికరాలతో ఇవన్నీ కలుపుకుని ఇది ఒక ముఖ్యమైన ప్రాధాన్యతా రంగంగా ఉంది. అంతేగాకుండా, ఐటి హార్డ్‌వేర్, బయో మెడికల్ పరికరాలు, ఎలక్ట్రానిక్స్, సెల్యులార్ కమ్యూనికేషన్లు ఎఫ్ఎబితో కలుపుకొని మరొక ప్రాధాన్యతా రంగాన్ని కూడా మేము తీసుకుంటున్నాము. అలాగే, ప్రెసిషన్ ఇంజనీరింగు ఏవియేషను, ఎయిరోస్పేస్, డిఫెన్సుతో కలుపుకొని మరొక రంగం కూడా ఉంది. ఇందులో భారీ పెట్టుబడి అవకాశాలను కల్పిస్తూ డిఫెన్స్ రంగంలో 49 శాతం ఎఫ్‌డిఐని ఇస్తూ, కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది కాబట్టి, మన హైదరాబాదు నగరం ఇప్పటికే అనేకమైన ప్రైస్టేజియస్ డిఫెన్సు సంస్థలకు మనం హోస్ట్‌గా ఉన్నామని నేను సంతోషంగా తెలియజేస్తున్నాను. అగ్నిలాంటి క్షిపణులు, ఐసిబిఎంసి, ఇంటర్ కాంటినెంటల్ బాలిస్టీ మిస్సైల్స్‌ను కూడా తయారు చేసే గౌరవం, ఘనత మన హైదరాబాదు నగరానికి దక్కిందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అందుకు సంబంధించి ఇటీవల జరిగిన ఎగ్జిబిషన్‌లో నేను కూడా పాల్గొనడం జరిగింది. ఈ దేశంలో డిఫెన్సు ఉత్పత్తుల రంగంలో హైదరాబాదు చాలా కీలకమైన పాత్ర పోషిస్తున్నదని వారందరూ కూడా ఆనాడు చెప్పారు. 49 శాతం ఎఫ్‌డిఐ వచ్చిన ఈ సందర్భంలో పారిశ్రామికవేత్తలు పెద్దఎత్తున తరలివస్తావని చెప్పడం జరిగిందని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇక ఆహార రంగానికి సంబంధించి చూసినట్లయితే, ఆహారం ప్రాసెసింగు, పొట్టికాహార ఉత్పత్తులు, పాడి, పౌల్ట్రీ, మాంస మరియు మత్స్య పరిశ్రమలతో కలుపుకుని వాటిని కూడా ఈ తెలంగాణా ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. అలాగే, ఆటోమొబైల్స్, రవాణా వాహనాలు, ఆటో-అంశాలు, ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు అంటే వ్యవసాయ యాంత్రీకరణ రంగంలో వచ్చే పరిశ్రమలను కూడా ప్రయారిటీ సెక్టారుగా గుర్తించాము. అదేవిధంగా, జౌళి మరియు దుస్తులు, చర్మం, చర్మ సంబంధ ఉత్పత్తులు, చెప్పులు, పర్సులు, బ్యాగులు, కృత్రిమ సామగ్రి చేర్చి, కోట్ చేసిన జౌళి వస్తువులు, కాగితం, కాగితం ఉత్పత్తుల రంగాన్ని కూడా ప్రాధాన్యతా సెక్టారులో గుర్తించడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే ప్లాస్టిక్స్, పాలిమర్స్, కెమికల్స్, పెట్రో కెమికల్, గ్లాసు, సెరామిక్స్ మొదలైన వాటన్నింటిని ప్రాధాన్యతా రంగంలో పెట్టడం జరిగింది. అలాగే ఎఫ్ఎంసిజి మరియు డొమెస్టిక్ అప్లయెన్సులు, ఇంజనీరింగు, క్యాపిటల్ గూడ్స్, వీటిలో కాస్టింగ్స్ పౌడర్, ఫెర్రో ఎల్లాయిస్ తదితర మెటలర్జికల్ పరిశ్రమలు చేరి ఉంటాయని తమకు తెలియజేస్తున్నాను. దీంతోపాటు మన హైదరాబాదులో ప్రమోటెడ్ జెమ్ స్టోన్ పార్కు ఉంది. అందులో భాగంగా రత్నాలు, నగలకు సంబంధించి ఆ జెమ్‌స్టోన్ బిజినెస్‌ను కూడా తెలంగాణా రాష్ట్రం ప్రోత్సహిస్తుందని తెలియజేస్తున్నాను. అలాగే, వ్యర్థాల నిర్వహణ, పచ్చిక, సాంకేతిక పద్ధతులకు కూడా ప్రాధాన్యతనిస్తున్నాం. అదేవిధంగా, నవీకరించదగు ఇంధనం, సోలార్ పార్కులను కూడా ప్రాధాన్యత రంగంలో పెట్టడం జరిగిందని ఈ సందర్భంగా తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఖనిజాధార, కలపాధార పరిశ్రమలకు కూడా ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. రవాణా, లాజిస్టిక్ హబ్, ఇన్‌ల్యాండ్ పోర్ట్, కంటైనర్ డిపో మొదలైనవాటిని కూడా ప్రాధాన్యతా రంగంలో తీసుకున్నామని తెలియజేస్తున్నాను. వీటన్నింటితోపాటు ఈ సభకు మీ ద్వారా

తెలియజేసేదేమిటంటే భారతదేశంలో ఉత్పత్తి అయ్యే ఫార్మా ఉత్పత్తులలో 1/3 వంతు మన తెలంగాణా రాష్ట్రంలోని హైదరాబాదే ఆక్యుపై చేస్తోంది. తద్వారా కొన్ని పరిశ్రమలు కూడా మనకు వచ్చాయి. అవి మెదక్ జిల్లాలోని పటాన్‌చెరువు ప్రాంతం, నల్గొండ జిల్లా చౌటుప్పల్ ప్రాంతం, హైదరాబాదు పరిసర ప్రాంతాలు, రంగారెడ్డి జిల్లాలోని కొన్ని ప్రాంతాలు, మహబూబ్‌నగర్ జిల్లాలో కొత్తూరు మొదలైన చోట్ల పరిశ్రమలు ఉన్నాయి. వీటిద్వారా కాలుష్యం ఏర్పడి జన జీవితం దెబ్బతింటోంది కాబట్టి, దీనిగురించి ఇంకా అదనంగా ఆలోచించి, అన్ని రాష్ట్రాలకన్నా మరికొంత ముందడుగు వేసి ప్రత్యేకంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే ఈటిఐఎఫ్ ప్లాంట్లను పెట్టి అవి ప్రభుత్వ ఆధీనంలో ఉండేలా చర్యలు తీసుకుంటూ ఫార్మా ఇండస్ట్రీని అంతటినీ ఒకేచోటకు చేర్చి, హైదరాబాదులో భారతదేశంలోనే ప్రప్రథమంగా ఫార్మాసిటీకి కూడా శ్రీకారం చుడదామని ఈ సందర్భంగా నేను తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో నేను ఫార్మాకంపెనీకి సంబంధించిన పారిశ్రామికవేత్తలను పిలిచి మాట్లాడినప్పుడు వారు కూడా ఈ ఫార్మాసిటీలో భాగస్వాములు అవుతామని, త్వరలో దీనిని ప్రారంభించాలని ఈ అంశంపై వారందరూ చాలా సంతోషం వ్యక్తం చేశారు. త్వరలోనే ఈ ఫార్మా సిటీకి శ్రీకారం చుట్టబోతున్నామని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు నేను సంతోషంగా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఇక పారిశ్రామిక కారిడార్లను తమిళనాడుకు దీటుగా మరియు గుజరాత్ రాష్ట్రంలోని సూరత్‌కు దీటుగా టెక్స్‌టైల్‌పార్కును వరంగల్‌లో అభివృద్ధిచేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయించింది. ఎందుకంటే వరంగల్ నుంచి వర్ధన్నపేట, హన్మకొండ, పర్కాలపేట నియోజకవర్గాల నుంచి సూరత్‌లోని మిల్లులలో దాదాపు 4 లక్షల మంది కార్మికులు వస్త్రాలను తయారుచేస్తున్నారు. మనవాళ్ళు ఇక్కడ బ్రతకలేక అక్కడకు వెళ్ళి వాళ్లనైపుణ్యాలను ప్రదర్శించారు. అక్కడ మేస్త్రీలుగా, మకద్దములుగా మనవాళ్ళే ఉన్నారు. చిన్న చిన్న యూనిట్లకు మేనేజర్లుగా మన తెలంగాణా బిడ్డలేవేరే రాష్ట్రంలో సేవలు అందిస్తున్నారు. వారందరినీ నేను ఈ మధ్యనే పిలిచి మాట్లాడాను. వరంగల్‌లో ఒక లక్షపవర్ లూమ్స్‌తో ప్రాజెక్టులను ప్రారంభిస్తే, దానిని 5,6 లక్షల పవర్‌లూమ్స్ వరకూ తీసుకువెడదామని ఖచ్చితంగా వరగంల్‌ను భారతదేశంలోనే పేరెన్నికగన్న టెక్స్‌టైల్ హబ్బుగా తీర్చిదిద్దడంలో తామందరం భాగస్వాములమవుతామని చెప్పడం జరిగింది. వివిధ కారిడార్లను అభివృద్ధిచేసే పద్ధతులలో హైదరాబాదు-వరంగల్; హైదరాబాదు-నాగపూర్; హైదరాబాదు-బెంగుళూర్ ఇండస్ట్రియల్ కారిడార్లను మొదటి ప్రాధాన్యతలో ప్రారంభించేట్లుగాను, రెండవ ప్రాధాన్యతలో హైదరాబాదు-మంచిర్యాల; హైదరాబాదు-నల్గొండ; హైదరాబాదు-ఖమ్మం పారిశ్రామిక కారిడార్లను ప్రారంభించాలని ప్రభుత్వం గుర్తించింది. ఈ కారిడార్లను కూడా ప్రోత్సహిస్తూ ముందుకు పోతామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. మిగతా నూతన పారిశ్రామిక విధానాలు మొదలైన వాటికి సంబంధించిన సవివరమైన డాక్యుమెంట్లను, పత్రాలను సభముందు, గౌరవ సభ్యుల ముందు మూడు భాషలలోను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. గౌరవసభ్యులు ఈపాటికే అన్నింటినీ చదివి ఉంటారని నేను భావిస్తున్నాను. ఇంకా ఏమైనా ఉత్తమమైన సలహాలు, సవరణలను గౌరవసభ్యులు సూచించినట్లయితే వాటిని స్వీకరించి పాలసీని మరింత పటిష్టం చేసి ముందుకు వెళ్ళే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం ఉంది. ఏది ఏమైనప్పటికీ, దేశంలో ఈనాడు పోటీతత్వం నెలకొన్న ఈ సందర్భంలో ఖచ్చితంగా ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకుని ఈ పాలసీ ప్రకటించిన తరువాత ప్రవాసీ తెలంగాణా దివస్‌ను కూడా హైదరాబాదులో ఏర్పాటు చేసి, దేశ విదేశాలలో ఉన్న అనేకమంది ఎన్ఆర్ఐలు, తెలంగాణ బిడ్డలు, మాతృదేశ విముక్తి, మాతృరాష్ట్ర విముక్తి కోసం పోరాటం చేసినవారు, ఈరోజు మాకు ఎప్పుడు అవకాశాలు కల్పిస్తారు, మేము రావడానికి సిద్ధంగా ఉన్నామని, మాతృదేశ అభివృద్ధిలో భాగస్వాములమవుతామని చెప్పి అనేకమంది నాతో మాట్లాడడం జరిగింది. వారందరికి కూడా నేను ఈ సభ ద్వారా తెలియజేసేదేమంటే ఈ నూతన పారిశ్రామిక విధానం వచ్చిన తరువాత, మీకు మంచి వెసులుబాటు ఉంటుంది కాబట్టి, ఆసక్తి ఉన్నవారందరూ రావచ్చని తెలంగాణా ఎన్ఆర్ఐలకు నేను ఈ సందర్భంగా పిలుపు ఇస్తూ, గౌరవ సభ్యుల సూచనలను నేను వినడానికి సిద్ధంగా ఉన్నానని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ సభ్యుల హర్షధ్వానాలు)

డా. జె. గీత (జహీరాబాద్): అధ్యక్షా, "A Bill to provide speedy processing for issue of various licenses, clearances and certificates required for setting up of industrial undertakings for the promotion of industrial development and also to provide for an investor-friendly environment in the State of Telangana and for matters connected therewith or incidental thereto." ఇది చేస్తూ, ఒక కొత్త యాక్టును తీసుకువచ్చినందుకు వారికి మా అభినందనలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే, క్రొత్త రాష్ట్రం కాబట్టి, క్రొత్త ఒరవడి సృష్టిస్తూ, వారు ఈ చట్టాన్ని తేవడం సంతోషకరమే అయినా, పాలసీ గురించి మేమంతా

ఎదురుచూస్తున్నాము. దానిని ఇప్పుడిప్పుడే పెట్టడం జరిగింది. దీనిని మేము సరిగ్గా చదువుకోలేని పరిస్థితి ఉంది, నిన్ననైనా మాకు ఇచ్చి ఉంటే చదువుకుని వచ్చేవాళ్ళం. We have compare in contrast. ఎందుకంటే, మేము చేసినవి, మీరు చేసినవి ఉన్నాయి కాబట్టి, అది ఒక అర్థవంతమైన చర్చ అయితే బావుండేది. అధ్యక్షా మీరు చివరి నిముషంలో మాకు దీనిని ఇవ్వడం జరిగిందని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ చట్టం విషయంలో చూస్తే క్రొత్తదనంలో నాకు అనిపించింది this is Telangana State Industrial Project Approval and Self Certification System (TS-iPASS) Act, 2014. మన రాష్ట్రంలో కానీ, ఇతర రాష్ట్రాలలో కానీ, మంచి పారిశ్రామిక విధానాలు ఏమైనా ఉంటే, వాటిని మనం అనుసరించడంలో తప్పేమీ లేదు. We all wish best for the people. ఆ విధంగా మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడు 2002వ సంవత్సరంలో తెచ్చినటువంటి ఏకగవాక్ష విధాన చట్టాన్ని కూడా అప్పుడు మేము అనుసరిస్తూ వచ్చాము. నాకు ఇక్కడ ఈ చట్టాన్ని చదువుతుంటే, గతంలో సర్టిఫికేట్ సిస్టం ఉండేది. దీనికి సంబంధించి ముఖ్యమంత్రిగారు అందరూ మాట్లాడిన తరువాత నాకు క్లారిటీ ఇస్తారని అనుకుంటాను. It contains the same wording. I can read it out. “Every entrepreneur shall furnish a ‘Self Certification’ at the time of submitting application form to the Nodal Agency, undertaking in such form and manner as may be prescribed that he shall comply with the applicable provisions of the relevant Acts and the rules made there under. (2) The self-certification furnished by the entrepreneur shall be accepted by the concerned Departments and authorities for the purpose of issue and granting clearance.” అందులో డిటోగా ఉన్నది మన దగ్గర ఉన్న సెల్ఫ్ సర్టిఫికేషన్ యాక్టు. If you look into it, the wording is the same. దీనికి మీరు ఇంకాస్త ప్రాముఖ్యం ఇవ్వాలని ఈ చట్టం యొక్క సబ్‌టైటిల్‌లోనే మీరు ఇన్‌వాల్వ్ చేశారని నేను భావిస్తున్నాను. ఈ సెల్ఫ్ సర్టిఫికేషన్‌లో వారు సర్టిఫై చేసిన తరువాత, కరెక్టు సర్టిఫికేషన్సు ఇస్తున్నారా, లేదా? నేను నా గొప్పలు చెప్పుకోవచ్చు. నాకు ఇంత బ్యాంకు అకౌంటు ఉంది, నేను ఇన్ని పరిశ్రమలను పెట్టాను, ఇన్ని చేశాను, అన్ని చేశానని చెప్పుకోవచ్చు. ఈ కంప్యూటరీకరణ రోజుల్లో ఫేక్ డాక్యుమెంట్లు క్రియేట్ అవుతున్నాయి. వీటివలన భూములకు సంబంధించిన ఎన్ని సమస్యలు రావడం లేదు? దానిని మీరు ఎలా అరికట్టబోతున్నారు? దానిని అరికట్టేమెకానిజమ్‌ను ఏమైనా ఆలోచించారా అని తమ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని అడగదలచుకున్నాను. అంతేగాకుండా, మేము అధికారంలో ఉన్నప్పుడు కూడా డిస్ట్రిక్ట్ కమిటీలు, స్టేట్ లెవెల్ కమిటీలు ఉన్నాయి. కానీ, నాకు ఇక్కడ కనిపించింది, ఎస్ఐపిసిలు. Please clarify whether is it the same committee i.e., the Committee headed by the Chief Secretary or not. S.I.P.C., consists of Chief Secretary, who will head the Committee with concerned Principal Secretary as the Convenor and Commissioner for Industries and all other concerned departments as the Members. మీరు ఇప్పుడు ఏదైతే తీసుకువచ్చారో, అది ఒక ఫిల్టరింగ్ మెకానిజముగా ఉంటూ, this is meant for mega projects only. ఈ మెగా ప్రాజెక్టులన్నింటినీ క్షుణ్ణంగా ఆలోచించి, దాని వివరాలను వారు రికమెండు చేస్తూ, కొన్ని రికమెండ్ చేయకుండా ఎస్ఐపిబికి పంపించేవారు. State Industries Promotion Board, headed by the Chief Minister and the concerned Ministers and concerned officials as Members. అక్కడ మెగా ప్రాజెక్టులంటే మీకు కూడా తెలుసు. We are going to give tailor made incentives. ఇవన్నీ మీకు కూడా తెలుసు, ఆ కేంద్రాల నుంచి వచ్చేవి కూడా చీఫ్ సెక్రటరీనే పరిశీలిస్తున్నారు కానీ, ముఖ్యమంత్రిగారు పరిశీలిస్తున్నట్లు ఎక్కడా లేదు. ఇందులో మీ జోక్యం కానీ, సంబంధిత మంత్రుల జోక్యం కానీ ఎక్కడా కనిపించడం లేదనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇందులో చెక్‌లిస్ట్ అనేది ఇక్కడ క్రొత్తగా కనిపించింది. అధ్యక్షా, మిగిలినది అంతా నాకు ఒకటిగానే అనిపిస్తోంది. ఇది పాత చట్టంలాగానే చాలావరకూ ఉంది. Right to Clearance under iPASS Act is the newest additionality. అధ్యక్షా, ఇది నాకు కొంత డౌట్‌ఫుల్‌గా కనిపిస్తోంది. ఎందుకంటే, మీరు ఆర్‌టిఐ యాక్టును దృష్టిలో పెట్టుకుని తీసుకువస్తున్నారు. The Right to Information Act enables imposing penal action on the officers for the delay.

MR. K. CHANDRASEKHARA RAO : Madam, if you have..... Old Act లో there was a provision for self-attestation. ఇందులో

కొత్తదనమేమున్నది అని గౌరవ సభ్యులు అన్నారు. కానీ, ఇంతకుముందు అటెస్టేషన్ ఉన్నది. It was not meant for clearance. This time, this is going to be self certification for the clearance also. రెండవది, ముఖ్యమంత్రి లేదా సంబంధిత మంత్రి ఉండాలని గౌరవనీయులు శ్రీమతి గీతారెడ్డి గారు అన్నారు. దానికి సంబంధించి గతంలో ఎస్ఐపిబి హెడ్‌గా సి.ఎమ్. ఉంటే, సంవత్సరంలో ఒకసారి గానీ, రెండు సార్లు గానీ సమావేశం జరిగేది. సాధారణంగా పొలిటికల్ ఎగ్జిక్యూటివ్స్ పబ్లిక్‌లోకి వెళ్లడం వంటి కారణాల వల్ల బిజీగా ఉండడం వల్ల ఇక్కడ Chief Secretary is the administrative head of the state. వారు ఉంటే సమంజసమని భావించి ఈ పద్ధతి పెట్టాము. తప్పకుండా సి.ఎమ్. కార్యాలయంలోనే వీటియొక్క క్లియరెన్సులకు సంబంధించి ఒక మానిటరింగ్ సెల్ పెడతాము. ఎప్పుడు అవకాశం ఉంటే అప్పుడు సి.ఎమ్. కూడా ఇంటర్‌ఫియర్ అయి చేసే విధానం ఉంటుంది. Because the Chief Minister and Ministers are normally Heads of the Departments. కాబట్టి, అందులో ఇబ్బంది ఏమీ లేదని తెలియచేస్తున్నాను.

Dr. J. GEETHA: Thank you for the clarification రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్టు ఎలాగూ ఉన్నది. Lot of appeals are pending before the Commissioners. అవి కాకపోతే కోర్టును కూడా ఆశ్రయించే అవకాశం ఉన్నది. మరి ఏ పెట్టుబడిదారు, ఏ పారిశ్రామికవేత్త ఒక అధికారి మీద కంప్లైంట్ చేస్తారు? He will not spoil the relationship between him and the officer concerned. Long term లో ఇది వర్కవుట్ అవుతుందని నేను అనుకోను. ఎవరూ అలా కంప్లైంట్ చేసేవారు ఉండరు. నేను ముఖ్యమంత్రిగారికి ఒక సలహా ఇవ్వదల్చుకున్నాను. ఇది నూతన తెలంగాణా. ఎంతో ఉత్సాహంగా బంగారు తెలంగాణాగా మార్చి మంచి పాలసీ తీసుకురావలన్నది ఈ ప్రభుత్వ సదుద్దేశ్యం. కానీ, word of mouth చాలా ముఖ్యమైనది. ప్రత్యేకంగా పారిశ్రామిక రంగంలో నోటి మాటతోనే మనకు ఎక్కువ మార్కులు వస్తాయి. ఎవరో మనగురించి తప్పు పట్టి, మన అఫీషియల్ మీద యాక్షన్ తీసుకుని ఒక రకమైన వ్యతిరేకమైన భావనలు తీసుకురాకుండా తప్పు అనేది ఎదుటివారి చేతికి దొరకకుండా అధికారులు పనిచేసి వాళ్లకు కావలసిన సౌకర్యాలు కల్పించగలిగితే చాలా గొప్పగా చెప్పుకుంటారు. I tell you that this is my personal experience, they will become our embassadors. మన రాష్ట్రంలో ప్రత్యేకంగా రాయబారులను పెట్టనక్కరలేదు. పారిశ్రామికవేత్తలకు సంతోషంగా, సంతృప్తికరంగా పనులు జరిగిపోతే చాలు. టైం లిమిట్ లోపల if you can make it success, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలే మన రాష్ట్ర రాయబారులు అవుతారని నేను సలహా ఇస్తున్నాను. ఇన్ని సంవత్సరాలుగా నేను ఇండస్ట్రీస్ మినిస్టరుగా చేసినందుకు మీకు చెప్పగలుగుతున్నాను. In respect of penal action, it is part of it. I do not know as to how it is going to work. ప్రభుత్వం కింద పనిచేసే అధికారులను శిక్షించడమంటే ప్రభుత్వానికి కూడా మనసు రాదు. I also proudly say that when I worked as Minister for Major Industries in the previous Government i.e., from 2004-2009 and again from 2009-2014, excellent officers have worked with me are right now working with you, especially Mr. Pradeep, the Principal Secretary to Government is a wonderful office. కాబట్టి, తప్పకుండా ఇండస్ట్రీస్‌లో బాగా రాణిస్తారని గట్టి నమ్మకం నాకుంది. 30 రోజులలో రాష్ట్ర స్థాయిలో క్లియరెన్సులు అన్నీ పూర్తయిపోవాలి అని అంటున్నారు. District body is headed by the Collector and the State Committee is headed by the Principal Secretary as the Chairman and the Commissioner for Industries will act as Member-Convenor. 2002 చట్టం ప్రకారం కమీషనర్ ఈ కమిటీకి ఛైర్మన్‌గా ఉండేవారు. I am sure that this is going to work well. వీళ్లను కూడా స్టేట్ కమిటీ స్థాయిలో 30 రోజులు అంటున్నారు. తరువాత వచ్చే కమిటీలో .....

SRI K. CHANDRASEKHAR RAO: At the District level 30 days is Correct but at the state level it is only 15 days.

DR. J. GEETA: The Constitution, powers and functions of District Committee have been provided at page No.3.

శ్రీ కె. చంద్రశేఖర రావు : పరిశ్రమల శాఖా మంత్రిగా గీతారెడ్డి గారు పనిచేశారు కాబట్టి, వారికి అనుభవమున్నది. మాకు మంచి సలహాలు ఇచ్చారు. She is a veteran leader and senior leader also. చట్టం వచ్చిన తరువాత framing of rules ఉంటుంది. శాసనసభలో యాక్టు పెట్టినప్పుడు చాలామంది గౌరవ సభ్యులు అమూల్యమైన సలహాలు ఇస్తారు. గీతారెడ్డి గారు కూడా

మంచి సలహాలు ఇచ్చారు. I thank her for her good gesture. మీరిచ్చే సలహాలు తీసుకుని ఈ చట్టాన్ని మరింత పటిష్టపరచి రూల్సు ఫ్రేమ్ చేసుకోవడం జరుగుతుంది. ఇది రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్టు కాదు మేడమ్. What we feel is that clearances to investors' is not a favour. It should be a right. That is the spirit of the Government. గౌరవసభ్యులు అన్నట్లు ఎంటర్‌ప్రెన్యూర్స్ అధికారులతో పంచాయతీ పెట్టుకోలేరు. కానీ, ప్రభుత్వ సౌలభ్యం కోసం సి.ఎమ్. ఆఫీసులో మానిటరింగ్ సెల్ కోసం ధరఖాస్తులు వస్తే, 15 రోజులలో క్లియరెన్సులు ఇచ్చారా లేదా , ఇవ్వకపోతే ఎందుకు ఇవ్వలేదు అని ప్రభుత్వం అధికారులను బాధ్యులను చేసేందుకు ఇది ఉపయోగపడుతుంది. ఎంటర్‌ప్రెన్యూర్స్‌ని, అధికారులను ఘర్షణ పడాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు. ఈ రకంగా రూల్సు ఫ్రేమ్ చేసేటప్పుడు చాలా విషయాలకు క్లారిటీ వస్తుంది.

డా. జె. గీతారెడ్డి : రెగ్యులర్ ఇండస్ట్రీస్‌కు 30 రోజులు అని చెప్పారు. మెగా వచ్చేసరిగి T- Swift Board will be giving clearances within a period of 15 days based on the self-certification. 15 రోజులలో అని ఇందులో చెప్పడం జరిగింది. Is it SIPC? అంటే కాదు అని చెప్పారు. మెగా ఇండస్ట్రీస్‌కు 15 రోజులు, మిగతా ఇండస్ట్రీస్‌కు 30 రోజులు అని చెప్పారు. పీనల్ క్లాజ్ పెట్టడం మాకు కొంచెం కొత్తగా ఉన్నది. అధికారులు మోరల్‌గా దెబ్బతినకుండా జరగాలని నేను కోరుకుంటున్నాను. The more we encourage them, they will work well. ప్రధాన ప్రతిపక్షంగా ఈ యాక్టును మేము సపోర్టు చేస్తున్నామని చెబుతున్నాను. That is my observation on the Act. కానీ, 15 రోజులలో కొన్ని టైం లిమిట్స్ ఉన్నాయి. మెగా అంటే ఎంత? We have projects worth of more than Rs.250-00 crores as mega project.

శ్రీ కె. చంద్రశేఖర రావు : రూ.200కోట్లు, అంతకన్నా ఎక్కువ ఉంటే దానిని లేదా వెయ్యి మందికి ఉపాధి కల్పించేదానిని దానిని మెగా అంటున్నాము. రెండవది, సెల్ఫ్ సర్టిఫికేషన్‌ను ఎందుకు నమ్ముతున్నామంటే, గతంలో ఉన్న పరిశ్రమలకు, ఈనాటి పరిశ్రమల విధానంలో తేడా ఉన్నది. చిన్న చిన్న విషయాలలో కూడా కార్మికులను పట్టిపీడించే సంస్కృతి గతంలో ఉండేది. ప్రపంచవ్యాప్తంగా పోటీ తత్వం నెలకొన్న రోజులలో ఒక స్థాయి మించి పనిచేసే ఉద్యోగులు ఉన్నటువంటి పరిస్థితులలో ఈ సెల్ఫ్ సర్టిఫికేషన్‌ను నమ్మవచ్చు అనే ఉద్దేశ్యంతో దీనిని తీసుకువచ్చాము. అంత మెగా సంస్థ పెట్టేవారు చిన్న చిన్న వాటికి ఇబ్బంది పెట్టరు అనే ఉద్దేశ్యంతో వాళ్లను గౌరవించాలనే ఉద్దేశ్యంతో దానిని పెట్టడం జరిగింది.

3.15 మ. డా.జె. గీత : దీనికి సంబంధించి మా దగ్గర ఉన్నటువంటి ఇన్‌ఫర్మేషన్‌ని మీకు ఇస్తాము. Single window clearance for 30 days అని అంటున్నారు. పెద్ద పెద్ద ఇండస్ట్రీస్‌కి తొందరగా క్లియరెన్స్ రావచ్చు. సింగిల్ ఇండస్ట్రీస్ అన్‌ఫోల్డ్ చేయవలసిన అవసరం ఉంది. సమస్య ఎస్ఎంఈ దగ్గర వస్తుంది, వాటి పైన దృష్టిసారించవలసిన అవసరం ఉంది. పీసిబి దగ్గర నుండి సమస్యలు వస్తున్నాయి. ఈ విషయం మీ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది అధ్యక్షా. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వద్ద అప్రూవల్ కమిటీ లేదు. Please correct me if I am wrong. పీసిబి వద్ద డజన్ల కొద్దీ కేసులు మూలుగుతున్నాయి. You please try and form this Committee at the earliest. దీంట్లో ఏ పొలిటికల్ కన్‌స్ట్రెయింట్ లేకుండా ఉండాలని మా సూచన. టైమ్ షెడ్యూల్స్ అయితే ఉన్నాయి. If you want this, I will send it you through the Hon'ble Deputy Speaker. ఒక సెటాఫ్ డేస్.... how may days it will take, time schedule under single window అనేది యాక్ట్ క్రింద ఉంది. గ్రామ పంచాయితీలకు పర్మిషన్ ఏడు రోజులలో వస్తుంది. మెరుగైనటువంటి land used for industrial purpose 45 డేస్ పడుతుంది. పవర్ ఫీజిబిలిటీ ఇస్తాము కాని పబ్లిక్ ఆక్షన్ ఇవ్వడానికి సర్పంచ్ సంతకం కూడా పెట్టడని మా సభ్యులు చెబుతున్నారు. టైం డిలే అవుతుంది. అందుకు ఒక అధికారి బలి అవుతాడు. Letter of Intent వచ్చేసరికి ముప్పై రోజులు పడుతుంది. I will send this to you through the Hon'ble Deputy Speaker. This is all there. నేను కొత్తగా చెప్పడం లేదు. Sanction of water supply from the ground water department 7 days పడితే వాటర్ కనెక్షన్ రావడానికి 23 days పడుతుంది. ఎలినేషన్ ఆఫ్ ల్యాండ్‌కి సంబంధించి చాలా టైం పడుతుంది. జిల్లా కలెక్టరేట్‌లో అంత సమయం పట్టదు. సిసిఎల్‌ఏ దగ్గర ముప్పై రోజులు పడుతుంది, గవర్నమెంట్ లెవల్‌కి వచ్చేసరికి 45 రోజులు పడుతుంది. ఇలాంటి విషయాలు కొన్ని ఉన్నాయి. దయచేసి వాటిపై దృష్టికేంద్రీకరించాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

SRI K. CHANDRASEKHAR RAO: If I am not disturbing her, నేను ఒక మాట మనవి చేయదలచుకున్నాను. గతానికి ఇప్పటికీ తేడా ఉంది. వారు 25 days, 30 days అని

అంటున్నారు. దానికి నోడల్ ఏజెన్సీ ఉంది. అనవసర జాప్యాన్ని నివారించడం కోసం హ్యాజిల్ ఫ్రీగా ఉండాలనే ఉద్దేశ్యంతో, on behalf of the entrepreneur నోడల్ ఏజెన్సీ మొత్తం క్లియరెన్స్‌ని అబ్టెయిన్ చెయ్యాలి. Again and again ఎంటర్‌ప్రీనియర్ ఈ ఆఫీసుకి, ఆ ఆఫీసుకు వెళ్లడం, పర్మిషన్ వారే తెచ్చుకోవడం అనేది ఉండదు. రెండు విషయాలను వారు ప్రస్తావించారు, వారు మంచి సూచనలు కూడా చేశారు. ఇంతకు ముందు entrepreneurs ఆఫీసులు చుట్టూ తిరిగేవారు. క్లియరెన్స్ వాళ్లే అబ్టెయిన్ చేసుకునే పరిస్థితి ఉండేది. దీనిలో ఒక మంచి గుణాత్మకమైన క్వాలిటేటివ్ ఛేంజ్ ఏమిటంటే, నోడల్ ఏజెన్సీలో ఎవరైతే ఉంటారో, వాళ్లే ఈ క్లియరెన్సులు తెచ్చుకుంటారు. హ్యాజిల్ ఫ్రీ, కరప్షన్ ఫ్రీ ఉంటుంది. No roaming around the offices by the entrepreneurs. అది దీనిలో ఉన్న స్పిరిట్. ల్యాండ్, సీసీఎల్ఏ అని వారన్నారు. నేను మాట్లాడేటప్పుడే చెప్పాను. Land identified and kept ready to be given to the entrepreneurs in such a manner that above 2 ½ lakh land is available. Land will not remain anymore with neither the Revenue authorities nor with the CCLA. This will be handed over to the TSIIC. TSIICకి కూడా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చెయ్యడానికి to begin with, ఈ బడ్జెట్‌లో ఆ సంస్థకి ఎప్పుడూ లేని విధంగా from out of the plan budget రూ. 100 కోట్లు కేటాయించాము. గతంలో ఆ సంస్థ దగ్గర నుండి ప్రభుత్వం డబ్బు తీసుకునేది. ఆ సంస్థకి డబ్బు ఇచ్చిన దాఖలాలు చాలా తక్కువ. This time, ఈ ల్యాండ్‌ను TSIIC కి హ్యాండోవర్ చెయ్యడం, TSIICకి డబ్బులివ్వడం , ప్లగ్ అండ్ ప్లే సిస్టమ్‌గా దానిని తయారుచేయడం మరియు entrepreneurకి TSIIC క్లియరెన్స్ ఇస్తుంది. ల్యాండ్ హ్యాండోవర్ చేసేటప్పుడు రెండు, మూడు విషయాలు ఫాలో అవుతున్నాము. Only land, industryకి అవసరమైనదిచ్చి చేతులు దులుపుకునే పరిస్థితి గతంలో ఉండేది. ఇప్పుడు ఆ విధంగా లేదు. SME గురించి దృష్టిసారించాలని వారు చెప్పారు. అది మంచి సలహా. That is the sector which really provides employment in a very large scale. చిన్నగా కనిపిస్తుంది కాని, ఉద్యోగాలు ఎక్కువగా వారే కల్పన చేస్తారు. గీతారెడ్డి గారు చెప్పింది ఫ్యాక్ట్. కాబట్టి SMEలకున్న ప్రాధాన్యతను గుర్తించి మేము చర్య తీసుకున్నాము. మేజర్ ఇండస్ట్రీస్‌కి హబ్ తయారుచేయాలనుకునే చోట, పరిస్థితిని బట్టి, భూమి లభ్యతను బట్టి SMEలకు కూడా అవసరాన్ని బట్టి ప్లేస్ కేటాయిస్తున్నారు. యాన్సిలరీలను, ఎస్ఎమ్ఈలను ప్రోత్సహిస్తారు. ఇది ఒక భాగం. రెండవది, దానికి సమీపంలో లేదా దాంట్లో అంతర్భాగంగా భూమి లభ్యతను బట్టి టౌన్‌షిప్ కూడా ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఇప్పుడు ఫార్మాసిటీ అని నేను అన్నాను. ఫార్మాసిటీకి సంబంధించిన టౌన్‌షిప్‌ని ప్లాన్ చేస్తున్నాము. కొద్ది రోజుల తరువాత, ఇది establish అయితే, things అన్నీ unfold అవుతాయి. It is an integrated plan. SME, industry and also the township required for the industry, infrastructure created, plots availability, ఇవన్నీ అందుబాటులోకి వస్తాయి.

డా.జె.గీత : సార్, మీరు చెప్పారు. That is also a reality. Power is the most important. మనకు భూమి, నీరు ఉంది. పవర్ లేదు. మ్యాన్ పవర్ కూడా చాలా ఉంది. ఎలక్ట్రిసిటీకి సంబంధించి మీరు ఏ విధంగా చేస్తారు? మంచి యాక్ట్ తీసుకొచ్చారు. రెండు, మూడు సంవత్సరాలు పడుతుందని ముఖ్యంగా చిన్న పారిశ్రామిక వేత్తలు జంకుతున్నారు. పెద్ద వాళ్లు open accessలో కొంటారు. వారికి ఆ సత్తా ఉంది. చిన్న వారికి ఏవిధంగా చేయూతనిస్తారు. హ్యాండ్‌హోల్డింగ్ ఎలా చేస్తారు? చిన్న SMEs డీజిల్‌పై నడుస్తాయి. డీజిల్ జనరేటర్స్ కొనడానికి, వారికి 25 శాతం రిబేట్ ఇవ్వమని నేను కోరుతున్నాను. వాళ్లను ఆదుకోండి. Open access లో తక్కువ ధరకు ఇప్పించడానికి ప్రయత్నం చేయండి. మర్చంట్ పవర్ ప్లాంట్స్ అని అంటున్నారు. అవన్నీ పెద్ద ఇండస్ట్రీస్‌కి పనికివస్తాయి. We have also faced some electricity problems during our period. We have been there for a long time. చిన్న వాళ్లను ఆదుకోవలసిన అవసరం ఉంది. వాళ్లు రోడ్డున పడుతున్నారు. చిన్న ఇండస్ట్రీస్‌కి Government has given 200 crore to bail them out. వారు కట్టలేని పరిస్థితిలో వారు ఇళ్లు వదిలి వెళ్లిపోతున్నారు. వారికి చేయూతనివ్వడానికి రూ. 200 కోట్లు మేము ఇవ్వడం జరిగింది. అయినా సమస్యలు కంటిన్యూ అవుతున్నాయి. వారిని పకడ్బందీగా ఆదుకోవాలని మరొకసారి మిమ్మల్ని కోరుతూ as I said Sir, we are supporting this Bill. ఏ విధంగా పవర్‌ని ఇవ్వగలుగుతారు? You are talking solar and un-conventional energy. అవన్నీ చెపుతున్నారు. which have also supported in the past. పాలసీ కూడా మేము తెచ్చాము. Sir, presently if some one is going to set up an industry how are we going to help them?

You please tell us about that. పవర్ గురించి మీ దగ్గర ఏమైనా ఆలోచన ఉంటే please share it with us.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, మంచి చర్చ జరుగుతుంది. ఇది హెల్దీ డిబేట్. I welcome it. మన రాష్ట్రంలో పవర్ షార్టేజ్ ఉందని చెబుతున్నాను. దీనిపై అందరికీ కన్సర్న్ ఉంది. తెలంగాణ రాష్ట్రానికి పవర్ షార్టేజ్ gap is about 800-1200 m.w. ఆ మధ్య fluctuate అవుతుంది. అంత షార్ట్‌ఫాల్‌లో ఉన్నాము. ఈ పాలసీ క్రింద వచ్చే entrepreneurs, investors ఎవరైతే ఉంటారో, వారికి, ఒక సంవత్సరం ముందే వాళ్ల ఇండస్ట్రీ ప్రొడక్షన్‌లోకి వస్తుంది. గీతారెడ్డి గారు చెప్పినట్లు చాలా మంచి SMEs ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేసిన సందర్భాలను చూసి బాధ పడ్డాము. రాష్ట్రం దెబ్బతింటుంది, ఇది పద్ధతి కాదని ఫీల్ అయ్యాము ఆరోజు. మిత్రులు కూర్చున్నప్పుడు, డిస్కషన్ చేస్తున్నప్పుడు నెగెటివ్ సిగ్నల్స్ పెళ్తున్నాయని, ఇది మనకు మంచిది కాదని బాధ పడ్డాము. వాళ్లు కూడా ప్రాబ్లమ్‌ని ఎదుర్కొన్నామని చెప్పారు. Yes, in the power front, definitely there is some problem. మేము డిసై చెయ్యడం లేదు. But, what I am assuring is solar power కి సంబంధించి టెండర్స్ పిలవడం జరిగింది. నిన్ననే కమిటీ ఆఫ్ సెక్రటరీస్‌కి దానిని అప్పగించడం జరిగింది. Shortly we are going to finalize the bids and we are expecting at least 1000 M.Ws to come from the solar sector. Secondly, పవర్‌కి ఛత్తిస్‌ఘడ్ ప్రభుత్వంతో ఒప్పందం చేయించుకున్నాము. కుంట అనే ప్రాంతం వరకూ చిన్న డొమెస్టిక్ లైన్ ఉంది. ఛత్తిస్‌ఘడ్ టు కుంట అన్నమాట. వాళ్లకొక కుంట ఉంది, మనకు ఒక కుంట ఉంది. భట్టినిక్రూర్క్ గారికి తెలుసు. అది భద్రాచలం దగ్గర ఉంది. అక్కడ నుండి మనం పవర్ తెచ్చుకోడానికి 220 కె.వి లైన్ వేసుకుంటే మనకు కనెక్ట్ అయ్యే ఆస్కారం ఉంది. అప్పటికీ మనకి 1000 M.Ws పవర్ రాదు. మనం 300-350 మె.వా evacuate చెయ్యగలుగుతాము. But in the mean time, రెండు లైన్లు వస్తున్నాయి. నిన్ననే మనకు శుభవార్త వచ్చింది. మూడవ లైన్ కూడా బిగిన్ అవుతుంది. ఛత్తిస్‌ఘడ్‌లో ఉన్న అంగుల్ నుండి శ్రీకాకుళంలో ఉన్న టెక్కలి ప్రాంతం వరకూ లైన్ కన్స్‌ట్రక్షన్ జరుగుతుంది. That is expected to be completed within four months. Same PGCIL వాళ్లు ఇంకొక లైన్‌ని వేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. డిచ్‌పల్లి నుండి వార్ధాకు లైన్ కన్స్‌ట్రక్షన్‌కి టెండర్లు పిలుస్తున్నారు. మొత్తం ఫైనల్ అయ్యింది. నేను PGCIL ఛైర్మన్‌తో మాట్లాడడం జరిగింది. ఛత్తిస్‌ఘడ్‌కి వెళ్లినేను MOU ఎంటర్ అయ్యిందెందుకుంటే, మనకు ఇతర రాష్ట్ర పవర్ కంపెనీతో అగ్రిమెంట్ ఉంటేనే బిడింగ్‌కి రానిస్తారు లేకపోతే ఎలిజిబిలిటీ ఉండదు. మేము పవర్ కొన్నాము ఛత్తిస్‌ఘడ్‌లో అంటే బిడింగ్‌కి రానిస్తారు. ఆ ప్రకారం MOU is successfully completed with the Government of Chattisgarh. అది 18 months లో కంప్లీట్ చేస్తాము. వాళ్లు కూడా ముందుకు వస్తున్నారు. అంగుల్ పలాస with a carrying capacity of 4000 – 5000 M.Ws and Wardha- Dichpalli with a carrying capacity of another 4000 – 5000 M.Ws and another new line is also contemplated by the PGCIL. దాదాపుగా 13-14 వేల మె.వాకు దక్షిణ, ఉత్తర భారతదేశాల మధ్య గ్రిడ్ కనెక్టివిటీ జరుగుతుంది. ఇది ఇంతకు ముందు లేదు. వారు పరిశ్రమల శాఖా మంత్రి గా పనిచేశారు కాబట్టి వారికి అనుభవం ఉంది. ఓపెన్ మార్కెట్ యాక్సిస్ అని ఉంటుంది. సెన్సెక్స్ మార్కెట్ ఏ విధంగా అయితే ఉంటుందో, ఆ ప్రకారం వాళ్లు సైట్‌లో రోజూ మా దగ్గర ఇంత పవర్ ఉందని తెలుపుతారు. ప్రైవేట్ ఇండస్ట్రీస్ ఇతరత్రా కారణాల చేత పవర్ వాడడం లేదు. వాళ్ల దగ్గర 80 మె.వా ఉంటుంది. అట్లాగే ఇంకొకరి దగ్గర ఉంటుంది. ఉదాహరణకు తమిళనాడులో కూడా పవర్‌షార్టేజ్ ఉంది. 20,000 M.Ws పైచిలుకు ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ ఉన్నప్పటికీ though they are in short of power. మొన్న మన దగ్గర పవర్ క్రైసిస్ ఉండి మేము వెతుకుతున్నప్పుడు మా దగ్గర 800 M.Ws పవర్ available గా ఉందని పెట్టారు. మేము వెంటనే అక్కడి మంత్రి గారితో మాట్లాడితే, అవును మాకు నార్త్‌ఈస్ట్ మాన్‌సూన్ వచ్చింది, వర్షాలు కురిసాయి, ఒక వారం వరకూ వాటర్ మాకు అవసరం లేదు కాబట్టి మేము మీకు ఇవ్వగలుగుతామని చెప్పారు. ఆ పవర్‌ని మనం కొన్నాము. ఇప్పుడున్న పరిస్థితుల్లో దాదాపు within the southern grid, దక్షిణాది రాష్ట్రాల మధ్యలో ఉండేటువంటి గ్రిడ్‌లో 400-500 మె.వా. పవర్ ఉంటుంది. అబ్నార్మల్ situations లో అప్పుడప్పుడు మనకు 800-1000 మెవా కూడా దొరుకుతుంది. This is one aspect. మనకు ఆల్‌మోస్ట్ 2100 మె.వా పవర్ ఉంటుంది అధ్యక్షా. హిందూజ, కృష్ణపట్నం పవర్‌ప్లాంట్స్ అన్‌గోయింగ్ ప్రాజెక్ట్స్. అదే విధంగా అదిలాబాద్ జిల్లాలో సింగరేణి వాళ్లు చేపట్టినటువంటి 600X2 మె.వా, భూపాలపల్లిలో టిఎస్‌జెన్కో ఉత్పత్తి చేస్తున్నటువంటి 600 మె.వా, కేంద్రం నుండి మనకు రావలసిన వాటా 370 మె.వా, అంటే మొత్తం 2100 మె.వా మన దగ్గర ఉత్పత్తి అవుతుంది. దాదాపు 3000 మె.వా అక్కడ ఉత్పత్తి కాబోతుంది. రాబోయే అయిదారు నెలల్లో ఇవన్నీ

ఉత్పత్తి కాబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ మనల్ని డిస్ - హానర్ చేస్తుంది. కేంద్రానికి చెప్పాము. నేను మొన్న కూడా మినిస్టర్ గారితో, పవర్ సెక్రటరీ గారితో ఫోన్‌లో మాట్లాడాను. మన తరపున ఢిల్లీకి వెళ్లిన మంత్రి గారు కూడా మాట్లాడారు. మేము అభ్యర్థించడం జరిగింది. రిక్వస్ట్ చేసాము. పార్లమెంట్‌లో లేవనెత్తమని ఎంపీలకు కూడా చెప్పాము. చివరికి కాకపోతే కోర్టుకు వెళ్లడానికి కూడా పిటీషన్‌ని సిద్ధం చేసుకున్నాము. మన దగ్గర ఉత్పత్తయ్యే దాంట్లో నలభై ఆరు శాతం వారికి, వాళ్ల దగ్గర ఉత్పత్తయ్యే మనకు యాభై నాలుగు శాతం వస్తే, ఆటోమేటిక్‌గా వచ్చే సంవత్సరం చివరి నాటికి 2800 మెవా పైచిలుకు పవర్ మనకు అందుబాటులోకి వస్తుంది. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతుంది. This is apart from Chattisgarh. This is apart from the solar power. ఈ రెండూ కాకుండా మనది మనకే ఆన్‌గోయింగ్ ప్రాజెక్ట్స్ ద్వారా వచ్చేది ఉంది.

3.45 ము. ఆల్‌మోస్టు 8 నెలల్లో పవర్ అందుటబాటులోకి వస్తుంది. ఈ ప్రకారంగా 5 నుండి 8 నెలలలోపు పరిశ్రమలకుగాని, వ్యవసాయానికి గా పవర్ ఇచ్చే అవకాశం వుంది. తప్పకుండా వన్ ఇయర్ లోపల దగ్గర దగ్గర వుంటాము. ఆన్‌లైను వుంటుంది. సమగ్రమైన పరిశీలన చేయడం జరుగుతుంది. ఈ శాఖ నా దగ్గరే వుంది. పరిశ్రమల శాఖ మంత్రి లేరు కాబట్టి, పూర్తి స్థాయిలో అధికారి వున్నారు. నేను వారికి థాంక్సు చెప్పుతున్నాను. వారి నాయకత్వంలో చేశాము. నేను వాస్తవాలు చెప్పుతున్నాను. గతం నుంచి వారు పరిశ్రమల శాఖలో వున్నారు. జెసి.రంజన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్‌లో వున్నారు. అన్ని స్టడీ చేశాము. అన్ని రాష్ట్రాల నుంచి సమాచారం తెప్పించాము. ప్రపంచానికి తెలుసు. We are in that line only. గీతారెడ్డిగారు ఒక మంచి మాట చెప్పారు. మన యొక్క మంచితనంతో 10 మందికి ఇస్తే, వారే మన బ్రాండు అంబాసిడర్‌గా పని చేస్తారు. 100 పర్సెంటు చేస్తారు. Telangana has that spirit. వారే ప్రచారం చేస్తారు. డంబాచారాలకు పోనక్కరలేదు. బోర్డు పెట్టుకోనవసరం లేదు. 10 పర్సెంటు ఇండస్ట్రీస్ high value తో వుండేవి ఖచ్చితంగా గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు, ఎంవొయు లకు పోవాలి. అవి చాలా తక్కువగా వుంటాయి.

డా. జె. గీత:- పొల్యూషన్ కంట్రోలు బోర్డు గురించి అడిగినదానికి సమాధానం రాలేదు. పొల్యూషన్ ఎప్రూవల్ కమిటి కూడా లేదు. నాకు జవాబు చెప్పాలి.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- మనకు ఎన్‌విరాన్‌మెంటల్ కమిటి వుంటుంది. పొల్యూషన్ కంట్రోలు బోర్డు వుంటుంది. గతంలో అవలంభించిన పద్ధతి ప్రకారం పొల్యూషన్ కంట్రోలు బోర్డు క్లియరెన్సులను ఇచ్చేది. రెండు, మూడు నెలలకు మీటింగు పెడతాము. దరఖాస్తు పరిశీలనకు వచ్చిన తరువాత మా షెడ్యూలు డేట్ లోనే ఫైనల్ చేస్తామంటారు. మేము చెప్పాము, nothing like that దరఖాస్తులు వస్తే, ఇంకొ ఆడుగు ముందుకు వేసి చెప్పుతాను. More clarity వస్తుంది. Combined application అంటె combined website మాన్యుఫ్యాక్చర్‌కు ఒక ఫార్మాట్, ఫార్మాకు ఒక ఫార్మాట్, ఇతర ఇండస్ట్రీస్‌కు ఒక ఫార్మాట్, ఐటికి ఒక ఫార్మాట్ సంబంధించినవి వుంటాయి. ఏ రంగంలో వున్నవారు అయినా అప్లికేషన్ బాజాప్త గా ఆన్‌లైనులో వుంటుంది. దానిని డౌన్ లోడు చేసుకోవచ్చు. ఫ్రాసి మనకు పంపించాలి. మంచి సలహాలు ఇస్తారు అని అనుకున్నాను. ఎకనమిక్ ఇండస్ట్రీ అయితే రాష్ట్రస్థాయి కమిటి పరిశీలన చేస్తుంది. జెన్యునిటి తెలుసుకుంటుంది. గొప్పగా వుందని గీతారెడ్డిగారన్నారు, to over come that problem, to know the genuineness of that particular investor అది చేస్తాము. మేము స్క్రుటిని చేసి బంచెస్‌గా 5-6-12 మందిని ఒకే డేట్‌లో పిలుస్తాము. వారు వచ్చినప్పుడు ఈ కమిటి వారు, నేను ఫైనల్‌గా ఇంటరాక్టు అయి వాల్యు ఎంత, ఏమి పద్ధతి, ఎన్ని ఉద్యోగాలు ఇస్తారు, ఇన్‌వెస్ట్‌మెంటు వాల్యు ఎంత అడిగిన తరువాత we tell them "gentleman, you can go back to work". 15 రోజుల తరువాత కంప్లిట్ చేసి, పొల్యుషన్ కంట్రోల్ బోర్డుకు పెడుతున్న నిబంధన ఇంకా పెట్టలేదు. simultaneously చేదాము అనుకున్నాము. ఎన్‌విరాన్‌మెంట్‌మరియు పొల్యుషన్ కంట్రోల్‌బోర్డు లో కొత్తపద్ధతిని పెట్టి, రాష్ట్రస్థాయి కమిటీ పరిశ్రమల శాఖ సెక్రటరి అధ్యక్షతన వున్న కమిటి కి రెఫర్ చేస్తే, ట్వయిస్ ఇన్‌ది వీక్ అయినా సరె, అది మ్యాండెటరిగా చేసి క్లియరెన్సు ఇవ్వాల్సిన అవసరం వుంది. ఇందులో దాడ్జ్ చేయకూడదు. ఇంకొ విషయం కూడా పాటిద్దాము. పొల్యుషన్ బోర్డుకు ప్రాధాన్యత వుంటుంది. కాదు అనడం లేదు. 90 పర్సెంట్ రాష్ట్ర స్థాయిలో అనుమతులు ఇవ్వడానికి అధికారం వుంటుంది. కాని 10 శాతం మాత్రమే , high volume వుండేవాటికి గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు, MOEF కు పోవాలి. అవి చాలా తక్కువగా వుంటాయి. 90 పర్సెంటు మన దగ్గర వుంటుంది. వీటి నిబంధనలో భాగంగా అనుకున్న పరిశ్రములు వేగవంతంగా జరగడానికి తద్వారా రాష్ట్రానికి లాభం వుంటుంది. శ్రీమతి గీతారెడ్డిగారు మంచి మాట చెప్పారు. 100% we believe that and Government of Telangana is with that spirit only. పొల్యుషన్ కంట్రోల్ బోర్డు కాన్‌స్టిట్యూట్ చేయడం జరుగుతుంది.

డా. జె. గీత:- అధ్యక్షా, ఈ పాలసీని చాలా లేటుగా ఇచ్చారు. I may have missed certain points. నాకు న్యూ ఇండస్ట్రియల్ పాలసీ మీద మాట్లాడే అవకాశం దొరికినందుకు నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇక్కడ కూర్చుని మాట్లాడే అవకాశం నాకు వచ్చింది. ఇది నిజంగా, క్వశ్చన్ ఆన్సర్ కాదు. ఒక పాలసిని అమలు పరుస్తున్నారు. ఫస్టు తెలంగాణ అసెంబ్లిలో నాకు మాట్లాడే అవకాశం వచ్చింది అంటె, నా తల్లి ఈశ్వరిబాయి గారిని స్మరించుకుంటూ, అమరవీరులను స్మరించుకుంటూ, మా సోనియా గాంధిగారిని కూడా మరువ లేను. ఆమె మూలంగా ఇక్కడవున్నాను. నాకు ప్రజలు అవకాశం ఇచ్చారు. బంగారు తెలంగాణ తెస్తామని అంటున్నారు. అది బంగారం లాగానే వుండాలని కోరుకుంటున్నాను. బంగారు ధరలు బాగా పెరిగిపోయాయి.

(అంతరాయం)

బంగారం ధరలు మధ్యలో తగ్గిపోతున్నాయంటున్నారు. నాకు తెలియదు. అధ్యక్షా, తెలంగాణలో బలహీన, బడుగు వర్గాలు, ఎస్సి,ఎస్టి, మైనారిటీలు 85 శాతం వున్నారు. ఎన్నో కలలు కని తెచ్చుకున్న తెలంగాణ, నావరకు అయితే చెప్పాలంటె, ప్రజలు అవకాశం ఇచ్చారు. 10 సంవత్సరాలు పోరాడారు. బంగారు తెలంగాణకు అవకాశం ఇచ్చారు. కాని వజ్రాల తెలంగాణగా మార్చుకోండి. ఎందుకు అంటున్నాను అంటె, బంగారు తెలంగాణను వజ్రాల తెలంగాణగా తయారు చేయాలని మీరు ఇచ్చిన రిపోర్టు ప్రకారంగా, economic growth of the State is 9.8% on an average, industrial growth is 9.4%, మేము అధికారంలోకి వచ్చినప్పుడు పర్ కాపిట ఇన్‌కమ్ 23 వేలు వుండేది. ఇప్పుడు 93 వేలుకు పెంచాము. మేము చేసిన మంచి పనికి, అభివృద్ధికి తార్కాణము. అలాగే, ఇండస్ట్రియల్‌పాలసి కూడా నేను ఎప్పుడూ గర్వంగా ఫీలవుతాను. Not only in State or National seminars, but in International seminars/ conferences, I used to say that the best and most industrial friendly policy in the Country is in Andhra Pradesh (united state). I want you to do better. మేము అంతా తెలంగాణ గురించి పోరాడిన కుటుంబాల నుంచి వచ్చిన వారము. This is basically farmer oriented Government. మాది రైతు పక్షపాత ప్రభుత్వం. రైతులను ఆదుకోవాలి. ఈరోజు కూడా 60 శాతం ప్రజలు ఎగ్రికల్చరు మీద డిపెండై వున్నారు. ఈ రాష్ట్రాన్ని ఇంకా మనం ముందుకు తీసుకువెళ్లాలని ప్రత్యేకంగా ఇండస్ట్రీస్ మీద దృష్టి సారించారు. పూర్తిగా, పాలసీని చదివిన తరువాత తెలిసింది. ఆ విధంగా చూస్తుంటె, సింగిల్ విండొ సిస్టమ్‌ను ప్రారంభించాము. దానిని ఫాలో అయ్యారు. అది కూడా బెస్టు ప్రొగ్రాము, మంచిది కాబట్టి దానిని ఫాలో అవ్వడం జరిగింది. మేము వచ్చిన తరువాత ఇన్‌వెస్టుమెంటు, ఫ్రెండ్లి పాలసి కింద చాలా రాయితీలు ఇచ్చాము. చాలా ఇండస్ట్రీస్ ఇవ్వడం జరిగింది. ఇంకా మంచిగా చేయాలని కోరుకుంటున్నాను. మేము ఎస్.సి., ఎస్.టి.లకు 5 కోట్లు తో పాలసీని స్పెషల్‌గా తెచ్చింది కాంగ్రెసు ప్రభుత్వమే. అందులో మేము చేసింది చాలా వుంది. We have done a lot for the SCs and STs. I belong to that community. Mr. Sam Bob was the then Secretary. He also belonged to the same community. So we had the opportunity. ఎస్సి, ఎస్టిలకు పకడ్బందిగా మంచి ఇన్‌సెంటివ్స్ ఇచ్చాము. నేను చెప్పాల్సిన అవసరం వుంది. సాధించామా లేదా? సక్సెస్ అయ్యామా లేదా? 2004-2005 వరకు 177 ఎస్సి ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆ రోజు వుండెవారు. 2012 కు 3900 లకు పెరిగింది. మేము పని చేస్తేనే కదా పెరిగింది. ఎస్టిలకు కూడా అదే నాలుగు కోట్లు సబ్సిడి ఇస్తే బాగుండేది. మనం దాదాపు 240 మందికి సబ్సిడీ ఇవ్వగలిగాము. అవగాహన సదుస్సులు పెట్టాలి. ఇన్‌సెంటివ్స్ ఇచ్చినా మోటివేషన్ కావడం లేదు. మేము చేస్తున్నాము కాని వారు తెలియని పరిస్థితిలో వున్నారు. ఒక్‌స్టేట్ లెవల్ మీటింగులో పిలిచి వారికి అందుబాటులో వుంచాలని, వారికి అర్థం అయ్యేటట్లు చేశాము. ఇవన్ని ప్రతి డిస్ట్రిక్టులో చేయాలని సజెషన్స్ ఇచ్చాము. I am sure you would be able to follow. నిన్న హౌసులో చెప్పడం జరిగింది. అవగాహన సదస్సులు జిల్లాల్లో అక్కడ వున్న ప్రజాప్రతినిధులో కలిపి పెడితే ఎస్సి, ఎస్టిలకు అవగాహన వస్తుందని నేను ఆశిస్తున్నాను. పావలా వడ్డి స్కీము మేము తెచ్చాము. APSFC లో నోడల్ ఏజెన్సిని పెట్టి మిగతా సబ్సిడీలు, వడ్డి కూడా ఇచ్చి మోటివేట్ చేశాము. ముఖ్యమంత్రిగారికి కూడా ఇంటరెస్టు వుండవచ్చు. పేద ఎస్సి, ఎస్టి లను ఆసరాగా పెట్టుకుని చాలా మంది పెద్దలు ఆ స్కీమ్స్‌ని అనుభవిస్తున్నారు. బినామిగా పెట్టుకుని వారి నోటికి వచ్చిన బుక్కను కూడా పట్టుకుని, మోసం చేస్తున్నారు. అమాయకులైన పేదవారు బలి అవుతున్నారు. ఎస్.సి.లతో జాయింటు వెంచర్ పార్టనర్స్‌కు ఇవ్వండి. బినామి వుంకూడదు. అందుకు చట్టంలో ఒక మంచి క్లాజును పెట్టడం జరిగింది. ఇన్‌ఎలిజిబిలిటి లిస్టు వుంటుంది. అన్నిటికి ఎలిజిబిలిటి వుండదు.

4.00 సా. శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, గీతారెడ్డి గారు చెప్పిన విధంగా కేర్ తీసుకోవడం జరిగింది. 9వ పేజీలో విషయాలన్నింటిని ప్రచురించడం జరిగింది. SC,ST లకు ఇచ్చే ఇన్సెంటివ్స్ విషయంలో అన్ని చర్యలు తీసుకున్నాం. గీతారెడ్డి గారు చెప్పిన విషయాన్ని వంద శాతం అంగీకరిస్తున్నాను. ప్రొద్దున్నే మిత్రులు భట్టివిక్రమార్క గారు మట్లాడుతూ పేద వర్గాల ప్రజలు ముఖ్యంగా దళితులు, గిరిజనులకు, బిసిలకు ప్రభుత్వ లబ్ధి ద్వారా జరిగే పనులల్లో నిర్దేశిత వాటా ఉండాలని చెప్పడం జరిగింది. ఈ విషయంలో ప్రభుత్వానికి, నాకు సంబంధించినంత వరకు అది చాలా న్యాయ సమ్మతం. మేము ఆ కేర్‌ను తీసుకున్నాం, ఈసారీ రెండుమూడు సమస్యలు ఉంటాయి. లేని అర్హతలను పెట్టడం, అర్హతలున్న వాళ్లప్లేస్‌లోవేరే వాళ్లను పెట్టడం వీరు దోపిడికి గురి కావడం ఇవ్వన్ని కూడా జరిగాయి. " డిక్కి " అనే సంస్థతో సమావేశం నిర్వహించడం జరిగింది. అదే విధంగా డిక్కి సంస్థతో పార్టనర్‌షిప్ పెట్టుకోవడం జరుగుతుంది. మార్జిన్ మనీ అంటే బ్యాంకులు ఇవ్వవు. కావున, ఒక లిమిట్‌వరకు మార్జిన్ మనీని ప్రభుత్వమే చెల్లించే విధంగా SC Entrepreneurs కోసం రూ.200కోట్లు, ST Entrepreneurs రూ.100 కోట్లు రూపాయలను ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. గీతా రెడ్డిగారు చాలా విలువైన సూచన చేశారు. SC, ST పారిశ్రామికవేత్తలకు అన్యాయం జరగకుండా ఉండాలంటే మనందరం మానిటర్ చేయాలి, అవేర్‌నెస్‌ను కూడా పెంచాలి. గీతారెడ్డి గారిని అభినందిస్తున్నాను. 179 నుండి 9000 వరకు పెంచడం జరిగింది. ఆ సంఖ్యను ఇంకా కూడా పెంచుతాం . ఆసంఖ్యను పెంచే వాళ్లల్లోనేను ముందుంటాను. That is taken care of. గీతారెడ్డిగారు 9వ పేజీలో ఆ విషయాలున్నాయి. Total details are given there.

శ్రీమతి జె. గీత ः అధ్యక్షా, I was proud to be the Minister for Industries and we have several achievements. నాగురించి నేను గొప్పలు చెప్పుకోవడం కాదు. చాలా surprises ఉన్నాయి. ఈ అవకాశం ఇచ్చినందున I would like to share them with the House. World Bank has rated Hyderabad as the best Metro City in India. CII has rated Andhra Pradesh as the best performing State among the Southern States in the Manufacturing Sector. Assocham has clearly emerged as the preferred investment destination according to recent study. అలాగే హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో గత జూన్ 2013లో నేను వెళ్లి అవార్డు తీసుకోవడం జరిగింది. Harward Business School along with the Mint Paper brought out by Hindustan Times stated that our State is the most investment driven State in the Country. వాళ్లు కూడా చెప్పడం జరిగింది. So, I would say that these are the good auguries for our State. Our State is very strong. ఈ రాష్ట్రం ఎంత బలంగా ఉందంటే మనం బ్యాక్, వీక్‌గా ఉన్నామని అనుకోకూడదని సభ్యులకు తెలియజేస్తున్నాను. మనకు కేంద్ర ప్రభుత్వం చాలా మేలు చేసింది. They have given us wonderful Organizations. BHEL, IDPL, HAL, Hindustan Cables, BDL, Ordinance Factory etc., ఉండటం వల్ల బల్క్ డ్రగ్స్ తయారీలో మనం నెం.1 గా ఉన్నామని తెలియజేస్తున్నాను. సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఉండటం వల్ల హైదారాబాద్ నగరం IT హబ్‌గా ఉన్నదని తెలియజేస్తున్నాను. HMT ఉండటం వల్ల మన మెషీన్ పరికరాలను తయారుచేయడం వల్ల మన వాళ్లు చంద్రయాన్, మంగళ్‌యాన్‌లు చేయడం జరిగిందని చెబుతున్నాను. సివిల్ అండ్ డిఫెన్స్ రిసెర్చ్ సెంటర్‌లు చాలా వచ్చాయి. DMRL,DRDL, DRDO so many have been given. మనం వెనుకబడిన వాళ్లం కాదని చెబుతున్నాను. మా ప్రభుత్వం వచ్చినప్పుడు కూడా infrastructure లో ఒకవండర్ ఫుల్ విమానాశ్రయాన్ని తీసుకరావడం జరిగింది. అప్పుడు వాళ్లు కన్సీవ్ చేసినప్పటికి ఫౌండేషన్‌ను వేసి పూర్తి చేసింది మేమేనని గుర్తుపెట్టుకోవాలి. ఇప్పుడు ఆ విషయంలో కొన్ని కాంట్రాడిక్ట్‌లు జరుగుతున్నాయి. విమానాశ్రయానికి వేరు పేరు పెట్టడంలో కొద్దిగా బాధాకరంగా ఉన్నది. మేము ORR తీసుకోచ్చాం. This the wonderful infrastructure that we have brought. మేమే తీసుకువచ్చిన మెట్రోరైల్ ఇప్పుడు పూర్తి కాబోతుంది. డ్రింకింగ్ వాటర్‌ను కూడా తీసుకువచ్చాం. మన రాష్ట్రాన్ని దేశానికే రిసెర్చ్ హబ్‌గా తయారుచేయాలని ముఖ్యమంత్రిగారిని మీ ద్వారా కోరుకుంటున్నాను. మీరు బయోటెక్నాలజీని భాగా ప్రోత్సహిస్తున్నారు. మీరు గతంలో నేన్నుటువంటి గజ్వేల్ నియోజకవర్గంలో మీరిప్పుడు ఉన్నారు. జనూమ్ వ్యాలిలో మూడో ఫేసులో 400ఎకరాల భూమి ఇప్పించడం జరిగింది. దీనిని మీరు అడ్వాంటేజీగా తీసుకొని ఇంకా బయోటెక్నాలజీ బాగా డెవలప్ చేస్తే, బ్యాక్ వర్డ్‌ఏరియాలో ఇంకా అభివృద్ధి చేసినట్లుగా ఉంటుంది. మహేంద్ర ట్రాక్టర్ ప్లాంటు కూడా మన రాష్ట్రంలో జహీరాబాద్‌కు రావడం జరిగింది. నిమ్స్ విషయాన్ని మీరు బడ్జెట్‌లో ఉంచడం జరిగింది. నేషనల్ ఇన్వెస్టిమెంట్ అండ్ మ్యానుఫాక్చరింగ్ జోన్ సెంట్రల్ లెవల్ పాలసీ ప్రతి రాష్ట్రానికి కేవలం

ఒకచోట మాత్రమే ఇస్తున్నప్పటికి నేను పరిశ్రమల శాఖా మంత్రిగా ఉన్నందున తెలంగాణాకు కావాలని పోరాడి తీసుకురావడం జరిగింది. ఈ విషయంలో నాకు చాలా గర్వకారణంగా ఉంది. ఈ విషయాన్ని ప్రజలు తరతరాలు గుర్తుంచుకుంటారు. ఈ విషయంపై మీరు దృష్టిసారించాలని కోరుతున్నాను. ఈ ప్రాజెక్టు కోసం భూమిని కూడా ఐడింటిఫై చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టు ద్వారా రూ.40,000కోట్ల ఇన్వెస్ట్‌మెంట్‌లు రాబోతున్నాయి. 4,00,000 జనాభకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయి. ఈ ప్రాజెక్టు తెలంగాణాకు తలమానికంగా ఉంటుంది. ఈ ప్రాజెక్టును ఈ 5 సంవత్సరాల కాలంలో త్వరగా డెవలప్ చేయాలని కోరుకుంటున్నాను. SC/ST లను పరిశ్రమలవైపు ప్రొత్సహించడం కోసం మీరు ఫండ్‌ను ఏర్పాటు చేస్తామనడం నాకు చాలా సంతోషంగా ఉంది. అదే విధంగా మైనారిటీలను కూడా ఈ దిశగా ప్రొత్సహించాలని కోరుతున్నాను. Is there any tax policy to promote industry like Granite industry? Is there any tax policy in Telangana? కేటీఆర్ గారు కూడా ఈ మధ్య కాలంలోనే ఇండస్ట్రియల్ మరియు infrastructure విషయంలో అవార్డును తీసుకున్న సందర్భంగా నేను వారిని అభినందిస్తున్నాను. లైఫ్ సైన్సెస్ విషయంలో మీరు ఇంకా రాణించాలని కోరుతున్నాను. ITIR ను కూడా అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నాను. We have a strong base in Aerospace and Defence Laboratories. We are a Leader in Poultry and Seed Business. South Telangana is very strong in Textiles – in Cotton. దక్షిణ తెలంగాణలో టెక్స్‌టైల్స్ పార్కులను స్థాపించాలని కోరుతున్నాను.

(INTERRUPTIONS)

SEZలను కూడా అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నాను. SEZల ద్వారా మ్యానుఫాక్చరింగ్ సెక్టార్‌లో అనేక ఉపాధి అవకాశాలు కలుగుతాయి. Gems and jewelary పరిశ్రమలో చాలా ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఈ పరిశ్రమలో ఇంకా ఉద్యోగావకాశాలు పెరగాలని కోరుకుంటున్నాను. మైక్రో ఇండస్ట్రీస్‌కు ఇన్సెంటివ్స్ ఏవిధంగా ఇస్తున్నారో తెలపాలని కోరుకుంటున్నాను. SC, ST లు పరిశ్రమల స్థాపనకు స్పెషల్ సపోర్ట్ ఇవ్వడం నాకు చాలా ఆనందంగా ఉంది. టిఫ్రైడ్ ద్వారా తెలంగాణకు ర్యాపిడ్ ఇంక్యుబేషన్ ప్రోగ్రామ్స్ తేవడం చాలా సంతోషంగా ఉంది. ఈ విషయంలో మేము చాలా పని చేయడం జరిగింది. " డిక్కి " కూడా మేమే తీసుకురావడం జరిగింది. జిల్లా, రాష్ట్ర స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. SC,ST లకు సపరేట్‌గా ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. జనాభా శాతం ప్రకారం SC, ST లకు ఇండస్ట్రియల్ పార్కుల్లో పరిశ్రమలను కేటాయించాలని కోరుతున్నాను. మహిళ పారిశ్రామిక వేత్తల కోసం పది శాతం భూమిని ఇండస్ట్రియల్ పార్కుల్లో కేటాయించడం జరిగింది. " కోపై " పరిశ్రమకు తూఫ్రాన్, పోచారం, కరకపట్లలో 30ఎకరాల ప్లాట్లను కేటాయించడం జరిగింది. ఈ స్కీమ్స్ అన్నింటిని కూడా కొనసాగిస్తారని కోరుకుంటున్నాను. దక్షిణ తెలంగాణాలో వస్త్రాలకు అత్యధిక ప్రాచుర్యం పొందిన గద్వాల్‌లో హ్యాండ్‌లూమ్ మరియు టెక్స్‌టైల్స్ పార్కులను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈబిల్లు అందరికి కూడా ఆమోదయోగ్యంగా ఉంది. ప్రతి ప్రభుత్వం కూడా రైతు పక్షపాతిగా ఉంటుంది. మీ ప్రభుత్వం ఇండస్ట్రీ విషయంలో డిపార్ట్స్ ఇవ్వడం చాలా సంతోషకర విషయం. ఇండస్ట్రీస్‌ను పెంచడం వల్ల ఉద్యోగావకాశాలు కూడా పెరుగుతాయి. పరిశ్రమల విషయంలో మేము జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి సాధించాం. పరిశ్రమల విషయంలో మీరు మా కంటే 4రెట్ల అధిక గ్రోత్‌ను సాధించాలని కోరుకుంటుకున్నాను.

4.15 సా. శ్రీ కె. జానారెడ్డి (నాగార్జునసాగర్)ః అధ్యక్షా, మా డెప్యూటీ లీడర్ సుదీర్ఘంగా వివరాలు చెప్పడంతోబాటు సలహాలు కూడా అందించారు. దాంట్లో కొన్నింటికి ముఖ్యమంత్రిగారు ఆల్‌రెడీ అంగీకరించడం, ఆలోచించడం జరుగుతున్నట్లుగా తెలియజేశారు. ఈసందర్భంగా ఒక పాయింటుని గుర్తు చేస్తున్నాను. ఈ బిల్లుని సమర్థిస్తూ, బలపరుస్తూ, వీళ్ల చెప్పిన విషయాలకి మీరు వెంటనే ఆన్సర్ ఇవ్వలేకపోయినా, వెంటనే పూర్తి చేయలేకపోయినా, వచ్చే పాలసీలో గానీ మార్పులు చేర్పుల్లో గానీ, రూల్స్ ఫ్రేమ్ చేసేటపుడు గానీ వాటిని దృష్టిలో పెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

15రోజుల్లో పూర్తి చేస్తామన్నారు, పూర్తి చేయాలనే సదుద్దేశ్యాన్ని మేము చాలా స్వాగతిస్తున్నాం, సంతోషిస్తున్నాం . ఆవిధంగా పూర్తి చేయడానికి అవసరమైన విధంగా కొంత వరకు కృషి చేస్తున్నారు కానీ దాన్ని సాధ్యం చేయడానికి ప్రయత్నం చేయాలి. ఒకవేళ మీరు 15రోజుల్లో ఇవ్వలేకపోతే అప్రూవల్ ఇచ్చినట్లుగా భావిస్తూ ఎంట్రప్రెనర్ తన పరిశ్రమను స్టార్ట్ చేస్తే, ఫైనల్ ఆర్డర్ ఇవ్వడానికి ఇబ్బందులు వస్తే దాన్ని ఏవిధంగా పరిష్కరిస్తారు? ఎంట్రప్రెనర్‌కి ఇబ్బంది లేకుండా చూడాలి. Commencement of commercial production final అయిన తర్వాత, పర్మనెంట్ రిజిస్ట్రేషన్ ఇవ్వడానికి, ఫైనల్ ఆర్డర్ ఇవ్వడానికి డిలే లేకుండా అవలంబించే పద్ధతి ఏమిటో ఇందులో లేదు. కమర్షియల్ ప్రొడక్షన్ ప్రారంభం అయ్యేసరికి రిజిస్ట్రేషన్ వెంటనే వస్తుంది అనే హామీ ఎంట్రప్రెనర్స్‌కి ఇస్తే, ఇన్వెస్టర్స్‌కి ఉత్సాహంగా ఉంటుంది, వాళ్లు ఉత్సాహంగా ముందుకి వస్తారు.

తీరా ఇంత పెట్టుబడి పెట్టిన తర్వాత ఆ ఆర్డర్ డిలే అయితే , కొన్ని queries వేస్తే, మేము ఎంత ఇబ్బంది పడాలో అనే అనుమానం వాళ్లకి రాకుండా ఇందులో చొప్పించాలనే అవసరాన్ని మీకు గుర్తు చేస్తూ, ఈ బిల్లును స్వాగతిస్తూ సమర్థిస్తున్నాం .

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, గౌరవనీయులు గీతారెడ్డి గారు సలహాలు ఇచ్చారు. With all her magnanimity, she wished the best for the new government and State and I am thankful to her. అలాగే పెద్దలు జానారెడ్డి గారు కూడా ఒక మాట చెప్పారు. It is a dynamic approach. For example, ఈ మధ్య ఒక సందర్భం వస్తే – మనకంటె ప్రక్క రాష్ట్రం వాళ్లు ఒక రెండు, మూడు పైసలు తగ్గించారు. దాంతో వెంటనే తెల్లారి మేము అటు పక్క రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టుకుంటాం, బోర్డర్ అవతల పెట్టుకుంటామన్నారు. అలా కాదు నాయనా ఉండండి అని వాళ్లకి చెప్పి, అప్పటికప్పుడు మీరు ఒక పావలా తగ్గించమని మన వాళ్లకి చెప్పాను. ఇది competing field. ఇందులో మూడు అంశాలుంటాయి. ఒకటి– ట్యాక్స్ అండ్ అదర్ ఇన్‌సెంటివ్స్ ఎప్పుడూ కూడా డైనమిక్‌గా ఉండాలి. రెండు– టైము టు టైము రెవ్యూ జరగాలి. మూడు– వాటిని ఇతర రాష్ట్రాల కంటె బెటర్‌గా పెట్టాలి, అప్రమత్తంగా ఉండాలి. ఇదంతా ప్రభుత్వం యొక్క క్రియాశీలక పనితీరు మీద ఆధారపడి ఉంటుంది. మాకు ఆ శక్తిని ఇవ్వాలని మేము భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాం. పెద్దలు జానారెడ్డి, గీతారెడ్డిగార్ల దీవెనలు మాకుండాలని కోరుతున్నాం . డి.కె.అరుణ మా ఆడబిడ్డ, వారి దీవెనలు కూడా మాకుండాలి. ఉత్సాహం బాగానే ఉంది, సంతోషం, దాన్ని నిలబెట్టుకోవాలి, కష్టమవుతుందని పెద్దలు జానారెడ్డి గారు చెప్పారు. 15రోజుల్లో చేయకపోతే నవ్వుల పాలవుతామని చెప్పారు, సంతోషం, పెద్దలు వాళ్లు హెచ్చరించవలసిందే. భావించి మీరు ప్రారంభించుకోవచ్చని చెప్పారు. ఇందులో రెండు రకాల ఇండస్ట్రీస్ ఉంటాయి. గ్రీన్ ఇండస్ట్రీ అండ్ రెడ్ ఇండస్ట్రీ అని ఉంటాయి. గ్రీన్ ఇండస్ట్రీ అంటే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అవసరం లేనిది, non-poluting industry. Chemical hazards ఉంటే, seriously dangerous గా ఉంటే దాన్ని Red No.2 Industry అంటారు. Red No.1 అంటే మామూలు తరహా పొల్యూషన్ కోసం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అవసరం ఉండేది. కెమికల్ లాంటి భయంకరమైన హజార్డ్స్ ఉంటే దాని రెడ్ నెం .2 ఇండస్ట్రీ అంటారు. అందులో ఒక పరిధి వరకు మాత్రమే మనకి అధికారం ఉంటుంది, ఒక పరిధి దాటితే కేంద్రానికి పోవలసి ఉంటుంది. 90% of the industries Red No.2 /dangerous zoneలో రావు. Non-danger zone లో ఉండే వాటికి ఇది వర్తిస్తుంది. పొల్యూషన్ సీరియస్‌గా ఇన్వాల్వ్ అయ్యే ఇండస్ట్రీ ఉంటే వాళ్లకు ముందే చెబుతాం, ఇదిగో ఇది ఉంటుంది, ఒక నాలుగు రోజులు వెనకాముందు అవుతుందని చెబుతాం . పరిశ్రమలు రావాలనే ఉంటుందే తప్ప, వాళ్లను ప్రోత్సహించాలనే ఉంటుందే తప్ప నెగెటివ్ ధోరణి ఉండదు. పరిశ్రమలు పెట్టాలనుకునే వారు ఊగిసలాడే పరిస్థితిని రానీయం . ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. పాజిటివ్ అప్రోచ్‌తో ముందుకు పోతాం తప్ప ఇందులో నెగెటివ్ కోణానికి అస్కారం ఉండదు. ఇంకొక అడుగు ముందుకేసి చెబుతున్నాను. Half yearly ఒకసారి గౌరవ ప్రతిపక్ష నాయకులను పిలిచి దాంట్లో సభ్యులుగా చేస్తాం, సంవత్సరానికి రెండుసార్లు వాళ్లు వచ్చి పర్యవేక్షించమని కోరుతాం, LOP in both the Houses, ఎవరున్నా వాళ్లను పిలిచి పర్యవేక్షించమని కోరుతాం, వారిని కూడా ఇందులో భాగస్వాములను చేస్తాం . మంచి సలహాలు వస్తాయి, ఎంత పారదర్శకంగా ఉంటే అంత మంచిది. మన రాష్ట్రానికి, మన పిల్లల భవిష్యత్తుకి సంబంధించిన విషయం కాబట్టి దీంట్లో భేషజాలు అవసరం లేదు. False prestige కూడా అవసరం లేదు. గౌరవ ప్రతిపక్షనాయకులకు ఒక ప్రొవిజను పెడతాం, ఖచ్చితంగా yearly twice, important policies, important విషయాలున్నప్పుడు వాళ్లని కూడా ఇందులో భాగస్వాములను చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్యః అధ్యక్షా, మన శాసనసభలో ప్రవేశ పెట్టిన తెలంగాణ రాష్ట్రనూతన పారిశ్రామిక విధానాన్ని నేను సంపూర్ణంగా బలపరుస్తూ, ప్రభుత్వం చేసే అన్ని మంచి చర్యలకు తప్పకుండా మా మద్దతు ఉంటుందని తెలియజేస్తున్నాను. ప్రధానంగా కొత్త పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే భూమి, నీరు, విద్యుత్, పర్యావరణ అనుమతులు కావాలి. వీటన్నింటి మీద ప్రత్యేకమైన దృష్టితో ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇండస్ట్రియల్ పార్కుల కోసం గతంలో కేటాయించిన భూముల విషయంలో కొన్ని పొరపాట్లు జరిగాయి. కొత్త పరిశ్రమల ఏర్పాటు కోసం భూములు తీసుకొని, పరిశ్రమలు పెట్టకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు. అలా జరగకుండా పరిశ్రమల ఏర్పాటు కోసం భూములు తీసుకున్న వాళ్ల మీద ప్రభుత్వ అజమాయిషీ ఉండాలి. ఏ అవసరానికైతే ఆ భూమిని తీసుకుంటున్నారో, ఆ అవసరం/ఉద్దేశ్యం నెరవేరే వరకు ప్రభుత్వ పర్యవేక్షణ ఉండాలని మీద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆవిధంగా లేకుంటే గతంలో ఏమి జరిగిందో మనమంతా చూశాం, ఎవరు చేశారన్నది పక్కన పెడితే కొన్ని పొరపాట్లు జరిగాయి. ఇండస్ట్రియల్ జోన్స్‌లో దళిత, ఇతర బిసి వర్గాలకు చెందిన పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా, సామాజికసమతుల్యత ఉండేలా చూడాలని, ఈ ఆర్థిక

వ్యవస్థలో ఒకవర్గం యొక్క పెత్తనం, పెత్తందారీతనం లేకుండా తెలంగాణలో బడుగు, బలహీన వర్గాలకు కూడా ప్రాతినిధ్యం ఉండేలా చూడాలని మీద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంతకు ముందు బినామి పేర్ల గురించి క్లారిటీ ఇచ్చారు. దళితుల పేర్లు చెప్పుకుని గతంలో కొంతమంది అవకతవకలకు పాల్పడ్డారు.

ఐ.టి. సెక్టారులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేదు. పెట్టలేం, పెడితే కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. కానీ ఈ ఇండస్ట్రీస్ వాళ్లతో మాట్లాడి క్రింది వర్గాల ఉపాధి అవకాశాలు మెరుగయ్యేలా, సామాజికన్యాయం కోసం ప్రభుత్వం కొంత ఆలోచిస్తే బాగుంటుంది. చిన్న పరిశ్రమలకి సంబంధించి గతంలో కరెంటు కోత వచ్చింది. మా జిల్లాలో గ్రానైట్ పరిశ్రమ చాలా పెద్దది. చాలా మంది జనరేటర్స్ కొన్నారు. డీజిల్‌కి సంబంధించి వాళ్లకి 50శాతం సబ్సిడీ ఇస్తే బాగుంటుంది. మా జిల్లాలోని ఈ చిన్న పరిశ్రమలలో 50వేలకు పైగా కార్మికులకు ప్రత్యక్షంగా, మరొక 50వేల మందికి పరోక్షంగా ఉపాధి దొరుకుతోంది. కాబట్టి జనరేటర్స్ పెట్టుకున్న ఈ చిన్న పరిశ్రమల వాళ్లను ఏవిధంగా ఆదుకుంటారో ఆలోచించాలి. చిన్న తరహా పరిశ్రమల వాళ్లు పవర్ జనరేషన్ చేసుకునే వీలుంటే వాళ్లకు ప్రోత్సాహకాలు ఇవ్వడానికి అవకాశాలుంటే పరిశీలించాలని కోరుతున్నాను. ఒక రాష్ట్ర పరిధిలో గాకుండా కేంద్ర స్థాయిలో కొన్ని అనుమతులు తీసుకుని పరిశ్రమలు పెడుతుంటారు. కేంద్ర స్థాయిలో అనుమతులు రావడానికి దానికి సంబంధించి రాష్ట్రస్థాయిలో ఒక సెల్‌ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

పర్మిషన్స్ చాలా ఈజీ చేస్తామంటున్నారు. బిల్లులో చెప్పిన ప్రకారం ఎప్పటికప్పుడు నోటిఫై చేస్తామన్నారు. విచక్షణాధికారం విభిన్న నిర్ణయాలకు దారి తీయకుండా సరళతరంగా ఉండేలా చూడాలని కోరుతున్నాను. ఈ కాంపిటెంట్ అథారిటీకి విపరీతమైన అధికారాలు ఉన్నట్లుగా నాకు అర్థమవుతోంది. ఏవిధమైన అధికారాలు వాళ్లకున్నాయి, కంట్రోల్ ఏమిటి అనే నా సందేహాన్ని నివృత్తి చేస్తే బాగుంటుంది. ఇంతకు ముందు చెప్పినట్లుగా, ఈ సబ్సిడీలు, రాయితీలను వాడుకోవడానికి పరిశ్రమలు పెట్టే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి, జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. చాలా చోట్ల ఈ పరిశ్రమలు పెట్టినట్లు చూపించి, సబ్సిడీలు పొందిన సందర్భాలున్నాయి. డిమాండ్ అండ్ సప్లైని దృష్టిలో పెట్టుకుని, ఒక ఆరోగ్యకరమైన పోటీ ఉండేలా కొత్త పారిశ్రామిక విధానంలో పెట్టాలి.

అధ్యక్షా, ఖమ్మం జిల్లాకి అనుబంధంగా వరంగల్, కరీంనగర్, నల్గొండ వంటి ఐదారు జిల్లాలలో గ్రానైట్ పరిశ్రమ ఉంది. అందులో ఖమ్మం జిల్లాలో చాలా పెద్ద స్థాయిలో ఉంది. ఈరోజు రాజస్థాన్‌లో వ్యాట్ 5శాతం మాత్రమే ఉంది. ఇక్కడ 15శాతం ఉండడం వల్ల చాలా ఇబ్బంది కలుగుతోంది. ఈ వ్యాట్ మీద ప్రత్యేక దృష్టి పెట్టి తగ్గించే ఆలోచన చేయాలి. తెలంగాణాలో సింగరేణి కాలరీస్ తర్వాత పెద్ద ఎత్తున ఉపాధి కల్పించేది ఈ గ్రానైట్ పరిశ్రమే. ఖమ్మం జిల్లా ఎగుమతులకు వీలుగా, పోర్టుకు దగ్గరగా ఉంది. ఖమ్మంని ఒక గ్రానైట్ హబ్‌గా తీసుకుంటే, కరీనంగర్, నల్గొండ, వరంగల్ నుంచి ఇక్కడి వచ్చే గ్రానైట్‌ని పోర్టుకి తరలించడం సులువు అవుతుంది. కాబట్టి ఖమ్మం ను ఒక గ్రానైట్ హబ్‌గా ప్రకటించి ప్రోత్సహించే విధంగా ఈ కొత్త పారిశ్రామిక విధానంలో ఆలోచించాలని కోరుతున్నాను. ఈ సలహాలు, సూచనలు ఇవ్వడానికి అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ కొత్త పాలసీ ద్వారా మన తెలంగాణ రాష్ట్రం స్వయంసమృద్ధి సాధించి నూతన ఉపాధి అవకాశాలు పెరగడానికి తీసుకుంటున్న ప్రతి మంచి చర్యకి మా మద్దతు ఉంటుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

4.30 సా. డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్): మేడమ్ స్పీకర్, మొట్టమొదటి సారిగా గౌరవ ముఖ్యమంత్రి గారిని నేను భారతీయ జనతా పార్టీ తరపున హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. వారు ఒక మంచి ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో పారిశ్రామికాభివృద్ధి ఎంతో అవసరమని పరిశ్రమల అభివృద్ధి జరగాలంటే పెద్ద ఎత్తున ఇక్కడ పారిశ్రామికవేత్తలను మనం ఆకట్టుకునే ప్రయత్నం చేయాలనే ఉద్దేశ్యంతో I would like to appreciate the concern of our Hon'ble Chief Minister towards the Industries and Industrialists. ఎందుకంటే నమ్మెఖ్య రాష్ట్రంలో పరిశ్రమలంటే అదేదో మనకు సంబంధం లేదు, మన ప్రమేయం లేదనే భావన అందరిలో కలిగింది.

కొత్త రాష్ట్రంలో కొత్త పరిశ్రమల స్థాపనకు ఒక సరళీకృత విధానాలను అవలంభించడానికి ఒక బిల్లు ఏదైతే ప్రవేశ పెట్టారో, ఈ పరిశ్రమల అనుమతులను సరళీకృతం చేయడమే కాకుండా, పరిశ్రమల అనుమతుల జారీలో కూడా ఒక transparency, జాప్యాన్ని నివారణ చేసేందుకు సంబంధిత సంస్థలు, అధికారులు కూడా బాధ్యతాయుతంగా accountability ఉండే విధంగా వారు గతంలో ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ సింగిల్ విండో చట్టం–2002ను తెలంగాణ ప్రాజెక్టు ఆమోద మరియు స్వయం ధృవీకరణ పద్ధతి (Telangana TS-iPASS 2014) అని. మరీ ముఖ్యంగా స్వీయ ధృవీకరణ (Self Certification) అనేటువంటి దానికి ఆస్కారం కల్పించడం. పాత చట్టాన్ని రద్దు చేసి కొత్త చట్టం తీసుకురావడానికి ప్రయత్నం చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు సింగాపూర్, గుజరాత్ తరహా ఈ

పారిశ్రామిక విధానాల సమగ్ర అధ్యయనం చేసిన తరువాతనే, పారిశ్రామికవేత్తలతో తరచూ సమావేశాలు నిర్వహణ తరువాత ఒక జీరో corruption, ఒక transparent విధానాన్ని తీసుకొస్తే, పరిశ్రమలు స్థాపించడానికి ఒక అనువైన వాతావరణం investors friendly అనండి లేదా industries friendly అనేటువంటి ఒక concept తో తీసుకువచ్చినందుకు అభినందిస్తూ, అందులో నేను రెండు, మూడు సవరణలు కూడా గౌరవ స్పీకర్ గారికి ఇచ్చిన లేఖలో ప్రస్తావించడం జరిగింది.

ముఖ్యంగా పరిశ్రమల స్థాపనలో అనుమతులు, అనుమతుల్లో సరళీకరణ మాత్రమే కాకుండా ప్రధానంగా రెండు అంశాలు అందులో ఒకటి finances, రెండవది infrastructure. ఈ ఫైనాన్సింగ్‌లో కూడా ప్రభుత్వం వద్దనుండి వచ్చే రాయితీలు, సబ్సిడీలు లేదా tax reliefs ఏవైతే ఉన్నాయో అవి కూడా మనం పరిగణలోకి తీసుకోవాల్సి వస్తుంది.

అదే రకంగా infrastructure కి వచ్చినప్పుడు భూమి కేటాయింపు ఏదైతే ఉన్నదో, అదేరకంగా విద్యుత్ గురించి గౌరవ సభ్యురాలు అడగడం, గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా కూలంకషంగా విద్యుత్ సమృద్ధిని సాధించుకునే ప్రయత్నంలో ఎలా ముందుకు పోతున్నామనే దానిమీద కూడా చెప్పారు. But, I don't want to go into the details. But at the same time, captive generation అనేది పెద్ద, పెద్ద పరిశ్రమలకే కనబడుతుంది. కాబట్టి చిన్న, చిన్న పరిశ్రమలైన వాటికి కూడా captive generation కి ప్రభుత్వం తరపున ఏమైనా అవకాశాలు, రాయితీలు కల్పించే ప్రయత్నం మనవైపు నుంచి కూడా ఆలోచన చేసినట్లయితే బాగుంటుంది.

అదే రకంగా రోడ్స్ విషయంలో కూడా ప్రభుత్వం తరపున ఏరకంగా సదుపాయాలు కల్పిస్తారనే అంశం. ఇటీవల కేంద్ర మంత్రి వర్యులు శ్రీ కల్రాజ్ మిశ్రా గారు హైదరాబాద్‌కు వచ్చినప్పుడు ఎమ్ఎస్ఎంఈ వారితో చిన్న సమావేశం ఏర్పాటు చేశారు. micro and small scale industries ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి చిన్న పారిశ్రామిక వేత్తలకు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కూడా రాయితీలు, ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందనే విషయాన్ని వారు స్పష్టంగా చెప్పడం జరిగింది.

పారిశ్రామిక బడ్జెట్‌ను ప్రణాళికేతర బడ్జెట్‌లో తీసుకున్నట్లుగా ఉంది. దానిని ప్లాన్ బడ్జెట్‌లో పొందుపరుస్తే బాగుంటుందనేది నా ఆలోచన.

మీరిచ్చిన పారిశ్రామిక విధానాన్ని చాలా లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. దీన్ని గ్లాన్స్‌గా మేము చూసినప్పుడు, దానిలో రెండు, మూడు విషయాలు చూస్తే, వాస్తవంగా పరిశ్రమల అధినేతలైన ఫ్యాప్సీ, "డిక్కీ" తదితర అధినేతలు ఎవరైతే ఉన్నారో వారితో ఇంకా కూలంకషంగా చర్చించి ఇంకా కొన్ని మార్పులు తీసుకువస్తే బాగుంటుందనేది నా ఆలోచన.

ముఖ్యంగా హైదరాబాద్‌లో బల్క్ డ్రగ్స్ వంటి పరిశ్రమలు స్థాపించడానికి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. వాటికి కూడా కావాల్సిన సదుపాయాలు కల్పించాలని కోరుతున్నాను. అలాగే డిఫెన్స్ ఓరియంటెడ్ పరిశ్రమలైన DRDL, DRDO తదితర సంస్థలు పెద్దఎత్తున హైదరాబాద్‌లో ఉన్నాయి. కాబట్టి వాటికి అనుబంధంగా చిన్న, చిన్న సంస్థలు ఏవైతే ఉన్నాయో వాటికి కూడా అవకాశాలివ్వాలి. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా minerally Telangana is very rich state. ఇక్కడ గ్రానైట్, లైమ్ స్టోన్, అమెతిస్ట్ ఇంకా కోరియాండమ్ కానివ్వండి ఇలా అనేక మినరల్స్ ఇక్కడ ఉన్నాయి. కాబట్టి దీనికి కావాల్సిన ప్రత్యేక పాలసీ కూడా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మంచి export quality minerals కరీంనగర్, నల్గొండ, మెదక్ లాంటి జిల్లాలలో ఉన్నాయి. కాబట్టి ఆయా జిల్లాలలో mineral industries ఎక్కువగా వచ్చేందుకు అస్కారం ఉంది. అలాగే Food processing and poultry మీద కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా, ముఖ్యంగా డిఫెన్స్ రంగంలో 49% FD తీసుకురావడం వల్ల పెట్టుబడులు రావాలని వారికి మార్గమం సుగమం చేయడం ఏదైతే ఉందో దానివల్ల డిఫెన్స్‌కి సంబంధించిన అనుబంధ సంస్థలకు ఎక్కువగా దోహపడుతుందనేది తెలియజేస్తున్నాను.

Textile park వరంగల్‌తోపాటు నల్గొండలోని పోచంపల్లి ప్రసిద్ధి గాంచినటువంటిది. ఒకప్పుడు అగ్గిపెట్టలో పట్టేటువంటి చీరను నేసి బహూకరించిన చరిత్ర పోచంపల్లికి ఉన్నది. కాబట్టి వారిమీద కూడా దృష్టిసారిస్తారని ఆశిస్తున్నాను. పరిశ్రమల పాలసీలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలైన ఎస్సీ/ఎస్టీ, మహిళలకు ప్రాధాన్యమిస్తున్నట్లుగా ప్రస్తావించడం జరిగింది. అదేవిధంగా మహిళల్లో కూడా ఎస్సీ/ఎస్టీ, బిసి వారికి కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా వారిని ప్రోత్సహించాలి. అలాగే ఔత్సాహిక బిసి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు కొన్ని రాయితీలు కల్పించే విషయంలో ప్రభుత్వం ఎక్కడో మిస్ అయినట్లు ఉంది. అందుకని బిసి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కూడా రాయితీలు కల్పించాలని, లేదంటే it

will send wrong signal. ఎందుకంటే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల్లో ఈయొక్క వర్గానికి సంబంధించిన వారు ఉన్నారు. కాబట్టి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలైన బిసిలను కూడా పరిశ్రమల్లో ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే, కేంద్ర ప్రభుత్వమే PMEGP క్రింద బిసిలను టార్గెట్‌చేసుకొని 27 శాతం రాయితీలు ఇస్తున్నారు. దానికి అనుగుణంగా రాష్ట్రం కూడా కొన్ని నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లుగా, provisional certificates గాని, provisional permissions గాని ఇవన్నీ అయిన తరువాత ఫైనల్‌గా రిజిస్ట్రేషన్ చేసే దానిలో ఇబ్బంది కలిగితే ఏరకంగా అనేది వారు వ్యక్తం చేశారు. అటువంటి అనుమానాలే అందరి సభ్యులకు ఉన్నాయి. కాబట్టి దానిమీద కూడా దృష్టిపెట్టాలి. అన్ని శాఖలకి సంబంధించి self certification క్రింద నోడల్ ఏజెన్సీకి ఇస్తే, నోడల్ ఏజెన్సీయే అన్ని శాఖలకి పంపించి క్లియరెన్స్ తీసుకుంటుందని తెలిపారు. ఈ self certification లో ఏమైనా లోపాలంటే ఇన్వెస్టర్స్ గాని, పరిశ్రమలు పెట్టేటువంటి వ్యక్తులు సంబంధిత శాఖతో సంప్రదించాలనేటువంటిది బిల్లులో పొందుపరచినట్లుగా చూశాను. కాని, అది unnecessary గా ఇబ్బందులు కలుగజేస్తుంది. కాబట్టి అలా కాకుండా డైరెక్టుగా total responsibility నోడల్ ఏజెన్సీ మీదనే ఉండాలి. అలా కాకుండా ఎవరైతే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ఉన్నారో వారు నేరుగా సంబంధిత శాఖతో సంప్రదింపులు అనేది ఉంటే, we are opening the gates again to the corruption. కాబట్టి దయచేసి subject to correction, I have gone through the bill. మీరు దానిని కరెక్ట్ చేయాల్సిందిగా కోరుతున్నాను. రాష్ట్రంలో స్థాపించే మొత్తం పరిశ్రమలలో 10శాతం కేంద్రానికి సంబంధించినవి ప్లాస్టిక్ పరిశ్రమలు కానివ్వండి, పొల్యూషన్ పరిశ్రమలు కానివ్వండి ఏవైతే ఉన్నాయో వాటికి సంబంధించిన క్లియరెన్స్‌లో కేంద్రం నుండి జాప్యం జరిగినప్పుడు టోటల్‌గా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలదే బాధ్యతే కాకుండా let the nodal agency take clearance from the Government of India. అప్పుడే వారికి ఒక విశ్వాసం కలుగుతుంది. తప్పితే మళ్లీ కేంద్ర ప్రభుత్వం దగ్గర ఔత్సాహిక పారిశ్రామిక వేత్తనే బాధ్యత తీసుకోవాలంటే వారిని నీరు గార్చే ప్రయత్నం అవుతుంది. కాబట్టి, దయచేసి ఆ కోణంలో కూడా ఆలోచన చేయాలని, మొత్తం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన clearances విషయంలో నోడల్ ఏజెన్సీనే బాధ్యత తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మేడమ్ గారు ఈ బిల్లుకు సంబంధించి రెండు, మూడు సవరణలు ఇచ్చాను. ఒకటి ఈ బిల్లులో ఉన్నటువంటి Chapter-II, Serial No. iv లో 9th clause. Powers and functions of the Committee from time to time. But, this subject of powers and functions of the Committee should not be just from time to time and I think it will be a better suggestion. కేవలం time to time అనేది కమిటీకి ఒదిలేస్తే మన ప్రమేయం లేకుండా ఇబ్బంది కలిగే పరిస్థితి ఉంది. రెండవది, Clause VII, Chapter-II లో the definition of the mega project is given. The definition of the mega project should be described in the annexure of the application form and in prescribed form. స్పెసిఫిక్‌గా మెగా ప్రాజెక్టు అనేది టోటల్‌గా డిఫైన్ చేసేసి దానిని మీరు అప్లికేషన్ ఫామ్‌తో ఇస్తే గాని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఉండేటువంటి ఇబ్బందులు ఉండవు.

మొదటిసారిగా మనం ఈ బిల్లును తీసుకువస్తున్నాం కాబట్టి లోతుగా స్టడీ చేసి ఈబిల్లును తీసుకురాకపోతే it may lead to confusion. ఇప్పటికి కూడా ఈ బిల్లు యొక్క ముఖ్యాంశాలు పత్రికల్లో వచ్చిన తరువాత ఫిక్కీ గాని డిక్కీ వంటి సంస్థలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి, what I suggest is ఈయొక్క బిల్లును comprehensive గా తయారు చేయడానికి పూర్తి స్థాయిలో దీనిని చర్చించి full-fledged గా బిల్లు తయారు చేయడానికి ఒక సెలెక్ట్ కమిటీకి ఈ యొక్క బిల్లును పంపించి ఆ తరువాత వచ్చే బడ్జెట్ సమావేశంలో బిల్లును ఆమోదింపచేసుకోవాలి తప్పితే, మనమేదో హడావిడిగా, ఆదరాబాదరగా ఈబిల్లును ఈరోజు ఆమోదం చేసుకొని దీనిమీద అనేకమైనటువంటి అనుమానాలకు తావివ్వకుండా క్లాజ్‌లు మార్చేటువంటి ప్రయత్నం చేయకుండా, it is a matter of two months. కాబట్టి, Madam, మా పార్టీ నుండి I am requesting the Government that this Bill be referred to Select Committee. It is my suggestion and it is up to the Government.

ఈరోజు కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి చట్టాలు కూడా కత్తికి రెండు వైపుల పదునుండే విధంగా ఎప్పుడో బ్రిటీష్ కాలంలో తయారు చేసుకున్న చట్టాలు. కాబట్టి ఆ చట్టాలను సమూలంగా మార్చాలని భారత ప్రధానమంత్రి గారైన శ్రీ నరేంద్ర మోడి గారు చట్టాలలో, Labour Laws లలో అనేక రిఫామ్స్, మార్పులు

తీసుకువస్తున్నారు. Industries, Investors friendlyగా ఉండడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఔజు పట్టినటువంటి చట్టాలను మార్పించే ప్రయత్నం జరుగుతున్నది. కాబట్టి, ప్రధానమంత్రి గారు కూడా దీనిమీద ప్రత్యేకమైన దృష్టి సారించారు. కాబట్టి, మనం కూడా మన ప్రాంతాల్లో ఏవి best acts మనకు దోహదపడుతాయో అనేది ఆలోచించాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఇంకా ఇటువంటి సరళీకృత విధానాలతోపాటు investors ని అట్రాక్ట్ చేసేటువంటి financial and infrastructure లాంటి అంశాల్లో మంచి విధానాలు పొందుపరచాలని కోరుతున్నాను.

తెలంగాణ మినరల్లీ రిచ్ స్టేట్ కాబట్టి, ఇక్కడికి పెద్దఎత్తున పరిశ్రమలు రావాలని కోరుతూ అందుకు మావైపు నుండి కూడా సహకారం ఉంటుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

4.45 సా. SRI AHMED BIN ABDULLAH BALALA (MALAKPET): Madam, we welcome the new industrial policy framework for Telangana State unveiled by the TRS Government. I share the view that the whole potential of industrialization will help in fulfilling the dreams and the aspirations of the Telangana people. The new industrial policy framework seeks to provide a hustle-free and gap-free business environment since industrial development requires large-scale private sector participation and in this, the Government would need to play the role of facilitator. Madam, the new policy would help the existing industries become more competitive and attract new national and international investments in the industries' sector. The Telangana Government has also identified 14 centres as trust areas. They include Pharmaceuticals, Jute, Hardware, Engineering, Food Processing, Automobile, Textile, Plastic, Fast moving consumer goods, Engineering, Jewellery, Minerals, Wood based industries.

میڈم! اس سے پہلے منسٹر صاحب سے یہاں پر پوچھا گیا تھا۔ انہوں نے کہا تھا کہ آنے والے سال میں 2000 میگاواٹ پاور ایک سال میں ہم کو ملے گا، کیا اس کی وجہ سے ہم چوبیس گھنٹے برقی فراہم کرسکیں گے؟ منسٹر صاحب نے کہا تھا کہ جتنا requirement ہے، اس کے حساب سے ہم دیں گے۔ جس طریقہ سے آپ جانتے ہیں کہ گزشتہ حکومت نے بھی industrial sector کے اندر آئی ٹی پالیسی بنائی، اس پر کئی لوگوں کو زمین الاٹ کی گئی، اور ابھی بھی تمام چیزیں ہاؤز کے سامنے آئی ہیں کہ تمام زمینات کا کس طریقہ سے misuse ہوا۔

However, we have seen how land allotments and the provisions of other incentives were misused during the previous regime. A large number of irregularities have taken place in the allotment of lands previously. MOUs and other agreements for Illegal utilization of lands were reached previously and allotment of lands for commercial purposes was made instead of industrial ventures by the previous regime.

یہ چیز نہیں ہونی چاہئے، اس کے لئے حکومت جو بہتر کام کرسکے، وہ اچھا ہوگا۔

Madam, the Hon'ble Chief Minister has referred to the salient features of the TS-iPASS Policy. He has also referred to the power situation in the State a few days ago.

ہمارے پنچایت راج منسٹر کے ٹی آر صاحب نے کہا تھا، میڈم، میں نے آپ کو بتایا کہ کس طریقہ سے کام ہوگا۔۔۔

As per the existing new industrial policy in so far as it related to S.Cs and S.Ts they would be encouraged to establish industries in Telangana State and provided necessary training and margin money for raising loans and setting up of units. Similarly, women should be encouraged. We demand that the Minorities also should be provided intensive margin money and training on par with the S.Cs and S.Ts to establish industries.

Madam, as per the Sachaar Committee Report and Justice Ranganath Misra Committee Report the Muslim community is more backward than any other community of S.C or S.T or B.C.

تو میں چاہوں گا کہ حکومت اس پر بھی غور کرے تاکہ دوسروں کو جو benefits دئے جارہے ہیں، اقلیتوں کو بھی on par with others، وہ benefits ملیں۔

The Bill seeks to create a Telangana State wide incentives facilities at the State level to be charged by the Chief Secretary to deal with the clearances of mega projects. The District Level Committees will clear projects other than the mega projects under the similar system.

According to the Bill the Officials will be liable for punishment if they fail to comply with the provisions of the law.

یہ تمام چیزیں جو لائی گئی ہیں، ہم صرف ایک ہی مطالبہ کرتے ہیں کہ ایس سی، ایس ٹی اور دوسرے لوگوں کو جو سہولتیں دی جارہی ہیں، یہاں پر مسلمانوں کو بھی وہی سہولتیں دی جائیں۔ ہم اس بل کی تائید کرتے ہیں۔ شکریہ۔

శ్రీ జి. కిషోర్ కుమార్ (తుంగతుర్తి): అధ్యక్షా, ఒక ఆహ్లాదపూరితమైన వాతావరణంలో, ఆదర్శంతో కూడుకున్నటువంటి ఒక బిల్లుకు సంబంధించిన చర్చలో పాల్గొనేటటువంటి అవకాశాన్ని కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. క్రొత్త పారిశ్రామిక విధానాన్ని తెలంగాణా ప్రియాంబుల్‌లో పొందుపరుస్తూ, ఒక చిత్తశుద్ధితో కూడుకున్న పదజాలాన్ని ఉపయోగిస్తూ, మాకున్నటువంటి కన్‌సర్న్ తెలియజేయడం కోసం ఒక పారిశ్రామిక విజన్‌గా తెలంగాణా ప్రభుత్వం ముందుకు వచ్చింది. 'నవీకరణకు పరిశోధన, పరిశ్రమకు నవీకరణ, అభ్యున్నతికి పరిశ్రమ' అనేటటువంటి తెలంగాణా పారిశ్రామికీకరణ విజన్‌ని సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లు -ఈ తెలంగాణా రాష్ట్రంకోసం, 2014వ సంవత్సరానికి గాను, నూతన పారిశ్రామిక విధాన రూపకల్పనకు ప్రధానంగా -ఈ నూతన విధానానికి నేను వారికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రతివిషయాన్ని స్పష్టమైన అవగాహనతో అధ్యయనం చేసిన తరువాత మాత్రమే ఆ పాలసీని ముందుకు తీసుకువచ్చి చర్చకు ఆహ్వానించి, ప్రతిపక్షాలు ఇచ్చే సలహాలు, సూచనలను కూడా ముందుకు తీసుకుపోతున్న సందర్భాన్ని మనం ఇప్పుడు చూస్తున్నాం. ఎందుకంటే, ఇప్పటివరకూ జరిగిన చర్చను చూస్తే మనకు అర్థమవుతోంది. -ఈ పాలసీ తయారుచేసినటువంటి సందర్భంలోనే పరిశ్రమలకు సంబంధించిన సంస్థలు ఫిక్కీ, డిక్కీ మొదలైన సంస్థల అధికారులతో సమావేశమై దాదాపు వారితో 5 గంటల సేపు చర్చలు జరిపిన తరువాత, వారు ఇచ్చిన సలహాలు, సూచనలను ఇందులో పొందుపరుస్తూ, ఒక చట్టాన్ని చేయడానికి బిల్లును రూపొందించి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వెంటనే, వారికి, -ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందనే విషయాన్ని -ఈ సభ ద్వారా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. తెలంగాణా ప్రభుత్వం నూతన పాలసీ విధానం ద్వారా -ఈ రాష్ట్రంలోనూ, దేశంలోనూ, ప్రపంచ దృష్టిని ఆకర్షించి ఇక్కడకు వచ్చే పెట్టుబడిదారులు శంషాబాద్ విమానాశ్రయంలో దిగంగానే వారికి ఒక ఎర్ర తివాచీ పరచి ముఖ్యమంత్రి కార్యాలయానికి తీసుకువచ్చి, వారికి కావలసిన అన్ని అనుమతులను ఇచ్చి, వారు తక్షణమే ఇక్కడ పరిశ్రమలను ప్రారంభించేవిధంగా మరియు సరళీకృతమైన విధానాలను తీసువస్తామని ఇందులో పొందుపరచారు. అందుకు మేము ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాము. ఎందుకంటే, గత ప్రభుత్వాలలో జరిగిన తప్పిదాలను చూస్తున్నాము కాబట్టి, అవి పునరావృతం కాకుండా, దాదాపు 7 లక్షల చిన్న తరహా పరిశ్రమలు సంయుక్తరాష్ట్రంలో అనగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు తెలంగాణాలో 4 లక్షల చిన్నతరహా పరిశ్రమల ద్వారా సుమారు 24 లక్షల మంది వాటి ద్వారా ఉపాధి పొందుతుండే అవకాశం ఉండేది. కానీ, గతంలో ఉన్న ప్రభుత్వాలు పూర్తిగా వందకు వందశాతం విద్యుత్తు ఇచ్చే అవకాశం ఉందని, పారిశ్రామిక వేత్తలను పరిశ్రమలను ప్రారంభించమని చెప్పి, తరువాత విద్యుత్తును సకాలంలో ఇవ్వకపోవడం వల్ల, దాదాపు 3 సంవత్సరాల కాలంలోనే 55 వేల కోట్ల నాన్ పెర్‌ఫార్మింగ్ అస్సెట్సుగా మిగిలిపోయిన విషయాన్ని కూడా నేను సభ ముందుకు తీసుకువస్తున్నాను. గతంలో విద్యుత్తును ఇస్తామని చెప్పినప్పుడు దానిని కేవలం మీరు 60 శాతానికి వాడుకోవాలని చెప్పి, అంతకుమించి వాడుకుంటే వారికి ఫైన్ వేస్తామని చెప్పి, వందశాతం విద్యుత్తును ఉపయోగించిన అన్ని కంపెనీలకు 5 రెట్ల పెనాల్టీ విధించిన సందర్భాన్ని కూడా నేను -ఈ సందర్భంగా మీ ద్వారా అందరి దృష్టికి తీసుకువస్తున్నాను. అలా 5 రెట్ల పెనాల్టీ విధించిన కంపెనీల యాజమాన్యంతో చర్చలు జరిపిన సందర్భంలో ముఖ్యమంత్రిగారి దృష్టికి -ఈ విషయాన్ని తీసుకువస్తే, ఇప్పటివరకూ పెనాల్టీ కట్టిన వాటికి నేను ఏమీ సహాయం చేయలేను కానీ, పెండింగులో ఉన్నటువంటి వాటికి నేను సహాయం చేస్తానని, అవి ఎంతవరకూ ఉన్నాయో చెప్పమంటే సుమారు రూ.82కోట్లు పెనాల్టీలు ఉన్నాయని చెపితే, వాటన్నింటినీ మాఫీ చేస్తానని వారి ముందరే కేసిఆర్‌గారు సంతకం పెట్టారు. పారిశ్రామిక విధానం పట్ల వారికున్న చిత్తశుద్ధిని -ఈ సందర్భంగా తమ ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. -ఈ చర్య ద్వారా వరంగల్‌లో ఉన్న జిన్నింగ్ మిల్స్‌ను, ఖమ్మం జిల్లాలోని గ్రానైట్ మిల్స్‌కు ప్రధానంగా లాభం జరిగిన విషయాన్ని తమ ద్వారా -ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. గత ప్రభుత్వం విడిచి వెళ్ళిన దాదాపు రూ.600కోట్ల పైబడిన బకాయిలను కూడా -ఈ ప్రభుత్వం చెల్లించిందని ఇంతకుముందే గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్సుమెంటు విషయమై గత ప్రభుత్వం వదిలివెళ్ళిన బకాయిలను కూడా మనమే చెల్లించే పరిస్థితి ఉందని మనకు ఆ కమిట్‌మెంటు, ముందుకుపోయే చిత్తశుద్ధి మనకుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. బడ్జెట్‌లో రూపొందించిన వైనాన్ని కూడా ఇంతకుముందే ముఖ్యమంత్రిగారు

వివరించిన సందర్భం, ఎఫ్‌డిఐ కల్పిస్తున్న 49శాతం అవకాశాన్ని, డిఫెన్సులో కల్పిస్తున్న అంశాలను స్పష్టంగా వివరిస్తూ, వాటిలో ఉన్న అంశాలను మనం ఉపయోగించుకోవడానికి మనకున్న సౌకర్యాలను స్పష్టంగావివరించడమే కాకుండా, ఫార్మాసిటీని హైదరాబాదులో నెలకొల్పడమే కాకుండా, వరంగల్‌లో టెక్స్‌టైల్ పార్క్‌ను ఏర్పాటు చేయడం తద్వారా 5 లక్షల పవర్‌లూమ్స్‌ను ఏర్పాటు చేసి, అందరికీ ఉపాధి కల్పిస్తామని అన్నారు. అలాగే, మొదటి, రెండవ విడతలలో హైదరాబాదు నుంచి వరంగల్, నాగపూర్, బెంగుళూరు, మంచిర్యాల, నల్గొండ, ఖమ్మంలలో కారిడార్లను కూడా ఏర్పాటుచేస్తామని చెప్పినందుకు నల్గొండ జిల్లా బిడ్డగా మీ అందరి సమక్షంలో వారికి నా ప్రత్యేకమైన ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఇక పరిశ్రమలకు సంబంధించి ఏకగవాక్ష విధానాలను తీసుకువచ్చామని గౌరవ సభ్యురాలు డా. జె. గీతారెడ్డిగారు చెప్పారు, వాస్తవమే. గత ప్రభుత్వంలో పాలసీలు ఉన్నాయని చెప్పినప్పటికీ, అవి ఏ మేరకు అమలయ్యాయి? ప్రజలకు ఎంతవరకూ అందుబాటులోకి వచ్చాయో ఒకసారి పరిగణనలోకి తీసుకోవాలని తమద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే, ఈ సందర్భంలో మీకందరికీ తెలిసిన విషయమే అయినప్పటికీ ఒక విషయాన్ని చెపుతున్నాను. ప్రముఖ రచయిత్రి శ్రీమతి రంగనాయకమ్మగారు కవయిత్రి, కుట్ర అని 4,5 పేజీల ఒక చిన్న పుస్తకం వ్రాశారు. అందులో రాజ్యాన్ని కూల్చడం కోసం ఒక విప్లవకారుడు రాజద్రోహానికి పాల్పడుతున్నాడని అతడిని అరెస్టు చేసి, కోర్టులో ప్రవేశపెట్టిన తరువాత మేము ప్రభుత్వం తరపున న్యాయవాదిని ఇవ్వాలా, లేక మీరే ఎవరైనా న్యాయవాదిని ఏర్పాటు చేస్తారా అని అడిగితే, నేనే వాదించుకుంటానని అంటే దాదాపు నాలుగురోజుల పాటు చర్చలు జరుగుతాయి. ఆ చర్చలలో రాజద్రోహానికి పాల్పడినటువంటి వ్యక్తి మాట్లాడుతున్న సందర్భంలో నాలుగు రోజులు గడచిన తరువాత తీర్పు ఇస్తున్న జడ్జిగారు మాట్లాడుతూ, ఇందులో ఇతను రాజద్రోహానికి పాల్పడుతున్నట్లు నాకు ఎలాంటి అనుమానం లేదు. ఎందుకంటే, ఈ నాలుగురోజులు అతను మాట్లాడిన పదజాలం – ప్రగతిశీల, ప్రజాస్వామిక, సామ్యవాద, లౌకిక మొదలైన రకరకాల పదాలు నాకే అర్థం కావడం లేదని, ఈ మాటల ద్వారా ప్రజానీకాన్ని ప్రభావితం చేసి, వారిలో విప్లవానిన తీసుకువచ్చి, రాజద్రోహానికి పాల్పడతాని అనుకోవడం లేదు కాబట్టి, ఈయనకి శిక్షవేయవలసిన అవసరం లేదు కానీ, ఈయన ప్రజలలో ఉన్న భాష మాట్లాడకుండా, వేరే భాష మాట్లాడుతున్నాడు కాబట్టి, ఈ భాషను తెలుసుకోవాలని నేను జైలుకు పంపుతున్నానని జడ్జిగారు అన్నారు. ఇది ఆ పుస్తకంలో ఉన్న సారాంశం. ఈరోజు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, స్కీముల గురించి గౌరవ సభ్యులు డా. జె. గీతారెడ్డిగారు చెప్పింది వాస్తవమే కానీ, అది వారికి, ప్రజలకు, అర్థంకాలేదు, అగమ్యగోచరంగా ఉంది, ఇది వాస్తవం.

(అంతరాయం)

ఈ పరిస్థితుల నుంచి సరళీకృత పరిస్థితులకు ఈరోజున ముఖ్యమంత్రిగారు ఈ చట్టం ద్వారా తెలంగాణా ప్రజలకు అనుకూలంగా, తెలంగాణా పారిశ్రామిక విధానాలకు, పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా ప్రపంచ దృష్టిని ఆకర్షించే విధంగా ఈ పాలసీని తీసుకువస్తున్నందుకు వారిని అభినందిస్తున్నాను. ఇందాక వరంగల్ టెక్స్‌టైల్ ప్రాజెక్టును ఏ విధంగా ముందుకు తీసుకువెడతామన్నారో, అదేవిధంగా పోచంపల్లి గురించి ఇంతకుముందే గౌరవ సభ్యులు లక్ష్మణ్‌గారు చెప్పారు. అలాగే, గతంలో పోచంపల్లిలోని సంగనేరులో స్వయంగా ముఖ్యమంత్రిగారే స్వయంగా జోలెపట్టి, భిక్షాటన చేసి, కూలీకి వెళ్ళి దాదాపు రూ.3,50,000 సేకరించి, ఎవరైతే చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారో, వారి కుటుంబాలకు సహాయం చేసిన సందర్భాన్ని ఈ సందర్భంగా సభ ద్వారా తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇప్పటికే పోచంపల్లిలో టెక్స్‌టైల్ పార్కు ఉన్నప్పటికీ దానిని బలోపేతం చేస్తూ మరింత ముందుకు తీసుకువెళ్ళవలసిన ఆవశ్యకత ఉంది కాబట్టి, నేను కూడా తెలంగాణా బిడ్డగా ఈ సభ ద్వారా మరొకసారి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి చక్కటి పాలసీల ద్వారా ముందుకు తీసుకుపోతున్న సందర్భం కనపడుతున్నది. గతంలో ఎస్సీ, ఎస్టీలకు చాలా గొప్ప పాలసీలు అని చెప్పారు కానీ, అవి ఎక్కడా అమలుకు నోచుకోలేదు. వారికి సబ్సిడీలు, లోన్లు ఇస్తామని చెపుతూనే, వారు పెట్టుబళ్ళు పెట్టి, ముదంకు వచ్చిన తరువాత మీరు ఎక్కువ పెట్టుబడి పెట్టారు కాబట్టి, ఇది ఈ పరిధిలోనికి రాని అంశమని, లేకపోతే రకరకాల కారణాలను చూపిస్తూ, వారిని ముందుకుపోనిచ్చే పరిస్థితులు ఉండేవి కావు. ఎస్సీ, ఎస్టీలు లబ్ధిపొందిన సందర్భాలను కూడా నేను ఎక్కడా చూడలేదని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. గత ప్రభుత్వాలు వారికి ఏ విధంగా చేశాయంటే, ఎస్సీ, ఎస్టీలు కోళ్ళ పరిశ్రమను పెట్టుకోవచ్చు కానీ, కోళ్ళ పెడ్డుకు లోను ఇస్తాము, కోళ్ళకు లోను ఇవ్వమని అంటారు. అలాగే డయరీ ఫాం పెట్టుకోవచ్చు. అందులో పెడ్డుకు లోను ఇచ్చి, గేదెలకు లోను ఇవ్వమని, సబ్సిడీలు ఇవ్వమని గత ప్రభుత్వాలు చెప్పేవి. అంటే గతంలో ఒక కన్‌ప్యూజన్‌లో ఉన్న పద్ధతి ఉండేది కాబట్టి ఈ ప్రభుత్వం గతంలో ఉన్న లోపాలను అధిగమిస్తూ ముందుకు పోవలసినవసరం ఎంతైనా ఉంది. ఇంతకుముందు పెద్దలు ఎస్. వెంకట వీరయ్యగారు

చెప్పినట్లుగా ఫ్యూయల్ విషయంలో 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని, జనరేటర్ల విషయంలో సబ్సిడీలు కానీ, లోన్లు కానీ లేవు. ముందుగా జనరేటర్ కొనుక్కోవడానికి సబ్సిడీ ఇచ్చిన తరువాత, జనరేటర్ వాడకంలో ఫ్యూయల్‌కు సంబంధించిన సబ్సిడీ ఇస్తే బావుంటుందనే ఆలోచనను కూడా తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. భారతదేశంలో ఎక్కడాలేనివిధంగా ఒక వినూత్నధోరణిలో వచ్చిన ఈ బిల్లును పూర్తిగా మా యొక్క ఆమోదం, సహాయసహకారాలు తెలియజేస్తూనే రానున్న రోజులలో ఎక్కువ బడ్జెట్, తక్కువ బడ్జెట్ ఎస్సీ, ఎస్టీలకు 25 పెట్టుకున్న తరువాతనే 75శాతం లోను ఇచ్చే అవకాశం ఉందని, అలా కాకుండా 10 శాతం పెట్టుకున్నప్పుడు కూడా 15 శాతం నగదును ప్రభుత్వమే చెల్లిస్తూ, గతంలో బ్యాంకులు, ఇతర సంస్థల ద్వారా ఇచ్చే లోన్లు కాకుండా, ప్రభుత్వమే నేరుగా ఎస్సీ, ఎస్టీలకు లోన్లు ఇచ్చి, మేము మీ అందరికీ సహకరిస్తామనే చిత్తశుద్ధిని, దళితుల పట్ల ఉన్న ప్రేమ, ఔదార్య గుణాన్ని ప్రదర్శించినందుకు మరొకసారి సభ ద్వారా ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సర్వీసు సెక్టార్లలోని అనుపత్రులలో కేవలం సబ్సిడీలకు పరిమితమవుతున్నాము కానీ, రూ.0.25 పైసలుతో కూడుకున్న లోను మాత్రం ఇవ్వడం లేదని ప్రధానంగా ఉన్నది కాబట్టి, కేవలం సబ్సిడీ కాకుండా, పరిశ్రమలకు సంబంధించిన రూ. 0.25 పైసలకు సంబంధించి వచ్చే వడ్డీతో కూడిన లోన్లు ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. అలాగే, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వివిధ రిఫార్మ్స్ కావచ్చు, ఇతర స్కీములు, వివిధ అంశాలు దాదాపు ఐదు సంవత్సరముల వరకు రూ.1.50పైసలకు రీయింబర్సుమెంట్లు వచ్చే విధంగా చేయాలని కోరుతున్నాను. ఇవన్నీ పెద్ద స్కీములు కాబట్టి, ప్రభుత్వం వీటిపైన కూడా దృష్టిపెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని తమ ద్వారా ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

5.00 సా. ఇతర పార్టీల సభ్యులకు గంటన్నర సమయం ఇచ్చారు.

వ్యాట్‌కి సంబంధించి అయిదేళ్ల వరకూ గవర్నమెంట్ వెసులుబాటు ఇస్తుందని చెప్పినందుకు ఆనందం వ్యక్తం చేస్తున్నాను. చిన్న తరహా పరిశ్రమలకు వ్యాట్‌లో అయిదేళ్ల వరకూ వంద శాతం, మీడియం పరిశ్రమలకు ఏడు సంవత్సరాల వరకూ డెబ్భై అయిదు శాతం వెసులుబాటు కల్పించడం వల్ల ఎస్.సి, ఎస్.టిలకు లబ్ధి చేకూరుతుందని మరొకసారి మీ దృష్టికి తీసుకొస్తున్నాను. వాటర్ గ్రిడ్‌కి సంబంధించి ప్రత్యేక ఆలోచన రావడం గొప్ప విషయమని మనవిచేస్తున్నాను. నూతన ఒరవడి సృష్టించే పారిశ్రామికవిధానాన్ని తీసుకొచ్చిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కమలాకర్ (కరీంనగర్) : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు కోసం యావత్ ప్రపంచం అంతా ఎదురుచూస్తుంది. దీని ద్వారా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు త్వరలోనే తెలంగాణాలో పయనించే అవకాశం ఉంది. నేను ఏమి చెప్పాలనుకున్నానో ఆ విషయాలు గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు కాబట్టి నిజంగా నాకు చాలా ఆనందంగా ఉంది. రెండు అంశాలు చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. ఒకటి ప్రశాంతమైనది, రెండవది భద్రత గలది. ఈ రెండూ సరిపోతాయని భావిస్తున్నాను. ఒక ఇండస్ట్రీ నెలకొల్పాలంటే ప్రశాంతమైన వాతావరణం ఉండాలి. మామూలుగా గ్రామాలలో ఇండస్ట్రీ స్థాపించాలంటే లోకల్ లీడర్లతో, కొంతమందితో ఇబ్బంది ఉంటుంది. ముఖ్యమంత్రి గారు భద్రత కల్పిస్తామని చెప్పారు. ఈ పాలసీతో రాబోయే కాలంలో తెలంగాణాలో ఎన్నో పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంది. ఏ బిడ్డ అయినా తాను పుట్టిన గడ్డను, తల్లిదండ్రులను వదిలిపెట్టడానికి ఇష్టపడరు. సమైక్య రాష్ట్రంలో, వచ్చే అవకాశాలను రానివ్వలేదు. సింగిల్ విండో సిస్టమ్ అని పెట్టారు. ఓక్స్‌వేగన్ వంటి పరిశ్రమలను రానివ్వకుండా చేయడం వల్ల తెలంగాణా బిడ్డలు ముంబై, సింగపూర్, దుబాయ్, అమెరికాకు వెళ్లి ఉద్యోగాలు చేయవలసి వస్తుంది. నా గడ్డ మీద నేను సేవ చేసుకోవాలి, నేను తెలంగాణా రాష్ట్రంలో ఇన్వెస్ట్‌మెంట్‌చేయాలనే ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. ఈ విధంగా తెలంగాణాలో ఇండస్ట్రీస్ నెలకొల్పడానికి అవకాశం ఉంది. మా కరీంనగర్ జిల్లా నుండి సారయ్య అనే వ్యక్తి ముంబైకి వెళ్లి శాంతి అనే స్టెయిన్‌లెస్ స్టీల్ కంపెనీ పెట్టాడు. ప్రస్తుతం అతని దగ్గర వెయ్యి మంది ఎంప్లాయిస్ పనిచేస్తున్నారు. అందులో 400 మంది కరీంనగర్ జిల్లాకు చెందినవారు. ఆయన ఈరోజు నాకు ఫోన్ చేశారు. ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన పాలసీ నచ్చితే తెలంగాణాలో శాంతి ఇండస్ట్రీస్‌ని నెలకొల్పుతామని చెప్పారు. ముంబైలో తన ఇండస్ట్రీలో 400 మందికి మాత్రమే తెలంగాణ వారికి ఉపాధి కల్పించాను మిగతా 600 మంది మహారాష్ట్రీయులే అని అన్నారు. అదే తెలంగాణాలో నెలకొల్పితే 1000 మంది తెలంగాణాకి చెందిన వారికే ఉపాధి దొరుకుతుందని అన్నారు. ముఖ్యమంత్రి గారు భద్రత కల్పిస్తామని చెప్పారు కాబట్టి కరీంనగర్ జిల్లాలో కంపెనీ పెట్టివెయ్యి మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. ఈ కెంపెనీ అనే కాదు. తెలంగాణ నుండి దుబాయ్, అమెరికాలకు వెళ్లి కంపెనీలు నెలకొల్పిన వారు ఈ పాలసీతో తెలంగాణాలో కంపెనీలు నెలకొల్పుతారని మనవిచేస్తున్నాను. గీతారెడ్డి, సంద్ర వెంకట వీరయ్య గారు, కిషోర్‌కుమార్ గారు మాట్లాడారు. గ్రానైట్ ఇండస్ట్రీస్ గురించి మాట్లాడారు. బెంగళూరును గ్రానైట్‌హబ్‌గా భావిస్తారు. మన దగ్గర

కంటే యాభై శాతం తక్కువ ప్రొడక్షన్ బెంగుళూరులో ఉంది. అసలైన హబ్ తెలంగాణ. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రం గ్రానైట్ హబ్‌గా ఉంటుందని భావిస్తున్నాను. ఈ విధంగా చాలా గ్రానైట్ పరిశ్రమలు వస్తాయి. తద్వారా సుమారు యాభై నుండి లక్ష మందికి ఉపాధి అవకాశాలు దొరికే అవకాశం ఉంటుంది. బంగారు తెలంగాణ బాటలో ఇది మొదటి మెట్టుగా భావిస్తున్నాను. గ్రానైట్ ఇండస్ట్రీకి సంబంధించి 80 శాతం ఎక్స్‌పోర్ట్ చేస్తాము. మనం ఫారెన్ కరెన్సీ మీద డిపెండ్ అవుతున్నాము. గ్రానైట్‌ని స్లాబ్స్‌లో కట్ చేస్తారు. గ్రానైట్ బ్లాక్స్‌కి ప్రపంచ దేశాలలో డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. గతంలో రైల్వే వేగన్స్ ద్వారా వాటిని పంపించే వాళ్లము. ఇప్పుడు ఆ విధమైన అవకాశం లేదు. ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని, యుద్ధ ట్యాంకర్లు, పెద్ద ట్యాంకర్లు తరలించడానికి ఉన్న ట్రాక్స్ మాదిరిగా వీటిని తీసుకెళ్లడానికి ట్రాక్స్ ప్రొవైడ్ చేస్తే బాగుంటుందని, గ్రానైట్ మొత్తం ఆ ట్రాక్స్ ద్వారా పోర్టులకు చేరిస్తే రోడ్లకు ఎటువంటి ఇబ్బంది ఉండదని మనవిచేస్తున్నాను. 14.5 శాతం సేల్స్ ట్యాక్స్ ఉంది. రాజస్థాన్‌లో ఉన్న విధంగా దానిని అయిదు శాతానికి కుదిస్తే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చే అవకాశం ఉందని తెలియజేస్తూ ఈ బిల్లును నేను సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : తెలంగాణ నూతన పారిశ్రామిక విధానానికి సంబంధించిన బిల్లుపై గీతారెడ్డి, వెంకట వీరయ్య, లక్ష్మణ్, బలాల, గడారి కిషోర్, కమలాకర్ గార్లు మంచి సలహాలు చెప్పారు. వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గీతారెడ్డి గారు పరిశ్రమల శాఖా మంత్రిగా పనిచేశారు కాబట్టి వారు మంచి సలహాలు ఇచ్చారు. వారికున్న ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పారు. జినోమ్‌వ్యాలీ బయోటెక్ ఇండస్ట్రీస్ నేను ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో ఉంది. దానిని ఇంకా అభివృద్ధి చేయాలని అన్నారు. తప్పకుండా దానిని ప్రోత్సహిస్తామని గీతారెడ్డి గారికి మనవిచేస్తున్నాను. జహీరాబాద్‌లో అద్భుతంగా పరిశ్రమలు వస్తున్నాయి, నిమ్స్ కూడా ఉంది. ఈ మధ్య కాలంలో మహేంద్ర ట్రాక్టర్ కంపెనీ లక్ష ట్రాక్టర్లు ఉత్పత్తి చేయాలని అనుకుంటుంది. ఫిబ్రవరిలో దాని ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానించారు.

డా.జె.గీత : మహేంద్ర ట్రాక్టర్ కంపెనీ ఆల్‌రెడీ వచ్చింది. లక్ష ట్రాక్టర్లు ఉత్పత్తి చేసే ఇండస్ట్రీ గతంలో వచ్చింది. ఇంకా ఎక్స్‌పాన్షన్‌కి వెళ్తున్నారేమో క్లారిఫై చెయ్యాలి. నిమ్స్‌కి సంబంధించి ల్యాండ్స్ ఆల్‌రెడీ ఐడెంటిఫై చేసాము. ముఖ్యమంత్రి గారు దానిని ముందుకు తీసుకెళ్లాలి.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, Whatever good is there in the past, whatever is required, whatever is encouraging, ఏదైనాసరే 100 percent మేము ముందుకు తీసుకెళ్తాము. అందులో అనుమానం అక్కరలేదు. వెంకట వీరయ్య గారు కర్నాటక గ్రానైట్ పరిశ్రమలకు సంబంధించి, డీజిల్ రాయితీల గురించి మాట్లాడారు. డీజిల్ రాయితీ ఇవ్వాలంటే కొంచెం ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుంది. అయినప్పటికీ ఖమ్మం జిల్లాలో చాలా ఎక్కువ మందికి గ్రానైట్ ఇండస్ట్రీ ఉపాధి కల్పిస్తుంది. అదొక ప్రత్యేకమైన ఇండస్ట్రీ. ఇందాక గంగుల కమలాకర్ గారు మాట్లాడారు. ఒకొక్క ఇండస్ట్రీ 60-70 మందికి ఉపాధి కల్పించే అవకాశాలున్నాయి. అన్ని రకాలుగా ప్రభుత్వం sympethatic గా ఉంటుంది. రూల్స్ ఫ్రేమ్ చేసేటప్పుడు దానిని దృష్టిలో పెట్టుకుంటామని మనవిచేస్తున్నాము. అదే విధంగా competent authorityకి ఉండే పవర్స్ దుర్వినియోగం కాకుండా చూడాలని వెంకట వీరయ్య గారు చెప్పారు. పొలిటికల్ ఇండల్జెన్స్ తగ్గించాలనే ఉద్దేశ్యంతో ఫ్ సెక్రటరీ అధ్యక్షతన, ఇండస్ట్రీస్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఇతర సీనియర్ సెక్రటరీలతో కమిటీని ఏర్పాటు చేసాము. బాధ్యత కలిగిన వ్యక్తులు కమిటీలో ఉంటారు. అధికారులు జవాబుదారీతనంతో ఉంటారు కాబట్టి ఆ విధంగా చేస్తున్నాము. అవ సరమైన సందర్భంలో ముఖ్యమంత్రి, ప్రతిపక్షనాయకుడు ఇతర ముఖ్యులు కూర్చొని వాళ్లను ఎంకరేజ్ చెయ్యాలనే ఉద్దేశ్యంతో ఆ విధంగా పెట్టాము. డెఫినెట్‌గా ఎన్సూర్ చేస్తాము. గతంలో జరిగిన పొరపాట్లు ఇప్పుడు జరగకుండా చూస్తామని చెబుతున్నాను. మిత్రులు వెంకటవీరయ్య గారు, కమలాకర్ గారు చెప్పారు. రాజస్థాన్‌లో అయిదు శాతం వ్యాట్ ఉంది, మన దగ్గర 14.5 శాతం ఉందని అన్నారు. ఇది వాస్తవం. రాజస్థాన్ గ్రానైట్ ఇండస్ట్రీస్‌కి, మన గ్రానైట్ ఇండస్ట్రీస్‌కి తేడా ఉంది. అక్కడ మార్బుల్ కాస్ట్ ఎక్కువగా ఉంటుంది. కొన్ని వందల సంవత్సరాల నుండి అక్కడ మార్బుల్‌ని వెలికి తీస్తున్నారు. మొగల్ రాజుల కాలం నుండీ మార్బుల్ తీస్తున్నారు. పార్లమెంట్ భవన నిర్మాణంలో కూడా మనకు కనిపిస్తుంది. వాళ్ల రాష్ట్రానికి అది ప్రత్యేక నిధి. దాని పరిర క్షణ కోసం స్పెషల్ ఇన్సెంటివ్ ఇచ్చారు. మన దగ్గర డిఫరెంట్ గ్రానైట్ ఉంది. కరీంనగర్‌లో ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ గ్రానైట్ ఉంది. రాజస్థాన్ లాగ కాకపోయిన కొంత ఇన్సెంటివ్ కల్పించడానికి రూల్స్ ఫ్రేమ్ చేసేటప్పుడు అవకాశం కల్పిస్తాము. లక్ష్మణ్ గారు చెప్పింది కూడా వంద శాతం కరెక్ట్.

5.15 సా. గౌరవనీయులు లక్ష్మణ్ గారు చెప్పింది నూరు శాతం కరెక్ట్. గౌరవనీయులు నరేంద్ర మోదీ గారు ఇప్పుడు దేశానికి ప్రధానమంత్రిగా ఉన్నారు. ఎవరు అవునన్నా, కాదన్నా వారు గుజరాత్

రాష్ట్రంలో బెస్ట్ ఇండస్ట్రియల్ పాలసీని అమలు చేశారని మనకు తెలుసు, తద్వారా కొంత అభివృద్ధి జరిగింది. దాని ద్వారానే ఆయన ఈరోజు ప్రధానమంత్రి అయ్యారని దేశమంతా అనుకుంటున్నారు. విదేశీ పర్యటన సందర్భంగా పలు చోట్ల పెట్టుబడులకు మిత్రదేశంగా భారత్‌ను చెపుతూ భారత్‌లో పెట్టుబడులు పెట్టడానికి రావాలని మనం చెపుతున్నదాని కంటే మంచి పాలసీ తెస్తామని చెబుతున్నారు. ఎఫ్‌డిఐని డిఫెన్స్‌లోకి కూడా అనుమతించారు. ఆ నిర్ణయం కూడా హైదరాబాదుకు లాభిస్తుందని ఆశిస్తున్నాం. ఇండియన్ మిసైల్‌మ్యాన్ వన్‌గా డా.అబ్దుల్‌కలామ్ గారిని పిలిస్తే, డా.సారేశ్వర్ గారిని మిసైల్ మ్యాన్ టూగా భారతదేశమే కాక ప్రపంచమంతా గుర్తిస్తున్నది. వారి ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన సమావేశంలో పాల్గొని వారిని ప్రోత్సహించడం జరిగింది. ఆ దిశగా, పెట్టుబడులను ప్రోత్సహించే ప్రధానమంత్రిగారు ఉన్నారు కాబట్టి కేంద్ర ప్రభుత్వ సహకారంతో మన రాష్ట్రంలో కూడా పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయని ఆశిస్తున్నాను.

గౌరవనీయులు లక్ష్మణ్ గారు బీసీలకు రిజర్వేషన్ కల్పించమని చెప్పారు, జనాభాలో బీసీలు పెద్ద సంఖ్యలో ఉన్నారు కాబట్టి తప్పకుండా వారికి కొంత మార్జిన్ మనీ పెట్టాలని ప్రత్యేకంగా పొందుపరచడం జరిగింది. ఎస్సీలకు రూ.200 కోట్లు, ఎస్టీలకు రూ.100 కోట్లు కేటాయించడం జరిగింది. బీసీల పాత్ర ఇదివరకే ఉంది, కానీ మీరు చెప్పిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని నిబంధనలు రూపొందించేప్పుడు తప్పకుండా వారికి కూడా బడ్జెట్‌లో కొంత శాతాన్ని ఫిక్స్ చేసి బడ్జెట్‌ను కేటాయిస్తాం. ఈ నిర్ణయం తీసుకునేటప్పుడు శాసనసభ్యులతో ఒక సమావేశం ఏర్పాటు చేస్తాము. అది యధార్థమైన డిమాండు కాబట్టి దాన్ని మేము తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటామని తెలియజేస్తున్నాను. లక్ష్మన్ గారు మాట్లాడుతూ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించాల్సిందిగా కోరారు కానీ దావనివలన కొంత ఆలస్యం జరుగుతుంది. ఇది రాష్ట్ర ప్రగతికి సంబంధించిన అంశం కాబట్టి మన పాలసీని డిక్లేర్ చేసి సత్వరమే ముందుకు పోవలసిన అవసరమున్నది. ఇంకా ఏమైనా విషయాలుంటే తరువాత బడ్జెట్ సమావేశాలలో చర్చించుకుని ఒకవేళ సవరణలు అవసరమైతే సంబంధిత సవరణలు చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. కాబట్టి దయచేసి సెలెక్ట్ కమిటీకి పంపించాలనే వారి విజ్ఞప్తిని విరమించుకోవాలని కోరుతున్నాను.

మజ్లిస్ ఎంఎల్ఏ బాలాల సాబ్ మాట్లాడుతూ 24 గంటలు పవర్ ఇచ్చే విషయాన్ని ప్రస్తావించారు.

ہمارے جلعلہ صاحب نے چوبیس گھنٹے برقی سرراہی کے بارے میں کہا۔ بالکل سرکار کی اس پر پوری توجہ ہے اور انشاء اللہ چند ہی دنوں میں چند ہی مہینوں میں ہم لوگ اس طرف قدم بڑھا رہے ہیں، ہم اس پر کامیاب ہوں گے، میں ایسی امید رکھتا ہوں۔ اس میں جو incentives دوسروں کو دئے جاتے ہیں، قلیتوں کے enterpreneurs کو دینے کے لئے آپ نے کہا، یہ بات سچ ہے کہ ہمارے اقلیتی enterpreneurs آج بہت سارے گلف میں کام کر رہے ہیں، آئی ٹی سیکٹر میں بھی کام کر رہے ہیں، وہ بھی ہمارے تلنگانہ وطن کے بیٹے ہیں، میں ان لوگوں سے بھی اپیل کرتا ہوں کہ وہ وطن کو واپس آجائیں، اب ہمارا وطن آزاد ہے، آزاد ریاست ہے تو جو incentives دوسروں کو دئے جاتے ہیں، ہمارے minority enterpreneurs کو بھی دئے جائیں گے۔ میں آپ کو اس کا یقین دلاتا ہوں۔

మిత్రుడు యువ శాసన సభ్యులు కిషోర్‌గారు మాట్లాడుతూ పాలసీ ప్రకటనకే పరిమితం కాకుండా దానిని పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. వారు యోగ్యులు కాబట్టి ఆ విధంగా ఆశించడంలో తప్పులేదు. నూరు శాతం దాని ఆచరణలో రుజువు చేసి చూపిస్తాం. రూ.82 కోట్ల బకాయిలను ఉన్న ఫళంగా ముఖ్యమంత్రిగారు మాఫీ చేశారని చెప్పారు. వారు చెప్పింది వాస్తవమే. అది చిన్న రాయితీనే, బకాయిలు పడి నష్టపోతున్నామని చెపితే ఉన్న ఫళంగా వారికి రిలీఫ్ ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వం బాకాయిలు పెట్టిన రూ.558 కోట్ల ఇన్‌సెంటివ్స్‌ను క్లియర్ చేస్తామని చెప్పాం, దానిని సత్వరమే విడుదల చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ గంగుల కమలాకర్ గారు మాట్లాడుతూ గ్రానైట్‌కు సంబంధించి కరీంనగర్ జిల్లాలో ఎక్కువగా తయారుచేసి విదేశాలకు ఎగుమతి చేయడం జరుగుతున్నదని తెలుపుతూ సింగిల్ శ్లాబ్‌ను ట్రాన్స్‌పోర్టులో తీసుకెళ్లడానికి ఇబ్బందులున్నాయని చెప్పారు. గ్రానేట్ శ్లాబ్స్‌ను వివిధ రకాలుగా వినియోగిస్తారు, మాన్యుమెంట్స్ తయారు చేస్తారు, టైల్స్‌కు, ప్యానలింగ్‌కు వినియోగిస్తారు. ఒక్కొక్క దేశంలో ఒక్కో అభిరుచి ఉంటుంది. ఏది ఏమైనా, మన రాష్ట్రంలోని ఉత్పత్తులు బయటికి వెళ్లాలన్నప్పుడు సింగిల్‌శ్లాబ్ ట్రాన్స్‌పోర్టేషన్ సిస్టమ్ ఉండాలి. ఇటీవలే కరీంనగర్, ఇతర జిల్లాల గ్రానైట్ పరిశ్రమ వారు నాకు ఆ విషయం చెప్పారు. ఆ విషయమై వెంటనే నేను ట్రాన్స్‌పోర్టు అధికారులకు ఉత్తర్వులను కూడా ఇచ్చాను. ట్రాన్స్‌పోర్టుకు ప్రత్యేకంగా ఆర్మీలో వాడే, ఇతరత్రా స్పెషల్ క్యారియింగుకు ఉపయోగించే వాహనాలను సమకూరుస్తే బాగుంటుందని చెప్పారు. ప్రభుత్వం వారి సూచనను నూరు శాతం సీరియస్‌గా తీసుకుంటుంది. ప్రత్యేక వాహనాలను అవసరమైన ప్రాంతాలకు సరఫరా చేయడానికి కాంట్రిబ్యూషన్ విషయంలో ప్రభుత్వం ఎంత సబ్సిడీ ఇవ్వాలి అనే విషయమై గ్రానైట్ సంస్థలతో మాట్లాడి అన్ని చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. మొత్తం మీద పరిశ్రమలను దేశంలో అగ్రగామిగా

తీసుకురావడానికి నేను ఇంతకుముందు మనవి చేసినట్లుగా "single window without grill" అనే మంచి స్లోగన్‌తో ముందుకు తీసుకెళ్లడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అన్ని పార్టీలకు సంబంధించిన గౌరవ సభ్యులు ఈ బిల్లును వ్యతిరేకించకుండా బలపరచడం చాలా ప్రోత్సాహాన్నిస్తోంది. ఇంకా దీనిని సెలెక్ట్ కమిటీ అని శపథాలు పెట్టకుండా క్లారిఫికేన్స్ చెప్పుకొని బిల్లును పాస్ చేసుకుందాం. దీనిని మనం క్యారీ ఫార్‌వర్డ్ కానిద్దాం, ప్రపంచంలోని పారిశ్రామికవేత్తలకు, మన తెలంగాణా ఎన్ఆర్ఐలను మరియు ఆసక్తి ఉన్న పెట్టుబడిదారులను ఆహ్వానిస్తామని మనవి చేస్తూ, అందరూ ఈ బిల్లుకు మద్ధతు ఇచ్చినందుకు ఏకగ్రీవంగా ఈ బిల్లును పాస్ చేద్దామని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(అంతరాయం)

మేడమ్ డెప్యూటీ స్పీకర్: గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. అంత స్పష్టంగా చర్చ జరిగాక కూడా మరలా క్లారిఫికేషన్స్ అంటే ఇబ్బందిగా ఉంటుంది. ఇంకా చాలా పద్దులపై చర్చించుకోవలసి ఉన్నది. మనం చర్చించడానికి ఇంకా ఒక ప్రభుత్వ బిల్లు కూడా ఉంది.

(అంతరాయం)

శ్రీ ఎన్.వి.యస్.యస్.ప్రభాకర్ (ఉప్పల్): అధ్యక్షా, క్లారిఫికేషన్ మాత్రమే. ప్రభుత్వ పారిశ్రామిక విధానం, మన బంగారు తెలంగాణా నినాదానికి, ట్రైబ్రెంట్ తెలంగాణాగా మార్చడానికి ఈ బిల్లు ఎంతగానో తోడ్పడుతుందని నేను భావిస్తున్నాను. ఇందులో ఒక ముఖ్యమైన అంశమేమంటే కొత్తగా పరిశ్రమలు రావడానికి ఎర్ర తివా। పరిచి సరళమైన పద్ధతుల్లో సాధరంగా ఆహ్వానిస్తున్నాం. దీన్ని ఒక మంచి సాంప్రదాయంగా భావిస్తున్నాం. అయితే ఇప్పటికే పనిచేస్తున్న ఎం.ఎస్.ఎం.యు.లు చాలా క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్నాయి. స్థానికంగా ఉన్న వివిధ రకాల పన్నులు వల్ల సతమతమవుతూ మూతపడే స్థితికి వస్తున్నాయి. నేను ముఖ్యమంత్రిగారిని ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను – నా నియోజకవర్గంలో ఆరు పారిశ్రామిక వాడలున్నాయి. అలాంటి ఎంఎస్ఎంయులకు ఆస్తి పన్నుల విషయంలో రాయితీలు కల్పించాలని, విపరీతంగా వేస్తున్న నీటి పన్ను తగ్గించే అంశాన్ని కూడా పరిశీలించాలని కోరుతున్నాను. ఇతర పన్నులు విధించే విషయంలో నిబంధనలు రూపొందించాలని, పారిశ్రామిక చట్టంలో "ఐలాకు" సంబంధించిన అంశాన్ని కూడా పేర్కొని ఉంటే బాగుండేది, కాబట్టి ఆ అంశాన్ని కూడా ఇందులో చేర్చాలని కోరుకుంటున్నాను. దాంతోపాటుగా ఇన్‌సెంటివ్స్, రాయితీలు, సబ్సిడీలకు సంబంధించి విధిగా ప్రతి సంవత్సరం ఎంఎస్ఎంయులకు ఇచ్చే ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉండి అవి రుగ్మతకు గురికాకుండా ఉండే అవకాశం ఉంటుంది.

శ్రీ ఇ.దయాకర్‌రావు: మేడమ్, పరిశ్రమల విషయంలో ముఖ్యమంత్రిగారి చొరవ అభినందించదగ్గది. కానీ ఇంకా కొన్ని అపోహలున్నాయి, వాటిని తొలగించాల్సిన బాధ్యత కూడా ఉంది. మా వరంగల్ జిల్లా ఏటూరి నాగారం మండలంలో మంగాయిపేట్ గ్రామంలో రేయాన్స్ అనే పెద్దకర్మాగారం ఉంది, అది మూతపడటంతో వేల మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారు. ఆ విషయమై కేంద్రంతో మాట్లాడి ఆ పరిశ్రమను వెంటనే తెరిపించి ఉద్యోగులకు ఉపాధి కల్పించాలని కోరుతున్నాను. అదే విధంగా కాగజ్ నగర్‌లో ఒక పెద్ద మిల్లు ఉన్నది. మన తెలంగాణాలో ఈ రెండు కూడా పెద్ద మిల్లులు, వెనుక బడ్డ ప్రాంతంలో ఉన్నాయి. వీటిపై వేల మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. దయచేసి ఈ విషయమై మిల్లు యజమానులు, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రాయితీలు కల్పిస్తారా, వారికి ఏ విధంగా భరోసా ఇస్తారో దయచేసి ముఖ్యమంత్రిగారు చెప్పాలి. మీ విధానానికిమేము పూర్తిగా మద్ధతిస్తున్నాం, కానీ ఇవన్నీ అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, హైదరాబాదును రాష్ట్ర, దేశ, ప్రపంచ స్థాయిలో పేరు తెచ్చే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

శ్రీ టి. జీవన్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు నూతనంగా ఏర్పడిన తెలంగాణా రాష్ట్ర ఉపాధి అవకాశాలు పెంపొందించే విధంగా పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పించాలనే ఆలోచనతో నూతన పారిశ్రామిక విధానాన్ని తీసుకురావడాన్ని మేము అభినందిస్తున్నాం. ముఖ్యంగా ఇండస్ట్రియల్ కారిడార్‌కు సంబంధించి మొదటి ఫేజ్‌లో హైదరాబాదు – వరంగల్, హైదరాబాదు – నాగ్‌పూర్, హైదరాబాదు – బెంగుళూరును మాత్రమే పొందుపరచడం జరిగింది. బహుశా కరీంనగర్‌ను రెండవ ఫేజ్‌లో చేరుస్తారని అనుకుంటున్నాను. Because Karimnagar is not mentioned in any of the phases. వాస్తవంగా పరిశ్రమలను నెలకొల్పడానికి కావలసిన మౌలిక సదుపాయాలు నీరు, విద్యుత్ మొదలైన సౌకర్యాలతో మిడ్‌మానేరు ప్రాజెక్టు కరీంనగర్ జిల్లాలో వస్తున్న విషయం మీకు తెలియంది కాదు. అలాగే సింగరేణి విద్యుత్ ఉత్పాదన ప్రాజెక్టు కూడా త్వరలో రాబోతున్నది. హైదరాబాద్ మంచిర్యాల ఇండస్ట్రియల్‌కారిడార్‌ను రంగారెడ్డి జిల్లాతో ప్రారంభిస్తే, రంగారెడ్డి, మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్ వంటి నాలుగు జిల్లాలకు ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉంటుంది. కావలసిన మౌలిక సదుపాయాలు కూడా మనకు అందుబాటులో ఉన్నాయి కాబట్టి హైదరాబాద్ మంచిర్యాల ఇండస్ట్రియల్ కారిడార్‌ను మొదటి దశలో

చేర్చే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకుంటే బాగుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాం.

దానికితోడు గ్రానైట్ పరిశ్రమను ప్రోత్సహించే విధంగా డీజిల్ వినియోగంపై రాయితీ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఖమ్మం జిల్లాలోని చాలా పరిశ్రమలు రాయల్టీని కట్టలేక మూతపడిపోతున్నాయి. గతంలో కట్టాల్సిన రాయల్టీలో 40 శాతం వరకు మినహాయింపు ఇవ్వడం జరిగింది. ఈ మినహాయింపు ఎత్తివేయడంతో పరిశ్రమలు రాయల్టీ చెల్లించలేక మూతపడిపోతున్నాయి. దయచేసి ముఖ్యమంత్రి గారు ఆలోచన చేసి ప్రభుత్వం రాయల్టీలో తిరిగి మినహాయింపు ఇస్తే పరిశ్రమలకు కొంత ప్రోత్సాహకరంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. గతంలో గ్రానైట్, క్వారీల యన్ఓసి అనుమతులు ఎంఆర్ఓ స్థాయిలోనే ఇవ్వడం జరుగుతుండేది, ప్రస్తుతం దాని అనుమతుల జారీని కలెక్టరు గారికి బదిలీ చేశారు. దాని వల్ల అనుమతుల్లో జాప్యం జరుగుతుంది. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు 15 రోజుల నుంచి 30 రోజుల లోపు అనుమతులు లభించే విధంగా పారిశ్రామిక విధానాన్ని సరళతరం చేశారున్నారు కాబట్టి తిరిగి ఎంఆర్ఓ స్థాయిలోనే త్వరితగతిన యన్ఓసి అనుమతులు జరిగేటట్టు మార్పు చేస్తే బాగుంటుంది.

అన్నిటికంటే ముఖ్యంగా ఈ పారిశ్రామిక విధానాన్ని ఏ ఉపాధి అవకాశాలను కల్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పరంగా ఇన్సెంటివ్స్ ఇస్తూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆకర్షించడం జరుగుతుందో ఆ ఉద్దేశ్యం నెరవేరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మన రాష్ట్రంలో ఆర్థికంగా వెనకబడి కుల వృత్తులపై ఆధారపడే వాళ్లు సెల్ఫ్ ఇండస్ట్రీస్‌పై పట్టణాల్లో దాదాపు 10 నుంచి 100 మంది వరకు ఆధారపడి జీవిస్తున్నారు. ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో పవర్‌లూమ్స్‌కు సబ్సిడీ ఇస్తున్నారు. కానీ కుటీర పరిశ్రమలు, ఇతర పరిశ్రమలేవైనా, ఆటోమొబైల్ రంగం, పౌల్ట్రీ, డైరీ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఏ విధమైన సబ్సిడీలు ఇవ్వటం లేదు. పరిశ్రమల నిర్వహణకు కొంతమేరకు ప్రభుత్వం ఆసరాగా ఉండే విధంగా విద్యుత్తుకు సంబంధించి యాభై శాతం రాయితీని ఇవ్వగలిగితే వారికి ప్రోత్సాహం కలిగించడానికి అవకాశముంటుందని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

5.30 సా. శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక):- గౌరవ ముఖ్యమంత్రిగారికి అభినందనలు తెలియచేస్తున్నాను. నూతనంగా తెచ్చిన బిల్లును అభినందిస్తున్నాను. రెండు క్లారిఫికేషన్స్ వున్నాయి. నూతన పారిశ్రామిక విధానాన్ని తెచ్చిన సందర్భంలో ప్రత్యేకమైన చట్టాలు పరిగణలోకి తీసుకుని అక్కడ వున్న గిరిజనులకు అన్యాయం జరగకుండా సవరణలు తీసుకువస్తే ఆదివాసీలకు న్యాయం జరుగుతుంది. రెండవది, గౌరవసభ్యులు చెప్పినట్లు, తెలంగాణ రాష్ట్రంలో అది పెద్ద పరిశ్రమ సింగరేణి. రెండవ పరిశ్రమ చూసినప్పుడు గ్రానైట్ పరిశ్రమ. తెలంగాణ 8 జిల్లాలలో వుంది. ఖమ్మం జిల్లాలో వెయ్యి నుంచి 1200 పరిశ్రమలు వున్నాయి. 50 వేల మంది కార్మికులు వున్నారు . చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రానైటుకు సంబంధించిన సమస్యలు కేంద్ర బిందువుగా ఖమ్మం జిల్లా వుంది. ట్రాన్సుపోర్టు విషయంలో కరీంనగర్, వరంగల్ కేంద్ర బిందువుగా వుంటుంది. హైదరాబాదు, ఖమ్మం జిల్లా కేంద్రంగా తీసుకుంటె బాగుంటుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ మేరకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య:- గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన నూతన పారిశ్రామిక విధానాన్ని సంపూర్తిగా సిపిఎం పార్టీ తరపున బలపరుస్తున్నాను. ఈ రోజు ఉపాధి అవకాశాలను యువకులు, విద్యార్థులు ఆశిస్తున్నారు. ఇప్పటికే, మన తెలంగాణ రాష్ట్రంలో రెండు ప్రాంతాలలో ఖాయిలా పడిన ప్రాంతాలు సిర్‌పూర్, కాగజ్‌నగర్‌లో 4 వేల మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. వాటిని ముఖ్యమంత్రిగారు పునపరిశీలన చేసి, పునరుద్ధరించడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు. మూడవది, పారిశ్రామిక కారిడార్, హైదరాబాదు నుంచి వరంగల్ వరకు, అదిలాబాదునుంచి ఖమ్మం వరకు వున్న వనరులను ఉపయోగ పడే విధంగా పరిశీలన చేస్తే మంచిది. అన్ని పరిశీలించి చేస్తే ఫ్రూట్‌ఫుల్‌గా వుంటుంది.

శ్రీ ఏనుగు రవీందర్‌రెడ్డి :- మీద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుచున్నాను. దీనిని నేను బలపరుస్తున్నాను. ఒక క్లారిఫికేషన్, జీడిమెట్ల, బాలనగర్, ఉప్పల్‌లో పరిశ్రమలు వున్నాయో, పొల్యూషన్ వుంది. ఇండస్ట్రీస్‌ను అక్కడి నుంచి షిఫ్ట్ చేసి ఔటర్ రింగు రోడ్డుకు షిఫ్ట్ చేయాలి. వాటిని లాండు యూడు చేసి, మంచి ఇండస్ట్రిస్‌కు అవకాశం ఇవ్వాలి.

جناب احمد بن عبداللہ بلعلہ (Janab Ahmed Bin Abdullah Balala): میڈم ڈپٹی اسپیکر صاحبہ! ہمارے سی ایم صاحب نے ابھی جو کہا کہ ایس سی، ایس ٹی کے ساتھ ساتھ minority enterpreneurs کے لئے بھی تمام سہولیات فراہم کی جائیں گی، اس کے لئے میں چیف منسٹر صاحب کا شکریہ ادا کرتا ہوں اور پوری امید کرتا ہوں کہ جو بل لایا گیا ہے اس سے industries کو اور investment کے لئے investors کو بہت زیادہ تحفظات اور فائدے ہوں گے، اور ہماری تلنگانہ حکومت اور خاص طور پر حیدرآباد کو ایک نیا نام آئے گا۔ شکریہ۔

(అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి (నల్గొండ):- రేపు కూడా రావద్దు అనుకున్నాను. ముఖ్యమైన విషయం అడుగుదామనుకున్నాను. సీనియర్ సభ్యులకు అన్యాయం చేస్తే మంచిది కాదు.

మేడమ్ డిప్యూటి స్పీకరు:- మీ పార్టీ నుంచి ముగ్గురు మాట్లాడారు.

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి :- నేను డిప్యూటీ లీడరును. మంచి ఇండస్ట్రియల్ పాలసిని తెలంగాణలో తీసుకువచ్చినందుకు ముఖ్యమంత్రిగారికి మీద్వారా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. మా జిల్లా తరఫున తెలంగాణ నిరుద్యోగుల తరఫున మాట్లాడుచున్నాను. మేడమ్ స్పీకర్, వేరే విధంగా అనుకోవద్దు. హైదరాబాదు, చౌటుప్పల్ కోదాడ, కరింనగర్ నుంచి 11 జిల్లాలు గతంలో వున్న అవశేష ఆంధ్రప్రదేశ్‌లో 11 జిల్లాలు కలిపి ఇండస్ట్రియల్ కారిడార్ చేయాలని ఆలోచించారు. ముఖ్యమంత్రిగారు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నల్లగొండ జిల్లాలో సిమెంటు రంగం, దేశంలో ఎక్కడా లేని విధంగా సిమెంటు ఇండస్ట్రిస్ వున్నాయి. కోదాడ, హుజూర్‌నగర్ ఆ ప్రాంతంలో వున్నాయి. ఆ ఇండస్ట్రిస్ వల్ల ఉపాదిదొరుకకపోగా మాకు లభించేది పొల్యూషన్ మాత్రమే. నూతన ఇండస్ట్రియల్ కారిడార్ పరిశీలనో సెకండు ఫేసు కాకుండా ఫస్టు ఫేజులోమా ప్రాంతం పెట్టాలి. ఉస్మానియా యూనివర్సిటి, నల్లగొండ జిల్లా పిల్లలు ఎక్కడ పోయినా వున్నారు. నిరుద్యోగులు, చదువుకున్నవారు వున్నారు. మా నిరుధ్యోగులకు సంబంధించి ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. సెకండ్ ఫేజులో మా జిల్లాను పెట్టాల్సిన అవసరం వుంది. మా జిల్లా పరిస్థితి మీకు తెలుసు. మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. స్పీకరుగారికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. మళ్లీ మాట్లాడను, మైకు అడగను.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- బిజెపి సభ్యులు, గౌరవ ప్రభాకర్‌గారు ఎంఎస్ఎంఇ గురించి, ఇబ్బంధులు చెప్పారు. స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ మాత్రమే ఎక్కువ ఉధ్యోగాలు ఇచ్చేది. వాటికి సంబంధించిన చర్చ జరిగింది. ఎగ్జిస్టింగ్ ఇండస్ట్రిస్, హై వాల్యూమ్ వాటికి ఎగ్జంప్షన్ అంటె, కొన్ని రాయితీలు ఇచ్చాము. ఇంకా మీ దృష్టిలో వుంటె తీసుకురండి. స్పెసిఫిక్‌గా పరిశ్రమలు వుంటె, తీసుకుని రండి, తప్పకుండా పరిశీలిస్తాము. శ్రీ ఎర్రబల్లి దయాకరరావుగారు , టిడిపి, మాట్లాడుతూ రెండు ప్రధానమైన విషయాలు చెప్పారు. రేయాన్ వాటికి మూసివేయడం జరిగిందని చెప్పారు. సమస్య వుందన్నారు. కేంద్రప్రభుత్వంతో మాట్లాడాల్సిన అవసరం వుంది. అన్ని స్టేజీలలో, యాజమాన్యంతో మాట్లాడే ప్రయత్నం చేశాము. వాటికి కాపాడే ప్రయత్నం చేస్తాము. అవసరమైన సందర్భంలో వారిని పిలిచి భాగస్వాములను చేస్తాము. కాగజ్‌నగర్ పషయం 100 పర్సెంటు కరెక్టు–crisis – వుంటె, ఈ మధ్య ఎంపిడివొలకు చెప్పిపవర్ బిల్లు డిస్‌కనెక్టు చేయాలని ఇదేశాలు ఇచ్చాము. పరిశ్రమ మూతపడకుండా ప్రయత్నాలు చేయడం జరుగుచున్నది. ఇదేశాలు కూడా ఇచ్చాము. ఇన్‌సెంటివ్స్ పెండింగు వుంటె ఇచ్చాము. కాపాడుతున్నాము. విశ్వ ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నది. శ్రీ జీవన్‌రెడ్డిగారు మంచిర్యాల, కరింనగర్ గురించి చెప్పారు. ఆ జిల్లలలో పరిశ్రమలు ఇవ్వండిఅన్నారు. సర్వే చేయండి అన్నారు. 54 వేల ఎకరాలు భూమి అందుబాటులో వుంది. ఇదే సభలో కూడా మనవి చేసాను. వెంకటరెడ్డిగారు కూడా అన్నారు. ఫస్టు ఫేజులో చేయాలన్నారు. నాన్ పొల్యూషన్ ఇండస్ట్రిస్, పొల్యూషన్ లేకుండా ఇండస్ట్రిస్‌ను క్లారిఫై చేసే దశలో వుంది. సీరియస్‌గా ప్రభుత్వం ఇలోచించి, ట్రీట్‌మెంటు ప్లాంటును పెట్టి మన తెలంగాణ రాష్ట్రంలో నాన్ పొల్యూషన్ ఇండస్ట్రీస్ ఎక్కడ అయినా పెట్టే అవకాశం వుంది. హైదరాబాదులో డిసైడ్ అవుతున్నాయి. నల్లగొండలో స్థలాలు అందుబాటులో వున్నాయి. అన్ని జిల్లా శాసనసభ్యులను పిలిచి వారి జిల్లాలలో ఏమి వున్నాయో ప్రతిపాదన ఇవ్వాలని రెక్వెస్టు చేస్తున్నాను. మీటింగు కూడా పెడతాము. అందరు కలిసి ముందుకు వస్తే బాగుంటుంది. నియోజకవర్గంలోని శాసనసభ్యుల సహకారం అవసరం . ఎంపిల సహకారం అవసరం . మనం కలిసి ఎంకరేజ్ చేస్తే, వచేచ అవకాశం వుంటుంది. శ్రీపాయం వెంకటేశ్వర్లు ట్రయిబల్ గిరిజనులకు అన్యాయం జరుగుతుందని అన్నారు . వన్ ఆఫ్ సెవెంటి వల్ల పరిశ్రమలు తేలేము. ప్రక్కన వుండె పరిశ్రమల వల్ల ప్రత్యేకంగా గిరిజనులకు ఉపాధి దొరికే విధంగా చర్యలు తీసుకుంటాము. రూల్సులో పొందువరుస్తాము. ఎటువంటి అనుమానం లేదు. శ్రీ సున్నం రాజయ్యగారు చెప్పారు. 100పర్సెంటు కరెక్టు. కాగజ్‌నగర్, మనుగూరు బెస్టు ఇండస్ట్రియల్ కారిడార్ అది. స్పెషల్‌గా డిజైను చేశాము. అక్కడే బొగ్గు వుంది. కరెంటు ఉత్పత్తికేంద్రాలు వున్నాయి. ఖమ్మం జిల్లాలో జెన్‌కో అధ్వర్యంలో 6000 మె.వా. ప్రాజెక్టు వస్తున్నాయి. ప్రకృతి మాట ఇచ్చిన గోదావరిఇ నీరు వుంది. అది రావలసిన అవసరం వుంది. టోటల్‌గా, రోడ్డు కనెక్టివిటి వుంది, ప్రత్యేకంగా ఆలోచనచేస్తున్నాము. కేంద్రప్రభుత్వం , రాష్ట్రప్రభుత్వం విభజన చట్టంలో ఇచ్చిన దానిలో ఒక హైవే ప్రపోజ్‌చేసి పంపించాము. ఆ పరిసరాలను కనెక్టు చేస్తూ గోదావరి మీద మానేరు మీద ఇతర నదులు, కన్నెరసాని మీద అవసరమైన బ్రిడ్జి ప్రపోజు చేస్తూ ప్రణాళిక ఇచ్చాము. దాని ఇంపార్టెన్సు చెప్పాము. వారు సానుభూతితో పరిశీలిస్తున్నారు. కాగజ్‌నగర్, మానేరు చాలా ఇంపార్టెంటు కారిడార్. గోదావరి కారిడార్ మనకు ముఖ్యమైనది. అది పవర్, వాటర్‌ను

పుష్కలంగా కలిగివుంది. ప్రభుత్వ పరిశీలనలో వుంది. దాన్ని తీసుకునే ప్రయత్నం చేస్తాము. శ్రీ రవీందర్‌రెడ్డిగారు మాట్లాడుతూ చౌటుప్పల్, ఇతర ప్రాంతాలు,బాలానగర్, ఉప్పల్‌లో పొల్యూషన్ వుందన్నారు. వివిధ రకాలుగా డైమెన్షన్ వున్నాయి. హైదరాబాదు నగరం నుంచి ఔటర్ రింగు రోడుకు తరలించాలన్నారు. అవి అంతర్భాగమయ్యాయి. పొల్యూషన్ భరించలేకపోతున్నారు.రియల్ ఎస్టేటు వాల్యూ వచ్చింది. స్వంతంగా కొనుకున్నవారున్నారు. ప్రభుత్వ పారిశ్రామికవాడలు వున్నాయి. మిక్సుడ్ ప్రాబ్లమ్ వుంది. ఏరకంగా ముందుకు పోవాలని ఆలోచిస్తున్నాము. GHMC పరిధిలోని శాసనసభ్యులతో సంబంధంవుంది. HMDA పరిధి విస్తరణ, మెట్రో రైలు వర్కుషాప్, ఒక సమగ్రమైన ప్లాను రావలసిన అవసరం వుంది. రివాస్సేన్‌సాగర్ లేక్ పరిరక్షణ. పొల్యూషన్ లెస్ గ్రీన్ సిటి బృహత్‌ప్రణాళిక వుంది. దానిలో ఈ విషయాలు చర్చకు పెట్టి, తప్పకుండా దానిని పాజిటివ్ నిర్ణయం తీసుకోవాలని ఆలోచిస్తున్నాము. శ్రీకోమటిరెడ్డి వెంకటరెడ్డిగారు , వారు సీనియర్ శాసనసభ్యుడు. ఐటి మంత్రిగా చేశారు. సభ మీద అలిగే అక్కర లేదు.

(అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి:- మంచి పాలసిని ఇవ్వాళ చూస్తున్నాను. అనవసరమైన విషయాలు మాట్లాడుతున్నారు. అవసరమైన విషయాన్ని అడిగాను. సభ మీద అలగడం కాదు. అధ్యక్షుల వారి మీద అలిగాను నేను. తెలంగాణ గురించి పోరాటం చేశాము. మీ అంత పోరాటం చేయలేదు. సిఎం గారు రమ్మంటున్నారని శ్రీ గువ్వల బాలరాజుగారు వచ్చారు. రాజీనామా చేయాలి అనుకున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారిపైన అత్యంత గౌరవం వుంది. వారు గుర్తు చేసుకోవాలి. SLBC గురించి ఒక ఆజ్ఞ ఇస్తే తక్షణమే మీటింగు పెడతాను, సమస్యల మీద మాట్లాతాను. దానిని పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. మీ పై గౌరవం వుంది, చిన్నబుచ్చుకోవలసిన అవసరం లేదు. నల్లగొండ జిల్లాలో రావలసిన పరిశ్రమలు ఏది పెడితే, బాగుంటుంది. బందరు నుంచి తెలంగాణకు ప్రత్యేకమైన పోర్టు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారితో కూడా మాట్లాడడం జరిగింది. మా నుంచి సహాయం చేస్తామన్నారు. మనకు సముద్రం లేదు కాబట్టి ఇవ్వాలి అన్నారు. గవర్నరుగారి ముందు ఒప్పుకున్నారు. సహకారం లభిస్తుందని ఆశిస్తున్నాము. ఇంపోర్టు చేసుకునే పరిశ్రమలు వుంటాయి. మొదటి ప్రాధాన్యత నల్లగొండ జిల్లాకు వస్తుంది. ఆటోమెటిక్‌గా జియోలాజికల్ ఎడ్వాంటేజ్ ఆ జిల్లాకు వుంది. నల్లగొండ, హైదరాబాదు నుండి మద్రాసు పోయె మార్గంలో ఆంధ్రా స్టేటు లింకు వుండాలి. దానికి వున్న ప్రధాన్యం దానికి వుంది. ప్రాధాన్యత వున్న జిల్లా.

5.45 సా. అధ్యక్షా, రాబోయే రోజుల్లో చర్చ జరిపి ఏఏ జిల్లాల్లో ఏం ఉన్నాయి, ఏవిధంగా ముందుకు పోవాలనే విషయమై అందరి సలహాతో కలిసి ముందుకు పోదాం. వచ్చే బడ్జెట్ నాటికి దీని ఇంప్లిమెంటేషన్ ఏవిధంగా ఉంటుంది, ఇంప్లికేషన్స్ ఏమిటి, నేను ఆరోజు వరకు ఉండకపోయినా ఆరోజు ఉండేటువంటి పరిశ్రమల మంత్రి సభకు వివరిస్తారు. ఆ సందర్భంగా అందరం చెప్పేసి ముందుకు పోదాం . యునానిమస్‌గా ఈ బిల్లును పాస్ చేయడం ద్వారా దేశంలో ఉన్నటువంటి పారిశ్రామికవేత్తలకు, మన తెలంగాణా NRI లకు, ఇన్వెస్టర్‌లకు ఒక పాసిటివ్ సంకేతాన్ని ఇవ్వాల్సిన అవసరమున్నదని ప్రార్థిస్తున్నాను. గౌరవసభ్యులు భట్టివిక్రమార్క గారికి ఒక నిమిషం సమయాన్ని ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క(మధిర)ః అధ్యక్షా, ఒక చిన్న సజెషన్. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పుడే బందర్ పోర్టు గురించి చెప్పారు. తెలంగాణాలో సీ పోర్టు లేనందున గ్రానైట్, వేరే సరుకులను ఎక్స్‌పోర్ట్ చేసేటప్పుడు కస్టమ్స్ క్లియరెన్స్‌లో కొన్ని ఇబ్బందులు వస్తాయి. కావున, తెలంగాణాలో డ్రైపోర్ట్ పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేయాలని కోరుతున్నాను. ఈ డ్రైపోర్టును కూడా బందర్‌కు దగ్గరగా ఉన్నటువంటి ఖమ్మం, నల్లగొండ జిల్లా జంక్షన్‌లో ఏర్పాటు చేసుకున్నట్లయితే కస్టమ్స్ క్లియరెన్స్ తెలంగాణాలోనే పూర్తయ్యి, డైరక్టుగా షిప్‌మెంట్‌కు వెళ్లడం జరుగుతుంది. మధ్యలో ఎక్కడకూడా వెయిట్ చేయాల్సిన అవసరం ఉండదు.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు ః అధ్యక్షా, భట్టి విక్రమార్క గారు చెప్పిన సూచన హైలీ వాల్యుబుల్. తెలంగాణాకు నిజానికి పోర్టు లేదనే విషయం అందరికి కూడా తెలుసు. ఈ డ్రై పోర్టు గురించి నేను ఇనీషియల్‌గా చెబుతున్నప్పుడు స్పీడ్‌గా చెప్పినందున బహుశా ఆ విషయం వారి దృష్టిని ఆకర్షించలేదనుకుంటాను. ఈ పాలసీలో వారు చెప్పిన పోర్టును మనము ఆల్‌రెడి ప్రతిపాదించినం. మన ప్రోగ్రెసివ్‌స్టేట్‌లో భవిష్యత్‌లో చాలా ఎక్స్‌పోర్ట్స్ ఉంటాయి. కావున, ఈ డ్రై పోర్టును ఖమ్మం ఒక్క చోటనే కాదు రెండు చోట్ల కూడా పెట్టుకునే అవసరమున్నది. ఈ డ్రై పోర్ట్ అనేది ఇన్ లాండ్ పోర్ట్, ఈ పోర్ట్ పాలసీలో అంతర్భాగం. భట్టి విక్రమార్క గారు పాలసీ వివరాలు లేటుగా అందాయన్నారు. అందువలన బహుశా అది వారి దృష్టికి రాకపోవచ్చు. మీరు పాలసీ వివరాలను ఒకసారి చదవండి.

ఒకవేళ ఈ పోర్ట్ వివరాలు లేకపోతే దానిని కూడా incorporate చేపిస్తాం. దయచేసి బిల్లును పాస్‌చేయాలని మిమ్ముల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను.

అధ్యక్షా, లక్ష్మణ్ గారికి amendments ను విత్‌డ్రా చేసుకునే అవకాశం ఇవ్వండి.

శ్రీ డా.కె.లక్ష్మణ్: అధ్యక్షా, మా బిజెపి పార్టి తరపున సెలెక్ట్ కమిటికి రిఫర్ చేయాలని, బిల్లు పటిష్టంగా ఉండాలనే ఉద్దేశంతో amendments ను ఇవ్వడం జరిగింది. పారిశ్రామిక వేత్తలకు మంచి సంకేతం ఇవ్వాలనే ఉద్దేశంతో సెలెక్ట్ కమిటికి కూడా పోవాల్సిన అవసరం లేదనే భావం వ్యక్తం చేస్తూ, in the larger interest of the industrial community కోసం ఇచ్చిన ఆ రెండు amendments ను consider చేయాలని కోరుతున్నాను. మొదటిది ఈ కమిటి టైమ్‌టుటైమ్ ఎప్పటికప్పుడూ పవర్స్ చేంజ్ చేసుకునే క్లాజ్ విషయంలో approval of legislature అని చెప్పాను. అదే విధంగా మేజర్ ప్రాజెక్ట్స్ డిజైన్ చేసే విషయంలో annexure form ఇవ్వమని కోరాను. ఈ రెండు అమెండమెంట్స్‌ని తీసుకొని బిల్లును యునానిమస్ పాస్ చేస్తే మంచిదని నా అభిప్రాయం. ఇక్కడ నుంచి మంచి సంకేతం వెళ్లాలి. పరిశ్రమల స్థాపనకు అందరం ఒకటిగా ఉన్నామని చెప్పాలి.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు లక్ష్మణ్‌గారు చెప్పిన విషయం వ్యతిరేకంగా ఏమీ లేదు. ఆ విషయం రూల్స్‌లో వస్తది. గౌరవసభ్యులు లక్ష్మణ్‌గారు చెప్పిన విషయం యాక్ట్‌లో ఉండాల్సిన అవసరమేమీ లేదు. రూల్స్ ఫ్రేమ్ చేస్తారు, రూల్స్‌లో వస్తది. ఆ amendments ను మీరు విత్‌డ్రా చేసుకోండి. It will be part of the rules.

MADAM DEPUTY SPEAKER: Now, The question is:

"That the Telangana State Industrial Project Approval and Self Certification System (TS-iPASS) Bill, 2014 (L.A. Bill No.2 of 2014) be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bill was considered.

CLAUSE 2 & 3:

MADAM DEPUTY SPEAKER: The question is:

"That the Clauses 2 & 3 do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clauses 2 & 3 were added to the Bill.

CLAUSE – 4:

NON OFFICIAL AMENDMENT

DR. K. LAXMAN: Madam Deputy Speaker, I withdraw:

"In item (ix) of sub-clause (2) of Clause 4 add the following at the end "with the approval of the Legislature"

MADAM DEPUTY SPEAKER: Non Official amendment moved. The question is that:

"In item (ix) of sub-clause (2) of Clause 4 add the following at the end "with the approval of the Legislature"

(PAUSE)

The non-official amendment was withdrawn.

CLAUSE 4, 5 & 6:

MADAM DEPUTY SPEAKER: The question is:

"That clauses 4, 5 & 6 do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clauses 4, 5 & 6 were added to the Bill.

CLAUSE – 7

NON OFFICIAL AMENDMENT

DR. K. LAXMAN: Madam Speaker, I withdraw:

For explanation to sub-clause (2) of Clause 7, substitute the following:

"the definition of the Mega Project should be described in the annexure of the application form."

MADAM DEPUTY SPEAKER: Non Official amendment moved. The question is:

For explanation to sub-clause (2) of Clause 7, substitute the following:

"the definition of the Mega Project should be described in the annexure of the application form."

(PAUSE)

The non-official amendment was withdrawn.

CLAUSES 7, 8 & 9:

MADAM DEPUTY SPEAKER: The question is:

"That Clauses 7, 8 & 9 do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the clauses were added to the Bill.

CLAUSE – 10

OFFICIAL AMENDMENT

SRI K. CHANDRASEKHAR RAO: Madam Deputy Speaker, I beg to move:

"That in sub-clause (1) of Clause 10 for the words and expression "Section 10" the words and expression "Section 9" shall be substituted."

MADAM DEPUTY SPEAKER: Amendment moved. The question is:

"That in sub-clause (1) of Clause 10 for the words and expression "Section 10" the words and expression "Section 9" shall be substituted."

(PAUSE)

The official amendment was carried.

MADAM DEPUTY SPEAKER: The question is:

"That the Clause 10 as amended do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the clause 10 as amended was added to the Bill.

CLAUSES 11-20:

MADAM DEPUTY SPEAKER: The question is:

"That Clauses 11-20 do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clauses 11-20 were added to the Bill.

CLAUSE – 21

OFFICIAL AMENDMENT

SRI K. CHANDRASEKHAR RAO: Madam Deputy Speaker, I beg to move:

"That in sub-clause (1) of Clause 21 for the words, 'liable to the' the words 'liable to be' shall be substituted."

MADAM DEPUTY SPEAKER: Amendment moved. The question is:

"That in sub-clause (1) of Clause 21 for the words, 'liable to the' the words 'liable to be' shall be substituted."

(PAUSE)

The official amendment was carried.

MADAM DEPUTY SPEAKER: The question is:

"That the Clause 21 as amended do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the clause 21 as amended was added to the Bill.

CLAUSES 22-27, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE:

MADAM DEPUTY SPEAKER: The question is:

"That Clauses 22-27, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clauses 22-27, Clause 1, Enacting Formula & Long Title were added to the Bill.

SRI K. CHANDRASEKHARA RAO: Madam Deputy Speaker, I beg to move:

"That the Telangana State Industrial Project Approval and Self Certification System (TS-iPASS) Bill, 2014 (L.A. Bill No.2 of 2014) be passed."

MADAM DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Telangana State Industrial Project Approval and Self Certification System (TS-iPASS) Bill, 2014 (L.A. Bill No.2 of 2014) be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, ఇంత మంచి చారిత్రాత్మక బిల్లు పాస్ చేయించిన మీకు, సహకరించిన అన్ని పక్షాల నాయకులకు, గౌరవ శాసనసభ్యులందరికి కూడా ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

2014, తెలంగాణ ఆగంతుక నిధి బిల్లు (2014/ఎల్.ఎ.బిల్లు నెం.1) (ఆమోదించబడినది)

THE TELANGANA CONTINGENCY FUND BILL, 2014 (L.A. BILL NO.1 OF 2014)

SRI EATALA RAJENDER: Madam Deputy Speaker: I beg to move:

"That the Telangana Contingency Fund Bill, 2014 be taken into consideration."

MADAM DEPUTY SPEAKER: Motion moved. Now, discussion on the Bill.

(No discussion took place and hence the Bill was taken into consideration without any discussion)

MADAM DEPUTY SPEAKER: The question is:

"That the Telangana Contingency Fund Bill, 2014 be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bill was considered.

Clauses 2-4, Clause 1, Enacting Formula & Long Title:

MADAM DEPUTY SPEAKER: The question is:

"That Clauses 2-4, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clauses 2-4, Clause 1, Enacting Formula & Long Title were added to the Bill.

SRI EATALA RAJENDER: Madam Deputy Speaker: I beg to move:

"That the Telangana Contingency Fund Bill, 2014 (L.A. Bill No.1 of 2014) be passed."

MADAM DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Telangana Contingency Fund Bill, 2014 (L.A. Bill No.1 of 2014) be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, ఒక చిన్న రిజల్యూషన్ ఉంది. రిజల్యూషన్ గురించి రెండు మాటలు తెలియజేసి రిజల్యూషన్‌ను మూవ్ చేస్తాను. కామన్ వెల్త్ పార్లమెంట్ అసోసియేషన్‌లో ప్రపంచంలోని 54 దేశాలలోని దేశ మరియు రాష్ట్ర శాసనసభ్యులు సభ్యులుగా ఉన్నారు. ఇండియన్ పార్లమెంట్‌కు కూడా సిపిఏలో సభ్యత్వం ఉన్నది. అదేవిధంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉండాలని చేస్తున్న కృషిలో ఒక ప్రముఖ పాత్రను పోషిస్తున్నది. భారతదేశంలో ఉన్నటువంటి 28రాష్ట్రాలు సిపిఏలో సభ్యులుగా ఉన్నారు. 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణా రాష్ట్రం కూడా సిపిఏలో సభ్యత్వం తీసుకొని ప్రపంచ దేశాల్లో ఉన్న తెలంగాణా రాష్ట్రానికి ప్రజాస్వామ్యం పట్ల ఉన్న కమిట్‌మెంట్‌ను వ్యక్తికరించే ప్రయత్నంలో ఈ క్రింది తీర్మానాన్ని ప్రవేశ పెడుతున్నాను. ఈ రిజల్యూషన్‌ను గౌరవ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించవల్సిందిగా కోరుతున్నాను.

ప్రభుత్వ తీర్మానం

SRI T. HARISH RAO: Madam Deputy Speaker, I beg to move:

"(a) THAT Legislature of Telangana apply for membership in the Commonwealth Parliamentary Association, such membership to be effective immediately upon approval of the application by the General Assembly of the Commonwealth Parliamentary Association.

(b) THAT this Honorable House agrees to abide by the provisions of the Constitution of the Commonwealth Parliamentary Association.

(c) THAT the required membership fee be paid to the CPA; and

(d) THAT this resolution be communicated to the Secretariat of the Commonwealth Parliamentary Association, immediately following passage."

MADAM DEPUTY SPEAKER: Resolution moved. The question is:

"(a) THAT Legislature of Telangana apply for membership in the Commonwealth

Parliamentary Association, such membership to be effective immediately upon approval of the application by the General Assembly of the Commonwealth Parliamentary Association.

(b) THAT this Honorable House agrees to abide by the provisions of the Constitution of the Commonwealth Parliamentary Association.

(c) THAT the required membership fee be paid to the CPA; and

(d) THAT this resolution be communicated to the Secretariat of the Commonwealth Parliamentary Association, immediately following passage."

(PAUSE)

The Resolution was adopted unanimously.

2014-2015 ఆర్థిక సంవత్సరానికి ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ

MADAM DEPUTY SPEAKER: Now, discussion on the Demands for Grants.

(INTERRUPTIONS)

శ్రీ టి. హరీష్‌రావుః అధ్యక్షా, ఒక రిక్వెస్ట్. మనము రేపు అప్రాప్రియేషన్ బిల్లును పాస్ చేసుకోవాల్సిన అవసరమున్నది. ప్రభుత్వానికి బిల్లులను గిలెటిన్ చేసుకోవాలనే ఆలోచన లేదు, చర్చ జరగాలనే మేము భావిస్తున్నాం. గౌరవసభ్యులకు ఎంత ఓపిక ఉంటే అంత సేపు, సమయం రాత్రి పదైనా, పదొకొండైనా సరే చర్చించుకోవడానికిమేము సిద్ధంగా ఉన్నాము. మంత్రులందరం కూడా ఇక్కడే ఉన్నాము. గౌరవసభ్యులు చెప్పిన ప్రతి విషయాన్ని, ఏ పద్దు మీద మాట్లాడిన మేము నోట్ చేసుకుంటాము, సమాధానం ఇస్తాము. మేము గౌరవ డిప్యూటి స్పీకర్ ద్వారా కోరుకునేదేమనగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీ రాజ్, రూరల్ అడ్మినిస్ట్రేషన్ పద్దులపై చర్చ జరుగుతున్నది. ఈ పద్దులు పూర్తి చేసిన తరువాత మిగతావి తీసుకుందామంటే మీ ఇష్టం. అన్ని కలిపి అందరు సభ్యులు మాట్లాడిన తరువాత ప్రభుత్వం తరపున సమాధానం చెప్పమన్న మేము చెబుతాం. గత పది సంవత్సరములుగా మేము అసెంబ్లీలో ఉన్నాము. కానీ, అసెంబ్లీ జరగేటప్పుడు ఎప్పుడైన ఒకట్రెండు పద్దులు మాత్రం చర్చించే వారు, ఒక్కోసారి అసలు చర్చించకపోయేవారు. అన్ని పద్దులు గిలెటిన్ కావడమనేది గత సాంప్రదాయంగా ఉండేది. కానీ, కొత్త రాష్ట్రం, కొత్త శాసనసభలో మంచి సాంప్రదాయన్ని నెలకొల్పాలని, చర్చ జరగాలని కోరుకుంటున్నాము. మేము గౌరవ డిప్యూటి స్పీకర్ ద్వారా రిక్వెస్ట్ చేసేదేమనగా SC,ST,BC, Housing, Welfare పద్దులు కంప్లీట్ అయ్యాయి. అందరు సభ్యులు ఎవరెవరి ప్రాధాన్యతను బట్టి అంశాలను మీరు మాట్లాడినట్లయితే మేము నోట్ చేసుకుని ప్రభుత్వం తరపున ఒకేసారి సమాధానం చెప్పి ఈ పద్దులను కంప్లీట్ చేసుకుందామంటే చేసుకుందాము లేదా గౌరవ మంత్రిగారి సమాధానం తరువాత తీసుకుందామంటే ఆ విధంగా తీసుకుందాం.

I leave it to the Deputy Speaker.

6.00 సా. శ్రీ పాయం వేంకటేశ్వర్లుః అధ్యక్షా, ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి వ్యవస్థను పూర్తి స్థాయిలో మరింత పటిష్టం చేస్తామని చెప్పిన తెలంగాణ తొలి ప్రభుత్వం ఆ దిశలో చర్యలు తీసుకున్న పరిస్థితి మాత్రం కనబడడం లేదు. కేటాయింపులు చూడడానికి బాగున్నా ఈ వ్యవస్థల బాగు కోసం స్పష్టమైన ప్రణాళికలు లేవని స్పష్టమవుతోంది. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థకి సంబంధించి 73, 74 వ రాజ్యాంగ సవరణలకు అనుగుణంగా స్థానిక సంస్థలకు అధికారాలు బదలాయింపు చేస్తామన్నారు. ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డు, అన్ని గ్రామాలలో సత్వర మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తామని మేనిఫెస్టోలో చెప్పడం జరిగింది. ప్రజాస్వామ్యంలో కీలకమైన పంచాయతీరాజ్ గ్రామీణ వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి. పంచాయతీలను రాజకీయం చేసి, ఆ వ్యవస్థని ప్రజల సమగ్రాభివృద్ధికి దూరం చేశాయి. ఇప్పుడు గ్రామాలను పునర్మించాల్సిన అవసరం ఏర్పడింది కాబట్టి వాడవాడకు సిసి రోడ్లు, ప్రతి వీధిలో డ్రెయినేజీ, ప్రతి ఇంటికీ చెట్టు, ప్రతి ఇంటి వెనకాల టాయిలెట్ ఈవిధంగా అన్ని గ్రామాలకు అన్ని సదూపాయాలు కల్పిస్తామని చెప్పారు.

మేనిఫెస్టోలో చాలా చెప్పారు. ఈ కేటాయింపుల వాస్తవ పరిస్థితులను చూసినట్లయితే, ఈ గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలన్న మహాత్మాగాంధీ నినాదానికి అనుగుణంగా ఈ విభాగంలో ఘనమైన ప్రణాళిక ప్రకటించిన టిఆర్ఎస్ ప్రభుత్వ కేటాయింపుల ప్రణాళిక చూస్తే ఈ రంగంలో ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించవలసి వస్తోంది. చాలా గొప్పగా మేనిఫెస్టోలో ప్రకటించినా ఈ రంగానికి లక్ష కోట్ల బడ్జెటులో కేటాయించింది రూ.13877కోట్లు మాత్రమే. ఇందులో పంచాయతీ రాజ్‌వాట రూ.8641కోట్లు కాగా గ్రామీణాభివృద్ధి కోసం కేటాయించిన మొత్తం రూ.5415కోట్లు . వీటిలో నాన్‌ప్లాన్ ఎక్స్ పెండిచర్ ఎక్కువగా వుంది. పంచాయతీ రాజ్‌లో వివిధ కార్యక్రమాల క్రింద రూ.2545కోట్లు ఖర్చు చేస్తామన్నారు. స్థానిక సంస్థలకు నష్టపరిహారం కోసం రూ.26.97కోట్లు కేటాయించామన్నారు.

గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు రూ.3054కోట్లు ఖర్చు చేస్తామన్నారు. కీలకమైన రోడ్లు, వంతెనల నిర్మాణం కోసం రూ.72కోట్లు కేటాయించామన్నారు. గ్రామీణాభివృద్ధిలో ప్లాన్ ఎక్స్‌పెండిచర్ క్రింద రూ.5406కోట్లు కేటాయించారు. అయితే ఇందులో ఎక్కువ భాగం సామాజిక పెన్షన్లు, ఇతర సంక్షేమ పనుల కోసం రూ.2374కోట్లు ఖర్చు చేస్తామన్నారు. ఈరోజు నిధుల వ్యయానికి సంబంధించి ప్రభుత్వం దగ్గర స్పష్టమైన ప్రణాళికలు ఏమున్నాయి? ఆ నిధుల వివరాలు చెప్పాలని కోరుతున్నాను. ఈరోజు గ్రామీణాభివృద్ధి విషయం చూసినపుడు, గ్రామాలలో ప్రధానంగా విద్యుత్, నీటికి సంబంధించి ప్లాన్స్ ఎలా ఉండబోతున్నాయి? ఎందుకంటే ఈ రెండే గ్రామాలను బతికించే పరిస్థితి ఉంది. గ్రామాలలో పనులు చేపట్టేటపుడు అందులో ప్రజల భాగస్వామ్యం ఎలా ఉండబోతోంది? నిధుల వ్యయం, సోషల్ ఆడిట్ సిస్టంలో మీ ఆలోచన విధానం ఎలా ఉండబోతోందో చెప్పాలని కోరుతున్నాను. నిర్మల్ భారత్ క్రింద కేంద్రం నుంచి నిధులు వస్తున్నా, ఇప్పటికీ చాలా గ్రామాలలో చాలా కుటుంబాలకు టాయిలెట్స్ లేని పరిస్థితులను మనం చూస్తున్నాం. ఈ పరిస్థితిని ఎలా అధిగమించబోతున్నారు? మండల కేంద్రాలలో వెటర్నరీ హాస్పిటల్స్‌ని నిర్మిస్తామని, వెటర్నరీ అంబులెన్సుని ఏర్పాటు చేస్తామని, ప్రతి గ్రామంలో కాంపౌండర్స్‌ని నియమిస్తామని చెప్పారు. దీని కోసం ఈ కేటాయింపుల్లో ఎంత ఖర్చు పెట్టబోతున్నారు? మండల స్థాయిలో ఏర్పాటు చేయబోయే వెటర్నరీ హాస్పిటల్స్‌కి అవసరమైన వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారా లేదా అనే విషయాన్ని చెప్పాలని ఈసందర్భంగా అడుగుతున్నాను.

రాష్ట్రంలో చూసినపుడు రోడ్లు ఎంత అధ్వాన్నమైన పరిస్థితుల్లో ఉన్నాయో మీకు తెలియంది కాదు. అలాంటపుడు గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, వంతెనల నిర్మాణం కోసం కేవలం రూ.72కోట్లు ఏమేరకు సరిపోతాయి? ఏ రకంగా చూసినా అవి ఏమాత్రం సరిపోవు కాబట్టి ఈ మొత్తాన్ని పెంచవలసిన ఆవశ్యకత ఎంతైనా వుంది.

కార్పోరేషన్స్ పరిధిలో పట్టణాభివృద్ధి చూసినట్లయితే – మున్సిపాలిటీలకు, కార్పోరేషన్లకి అధికారాలు బదలాయింపు చేస్తామని ఎన్నికల ముందు చెప్పారు. జనాభాకి అనుగుణంగా సమతుల్యం చేస్తామన్నారు. జిల్లా కేంద్రాలకు రింగు రోడ్లు, హైదరాబాదు-జిల్లా కేంద్రాలకు మధ్య నాలుగు లైన్ల రోడ్లు వేస్తామని మీరే మీ మేనిఫెస్టోలో చెప్పారు. ఇంత గొప్పగా ప్రణాళిక ప్రకటించినా ఈ లక్ష కోట్ల బడ్జెటులో పట్టణాభివృద్ధి రంగానికి కేటాయించింది కేవలం రూ.4179కోట్లు మాత్రమే. ఈరోజు రాష్ట్రంలో మిగిలిన 62 నగర పురపాలక సంఘాలు, నగర పంచాయతీలకు ఇచ్చిన మొత్తం కేవలం రూ.672.20కోట్లు మాత్రమే. ఈ పట్టణాభివృద్ధి, మున్సిపల్ కార్పోరేషన్స్, నగర పంచాయతీలను చూసినట్లయితే ఈ లక్ష కోట్ల బడ్జెటులో కీలకమైన పట్టణాభివృద్ధి రంగానికి కేటాయించింది కేవలం నాలుగు శాతం మాత్రమే.

ఆనాడు గాంధీ చెప్పినట్లు నిజానికి దేశ ప్రగతి ఇప్పుడు పల్లెల్లో లేదు, కేవలం పట్టణాలలో, నగరాలలో మాత్రమే ఉంది. ఉపాధి వెతుక్కుంటూ, పొట్ట చేతపట్టుకుని గ్రామాల నుంచి ఎంతో మంది ప్రజలు పట్టణాలు, నగరాలకు వలస పోతున్న పరిస్థితిని చూస్తున్నాం. దీంతో పట్టణాలు, నగరాలపై భారం పడుతున్న పరిస్థితులను మనం చూస్తున్నాం. ఈ పరిస్థితుల్లో పట్టణాభివృద్ధి కోసం కేటాయించిన రూ.4179కోట్లు చాలా తక్కువ. పైగా ఈ మొత్తంలో జంట నగరాలకు రూ.2200కోట్లు ఖర్చు చేయడం దారుణం, అన్యాయం. హైదరాబాదుకి నిధులు కేటాయించకూడదని మాపార్టీ కోరడం లేదు. అందులో హేతబద్ధత ఉండాలని మాత్రమే మా భావన. అభివృద్ధి అనేది అన్ని చోట్లా సమతుల్యంగా ఉండాలని మేనిఫెస్టోలో చెప్పారు. ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఇన్నాళ్లు జరిగింది పునరావృతమయ్యే పరిస్థితి వస్తుంది. ఒకే చోట డెవలప్‌మెంటు ఉంటే ఆ నగరంపై ఒత్తిడి పెరుగుతుంది, అక్కడ సమస్యలు తిష్ట వేసే పరిస్థితులు వస్తాయి కాబట్టి కేవలం హైదరాబాదే గాకుండా ఇతర మున్సిపాలిటీలకు కూడా ఎక్కువ నిధులు కేటాయించే ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను.

ఈరోజు మున్సిపాలిటీ, నగర పంచాయతీలలో పారిశుద్ధ్య పనులు చేయడానికి సరిపడ కార్మికులు లేరు. కాంట్రాక్ట్ బేసిస్‌లో పని చేసే కార్మికులకు సరైన వేతనాలు చెల్లించే పరిస్థితులు లేవు. మంచినీరు, రోడ్ల నిర్మాణానికి సరిపడ నిధులు లేక ఇబ్బందికరమైన పరిస్థితులున్నాయి. ఈ పట్టణాలు, కార్పోరేషన్లు, నగర పంచాయతీలు, మున్సిపాలిటీలకు ప్రభుత్వం ఎక్కువ నిధులు కేటాయించే ఆలోచన చేసి, ఆ ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం)ః అధ్యక్షా, చాలా సంతోషం. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, గ్రామీణాభి వృద్ధి పద్దుల మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు. పట్టణ ప్రాంతాలలో చూస్తే పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. రాష్ట్ర బడ్జెటులో మొత్తం రూ.1,06,347కోట్లు కేటాయించారు. మన ప్రక్క రాష్ట్రంలో ఒక లక్షా పదివేల కోట్ల రూపాయల కేటాయింపులు చేశారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పట్టణాలలో పరిస్థితులు చాలా అధ్వాన్నంగా

ఉన్నాయి. రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేవు. అక్కడ పని చేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు వేతనాలు లేవు. పట్టణాభివృద్ధి పద్దు క్రింద రూ.4179కోట్లు కేటాయించారు. వీధి దీపాలు, మురికి కాల్వల నిర్వహణ సరిగా లేక ప్రజలకి ఇబ్బందులు నిత్యకృత్యమైపోయాయి. శివారు ప్రాంతాల రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. 68 పట్టణ స్థానిక సంస్థలలో శివారు కాలనీలు, స్లమ్ ఏరియాస్ ఎక్కువగా ఉన్నాయి. వాటిని మెరుగుపరచేందుకు కేటాయించిన నిధులు, వనరులు చాలవు, పెంచవలసిన అవసరం ఉంది. పార్కులు, ఆట స్థలాలు అన్యాక్రాంతమయ్యాయి. వాటిని ఏవిధంగా కాపాడుతారో స్పష్టం చేయవలసిన అవసరం ఉంది. ఈ -సేవా సర్వీసులను మరింత మెరుగుపరచవలసిన అవసరం ఉంది. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు ఇచ్చే రివాల్వింగ్ ఫండుని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచి మున్సిపాలిటీలలో పేదరిక నిర్మూలన చేయాలి. ఏమేరకు చేస్తారో చెప్పాలని సూటిగా అడుగుతున్నాను. పట్టణాలలో ఉండే చిన్న చిన్న వ్యాపారులు, బడ్డీ కొట్లు నడుపుకునే వారికి ఈ కొత్త ప్రభుత్వం ఏవిధమైన ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది, వాళ్ల జీవన ప్రమాణాలు పెంచడానికి ఏమి చర్యలు తీసుకుంటారో స్పష్టం చేయవలసిన అవసరం ఉంది.

పంచాయతి రాజ్ వ్యవస్థ చాలా పటిష్టంగా ఉండాలి, గ్రామీణాభివృద్ధికి ఈ పంచాయతీరాజ్ వ్యవస్థ పట్టుగొమ్మ. పంచాయతీ రాజ్ ఎన్నికలు జరిగి రేపు జూలై మాసం వస్తే రెండు సంవత్సరాలవుతోంది. వాటికి ఎటువంటి నిధులు, వనరులు లేవు. టిఆర్ఎస్ పార్టీ వాళ్లు అధికారంలోకి రాకముందు, ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు చేశారు. మన ఊరు - మన ప్రణాళిక అన్నారు. వామపక్ష పార్టీలు అధికారంలో ఉన్న త్రిపుర లాంటి రాష్ట్రాలలో పంచాయతీలకు 29 అధికారాలను బదలాయింపు చేశారు. గిరిజన ప్రాంతం, కొండ ప్రాంతమైన త్రిపుర రాష్ట్రంలో స్వీయ పాలన, గ్రామాల అభివృద్ధి కొరకు పంచాయతీలకు 29 అధికారాలు బదలాయింపు చేసి ప్రభుత్వం ప్రజలకు చేరువైంది. మరి మన రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తోంది? రేపు జూన్, జూలై వస్తే ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు అవుతోంది. అక్కడగెలిచిన సర్పంచులు ఉత్సవ విగ్రహాలుగా ఉన్నారు. వీధి దీపాలు లేవు, మురుగు కాలువల నిర్వహణ సరిగా లేదు. ట్రైబల్ ఏరియాస్‌లో టియస్‌పి నిధులు లేవు. చాలా అధ్వాన్నమైన పరిస్థితి ఉంది.

ఈ పంచాయతీ రాజ్ వ్యవస్థకి బడ్జెటులో రూ.5740.20కోట్లు కేటాయించారు. ఇది కూడా చాలదు. ఎందుకంటే వేల గ్రామాలున్నాయి. గ్రామీణ వ్యవస్థలో మారుమూల ప్రాంతాలు, శివారు ప్రాంతాలు, రెవెన్యూ గ్రామాలు, హ్యామ్లెట్ గ్రామాలున్నాయి. నిధులు ఏమాత్రం సరిపోవు. ఆ నిధులను పెంచవలసిన అవసరం ఉంది. గ్రామ పంచాయతీలు స్వతంత్రంగా పని చేయవలసిన అవసరం ఉంది. ప్రజలకు కావలసిన ఎన్నో రకాల మౌలికసదుపాయాలు కల్పించవలసిన అవసరం ఉంది. తండాలను, ఆదివాసీ గూడెంలను గ్రామ పంచాయతీలుగా చేస్తామన్నారు. చాలా సంతోషం, అయితే ఒక కాలపరిమితి పెట్టుకుని ఆలోపు చేయాలి. మా ఏజన్సీ ప్రాంతంలో ఒక్కొక్క గ్రామ పంచాయతీకి 15 నుంచి 20 వరకు చిన్న, పెద్ద గ్రామాలుంటాయి. గ్రామ పంచాయతీని ఏర్పాటు చేయడానికి 500 మంది జనాభా లేక 1000 మంది ఉండాలని నిబంధన పెడతారా? ఒక్కొక్క తండాని ఒక గ్రామ పంచాయతీగా చేస్తారా? చేస్తే ఎప్పటిలోగా చేస్తారో స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

గ్రామాలలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలైన విద్య, వ్యవసాయం, తాగునీరు, ఉపాధి వంటి కార్యక్రమాలను పంచాయతీ ద్వారానే పర్యవేక్షణ చేయాలి. కానీ వాటికి కావలసిన వనరులు, నిధులు ఏమిటి? సర్పంచులకు అధికారాలు ఇవ్వాలి. మేము ఖమ్మం జిల్లాలో పరిశీలించాం, గ్రామపంచాయతీలు విద్యుత్ బిల్లులు కట్టలేదని అర్థాంతరంగా, కర్కశంగా అధికారులు వాటికి విద్యుత్ కనెక్షన్లని తొలగిస్తున్నారు. వాటర్ స్కీములు ఎక్కడా పని చేయడం లేదు.

6.15 సా. ఎక్కడ ఏ గ్రామాల్లో చూసినా వాటర్ స్కీములు పనిచేయడం లేదు. ఖమ్మం జిల్లాలోని మేజర్ పంచాయతీల్లో విద్యుత్ బకాయిలు ఉన్న చోట అవసరమైన చోట ప్రభుత్వమే వాటి మీద భరోసా ఇచ్చి విద్యుత్ బకాయిలు కట్టాలని కోరుతున్నాను. ఈ బకాయిల విషయంలో కూడా అవి ఎప్పటివి, ఏ ప్రభుత్వం ఉన్నప్పుడు జరిగినవి అనేడిది కూడా మంత్రి గారు కరెక్ట్ చేయాలని కోరుతున్నాను. మారుమూల కుగ్రామంలో ఉన్నటువంటి ప్రజలు మేడలు, మిద్దెలు అడగడం లేదు. కేవలం వారు త్రాగడానికి మంచినీరు, ఉండడానికి ఇల్లు, నడవడానికి రోడ్డు ఇవి అడుగుతున్నారు.

ఉదాహరణకు నా నియోజకవర్గమైన భద్రాచలం దగ్గర మేజర్ గ్రామపంచాయతీ ఉంది. అందులో దాదాపు 60వేల మంది ఉంటారు. ఇంకా అది పుణ్యక్షేత్రం రోజూ వందల, వేల మంది దేశ, విదేశాల నుండి రాష్ట్రం నలుమూలల నుంచి, ఉభయ రాష్ట్రాల నుంచి వచ్చి, పోతూ ఉంటారు. డ్రైనేజీ వ్యవస్థ చాలా ఇబ్బందికర పరిస్థితిలో

ఉంది. రోడ్లు బాగా లేవు, అంతర్గత రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. వీటికి కావాల్సిన వనరులు ఏమిటి? నిధులేంటి అనేది ఆలోచించి కావాలనుకుంటే వాటికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను.

అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి వ్యవస్థ చాలా అస్తవ్యస్థంగా ఉంది. ఎందుకంటే నా నియోజకవర్గంలోనే విడిపోయిన నాలుగు మండలాలు కాక మిగతా నాలుగు మండలాల్లో 360 గ్రామాల్లో 250 స్కీములున్నాయి. అవి ఏమి పని చేయడం లేదు. ప్రజలు చేసుకున్న పాపమా? లేక ప్రభుత్వ పర్యవేక్షణ లోపమా? లేదంటే అధికారులు ప్రభుత్వానికి సరైన సమాచారం ఇవ్వడం లేదా? ఏమిటో గాని ఏజెన్సీ ప్రాంతాల్లో, గ్రామాల్లో మంచినీటి పథకాలు పనిచేయక త్రాగడానికి నీరు లేకుండా ఉంది. గ్రామీణ నీటిపారుదల వ్యవస్థ అంతా మూలబడిపోయింది. దానికి కారణం ఎవరనేది చూసి ప్రభుత్వం దానిమీద దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

మేజర్ గ్రామ పంచాయతీలో మురికి కూపాల్లో చెత్తా, చెదారం ఎత్తి పని చేస్తున్నటువంటి వర్కర్స్‌ని నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, అలాగే హైదరాబాద్ మున్సిపాల్ పనిచేస్తున్న వారు కావచ్చు, ఖమ్మం మున్సిపాల్టీల్లో గాని వరంగల్ మున్సిపాల్టీల్లో మరియు ఇతరత్రా మున్సిపాల్టీల్లో పని చేస్తున్నటువంటి కార్మికుల వేతనాలు పెంచాలి. అలాగే కాంట్రాక్టు ఉద్యోగులుగా ఉన్నటువంటి వారిని పర్మనెంట్‌చేయండి. ఎందుకంటే ఆ క్రెడిట్ మీకే దక్కుతుంది.

హైదరాబాద్ నగరంలో మనం నివాసముండేటువంటి ప్రాంతాల్లో, అసెంబ్లీ ఆవరణలో పని చేస్తున్నటువంటి మహిళా స్వీపర్లకి సరైనటువంటి జీతాలు లేవు. వారికిచ్చే రూ.3,500/- ఏ మూలకి సరిపోవడం లేదని, మీరు కమ్యూనిస్టులు కదా మీరైనా మా జీతాలు పెంచేవిధంగా ప్రభుత్వానికి తెలియజేయాలని కోరుతున్నారు. వారికి కనీసం ఆరువేలు, ఎనిమిది వేలైనా ఇవ్వండి. తరువాత దఫ, దఫాలుగా పెంచండి. అట్లానే మేఘము మొన్నటి దాకా పరిపాలించినటువంటి మూడు రాష్ట్రాలైన త్రిపుర, పశ్చిమ బెంగాల్ మరియు కేరళ లాంటి రాష్ట్రాల్లో పట్టాలను కూడా గ్రామ పంచాయతీలో ఇప్పించే అధికారాలు ఎలా ఉన్నాయో అటువంటి అధికారాలని కల్పించాలని కోరుతున్నాను. మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఎట్లాగైతే ప్రభుత్వంలో భాగస్వాములవుతున్నారో అట్లాగే వారు కూడా ప్రజా పరిపాలనలో కొనాసాగాల్సిన అవసరం ఉంది. దానికి ప్రభుత్వం రెస్పాండ్ కావాల్సిన అవసరం ఉంది.

మూసీ సుందరీకరణ అని ప్రభుత్వం చెబుతుంది. అలాగే పరివాహక ప్రాంత ప్రజలకు కనీస సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది. నేను చెప్పినటువంటి అంశాల మీద సానుకూలంగా స్పందించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నేను అన్ని అంశాల మీద శాఖల వారిగా దాదాపు 250 దాకా కట్‌మోషన్స్ ఇచ్చి ఉన్నాను. ఈ పద్దులు ఆమోదం చేసినప్పుడు ఆయా శాఖల వారిగా వాటిని ప్రభుత్వం సరి చేస్తున్నామని హామీ ఇవ్వాల్సిన అవసరం ఉందని, అలా హామీ ఇస్తేనే ఈ ప్రభుత్వంపై నమ్మకం, భరోసా ఉంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రమేష్ (వేములవాడ): అధ్యక్షా, నేను మాట్లాడదలచుకున్న పద్దు Forest, Environment, Science and Technology. Science and Technology యొక్క పాత్ర ప్రపంచ వ్యాప్తంగా మన భారతదేశంలో కూడా అభివృద్ధి పథంలో మనం వెళుతున్నప్పుడు ఉత్పన్నం అయ్యేటువంటి సమస్యలు మనం రోజూ చర్చించుకుంటున్నాము. అది వనరులు కావచ్చు, పర్యావరణం కావచ్చు వీటన్నింటిని కూడా పర్యావరణ సమతుల్యంతో ముందుకు తీసుకుపోయేటువంటి అవకాశం రావాలంటే ఈరోజు Science And Technology ప్రపంచ వ్యాప్తంగా ప్రధానమైనటువంటి పాత్ర మహిస్తుంది. కాబట్టి, దానిని కొత్త రాష్ట్రంలో మరింత ప్రాక్టికల్‌గా application oriented గా చేయవలసిన అవసరం ఉంది. ఉదాహరణకు నేను ఉన్నత విద్యాశాఖ, ట్రాన్స్‌పోర్ట్, మెడికల్ అండ్ హెల్త్ అట్లాగే నీటిపారుదల సెక్టార్‌లలో మనం సైన్స్ అండ్ టెక్నాలజీని ఉపయోగించుకోలేక పోతున్నామనే బాధతో నేను ఇవన్నీ చెబుతున్నాను.

ఎవరైనా బడ్జెట్ పద్దులలో ఎక్కువ నిధులు పెట్టాలని అడుగుతారు. కాని నిధులతో అయ్యే పని కాదు ఇది. మనం చేస్తున్నటువంటి పరిశోధనలు ప్రపంచ వ్యాప్తంగా అంతే కాకుండా మన తెలంగాణ ప్రాంతానికి అనుకూలమైన రిసెర్చ్ గాని జరగలేదనే ఆవేదనతోని ఈ అవకాశాన్ని తీసుకోవడం జరిగింది.

ఉదాహరణకు వ్యవసాయ శాఖను తీసుకుంటే, agriculture colleges లో ఇప్పటి వరకు resource management గాని, environment economics కి సంబంధించిన కోర్సులు లేవు, సబ్జెక్టే లేవు. మనం చెరువులు మరమ్మత్తు చేస్తున్నామని వాటికి సుమారుగా రూ.12,500కోట్లు ఖర్చు పెడదామని అనుకుంటున్నాము. మనకు నిజంగా కూడా ఆ వనరులను సంరక్షించేటువంటి టెక్నాలజీ గాని ఏమీ లేదు. అంటే నేను అనేది

ఒక ఇంజనీరింగ్ టెక్నాలజీయే కాదు. పర్యావరణాన్ని మరియు arts లో ఉన్నటువంటి social sciences ను తెలుసుకున్న వారి సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటిలో డిగ్రీ, పిజి, డాక్టరేట్ కోర్సులను పెట్టించి అందులో నిపుణులను తయారుచేయాలి. అలాంటి వారు ఉంటే రేపు చెరువులు మరమ్మత్తు చేసే దానిలో గాని, పర్యావరణ సమస్యలు చూసే దానిలో గాని ఉపయోగపడుతారు. ఇలాంటి సమస్యలు చూసే వారు మన దగ్గర లేరు. పర్యావరణం, చెరువుల మరమ్మత్తు విషయంలో కేవలం ఇంజనీర్లకే అప్పజెబితే వారు కేవలం ఇంజనీరింగ్ aspects తప్పితే, social aspects గాని ఇతరత్రా పర్యావరణ aspects గాని ఇంజనీర్లు చేయలేరు వారికి ఆ పరిజ్ఞానం లేదు.

కాబట్టి higher education లో ముఖ్యంగా environment economics, resource economics, pollution control principles ఇవన్నింటిలో కూడా ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి చోట కూడా డిగ్రీలు, పిజీలు చేసుకునే అవకాశం ఉంది. కాని, ఒక హైదరాబాద్‌లో అది లేదు. కాబట్టి వీటిని మనం ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఉంది.

బడ్జెట్‌లో మంచి నిర్ణయం ఏమంటే, మనం ఒక forest college పెట్టుకోబోతున్నాము. మొదటిసారిగా forest science ఉపయోగించి పెద్ద ఎత్తున చెట్లు పెట్టి తెలంగాణకి మణిహారంగా చేయబోతున్నాము కాబట్టి forest college పెట్టడమనేది చాలా చక్కటి నిర్ణయం.

Pollution :

అదేవిధంగా pollution pay principle. ఎవరైతే మంచి వాతావరణాన్ని పొల్యూట్ చేస్తారో, వారే pay చేయాలి. ప్రపంచవ్యాప్తంగా సైన్స్ అభివృద్ధి చెందింది. ఇప్పటికి కూడా మనం ఏమంటామంటె పొల్యూషన్ చేసే వారు చేస్తరు, ప్రభుత్వం డబ్బు కడుతుందనే ఆలోచనలో మనం ఉన్నాం. ఇది ఎందుకు చెబుతున్నానంటే ఎవరైతే పొల్యూట్ చేస్తారో వారినే దానికి కారణం చేయాల్సినటువంటి ప్రిన్సిపిల్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్నది. మన దగ్గరేమో ప్రభుత్వమే చెల్లించాలనేటువంటిది ఉన్నది. అందుకని science & technology లో కోర్సులు పెట్టి మనం ఈరోజు పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉంది.

Transport sector :

ట్రాన్స్‌పోర్ట్ సెక్టార్‌లో రక, రకాలైన కొత్త పద్ధతులు వచ్చాయి. ఎన్నో దేశాలలో సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ వచ్చాయి. ఉదాహరణకు రోడ్డు రవాణా వ్యవస్థ. సాఫ్ట్‌వేర్‌తో బ్రహ్మాండమైన frequencies గాని, ఇతరత్రా అభివృద్ధి గాని బాగా చేసుకోవచ్చు. అట్లాంటి సిస్టమ్స్‌ని డెవలప్ చేసిన సిమ్యూలేషన్ మాడల్స్ కూడా చాలా ఉన్నాయి. కాని మనం అటువంటి వాటిని ఏవీ కూడా ఉపయోగించుకోవడం లేదు. అందుకొరకు అట్లాంటి సిమ్యూలేషన్ మాడల్స్‌ని మనం ఉపయోగించుకోవాలి. హైదరాబాద్ మీద కూడా పరిశోధన జరిగింది. ఇంతకుముందు తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో కలిసి ఉన్నప్పుడు Transport Professor & Chair అనేది ఒకటి తిరుపతిలో ఉండేది. అది ఇప్పుడు మనకు తెలంగాణ వచ్చిన తరువాత Transport Professor & Chair post ఆంధ్రప్రదేశ్‌కి పోయింది. ఇప్పుడు ఆ పోస్టు లేదు మనకి. తెలంగాణ పది జిల్లాలకు NIT, Warangal లో ఉన్నందున ఆ Transport Professor & Chair post పెడితే బాగుంటుంది. ఎందుకంటే NIT, Warangal లో తెలంగాణకు సంబంధించి మొత్తం రిసెర్చ్ జరుగుతోంది. కాబట్టి గౌరవ మంత్రి గారు NIT, Warangal లో transport sector కి సంబంధించి ముఖ్యంగా RTCకి సంబంధించి పరిశోధన జరిపించాల్సిన అవసరం ఉంది. సాఫ్ట్‌వేర్ పెట్టి పెద్ద ఎత్తున ఆర్టీసిని స్ట్రీమ్‌లైన్ చేసేటువంటి మంచి పథకాలున్నాయి. కాబట్టి దానికి సంబంధించి Science & Technologyని NIT, Warangal లో పెట్టినట్లయితే RTC లో అన్ని రకాలైన వసతులు పరిశోధన విధంగా వచ్చే అవకాశం ఉన్నది. అది మన హక్కు కూడాను. ఎందుకంటే, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు మనం లేము, ఆ పోస్టు వారికి పోయింది. కాబట్టి ఇప్పుడు మనం కొత్త పోస్టు సాంక్షన్ చేసుకొని వరంగల్‌లో పెట్టుకోవాలి మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

Medical & Health :

మెడికల్ అండ్ హెల్త్‌కి సంబంధించి ముఖ్యంగా ప్రతి సంవత్సరం కూడా ఆనారోగ్యంతో ఉండేటువంటి జూన్, జులై మాసాలు వస్తాయి. అప్పుడు ప్రతి సంవత్సరం లక్షల, కోట్ల ప్లేట్లేట్లు అవసరం అవుతూ ఉన్నాయి. మరోవైపు బ్రహ్మాండమైన మెడికల్ కళాశాలున్నాయి. దానిలో ఎంతో మంది విద్యార్థిని, విద్యార్థులు చదువుతున్నారు.

6.30 సా. పదేళ్ల నుండి చూస్తున్నాను. ప్రతిసారి ఈ జ్వరాలు వచ్చినప్పుడు ఖర్చుపెట్టడం తరువాత దాని గురించి మరచిపోవడం జరుగుతుంది. రీసెర్చ్, సైన్స్ అండ్ టెక్నాలజీపై మనం ఎంత కృషి చేస్తే అంత మంచిది. ఉన్నటువంటి సౌకర్యాలతో, ఇప్పుడున్నటువంటి కాలేజీలతో, విద్యార్థినీవిద్యార్థులతో పెద్ద మార్పు తీసుకొచ్చే అవకాశం ఉంది కాబట్టి సైన్స్ అండ్ టెక్నాలజీకి నూతన

తెలంగాణా రాష్ట్రంలో ప్రాముఖ్యతనిచ్చి, పనరుల రక్షణ, ట్రాన్స్‌పోర్ట్, మెడికల్ అండ్ హెల్త్, స్కూల్ ఎడ్యుకేషన్ రంగాలలో ముందుకు తీసుకెళ్లే విధంగా కృషిచేయాలని తెలియజేసుకుంటూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ వి. సతీష్‌కుమార్ (హుస్నాబాద్): అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు తెలంగాణా ఇండస్ట్రియల్ పాలసీకి సంబంధించిన బిల్‌ను ఇంట్రొడ్యూస్ చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇండస్ట్రీస్ నడవాలంటే ఎడ్యుకేషన్ అనేది చాలా అవసరం. ఎడ్యుకేషన్ పాలసీ మీద డిస్కస్ చేద్దామనుకుంటున్నాను. తెలంగాణా రాష్ట్రం ఏర్పడగానే ఎంసెట్ అడ్మిషన్స్‌కి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపునుండి చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి. తెలంగాణాలోని విద్యార్థులందరికీ అడ్మిషన్స్ విషయంలో ఇబ్బంది ఏర్పడింది. అప్పుడు మన ముఖ్యమంత్రి గారు అదే విధంగా ఎడ్యుకేషన్ మినిస్టర్ గారు చొరవ తీసుకొని తెలంగాణా స్టేట్ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్‌ని ఏర్పాటు చేసి, మన ఎంసెట్ పరీక్షను మనమే కండక్ట్ చేసుకుందాం, మన అడ్మిషన్స్‌ని మనమే ఇచ్చుకుందాం అని నిర్ణయం తీసుకున్నారు. మన పిల్లలకు న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్‌ని తీసుకొచ్చినందుకు నా తరపున, తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థుల తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఆంధ్రా, తెలంగాణా ప్రాంతాలలో ఉమ్మడిగా ఇంటర్మీడియేట్ పరీక్షలు జరగాలని అదే విధంగా పరీక్ష పేపర్లు ఇక్కడా, అక్కడా దిద్దాలని చెప్పిన సందర్భంలో, మా బోర్డు మాకుండాలి, ఇంటర్మీడియేట్ పరీక్షలు మేమే కండక్ట్ చేస్తామని ఎడ్యుకేషన్ మినిస్టర్ గారు సలహా ఇచ్చారు. ఇక్కడ పరీక్షలు రాసిన పిల్లలకు ఆంధ్రా ప్రాంతంలో మార్కులు వేయకపోతే మంచి విద్యార్థులకు భవిష్యత్తు ఉండని పరిస్థితి ఉంటుంది. అటువంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా తెలంగాణాలో మన విద్యార్థుల పరీక్షలు మనమే నిర్వహించుకోవాలి, మన పేపర్లు మనమే కరెక్ట్ చేసుకోవాలని తీసుకున్న నిర్ణయంతో చాలా మంది విద్యార్థులు మంచి మార్కులతో పాసవుతారని తెలియజేస్తున్నాను. సెకండరీ ఎడ్యుకేషన్‌కి సంబంధించి మన బోర్డ్ మనకుంది. కేజీ నుండి పీజీ వరకూ విద్యాభ్యాసం అందే విధంగా ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయానికి ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో దరిదాపు రూ. 10,000 కోట్లు పెట్టడం వల్ల విద్యార్థులందరికీ చదువుకోడానికి అవకాశం ఉందని తెలియజేసుకుంటున్నాను. టెక్నికల్ ఎడ్యుకేషన్ విషయంలో పాలిటెక్నిక్ కాలేజీలలోని అడ్మిషన్స్‌కి సంబంధించి మన ఎగ్జామినేషన్ మనమే కండక్ట్ చేసుకోవాలి. ఇంజనీరింగ్ అడ్మిషన్‌ల విషయంలో భారతదేశంలో ఏ ప్రభుత్వం తీసుకోలేనటువంటి నిర్ణయం మన రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి గారు, మన ఎడ్యుకేషన్ మినిస్టర్ గారు తీసుకున్నారని ఒకసారి గుర్తుచేసుకోవాలి. 174 అనర్హత కలిగిన ఇంజనీరింగ్ కాలేజీలను రద్దు చేస్తూ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నందుకు హర్షించాలి. ఐటి కంపెనీలకు విద్యార్థులు ఇంటర్వ్యూకి వెళ్లినప్పుడు వారికి సబ్జెక్ట్ పైన అవగాహన లేనట్లయితే ఇబ్బంది వస్తుందనే ఉద్యేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణా రాష్ట్రంలో టెక్నికల్ ఎడ్యుకేషన్ గొప్పగా ప్రమోట్ అవుతుందని తెలియజేస్తున్నాను. స్కాలర్‌షిప్స్ విషయంలో కొత్త పథకాన్ని ఇంట్రొడ్యూస్ చెయ్యాలనే ఉద్దేశ్యంతో Financial Assistance for Students of Telangana అన్న పేరుతో ముందుకు వెళ్తున్నారు. గౌరవ ఎడ్యుకేషన్ మినిస్టర్ గారికి ఒక విన్నపం చేస్తున్నాను. మన దగ్గర కొన్ని యూనివర్శిటీలలో వీసీలు లేరు. అందుకు సంబంధించిన నోటిఫికేషన్ ఇచ్చామని అంటున్నారు. త్వరగా వీసీల నియామకం చేపట్టినట్లయితే ఎడ్యుకేషన్ సిస్టమ్ బాగుంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎన్. పద్మావతి రెడ్డి : అధ్యక్షా, మహిళలకు సంబంధించిన విషయం. ట్రాన్స్‌పోర్ట్ ఫెసిలిటీస్, వారికి సంబంధించిన ప్రొటెక్షన్ గురించి మాట్లాడదలచుకున్నాను. విలేజ్ టు విలేజ్, బస్సులు చాలా తగ్గిపోయాయి. గ్రామాలకు చిన్న ఆటోల ద్వారా చాలా వరకూ కమ్యూటింగ్ జరుగుతుంది. ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ పూనుకొని వీలైతే పెద్ద బస్సులు ఏర్పాటు చెయ్యాలని, ఆటోలు, మినీ వ్యాన్లను తెలంగాణా స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంటే ప్రొవైడ్ చేసి, అందులో ఉమెన్ హోమ్ గార్డులను నియమిస్తే బాగుంటుంది. స్పీడ్ లిమిట్, ఎంత మంది ప్రయాణీకులు ఎక్కాలి అనే విషయంలో గవర్నమెంట్ తరపున లిమిట్ పెట్టవచ్చు. ప్రైవేట్ ఆటోలలో ఇష్టం వచ్చిన మందిని ఎక్కించుకుంటున్నారు. దాని వల్ల చాలా యాక్సిడెంట్స్ అవుతున్నాయి. నియంత్రణ లేదు. If the Transport Department can adopt smaller vehicles in whichever form they are beneficial to the Department it will be good. I think we can run vehicles for women and children especially with woman driver or conductor and a homeguard accompanying in the vehicle then it will be safe for the villagers in general and the rural women in particular and I request the Government to look into it. హైవేలపై మహిళలకు టాయిలెట్ ఫెసిలిటీస్ ఉండడం లేదు. ప్రతి కుటుంబంలో మహిళలు

పనిచేస్తున్నారు. పిల్లలను దించుకోవడానికి, పిక్ అప్ చేసుకోడానికి ఏదో విధంగా వాళ్లు ట్రావెల్ చేస్తున్నారు. Along the internal roads or highways if you can provide bio-toilet facilities it will be of great help for the women of our State. చిన్న విలేజెస్‌లో బస్ షెల్టర్స్ లేవు. అక్కడ పాయింట్స్ ఉంటున్నాయి. రాత్రి పూట ఇద్దరు, ముగ్గురు మహిళలు నిలబడి బస్ కోసం వెయిట్ చేయడం వల్ల కొంత ఇబ్బందిగా, భయంగా ఫీల్ అవుతున్నారు. So, if we can redesign bus shelters at a very low cost they offer them protection from anti-social elements. అది కూడా మనం ఆలోచిస్తే ఉమెన్‌కి చాలా ప్రొటెక్షన్ ఉంటుంది. ఇంకొకటి సార్. పెద్ద పెద్ద బస్సులలో టాయిలెట్ ఫెసిలిటీస్ లేవు. On the roads there should be greenery areas fully equipped with solar lights throughout the night and if it is not converted for other purpose it will be good. There should be waiting rooms on the highways with closed circuit T.Vs within the shelters or with hot line connectivity and with closed mobile police vans especially for women. ఎక్కడపడితే అక్కడ ఆపే పరిస్థితి హైవేల మీద ఉండదు. So in all countries they have big buses with inbuilt toilet facilities. Hopefully on major highways if our Transport Department can buy a few buses and add this toilet facility within the bus it will be a great help for women travelers and we can travel safely and with dignity అని కూడా నేను ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ మంత్రి గారిని కోరుతున్నాను. And also for protection, ఇవ్వాళ, రేపు చిన్న ఊర్లలో, టౌన్స్‌లో domestic violence is a big issue. మధ్య రాత్రిళ్లు ఎందరో మహిళలను వీళ్లు వచ్చి బాధుతుంటే to protect them again they have to take help of local men folk. అట్లా కాకుండా హైదరాబాద్‌లో చేసిన విధంగా పోలీస్ ఫోర్స్ లేక వ్యాన్స్‌లో ఉమెన్ హోమ్‌గార్డులను, ఉమెన్ పోలీసులను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. మహిళలకు కావలసింది ఓదార్పు. ఉమెన్ టీం వచ్చిందంటే ఆడమనిషికి ధైర్యంగా ఉంటుంది. కాబట్టి protection కోసం at least mobile women police vehicles in all villages covering each mandal should be provided. ఉంటే ఆ ఉమెన్‌కి చాలా బాగుంటుందని మనవి చేస్తూ I am requesting through you, Sir, the respective departments to take note of all these things and do something about these.

SRI JAFFAR HUSSAIN (Nampally): Mr. Speaker, Sir, thank you very much that you have given me this opportunity to speak on the Demands.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): صاحب! میں آپ کے ذریعہ Municipal Administration, Urban Development, Rural Development اور پنچایت راج منسٹر س سے کہنا چاہتا ہوں کہ خاص طور سے شہر کے جی ایچ ایم سی کے کافی resolutions حکومت کے پاس pending ہیں۔ جی ایچ ایم سی Standing Committee اور General Body سے resolutions لے کر بھیجے گئے ہیں، وہ ابھی تک کافی pending ہیں۔ تو میں یہی سمجھتا ہوں کہ حکومت اس پر خاص طور پر توجہ دے گی۔ میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ pending resolutions کی وجہ سے development میں کافی problem ہو رہا ہے۔ تو اس کے اوپر توجہ دینی چاہئے، اور جو جو pending resolutions ہیں، ان کو جتنا جلدی ہو سکے، اگر clear کریں گے تو یہاں کے لئے بہتر ہوگا۔ اسی کے ساتھ ساتھ جتنے بھی surrounding municipalities ہیں، اور جو بھی Municipalities یا Corporations ہیں، ان سب کے سلسلہ میں بھی جو بھی pending ہے، اس کو آگے بڑھانا چاہئے۔ دوسرا اہم مسئلہ یہ ہے کہ جہاں تک municipality کا سوال ہے، اسی کے ساتھ حیدرآباد کے پرانے شہر کی ترقی کے لئے بہت پہلے 82-1981 میں سالار جنگ سلطان صلاح الدین اویسی صاحب کی نمائندگی پر قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھاریٹی بنائی گئی تھی۔ مگر افسوس کے ساتھ یہ کہنا پڑتا ہے کہ اس میں حیدرآباد کے پرانے شہر کے ساتھ ساتھ جو ملی جلی بستیاں وغیرہ کو بھی شامل کر دیا گیا ہے، جس کی وجہ سے پہلے ہی اس کو فنڈ بہت کم آتا ہے، جو فنڈ بھی آتا ہے، آٹے میں نمک کا مصداق ہوتا ہے، تو اس کا مطلب یہ ہے کہ آپ پرانے شہر کی ترقی کے بجائے دوسرے علاقوں کو ترقی دینا چاہتے ہیں۔ اس کے اوپر بھی خاص طور سے توجہ دینے کی ضرورت ہے، کیونکہ قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھاریٹی جو بنائی گئی ہے، وہ خاص طور پر پرانے شہر کے لئے بنائی گئی ہے، اس کو زیادہ سے زیادہ فنڈ دینا چاہئے، اور پرانے شہر کی ترقی کے لئے کام کرنا چاہئے۔ ایک اور اہم مسئلہ یہ ہے کہ روڈ کا جو کام ہے، وہ کافی دنوں سے pending ہے، کئی Contractors کام لئے ہیں، لیکن وہ کام شروع نہیں کرتے، اور آفیسرس کسی نہ کسی طریقہ سے technically ان کو pending رکھتے ہیں، جس کی وجہ سے چاہے وہ شہر حیدرآباد کے روڈس ہوں یا اضلاع کے روڈس ہوں یا کسی تعلقہ کے روڈس ہوں، تمام کی تمام سڑکیں pending رہتی ہیں، Contractor کو time bound period دینا چاہئے، اس کو یہ کہنا چاہئے کہ اگر وہ وقت پر کام نہ کرے گا تو اس پر ایکشن لیا جائے گا، ہم ایکشن صرف زبان سے کہہ دیتے ہیں، مگر اس میں تفصیل میں نہیں جاتے۔ اسی کے ساتھ ساتھ شہر حیدرآباد میں آج سب سے اہم مسئلہ جو بنا ہوا ہے، وہ پانی کا ہے۔ خاص طور پر پانی کی جتنی پرانی pipelines ہیں، ان کے اندر maximum pollution آ رہا ہے۔ جہاں پر غریب بستیاں ہیں، معلم بستیاں ہیں، وہ لوگ بہت زیادہ پریشان ہیں۔ Pollution کی وجہ سے کافی بیماریاں آتی ہیں، غریب لوگ پریشان رہتے ہیں، ایک pollution کو درست کرنے کے لئے دو دو مہینے وقت لگ جاتا ہے۔ تو آج آپ جب ان سب چیزوں پر توجہ دے رہے ہیں تو میری خواہش ہے کہ جتنے بھی نظام کے پرانے زمانہ کے پائپ کی pipelines ہیں، ان کو درست کرتے ہوئے نئے lines ڈالتے ہوئے غریبوں کو صاف ستھرا پانی سپلائی کریں، جس کی آج بڑا ضرورت ہے۔ خاص طور سے یہ جتنے غریب علاقے ہیں، ان علاقوں میں آپ کو پانی سپلائی کرنا چاہئے۔

6.45 సా.

ایک اور بات یہ ہے کہ جی ایچ ایم سی کے اندر چار Slaughter Houses بنے ہوئے ہیں، ایک رمنت پورہ ہے، ایک نئر پیٹ ہے، ایک سکندرآباد میں ہے، اور ایک گولی گوڑہ ہے، یہ چاروں modern slaughter houses کے طرز پر بنائے گئے ہیں، مگر کسی نہ کسی چیز کی وجہ سے ان میں تاخیر ہورہی ہے۔ تو میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ آپ سب سے پہلے رمنت پورہ Slaughter House کو شروع کیجئے، جس کا inauguration بھی ہو چکا ہے۔۔۔ صاحب! مجھے صرف دو منٹ دیجئے، میں conclude کرتا ہوں۔۔۔ یہ ایک اہم مسئلہ ہے جس کو حکومت کے علم میں لانا ضروری ہے۔ Inauguration کے بعد آج بھی وہ چیز clear نہیں ہوئی۔ آج شہر حیدرآباد میں آئے دن تمام لوگ گھومتے ہیں، وہ یہ محسوس کررہے ہیں کہ major sanitation کو جو issue ہے، وہ یہ ہے کہ ہر جگہ کچرا پڑا ہوا رہتا ہے، برابر cleaning نہیں ہوتی ہے۔ اس کا مطلب یہ ہے کہ آفیسروں کی نااہلی کی وجہ سے یہ cleaning نہیں ہوتی۔ ایک اور چیز یہ ہے کہ جو dumping yards ہیں، ان کے ساتھ transfer stations ہیں، جو شہر کے بیچوں بیچ ہیں، جن کی وجہ سے بہت زیادہ بدبو آتی ہے اور اطراف واکناف کے لوگوں کو بیماریاں ہوتی ہیں تو آپ کو transfer stations کے بارے میں بھی سوچنا چاہئے۔ بہادر پورہ چوراستہ پر فلائی اوور برج pending ہے، حکومت کو یہ کام فوری sanction دے کر شروع کرنا چاہئے۔ اسی کے ساتھ نالہ widening ہے اور کئی طریقہ کے problems ہیں۔ ایک اور اہم مسئلہ یہ ہے کہ شہر حیدرآباد کی پہچان چار مینار ہے، اور Charminar Pedestrian Project ایک زمانہ سے pending ہے، سب سے پہلے اس پر توجہ دے کر اس کو مکمل کرنا چاہئے۔ شہر حیدرآباد میں جتنے پارکس ہیں، ان کو بھی develop کرنا چاہئے، playgrounds کو بھی develop کرنا چاہئے، اور جتنے tanks ہیں، ان کو بھی clean کرنا چاہئے۔ مجھے یہ موقع دے جانے پر میں آپ کا شکریہ ادا کرتا ہوں صاحب، Thank you so much.

శ్రీ ఎన్.వి.యస్.యస్.ప్రభాకర్: అధ్యక్షా, ట్రాన్స్‌పోర్టు మరియు ఎక్సైజ్ గురించి రెండు విషయాలు మాట్లాడుతాను. ట్రాన్స్‌పోర్టుకు సంబంధించి కేటాయింపులు, అంచనాలు మరియు ఖర్చులు బడ్జెట్‌లో బాగానే ఉన్నాయని చెప్పొచ్చు. కేంద్ర ప్రభుత్వం కూడా జేయన్‌యన్‌యూఆర్‌యం పథకం క్రింద వందలాది బస్సులను తెలంగాణా రాష్ట్రానికి ఇచ్చే నేపథ్యంలో రోడ్డు రవాణాను మెరుగుపరచుకునే అవకాశం కలుగుతుంది. ఇందులో చాలా ముఖ్యమైన అంశం ఉంది. ప్రస్తుతం సెవెన్ సీటర్ ఆటోలు, స్కూలు వ్యాన్‌లు, క్యాబ్‌లు చాలా నడుస్తున్నాయి, వీటిని నడుపుకునే వారందరూ నిరుద్యోగులే. వాళ్లు మార్జిన్ మనీ కట్టుకొని బ్యాంకుల నుంచి లోన్ తీసుకొని తమ జీవనాన్ని గడుపుతున్నారు. తెలంగాణా ఉద్యమంలో కూడా వీరు చురుగ్గా పాల్గొన్నారు. టీఆర్ఎస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో వీరికి మోటారు వెహికల్ ట్యాక్స్ మినహాయింపు ఇస్తామని చెప్పారు కనుక సెవెన్ సీటర్ ఆటోలకి, స్కూల్ వ్యాన్‌లకు ట్యాక్స్ మినహాయింపు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. జీ.ఓ.యం.ఎస్ 108 ప్రకారం వాహనాలను పట్టుకున్నప్పుడు రూ.1000 చలానా వేస్తున్నందున వీరికి చాలా నష్టం వస్తుంది. రోజంతా సంపాదిస్తే కూడా వీరికి రూ.200 మిగలడం లేదు, అటువంటప్పుడు రూ.1000 చలానా వేయటం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు, కాబట్టి దాన్ని సవరించాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

ప్రస్తుతం ఆర్టీసి బాగా నష్టాల్లో ఉన్న మాట వాస్తవం. ఇంకా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలు బస్సులను విభజించుకోవాలి. ఆర్టీసి నష్టాల్లో ఉందని ఆర్టీసి అధికారులు ప్రతి రోజు సెవెన్ సీటర్స్, ఇతర వాహనాలపై పడుతున్నారు, నగర శివార్లలో రైడింగులు చేస్తున్నారు. వాస్తవానికి ఒకేసారి అనుమతి తీసుకొని నాలుగైదు సార్లు తిరుగుతున్న టూరిస్ట్ బస్సు ట్రావెలెర్స్‌పైన రైడింగ్ చేయాలి. ఆ దిశగా గౌరవ మంత్రిగారు చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నాను. ఇటీవల కాలంలో ప్రభుత్వం మెట్రో బస్సుల్లో మహిళలకు ప్రత్యేకంగా ఒక క్యాబిన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇది స్వాగతించాల్సిన అంశం. ఇది మహిళల రక్షణకు ఎంతగానో దోహదం చేస్తుందని నేను భావిస్తున్నాను. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు బాగా పెరిగిపోతున్నాయి. రోడ్డు సేఫ్టీ మీద ప్రత్యేకమైన దృష్టిసారించాల్సిన అవసరమున్నది. వందలాదిమంది చనిపోతున్న నేపథ్యంలో బస్సులల్లో జాగ్రత్తలు పెంచాలని, మంత్రిగారు మరికొన్ని నివారణా చర్యలు చేపడతారని ఆశిస్తున్నాను.

ఎక్సైజ్ శాఖ చాలా ముఖ్యమైనది. రాష్ట్ర ఖజానాని నింపుతున్న అతి పెద్ద ఏకైక శాఖ ఇది. ఈ శాఖకు సంబంధించి బెవరేజెస్ కావచ్చు, డిస్టిల్లరీలకు సంబంధించిన గోడౌన్లలో 10 జిల్లాలో కొన్ని వేలమంది కార్మికులు కాంట్రాక్టులేబర్ కింద పనిచేస్తున్నారు. లాభాల్లో నడుస్తున్న శాఖలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని మీ ద్వారా నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. జంట నగరాల్లో కల్లు సొసైటీలు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణాలోని ఇతర జిల్లాల్లోని వారు కొత్తగా ట్యాపింగ్ చేసుకొని ట్యాపర్‌గా సొసైటీ చేరుతానని వచ్చే వారిని వెంటనే సొసైటీలో చేర్చుకునే విధంగా వెసులుబాటు కల్పించాలని మీ ద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను. గీత కార్మికుల్లోని వృద్ధులకు రూ.1000 పెన్షన్ ఇవ్వడం కూడా చాలా హర్షించదగ్గ విషయం. పర్మిట్ రూల్స్‌ని ప్రతి వైన్ షాపు వద్ద ఏర్పాటు చేస్తున్నారు. కానీ ఒక్కొక్క పర్మిట్ రూముకు నిర్ణయిస్తున్న సైజు కంటే పెద్ద సైజుల ఖాళీ స్థలాలని పర్మిట్

రూములుగా మార్చి బార్ షాపుల మాదిరిగా జంట నగరాల్లో నిర్వహిస్తున్నారు. దీనిపై ఖఠినమైన చర్యలు తీసుకోవాలి. తెలంగాణాలో ఒక్క బెల్టు షాపులను కూడా నడవనీయనని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కనుక ఆయన పదే పదే చెపుతూ వచ్చిన అంశాన్ని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. ఇప్పటి కూడా హైదరాబాదు శివారుల్లో, నా నియోజక వర్గంలో కూడా కొన్ని చోట్ల బెల్టు షాపులు నడుస్తున్నాయి. నేను అధికారులతో మాట్లాడినప్పుడు వారు నామ మాత్రంగా కేసులు రాస్తున్నారు, మరలా అదే బెల్టుషాపులు కొనసాగే పరిస్థితులు కనబడుతున్నాయి. అందువల్ల బెల్టుషాపులు నడుపుతున్న వారిపై కచ్చితంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఇప్పటికీ జంట నగరాల్లోని మురికివాడల్లో గుడుంబా విక్రయిస్తున్న కుటుంబాలున్నాయి. మొన్ననే మా సభ్యులు ఈ విషయాన్ని సభలో ప్రస్తావించి వీరికి ధూల్‌పేటలో పునరావాసం కల్పిస్తే, గుడుంబా విక్రయాలను మాన్పించొచ్చని చెప్పడం జరిగింది. కనుక గుడుంబా ఉత్పత్తి చేస్తూ విక్రయిస్తున్న వారికి పునరావాసం కల్పించాలని ఈ సందర్భంగా కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ దాసరి మనోహర్‌రెడ్డి (పెద్దపల్లె): అధ్యక్షా, తొలి శాసనసభలో మొదటసారిగా మాట్లాడటానికి అవకాశం కల్పించిన మీకు మరియు గౌరవ ముఖ్యమంత్రి గారికి, మరియు ముఖ్యమంత్రిగారిపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన నా నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పద్దులపై చర్చ సందర్భంగా పాఠశాల విద్య, సాంకేతిక విద్యపై మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు మరొకసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. చదువు అనేది సమాజంలో చాలా ముఖ్యమైన అంశం. చదువు ఒక్కటే సమాజాన్ని మార్చగలిగేది. ఆ చదువే సమాజ అభివృద్ధికి సూచిక. ఏ సమాజమైతే అక్షరాశ్యతలో ముందుంటుందో ఆ సమాజానికి ప్రపంచాన్ని జయించే శక్తికలిగి ఉంటుంది. అటువంటి ప్రాముఖ్యమైన అంశంలో ఈ రోజు తెలంగాణా ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో కెజి నుంచి పిజి అనే ఒక కాన్సెప్ట్‌తో ఉచిత విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో వారు నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషం. అలాగే రాబోయే విద్యాసంవత్సరం నుంచి దాన్ని అమలు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉండటం చాలా అభినందించదగ్గ విషయం. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో విద్యకు సంబంధించి అన్ని విభాగాల్లో రూ.10,956 కోట్లు కేటాయించటం పట్ల గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు ఆర్థిక మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పాఠశాల విద్యలో మన తెలంగాణా ప్రాంతం వెనకబడిన విషయం అందరికీ తెలుసు. సమైక్య రాష్ట్రంలో ఆంగ్ల విద్యలో ఆంధ్ర ప్రాంతం వారు ముందుండడం కూడా మనకు తెలిసిందే. ప్రస్తుతం మన తెలంగాణా రాష్ట్రంలో పాఠశాల విద్యలో ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం హర్షించదగ్గ విషయం.

ప్రైమరీ పాఠశాల విద్యలో ప్రభుత్వ పాఠశాలలను కాదని ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే పరిస్థితుల్లో చాలామంది విద్యార్థులున్నారు. మారుతున్న పరిస్థితుల్లో తల్లిదండ్రులకు ఆంగ్ల విద్యపై ఉన్న మమకారంతో వారు ఆ విధంగా చేయడం జరుగుతోంది. అందుకు అనుగుణంగా మనం పాఠశాల విద్య స్థాయిలోనే ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టే విధంగా చర్యలు తీసుకున్నట్లయితే, ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉంటుంది. మనం ఎంత గొప్పగా చెప్పుకున్నా తెలంగాణా ప్రాంతంలో అక్షరాశ్యతా శాతం 60 నుంచి 70 శాతంగానే ఉంది. ఇంకా దాన్ని మనం మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉంది. అక్షరాశ్యతా శాతం పెరిగి ప్రజల్లో విద్యావకాశాలు పెరిగినప్పుడు వారు ఎక్కడికైనా వెళ్లి ఉపాధి పొందే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా వారి సొంత రాష్ట్రానికి ఆర్థికంగా దోహదపడే అవకాశం ఉంటుంది. కేరళ రాష్ట్రం దాదాపు 95 శాతం అక్షరాశ్యత కలిగిన రాష్ట్రం. వారు ఎక్కువ జనాభాలో ఉన్నా కూడా చదువు అనే ఆయుధాన్ని కలిగి ప్రపంచ నలుమూలల్లోకి వెళ్లి వారి మాతృ రాష్ట్రానికి ఆర్థికంగా దోహదపడుతున్నారు. అలాగే మన రాష్ట్రంలోని విద్యార్థులపై ఖర్చు పెట్టే డబ్బును శ్రేయోరాజ్యంలో పెట్టుబడిగానే భావించాలి తప్ప దాన్ని ఖర్చు క్రింద భావించొద్దని మనవి చేస్తున్నాను. ఎందుకంటే అర్థికంగా బలపడినప్పుడే ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందుతుంది. దానికి దోహదపడేది చదవొక్కటే. అందుకే మానవ వనరులు బలంగా ఉన్నట్లైతే తప్పకుండా ఆ రాష్ట్రం, సమాజం, దేశం బాగుపడుతుంది. అందులో భాగంగానే విద్య విషయంలో మనం తగు చర్యలు తీసుకొని విద్యలో నాణ్యత ప్రమాణాలను పెంచుకోవాల్సిన అవసరం ఉంది. నాణ్యత ప్రమాణల విషయంలో ఒకే రోజు దీన్ని మార్చలేం. తప్పకుండా దానికి ఒకతనిఖీ, నిర్ధేశం, ఒక ఆలోచనతో వాటిని పెంచుకునే అవకాశం ఉంటుంది. దాన్ని దృష్టిలో పెట్టుకొని పాఠశాల, కళాశాల మరియు సాంకేతిక విద్యావిధానంలో పూర్తి స్థాయిలో మార్పులు తీసుకువస్తే బాగుంటుంది. గౌరవ ముఖ్యమంత్రిగా ప్రస్తుతం ఇదే సభలో నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. వేలమందికి ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశ్యంతో వారు ఈ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. దానికి అనుగుణంగానే విద్యా విధానంలో మార్పులు తీసుకువచ్చి ఎనిమిదవ తరగతి నుంచే ఒకేషనల్ కోర్సును

ప్రవేశపెట్టినట్లైతే రాబోయే రోజులలో పరిశ్రమలకు గానీ ఇతరత్రా విషయాలలో గానీ వారందరికీ ఉపాధి కల్పించే అవకాశముంటుంది.

7.00 రా. దానిని దృష్టిలో పెట్టుకోవాలి. కాలేజియెట్, ఇంటర్ మీడియెట్ ఎడ్యుకేషన్‌లో వచ్చారుపులు తీసుకురావడానికి ఈ ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం వుంది. ఇంకా, ఇతర ప్రాంతాలలో ఏ విధంగా పరిస్థితి వుందో పరిశీలించి ఒక మంచి ఆలోచనతో మన తెలంగాణ అభివృద్ధి కొరకు మన బిడ్డలకు ఉపయోగపడే విధంగా వారి చదువుకు మంచి నాణ్యతగల చదువు అందించి ప్రయోజనాలు కల్పించే ఆలోచనతో ముందుకు పోవాలని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

جناب احمد بن عبداللہ بلالہ (Janab Ahmed Bin Abdullah Balala): صاحب! Municipal Administration and School Education کے تعلق سے میں یہ کہنا چاہوں گا کہ ابھی میرے ساتھی جناب جعفر حسین صاحب نے حیدرآباد پر روشنی ڈالی۔ نظام آباد میں underground drainage work کی ضرورت ہے، اس کو فوری take up کرنے کی ضرورت ہے۔ میں جہاں تک سمجھتا ہوں کہ گزشتہ دنوں میں منسٹر صاحب نے بھی وعدہ کیا تھا، لیکن آج جلد سے جلد اس بات کی ضرورت ہے کہ نظام آباد میں underground drainage work جو نہیں ہے، اس کو شروع کیا جائے۔ پرانے water pipelines جو تقریباً damage ہو چکے ہیں، جس کی وجہ سے problem کا pollution ہو رہا ہے وہاں پر water pipelines بھی change کرنے کی ضرورت ہے۔ اسی طریقہ سے ضلع کریم نگر میں بھی جو پرانے water lines ہیں، وہ underground draingage damage ہو چکے ہیں جس کی وجہ سے بے انتہا pollution آ رہا ہے۔ آٹھ سال پہلے work شروع کیا گیا تھا، دو سال میں ختم کریں گے بول کر وہ کام شروع کیا گیا تھا، آج تک بھی وہ مکمل نہیں ہوا ہے، ہم آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہیں گے کہ کریم نگر کا یہ underground drainage work جو رکا ہوا ہے، اور اسی طرح جو سڑکیں بھی متاثر ہیں، وہ کام جلد سے جلد کروائیں۔ بجینسا کے بارے میں ہم نے اسدالدین اویسی صاحب کا خط بھی ایم صاحب کو دیا ہے جہاں Solar Power Project کے لئے سولہ کروڑ روپے کی ضرورت ہے وہ فراہم کئے جائیں۔ سڑکوں کے لئے special grants کی ضرورت ہے، وہ فراہم کئے جائیں۔ Central Government Water Projects کے کام pending ہیں۔ آپ سے گزارش ہے کہ حکومت جلد سے جلد ان پراجیکٹس کے کاموں کو شروع کرے۔ صاحب! میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہوں گا کہ آج محبوب نگر کے بعض علاقے ایسے ہیں کہ دس تا پندرہ دن میں ایک بار پانی آ رہا ہے، ان علاقوں پر آپ غور کیجئے، وہاں پر پانی کا problem ہے۔ شاہ صاحب گنج وغیرہ علاقوں میں عام طور پر چار پانچ دن میں ایک بار پانی سربراہ کیا جا رہا ہے۔ بعض مخصوص علاقے بالخصوص مسلم بستیوں میں دس تا پندرہ دن میں ایک بار پانی سربراہ کیا جا رہا ہے۔ محبوب نگر میں road widening کا بھی ایک کام کئی زمانے سے pending ہے، یعنی شاہ صاحب گنج چوراستہ سے بی کے ریڈی کالونی تک، اس کام کو آپ take up کیجئے تاکہ وہاں کی عوام کو سہولت ہو سکے۔ اسی طریقہ سے عادل آباد میں ایک railway bridge کی ضرورت ہے جس کے نہ ہونے کی وجہ سے وہاں بے انتہا تکلیف ہو رہی ہے۔ وہاں traffic کا اتنا بڑا problem ہے کہ پچھلے 24 سالوں میں 48,000 لوگ مرے ہیں۔ اگر یہ railway bridge تعمیر کیا جائے گا تو اس کی وجہ سے وہاں کی عوام کو کافی سہولت ہوگی۔ نلگنڈہ میں پانی کا problem ہے، میں چاہوں گا کہ یہاں پر بھی پانی کے problem کو address کیا جائے۔ Underground drainage کی ضرورت ہے، تین سال پہلے کہا گیا تھا کہ وہاں پر کام شروع کیا جائے گا، لیکن آج تک کام نامکمل ہے، اس کام کو take up کرنے کی ضرورت ہے۔

తొలగించాలి. మునిసిపల్ కార్యాలయాల్లో drinking water సౌకర్యం కల్పించాలి. School Education శాఖకు సంబంధించి school buildings లేవు. ఉర్దూ మీడియం పాఠశాలల్లో సిబ్బంది కొరత ఉంది. ఉర్దూ మీడియం పాఠశాలలకు DSC నిర్వహించాలి. Education Minister ఉర్దూ మీడియం పాఠశాలలకు DSC exam ఎలా నిర్వహిస్తారో ఆలోచించాలి. ఉర్దూ మీడియం పాఠశాలలకు reservation posts ఉన్నాయి. ఉర్దూ మీడియం పాఠశాలలకు roster system ప్రకారం de-reserve చేసి fill up చేయాలి. ఉర్దూ మీడియం పాఠశాలలకు DSC exam 2012 లో నిర్వహించారు. ఉర్దూ మీడియం పాఠశాలలకు roster system ప్రకారం de-reserve చేసి fill up చేయాలి. ఉర్దూ మీడియం పాఠశాలలకు sanction ఇచ్చారు. infrastructure మంజూరు చేయాలి. ఉర్దూ మీడియం పాఠశాలలకు upgradation of Junior Colleges మంజూరు చేయాలి. ఉర్దూ మీడియం పాఠశాలలకు upgradation sanction ఇవ్వాలి. ఉర్దూ మీడియం పాఠశాలలకు reserved posts భర్తీ చేయాలి. ఉర్దూ మీడియం పాఠశాలలకు roster system ప్రకారం de-reserve చేసి fill up చేయాలి. ఉర్దూ మీడియం పాఠశాలలకు DSC exam 2012 లో నిర్వహించారు. ఉర్దూ మీడియం పాఠశాలలకు roster system ప్రకారం de-reserve చేసి fill up చేయాలి. ఉర్దూ మీడియం పాఠశాలలకు sanction ఇచ్చారు. infrastructure మంజూరు చేయాలి. ఉర్దూ మీడియం పాఠశాలలకు upgradation of Junior Colleges మంజూరు చేయాలి. ఉర్దూ మీడియం పాఠశాలలకు upgradation sanction ఇవ్వాలి.

శ్రీ చల్లా వంశీచంద్ రెడ్డి :- అధ్యక్షా, ఎడ్యుకేషన్ డిమాండ్సుపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు. ఏ విద్యార్థులు అయితే తెలంగాణ కోసం వారి బంగారు భవిష్యత్తును ఫణంగా పెట్టి, ప్రాణాలు అర్పించి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకవాలని ఉద్యమించారో వారి భవిష్యత్తు కోసం మనం ఎంత ఖర్చు చేసినా, ఎంత పెట్టుబడి పెట్టినా, ఏమి చేసినాగాని తక్కువే. గౌరవ ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు తమ బడ్జెట్ స్పీచ్‌లో ఒక మంచి మాట చెప్పారు. amount spend on education should be treated as investment towards human resources development. ఆర్థిక మంత్రిగారు ఇంకా ఒక

మాట చెప్పారు. ఈ బడ్జెట్ మానవీయ కోణంతో రూపొందించినటువంటి బడ్జెట్‌చాలా చక్కగా వుందని చెప్పారు. ఇది, కేవలం మాటలకు, రాతలకు పరిమితం కాకూడదు, చేతలలో కూడా ఇది ప్రతిబింభించాలని నేను ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. ఆర్థిక మంత్రిగారు ప్రో.జయశంకర్‌గారి ప్రస్తావన తీసుకున్నారు. విద్యావ్యవస్థను పటిష్టం చేయడం ద్వారా సమాజంలో మంచి పౌరులను తయారు చేయవచ్చని స్వర్గీయ జయశంకర్‌గారు తరచూ చెప్పుతుండేవారు అని గౌరవనీయులు శ్రీ ఈటల రాజేందర్‌గారు గుర్తు చేశారు. జయశంకర్‌గారు ఏమి చెప్పారో గాని కేటాయింపులు వారి స్ఫూర్తికి తగినట్లుగా తీసుకోలేదని నాకు నిపిస్తున్నది. మొత్తం బడ్జెట్‌లో ఒక లక్ష 637 కోట్లు అయితే విద్యకు 10 వేల956 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇది మొత్తం బడ్జెట్‌లో 10.89 శాతం వస్తుంది. గతంలో చూస్తే, ఇప్పుడు కూడా subject to correction నాకు తెలుసు.ఇంత తక్కువ శాతం ఎప్పుడు కూడా బడ్జెట్‌లో పెట్టలేదు.

శ్రీ ఈటల రాజేందర్:- ఫస్టు టైమ్ ఇంత శాతం పెట్టాము. చరిత్రలో ఎప్పుడూ లేదు. తెలంగాణ ప్రభుత్వాన్ని appreciate చేస్తారని ఆశిస్తున్నాను. అయినప్పటికి ఇంకా యూనివర్సిటీల విషయంలో కాకతీయ యూనివర్సిటి, తెలంగాణ యూనివర్సిటి, మొత్తం యూనివర్సిటిలకు కొంత డబ్బు కావాలని, ఎడ్యుకేషన్ మినిష్టరుగారు, ముఖ్యమంత్రిగారితో మాట్లాడి ఖచ్చితంగా వాటికి కేటాయించడం జరిగింది. 100 శాతకం విద్యకు ప్రో. జయశంకర్ ఆలోచన విధానంతో ముందుకు పోతున్నామని మరొకసారి గుర్తు చేస్తున్నాను.

శ్రీ చల్లా వంశీ చంద్ రెడ్డి:- మంత్రిగారు చెప్పినట్లు, ఇంత శాతం ఎప్పుడు కూడా విద్యకు కేటాయించలేదు అంటే, సంతోషం. 2013-2014 తీసుకుంటే , 22 వేల 175 కోట్లు అంటే, 13.1 శాతం ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో విద్యకు ఇచ్చారు. మొత్తం యూనివర్సిటీలకు సంబంధించి ఇంకా డబ్బులు కేటాయిస్తామని చెప్పారు, సంతోషం . ఉస్మానియా యూనివర్సిటికి కేవలం ఈ సంవత్సరం రూ.170 కోట్లు మాత్రమే మన ప్రభుత్వం కేటాయించింది. అసలు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉద్యమాలకు గుండెకాయ లాంటిది అటువంటి దానికి తక్కువ కేటాయింపులు చేశామంటె, మరొకసారి ఆలోచించవలసిన అవసరం వుంది. కాకతీయ యూనివర్శిటికి రు . 47 కోట్లు, తెలంగాణ యూనివర్శిటికి 20 కోట్లు, ఇంకొక యూనివర్శిటికి రు.15 కోట్లు, శాతవాహన యూనివరిసటికి 8.20 కోట్లు, పాలమూరు యూనివర్సిటికి 4.79 లక్షలు, మొత్తం అన్ని యూనివర్శిటిలకు కలిపి 266 కోట్లు, ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. వాస్తవానికి ఒక్క ఉస్మానియ యూనివర్శిటికి ప్రతి ప్రతి సంవత్సరం 503 కోట్లు అవసరం అవుతుంది. ప్రతి నెల జీతాలకు 28 ½ కోట్లు కావాలి. ప్రక్క రాష్ట్రాలతో కంపేరిజన్ చేయడం కాదు. మొత్తం ఈ ఆరు యూనివర్శిటిలకు అన్నిటికి కలిపి రూ.266 కోట్ల 7 లక్షలు కేటాయించారు. ప్రక్క రాష్ట్రాల వారు ఒక్క యూనివర్శిటీకే 295 కోట్లు కేటాయించడం జరిగింది. కంపారిజన్ చేయడం ఇష్టం లేదు. యూనివర్శిటీలు ఏవి అయితే మనకు ఉధ్యమంలో సహకరించాయో, విద్యార్థులు వారి బంగారు భవిష్యత్తును పణంగా పెట్టి సహకరించారో, ఆ విశ్వవిద్యాలయాన్ని మరువకూడదు. వాటికి తగినన్ని కేటాయింపులు చేయాలి. జయశంకర్‌గారి స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలి. అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు మాట్లాడుతూ, మెనిఫెస్టో తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమగ్రంగా ప్రతిపాదించడం జరిగిందన్నారు- వాస్తవమే. ప్రజల ఆమోదం పొందింది. ఇదికూడా వాస్తవమే. అందుకే మమ్మల్ని ఇక్కడ కూర్చోపెట్టారు, మిమ్మల్ని అక్కడ కూర్చోపెట్టారు ప్రజలు. ప్రస్తుత మెనిఫెస్టో ప్రకారం ప్రభుత్వ పథకాలు రూపొందించామని చెప్పారు. మెనిఫెస్టోలో వున్న విషయాలు ప్రతిబింభించే విధంగా లేవు. ఉదాహరణకు కేజి నుంచి పీజి వరకు ఉచిత విద్యను పెడతామని మెనిఫెస్టోలో చెప్పడం జరిగింది. వాస్తవానికి తెలంగాణలో వున్న విద్య గురించి ముఖ్యమంత్రిగారు ప్రతి సభలో కేజి నుంచి పీజి వరకు ఉచిత విద్య ఇస్తామని చెప్పారు. తల్లిదండ్రులు అందరు మెచ్చుకున్నారు. ముఖ్యమంత్రిగారిని దీవించారు. టిఆర్ఎస్‌ను దీవించారు. అందుకు కేటాయింపులు చేయాలని కోరుచున్నాను. కేజి నుంచి పీజి వరకు ఉచిత విద్య గురించి 25 కోట్ల రూపాయలు కేటాయించారు. అది కూడా ఎట్లా కేటాయించారంటె, మన రాష్ట్రంలో వున్న రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏవైతే వున్నాయో, వాటిలో భాగంగా కలుపుతూ, 25 కోట్లు కేటాయించారు.

7.15 రా. మన రాష్ట్రంలో ఈ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన్స్‌కు మన రాష్ట్రంలో 47 రెసిడెన్షియల్‌స్కూల్స్, 4 జూనియర్ కాలేజీలు ఉన్నాయి. వీటన్నింటికి కలిపి ఈ సంవత్సరం రూ.89.98కోట్లు కేటాయించారు. ఈ తెలంగాణా రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ సొసైటీకు కేటాయించినటువంటి రూ.89.4కోట్ల రూపాయల్లోనే కేజీ టూ పీజీ సంబంధించిన రూ.25కోట్లు యాడ్ చేయడం జరిగింది. అనగా కేజీ టూ పీజీకి సంబంధించిన నిర్భంద

ఉచిత విద్యకు అసలు ఏమాత్రం కూడా కేటాయించలేదు. కేవలం ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్‌కు కేటాయించిన దాంట్లోనో కేజీ టూ పీజీ అని డిమాండ్స్‌లో పెట్టడం జరిగింది. ప్రభుత్వం వారు వచ్చే సంవత్సరం నుంచి ప్రతిష్టాత్మకంగా తీసుకుంటామని చెప్పడాన్ని నేను అనేక పత్రికా ప్రకటనల్లో చూశాము. ప్రణాళికా బద్ధంగా వచ్చే సంవత్సరం నుంచి కేజీ టూ పీజీని ప్రతిష్టాత్మకంగా తప్పకుండా ప్రవేశపెట్టాలని నేను విద్యా శాఖామంత్రి గారిని కోరుతున్నాను.

మ్యానిఫెస్టోలో గురుకులాల గురించి ఎంత చక్కగా ఉన్నదంటే మ్యానిఫెస్టో చదివిన ప్రతి ఒక్కరికి విద్యకు ప్రత్యేక ప్రాధన్యత ఇస్తున్నారనే భావన అర్థమవుతుంది. 15 ఎకరాల విశాల ప్రాంగణంలో గురుకులాలు ఏర్పాటవుతాయని, ఇంగ్లీష్ మీడియంలో CBSE సిలబస్‌ను బోధిస్తామని చెప్పడం జరిగింది. గతంలో జనాభా ఆధారంగా ప్రతి ఐదారు గ్రామాలకి ఒక గురుకుల పాఠశాల ఉండేది. ప్రతి స్కూల్లో కనిష్టంగా 600 నుంచి గరిష్టంగా1000మంది వరకు విద్యార్థులుంటారు. ప్రతి గదిలో నలుగురు విద్యార్థులు మాత్రమే ఉంటారు, అటాచ్డ్ బాత్‌రూం, అన్ని సౌకర్యాలు కూడా ఉంటాయి. గ్రంధాలయం, ఈత కొలను, రన్నింగ్ ట్రాక్, బాలబాలికలకు అన్ని వసతులు సపరేట్‌గా ఉండి అన్ని హంగులతో వరల్డ్ క్లాస్ ఎడ్యుకేషన్ అందించే విధంగా ఎడ్యుకేషన్ institutions ఉంటాయనే మాట చెప్పడం జరిగింది. 40లక్షల మంది విద్యార్థులకు గురుకుల పాఠశాలల ద్వారా ఉచిత నిర్బంధ విద్య అందించాలని టిఆర్ఎస్ సంకల్పించింది. మేము కూడా ఆ విధంగా జరగాలని ఆశిస్తున్నాము. మేము కూడా అన్ని విధాల ప్రభుత్వానికి సహకరించడానికి సిద్ధంగా ఉన్నాము. ఇక్కడ ఒక డౌట్ అధ్యక్షా, ఇది జరగాలంటే ప్రతి గురుకులానికి ఏవరేజ్‌గా 800మంది విద్యార్థులను తీసుకున్న మనకు 5వేల గురుకులాలు అవసరమవుతాయి. ఒక్కో గురుకులానికి రూ. 40లక్షల చొప్పున 5వేల గురుకులాలకు రూ. 2లక్షలకోట్ల రూపాయలను వెచ్చించాల్సిన అవసరమున్నది. ఈ సంవత్సరం మన బడ్జెట్‌లో ప్లాన్డ్ కాంపోనెంట్ కింద రూ.48వేల కోట్ల రూపాయలను పెట్టుకోవడం జరిగింది. రానున్న 4 సంవత్సరాల ప్లాన్డ్ బడ్జెట్‌ను కంప్లీట్‌గా దీనికి కేటాయించిన ఆ రెండు లక్షల కోట్లు మనకు సరిపోవు. మ్యానిఫెస్టో చెప్పినట్లుగా దీనికి ఏవిధంగా నిధులను తీసుకోస్తారో, ఈ కార్యక్రమాన్ని నిజంగా కార్యరూపంలోకి తీసుకువచ్చి ఎన్ని ఆశలతో అయితే విద్యార్థుల, విద్యార్థుల తల్లిదండ్రులు కేసీఆర్, టీఆర్ఎస్ పార్టీని ఏవిధంగా దీవించినారో, ఆ సంకల్పాన్ని నెరవేరుస్తారా, వారి కలలను నిజం చేస్తారా? అనేది ఒక ప్రశ్నగా మారుతున్నది. ఈ విషయమై గౌరవ మంత్రిగారు సమాధానం చెబుతారని ఆశిస్తున్నాను.

అదే విధంగా మ్యానిఫెస్టోలో ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీని ఏర్పాటు చేస్తామని అని చెప్పడం జరిగింది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో దానికి సంబంధించిన ప్రస్తావన లేదు. ప్రతి నియోజకవర్గానికి ఒక పాలిటెక్నిక్ కాలేజీని ఏర్పాటుచేస్తామని చెప్పడం జరిగింది. ఇంకా నాలుగు సంవత్సరాల కాలం ఉన్నది. అన్నీ కూడా చేయవచ్చు, అంత కష్టమేమీ కాదు. మొన్న గౌరవ ఆర్థికమంత్రిగారు మాట్లాడుతూ వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ ప్రయాణానికి కూడా ఒక అడుగుతోనే ప్రయాణం ప్రారంభిస్తామని చెప్పడం జరిగింది. ప్రతి నియోజకవర్గానికి ఒక పాలిటెక్నిక్ కాలేజీ అనుకోవడం జరిగింది. కేవలం 12 మాత్రమే ఈ విద్యా సంవత్సరంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. 2012-14 రెండు అకాడమిక్ విద్యా సంవత్సరాల్లో మన తెలంగాణాలో 68 గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కానీ, ఈ సంవత్సరం కేవలం 12మాత్రమే ఏర్పాటుచేసుకున్నాం. రానున్న 4 సంవత్సరాలల్లోనైనా ప్రతి నియోజకవర్గానికి ఒక పాలిటెక్నిక్ కళాశాల ఉండేలా చూడాలని కోరుతున్నాను. 40లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే 20లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలో చదువుకుంటున్నారనే విషయాన్ని మ్యానిఫెస్టోలో స్పష్టంగా వ్రాయడం జరిగింది. ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

మిస్టర్ స్పీకర్: భట్టి విక్రమార్క గారు ఇంకా 20మంది సభ్యులు మాట్లాడటానికి పేర్లు ఇచ్చారు. ఐదు పదినిమిషాలైతే ఓకే కానీ, ఇలా పావుగంట, అరగంట అనేది నాట్ కరెక్ట్. మీరు 2నిమిషాలలో కంప్లీట్ చేయండి.

శ్రీ సి. వంశీ చందర్ రెడ్డి : ప్రభుత్వ పాఠశాలలపై పూర్తిగా నియంత్రణ పెట్టాలని నేను మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. మన రాష్ట్రంలో దాదాపు 341 ఇంజనీరింగ్ కళాశాలలున్నాయి. వీటిలో 174 కళాశాలల్లో నాణ్యత ప్రమాణాలు లేవని వాటిని మూత వేయడం జరిగింది. కొన్ని కళాశాలలో సరైన నాణ్యమైన విద్యను ఇవ్వడం లేదని, కొన్ని కళాశాలలు ఫాల్టీ పెడ్స్ లోనే ఉన్నయానే కారణాల వల్ల వాటిపై చర్యలు తీసుకున్నామని ముఖ్యమంత్రి గారు సభలో చెప్పారు. కానీ, ప్రవేట్ పాఠశాలల్లో చిన్న చిన్న క్లాస్ రూముల్లో, అగ్గిపెట్టల్లాంటి స్కూల్ బిల్డింగ్స్‌ల్లో వేలు, లక్షల రూపాయలు ఫీజులు పిండి మరీ వసూలు చేసి విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారు. ఈ పద్ధతిని నియంత్రించాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుచున్నాను.

శ్రీ సిహెచ్. ప్రభాకర్ (సంగారెడ్డి)ః అధ్యక్షా, నవ తెలంగాణా కొత్తశాసనసభలో మాట్లాడే అవకాశమిచ్చిన మీకు, కొత్త రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణా ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడి, కొత్త జీవన శైలిని ఏర్పాటుచేసేందుకు కృషిచేస్తున్న కృషీవలుడు, కార్యదీక్షపరుడు, సునిశిత మేధా సంపన్నుడయిన మన ముఖ్యమంత్రి గారికి, నాకు అవకాశమిచ్చిన వారికి, శాసనసభా వ్యవహారాలను నేర్పు, ఓర్పుతో, సహనంతో నడిపిస్తున్న మంత్రిగారికి, నన్ను అక్కున చేర్చుకొని ఆదరించుకొన్న నా నియోజకవర్గ ప్రజలందరికి, హృదయపూర్వకంగా శిరస్సు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నాను.

ఈ రోజు సమస్యలన్నింటికి ప్రత్యేక రాష్ట్రమే పరిష్కారమని ప్రజలందరు విశ్వసించారు. గత పాలకుల నిర్లక్ష్యాన్ని పరిశీలించి చేనేత హస్తకళాలకు సంబంధించి ప్రభుత్వ నిర్దిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరమున్నది. గత సమైక్య ప్రభుత్వాల వైఖరి వల్లనే తెలంగాణాలో చేతి వృత్తులన్ని కూడా ధ్వంసమవడం జరిగింది. సీమాంధ్ర పాలకుల నిర్లక్ష్యమే ఇందుకు కారణం. కానీ, తెలంగాణా సమాజంలో అనేక చేతి వృత్తుల వారు జీవిస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఉద్యమ న్యాయకుడుగా 10జిల్లాల్లో తిరిగిన సమయంలో చేతి వృత్తుల వారి కష్టాలు, సమస్యలు తెలుసుకున్న వ్యక్తి. రెక్కాడితేకానీ, డొక్కాడని జీవితాలు చేనేత వారివి. ఎంత కష్టపడ్డా వచ్చే ఆదాయం నోటికి, చేతికి సరిపోదు. ఐదువేళ్లు నోటిలోకి పోలేని చాలా దుర్భర పరిస్థితి ఉంటుంది. చేనేత కార్మికుల ఆత్మహత్యలు చూసి చెలించి వారి ఆత్మహత్యల నివారణకు నిధులను కేటాయించిన మహామనిషిమన ముఖ్యమంత్రని ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను.

వ్యవసాయ రంగం తరువాత తెలుగాణాలో అతిపెద్ద రంగమైన చేనేతది సమైక్య పాలకులు నిర్లక్ష్యం చేశారనేదానికి ఇంత కన్నా సాక్ష్యం వేరే అక్కర్లేదు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేనేత పనివారు అనేకమంది ఆత్మహత్యలు చేసుకోంటే, వాటిని నివారించే ప్రయత్నం, ఆర్థిక సహాయం కూడా చేయలేదు. ఆ సమయంలో ఉద్యమ నాయకుడైనటువంటి కేసీఆర్ గారు ఆ కుటుంబాలను ఓదార్చి వారిని ఆదుకునేందుకు జోలి పట్టారనే విషయాన్ని గౌరవసభ్యులు కిషోర్ గారు మనందరకు కూడా ఉదయాన్నే చెప్పడం జరిగింది. ఆనాటి ప్రభుత్వం ఆర్థిక సహాయం కూడా అందించకపోగా ఆవిధంగా ఆదుకున్నటువంటి కేసీఆర్ గారిని ఆవహేళన చేసిన సందర్భాలు అనేకం. ఆర్థికసహాయం చేస్తే మరింత మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటారని ఎద్దేవా చేసిన సందర్భం కూడా మనకు గుర్తున్నది. చంద్రబాబు నాయుడు హైటెక్ పాలనలో చేతివృత్తులను ధ్వంసం చేశారు. ఆ సమయంలోనే పాలమూరు ముద్దుబిడ్డ గోరేటి వెంకన్న చేతివృత్తులపై పాట రాశాడు. ఆ పాట చంద్రబాబు ప్రభుత్వాన్ని కూల్చిందనే విషయాన్ని మీ ద్వారా సభకు గుర్తుచేస్తున్నాను.

7.30 రా. మన ముఖ్యమంత్రి గారికి చేతి వృత్తుల వారి కష్టాలు తెలియనివి కావు. వ్యవసాయోత్పత్తులకు మార్కెట్లు, రైతు బజార్లు ఉన్నట్లుగా ఉనికి కోల్పోయిన చేనేత మరియు హస్తకళలకు సంబంధించిన విక్రయశాలలను హైదరాబాదు నలు దిక్కులా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. తద్వారా కొనుగోలుదారునికి తక్కువ ధరకే అందించడమే గాకుండా మధ్య దళారీ వ్యవస్థ లేకుండా పోతుంది. చేతి వృత్తుల వారి ఉత్పత్తులను ప్రోత్సహించినట్లవుతుంది. ఏవి తయారు చేస్తే ఎక్కువ అమ్ముడపోతాయో అవగాహన వస్తుంది. నైపుణ్యం గల చేనేత కార్మికులకు సరైన గిట్టుబాటు వేతనాలు లేక నైపుణ్యం లేని పనులు చేయడానికి వలసలు పోతున్నారు. హస్త కళలు, చేనేత వృత్తుల వారిని ఆదుకోవడానికి చర్యలు తీసుకుని, వారి వృత్తులకు పూర్వవైభవం తీసుకొచ్చి వారి జీవితాలలో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేస్తున్నాను. చేతి వృత్తుల వారి ఉత్పత్తులను ప్రోత్సహించడంతోబాటు మార్కెటింగ్ తట్టుకునే విధంగా వారికి శిక్షణ ఇవ్వడం, ఆధునిక పరికరాలు అందజేయడం, చేతివృత్తుల వారిని సంఘటిత పరచి, మార్కెట్ ఒత్తిడిని తట్టుకునే విధంగా వారిలో అవగాహన పెంచి, అవసరమైతే చేతివృత్తులపై అధ్యయనం చేయడానికి ఒక కమిటీ వేసి నివేదిక తెప్పించుకుంటే మంచిది. తద్వారా చేనేత, హస్త కళలు వాళ్ల జీవితాలు బాగుపడతాయి, వాళ్ల కళ్లల్లో కాంతులు చూసే పరిస్థితి ఉంటుంది. గత పాలకులు శుష్క వాగ్దానాలు, శూన్య హామీలతో కాలయాపన చేశారే తప్ప మేలు చేసిన దాఖలాలు లేవు. రేపు బంగారు తెలంగాణలో ఈ చేనేత, హస్త కళల వారి జీవితాలు బంగారు జీవితాలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆశన్నగారి జీవన్ రెడ్డి (ఆర్మూర్)ః అధ్యక్షా, ఈ తొలి తెలంగాణ రాష్ట్రంలో ఈ బడ్జెటు సమావేశాలలో మాట్లాడడానికి అవకాశం కల్పించిన నా నియోజకవర్గ ప్రజలకు, గౌరవ ముఖ్యమంత్రిగారికి, సభాధ్యక్షులకు ముందుగా నా ప్రత్యేకతెలంగాణ వందనాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం పూర్తిగా రైతు సంక్షేమ ప్రభుత్వమని నేను భావిస్తున్నాను. ఒక రైతు బిడ్డగా నేను ఈరోజు వ్యవసాయం మీద మాట్లాడాలనుకుంటున్నాను కాబట్టి నాకు చాలా సంతోషంగా

వుంది. ప్రతి ఎన్నికల ముందు ప్రతి రాజకీయ పార్టీ వాళ్లు – రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక, రైతు లేనిదే రాజ్యం లేదు అని చెబుతారు, తర్వాత ఆ రైతు గురించి పట్టించుకోరు. కానీ మా ముఖ్యమంత్రి కెసిఆర్ గారు చెప్పిన దాన్ని ఆచరణలో పెడుతూ, ఈ తెలంగాణ రైతాంగాన్ని రుణ విముక్తులను చేయడానికి, దేశ చరిత్రలో ఎప్పుడూ ఎక్కడా లేని విధంగా రూ.17వేల కోట్ల రుణాలు మాఫీ చేసి, మొదటి విడతగా ఒకే ఒక్క జీ.ఓ.తో రూ.4250కోట్ల రుణాలను మాఫీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని మనవి చేస్తున్నాను. ఒకరైతు బిడ్డగా నాకు నిజంగా చాలా సంతోషంగా ఉంది. ప్రభుత్వం రైతాంగానికి ఇంత పెద్ద ఎత్తున సహాయం చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను. అధ్యక్షా, గత పాలకులు వ్యవసాయం దండగ అన్నారు. కానీ మా ముఖ్యమంత్రిగారు, మా వ్యవసాయ శాఖా మంత్రిగారు – వ్యవసాయం దండగ కాదు, పండగ చేసి చూపిస్తామని చెప్పి గతం నుంి బకాయి ఉన్న రూ.480కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ మొత్తాన్ని రైతులకు ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదే. గతంలో మా ఆర్మూరు ప్రాంతంలో ఎర్రజొన్నల కోసం మేము ఆరు మాసాల పాటు రిలే ఆమరణ నిరాహార దీక్షలు చేసి పంచాయతీ చేస్తే, ★★ మాప్రాంత రైతులు ఎర్ర జొన్నల డబ్బులు అడిగితే ఎటువంటి సాయం చేయలేదు .గత పాలకులు ఆ రైతుల మీద కాల్పులు జరిపారు. గత పాలకులు కాల్పులు జరిపితే, ఈ ప్రభుత్వం వచ్చిన రెండు మాసాలలోనే దాదాపు రూ.11.5కోట్లు వెంటనే ఇప్పించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని మనవి చేస్తున్నాను. మా మంత్రివర్యులు శ్రీనివాసరెడ్డిగారు స్వయంగా ఒకరైతు బిడ్డ .

శ్రీ ముల్లు భట్టి విక్రమార్కఃస్పీకర్ సార్, నేనేమీ వారిని ఆబ్జెక్టు చేయడం లేదు, వారినేమీ మాటలు అనడం లేదు. ★★ వారు నేడు సభలో కూడా లేరు, వారి గురించి మాట్లాడడం మంచిది కాదు. దయచేసి ఆ మాటని రికార్డుల నుంచి తొలగించమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ఃఓ.కె.

శ్రీ ఆశన్నగారి జీవన్‌రెడ్డిఃఅధ్యక్షా, గ్రీన్ రెవల్యూషన్ తెచ్చిన స్వామినాథన్ గారి రిపోర్టును అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవలసిందిగా మా మంత్రివర్యులు శ్రీనివాసరెడ్డి గారిని కోరుతున్నాను. గత పాలకులు మాప్రాంతంలో శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుని కట్టారు. ఆనాడు నెహ్రూగారు దానికి ఫౌండేషన్ వేశారు. ఆ తర్వాత ఐదు తరాలు మారిపోయాయి. ఆనాడు ఇందిరాగాంధీ గారు కావచ్చు, రాజీవ్‌గాంధీ గారు కావచ్చు, సోనియాగాంధీ గారు కావచ్చు, రాహుల్ గాంధీ గారు కావచ్చు, ఐదు తరాలు మారినా మా ప్రాంత రైతుల తలరాతలు మాత్రం మారలేదు. ఆ ప్రాజెక్టు మూలంగా ముంపుకు గురైన ప్రజలు నిరాశ్రయులయ్యారు. పశువుల కొట్టాలు పోయాయి, రోడ్లు పోయాయి, ఇళ్లు పోయాయి. వాళ్లల్లో కొంతమంది హైకోర్టును ఆశ్రయిస్తే వాళ్లకి నష్టపరిహారం ఇచ్చారు. అక్కడ 91 గ్రామాలు ముంపుకు గురయ్యాయి. అధ్యక్షా, మాప్రాంతంలో ప్రాజెక్టు కట్టడం వల్ల మీప్రాంతానికి కూడా నీళ్లు వస్తున్నాయి. మొదటి దశలో ముంపు గ్రామాలకు నష్టపరిహారం అందింది, మిగతా డబ్బులు రావలసి ఉంది. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం కాబట్టి, మంత్రివర్యులు శ్రీనివాసరెడ్డిగారు, అలాగే ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావు గారు కూడా ఇక్కడే ఉన్నారు, దయచేసి ఆ ముంపు గ్రామాలకు డబ్బులు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఇంకా 18 గ్రామాలకు రావాలి. ఇది కూడా ఒక రైతు సమస్యగా భావించి ఈ ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరుతున్నాను.

దేశ చరిత్రలో, ఈ రాష్ట్ర చరిత్రలో గతంలో ఎప్పుడూ లేని విధంగా వ్యవసాయానికి ఈ బడ్జెటులో రూ.8511కోట్లు పెట్టడం చాలా సంతోషకరం . అయితే దాన్ని ఏవిధంగా వివిధ రంగాలలో ఉపయోగించబోతున్నారో చెప్పాలని కోరుతున్నాను. తెలంగాణాని Seed Bowl of India గా తయారుచేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు అన్నారు. ఆ సీడుని పంజాబు, ఢిల్లీ ప్రాంతాలకు ఎగుమతి చేసే అవకాశం కల్పిస్తామన్నారు. మాప్రాంతంలోని అంకాపూర్ దేశంలో ఒక ఆదర్శ గ్రామం . అక్కడ దాదాపు 70 నుంచి 100 సీడు కంపెనీలున్నాయి కాబట్టి దానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను.

అధ్యక్షా,మనం ఒకరి ఇంటికి వెళ్లినపుడు వాళ్లు అన్నం పెడితే, అన్నదాత సుఖీభవ అంటాం . మనందరికీ రోజూ అన్నం పెట్టే రైతు గురించి కనీసం పది నిముషాలు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని ఒక కొత్త సభ్యునిగా కోరుతున్నాను. పెద్దలు భట్టి విక్రమార్క గారు కూడా నాకు ఈవిషయంలో సపోర్టు చేయవలసిందిగా కోరుతున్నాను. గత పరిపాలనలో కేవలం వాళ్ల కంపెనీలను మాత్రమే అభివృద్ధి చేసుకునే వారు. కానీ విజయ డైరీకి పాలుపోసే రైతులకు లీటరుకి రూ.4లు పెంచిన ఘనత ఈ ప్రభుత్వానిదే. పాలకు రేటు పెంచారు. మా వ్యవసాయ శాఖా మంత్రి గారు మేకలు, గొర్రెలు, బర్రెల పెంపకానికి కూడా రుణాలు ఇచ్చి ఆ వృత్తిలో ఉన్న వారిని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. మా మంత్రిగారు మొన్న జార్ఖండ్‌కి వెళ్లి వచ్చారు. నేను వస్తానంటే చెప్పకుండా వెళ్లారు.

**Expunged as ordered by the Chair.

చెప్పకుండా పోతే పోయారు కానీ మాప్రాంతంలో ఫిష్ కల్చర్‌ని డెవలప్ చేయడానికి అవగాహన సదస్సులు పెట్టి వారిని అన్ని విధాలా ఆదుకోవలసిందిగా శ్రీనివాసరెడ్డి గారిని కోరుతున్నాను.

చీకటి తెలంగాణ చేసిన ఘనత ఎవరిదో అందరికీ తెలుసు . ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసిన విషయం తెలిసిందే. ఆ కరెంటు కష్టాలను తొలగించడానికి ఈ ప్రభుత్వం ఆల్‌రెడీ ఒక నిర్ణయం తీసుకుంది. సోలార్ పంపుసెట్లకి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీయే గాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా లక్ష రూపాయల సబ్సిడీ ఇస్తామన్నారు. దాన్ని ఇంకా పెంచమని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇరిగేషన్‌కి సంబంధించి కాకతీయ సామ్రాజ్యంలో చెరువులను నిర్మించారు. స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలైనా గత పాలకులు ఆ చెరువుల్లో పూడికలు తీయించడానికి ముందుకు రాలేదు. కానీ ఈ ప్రభుత్వం ముందుకు వచ్చి, మొదటి దశలో ఒక 9వేల చెరువులను పునరుద్ధరించడానికి నిర్ణయం తీసుకున్నది. కలుషితమైన చెరువులలోని నీరు మళ్లీ తాగడానికి పనికి రావాలని, సాగునీరుగా ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో ఆ కార్యక్రమానికి రూ.3వేల కోట్లు కేటాయించడం జరిగింది. మాప్రాంతంలో ఉన్న చెరువుల పునరుద్ధరణకి కూడా ప్రభుత్వం సహాయం చేయాలని కోరుతున్నాను.

సాగునీటి విషయానికి వస్తే – బంగారు తెలంగాణ నిర్మించే క్రమంలో నియోజకవర్గానికి సరాసరి లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలని ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ఇరిగేషన్ మంత్రిగారికి రిక్వెస్ట్ చేస్తున్నాను. యస్ఆర్ఎస్పి వల్ల ముంపుకి గురైన వాళ్లు ఏమీ లేక రోడ్ల మీద ఉన్నారు. ఇరిగేషన్‌కి సంబంధించి మాప్రాంతంలో 12లిఫ్టులున్నాయి. పది సంవత్సరాల గత పాలకుల పుణ్యమా అని ఆ మోటర్లు పాడైపోయాయి. రైతాంగం బాధల్లో ఉన్నారు, సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఆ 12 లిఫ్టులకి ప్రత్యేక ఫండ్ ఇచ్చి ఆ రైతాంగాన్ని ఆదుకోవలసిందిగా ఇరిగేషన్ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, వ్యవసాయం గురించి ఎంత చెప్పినా తక్కువే. మా శీనన్న దగ్గర చాలా శాఖలున్నాయి. మనం పొద్దున లేచినప్పటి నుంచి రాత్రి వరకు గడిపే జీవితం ఆయన శాఖల్లోనే ఉంటుంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా కనీస సౌకర్యమైన మంచినీళ్లు కూడా అందించలేని దౌర్భాగ్య పరిస్థితి గత పాలకులది. ఇదెంత దౌర్భాగ్య పరిస్థితి అధ్యక్షా ! కూడు, గూడు, గుడ్డ అని గత పాలకులు చెప్పారు, ఆ నినాదం ఎక్కడకి పోయింది? మా నల్గొండ జిల్లా ప్రజలు కనీసం మంచినీళ్లు తాగడానికి కూడా నోచుకోలేదు వాళ్ల పరిపాలనలో. అలాంటి తరుణంలో – నిజమైన బంగారు తెలంగాణ రావాలంటే కనీసం ప్రజలకి మంచినీరు అందించాలి, రోడ్లు బాగుండాలి, ఉండడానికి ఇళ్లు కావాలి, తినడానికి తిండి ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. వృద్ధులైన నా అక్కాచెల్లెళ్లకి పెన్షన్లు పెంచాలన్నారు. గతంలో వారు ఇచ్చింది ఎంత అధ్యక్షా? చారానా కోడికి బారానా మసాలా అన్నట్లు – పెన్షన్ తీసుకోవడానికి సొంతూరు నుంచి ఎమ్మార్వో ఆఫీసుకి రావడానికి ఆటో కిరాయి రూ.50లు, మళ్లీ ఇంటికి పోవడానికి రూ.50ల ఆటో కిరాయి, ఆకు వక్కపొడికి రూ.50లు, పూరీ తిని ఛాయ్ తాగితే రూ.50లు ఖర్చు అయ్యేది, వాళ్లిచ్చే రూ.200ల పెన్షన్ ఈ ఖర్చులకే సరిపోయేది. అలాంటిది మా ముఖ్యమంత్రి గారు వచ్చిన తర్వాత – నా అక్కాచెల్లెళ్లు, వికలాంగులు, వృద్ధులు, వితుంతువులు అందరూ సంతోషంగా ఉండాలని వృద్ధాప్య పింఛన్ రూ.200 నుంచి రూ.1000లకి పెంచారు, వికలాంగులకు ఇచ్చే పింఛన్‌ని రూ.500ల నుంచి రూ.1500లకు పెంచారు. అధ్యక్షా, గతంలో ఒకరెండు కిలోమీటర్ల రోడ్ కోసం ఏడుసార్లు పెళ్లాం . అయితే ఈసంవత్సరం నా నియోజకవర్గంలో కొత్తగా 200కిలోమీటర్ల రోడ్లు వస్తున్నాయి, ఇక ఇంతకంటె గొప్ప ప్రభుత్వం ఉంటుందా అధ్యక్షా ! కనీస సౌకర్యాలను కల్పించిన రోజే నిజమైన బంగారు తెలంగాణ సాధించినట్లవుతుంది కాబట్టి ఆ దిశలో ప్రభుత్వం ముందుకు పోవాలని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు రానున్న ఐదు సంవత్సరాలలో ఈ స్కీములన్నీ ముందుకు తీసుకెళితే నిజమైన బంగారు తెలంగాణ ఏర్పడుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన సభాధ్యక్షుల వారికి ప్రత్యేక తెలంగాణ వందనాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను, జై తెలంగాణ.

7.45 రా.

جناب محمد معظم خاں (Janab Mohd.Moazam Khan): صاحب! میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہ رہا ہوں کہ آج شہر حیدرآباد میں electricity کا کافی problem ہے، صبح دو گھنٹے اور شام دو گھنٹے برقی کٹوتی کا اعلان کیا گیا ہے، لیکن اس کے باوجود آج شہر حیدرآباد کے پرانے شہر میں تقریباً سات سے آٹھ گھنٹے لائیٹ بند ہو رہی ہے۔ اس سے پہلے بھی مجلس اتحاد المسلمین یہاں پر ایم ڈی صاحب سے جو Electricity کے ہیں اور concerned Departmental Officers سے یہ کہا تھا کہ اگر پرانے شہر میں کوئی transformer فیل ہو جاتا ہے تو اس کا repair center کا transformer ارہ گڈہ میں ہے، اور پرانے شہر سے ٹرانسپورٹ کی گاڑی transformer لے جا کر ارہ گڈہ سے پھر پرانے شہر کو آتی ہے تو تقریباً دو تا دس گھنٹے ہوتے ہیں، اس سے کافی

శ్రీ కె. విద్యాసాగర్ రావు (కోరుట్ల) : అధ్యక్షా, నూతన పారిశ్రామిక విధానానికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. భారతదేశ చరిత్రలోనే కొత్త ఒరవడితో ముఖ్యమంత్రి గారు ముందుకు వెళ్తున్నారు. వంశీచంద్ రెడ్డిగారు కేజీ టు పీజీ ఉచిత విద్యను ఎప్పుడు అమలుచేస్తారని అడిగారు. తెలంగాణా రాష్ట్రం జూన్ 2న ఏర్పాటయ్యింది. అకడమిక్ ఇయర్ అప్పుడే స్టార్ట్ అయ్యింది. ముఖ్యమంత్రి గారు వచ్చే సంవత్సరం నుండి ప్రారంభిస్తామని చెప్పారు కాబట్టి బురదజల్లే ప్రయత్నం చేయవద్దని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం మంచి పనులు చేస్తుంటే సంతోషించాలి. ప్రతి దానిపై విమర్శ చేస్తున్నారు. ఆ విధంగా కాకుండా సలహాలు ఇవ్వండి. మీరు అడిగిన ప్రతి ప్రశ్నకు ముఖ్యమంత్రి గారు సమాధానం చెబుతున్నారు. ఈ విధంగా ఏ ముఖ్యమంత్రి పనిచేయలేదు. నేను కూడా పోయిన శాసనసభలో సభ్యునిగా ఉన్నాను. ఈ విధంగా ఎవరూ చెయ్యలేదు. ఏ సభ్యుడు ఏ ప్రశ్న అడిగినా ముఖ్యమంత్రి గారు లేచి సమాధానం చెబుతున్నారు. భట్టి విక్రమార్క గారు అప్పుడు ఛీఫ్ విప్‌గా ఉండేవారు. వారు కూడా చూసారు. ప్రభుత్వాన్ని ప్రోత్సహించండి, ప్రభుత్వానికి సలహాలిచ్చి బంగారు తెలంగాణా సాధనలో మీ పాత్ర ఉండే విధంగా చూసుకోండి. మేము తెలంగాణా ఇచ్చాం, మా సోనియా గాంధీ గారిచ్చారని మీరు చెప్పుకుంటున్నారు. చాలా సంతోషం. కేంద్రంలో మీ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి, ఆ బాధ్యత సోనియా గాంధీ గారిపై పడింది. దానికి మేము కృతజ్ఞతలు తెలియజేసాము. మా ముఖ్యమంత్రి గారు కూడా కృతజ్ఞతలు తెలియజేశారు.

అధ్యక్షా, విద్యా విషయానికివస్తే గత నలభై సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో, పదిహేడు సంవత్సరాల తెలుగుదేశం పాలనలో స్కూల్స్, కాలేజీలు శిధిలావస్థకు చేరుకున్నాయి. నేను మొన్న జీరో అవర్‌లో కూడా ఈ విషయం ప్రస్తావించాను. నేను చదివిన స్కూల్ కూడా ఆ విధంగానే ఉంది. గత ప్రభుత్వం దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా పట్టించుకున్న నాధుడు లేడు. నేను ఈ విషయాన్ని మా మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లినప్పుడు ఫండ్స్ ఇచ్చి, స్కూల్స్‌ని, కాలేజీలను పునరుద్ధరిస్తామని చెప్పారు. అందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పారిశ్రామికరంగానికివస్తే, నా నియోజకవర్గంలో ఒకే ఒక పరిశ్రమ ఉంది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఉంది. తెలుగుదేశం పార్టీ హయాంలో దానిని ప్రైవేట్ వ్యవస్థకు సగం, గవర్నమెంట్‌కి సగం ఇస్తామని, ఆ మాదిరిగా అప్పజెప్పడం జరిగింది. ఆ ఫ్యాక్టరీని ప్రైవేట్ సంస్థ నడపము అని మొండికేస్తే మా వ్యవసాయ శాఖామంత్రి గారు, ముఖ్యమంత్రి గారు ఈ సంస్థను నడపండి అని చెప్పినప్పటికీ ఈ

تکلیف ہو رہی ہے۔ ہمارے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب نے اس اسمبلی میں پچھلی مرتبہ کہا تھا کہ بنڈلہ گوڑہ میں ایک ایکڑ سے زیادہ سرکاری زمین ہے، یہاں پر transformer repairing center بنانے کے لئے اس زمین کو notify بھی کیا گیا، یہ کام بھی آج تک نہیں ہوا ہے۔ اگر یہ transformer repairing center بنڈلہ گوڑہ میں بنتا ہے تو پرانے شہر میں جہاں پر بھی ٹرانسفارمر فیل ہوگا تو وہاں پر اس کو repair کرنے کی سہولت ہوگی۔ اور صاحب! جو electricity کا problem ہے، پرانے شہر میں transformers کم ہو گئے ہیں، over-loaded ہو گئے ہیں، آپ کو اور additional transformers دینا چاہئے۔ ایم ایل ایز نے کئی بار additional transformers کے لئے نمائندگی کی ہے اور transformers کی capacity بڑھانے کے لئے کہا، لیکن وہ بھی آج تک نہیں ہوا ہے۔ تیسری چیز shortage of AEs and ADs ہے۔ آج ہمارے حلقوں میں نہ کوئی ADs ہیں اور نہ AEs ہیں، اسٹاف اور officers کا shortage ہے، جس کی وجہ سے پبلک کو تکلیف ہو رہی ہے۔ ہمارے complaints کو کوئی attend نہیں کرتا ہے، اگر لائٹ بند ہوتی ہے تو تین تین، چار چار گھنٹے تک کوئی Lineman بھی آکر repair نہیں کرتا۔ میں آپ کے ذریعہ حکومت سے گزارش کرتا ہوں کہ آپ ان علاقوں میں فوری ADs اور AEs کو بڑھائیے، اور آپ کو پرانے شہر میں new sub stations دینا چاہئے۔ آپ اگر پرانے شہر میں new sub stations دیں گے تو یہ لائٹ کا problem کافی حد تک کم ہو سکتا ہے۔ پرانے شہر میں پرانے محلے اور پرانی بستیاں ہیں، جن میں جو poles لگے ہوئے ہیں، ان کے دو دو رو لگائے جانے کی وجہ سے اور تاروں کی لمبائی کی وجہ سے کئی بار تار ٹوٹتے ہیں اور وہاں کے لوگوں کو problem ہوتا ہے، آپ inter poles ڈالئے۔ اور میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہ رہا ہوں کہ پرانے شہر میں کئی حلقے ہیں جو آج تک بھی single phase پر ہیں۔ میں ہمارے سب علاقوں کی بات کر رہا ہوں، کسی ایک علاقہ کی نہیں، ہماری ایم ایل ایز نے بھی نمائندگی کی ہے، آپ فوری ان علاقوں میں three phase کا انتظام کیجئے، جس کی وجہ سے لوگوں کو کافی سہولت ہوگی۔ اسی طرح underground cable اور bunch cable کے لئے ہم نے کئی مرتبہ نمائندگی کی ہے، وہ کام بھی آج تک نہیں ہوا ہے۔ گھروں کے اوپر سے ایچ ٹی لائین جاری ہے، ایل ٹی لائین جاری ہے، لوگوں کو شاک لگ رہا ہے، ہمارے بچے جب چھتوں پر جاتے ہیں تو اب تک کئی بچوں کو electric shock سے انتقال ہو چکا ہے اور کئی لوگوں کا شدید نقصان ہوا ہے۔ میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہ رہا ہوں کہ جو پاور کا مسئلہ ہے، اور جو جو مسائل یہاں پر اٹھائے گئے ہیں، آپ فوری ان سب چیزوں کو لیجئے۔ اور R&B Department کے بارے میں کہنا چاہ رہا ہوں کہ حیدرآباد کے جتنے بھی مین روڈس ہیں، وہ سارے R&B Department کے تحت ہیں۔ روڈس بنانے کے لئے جب ہم GHMC سے نمائندگی کرتے ہیں تو وہ لوگ کہتے ہیں کہ یہ روڈس GHMC کے تحت نہیں آتے، بلکہ R&B کے تحت آتے ہیں۔ جیسے لکڑی کا پل سے مہدی پٹنم کی مین روڈ ہے، یہ R&B کی ہے، بہادرپورہ سے کشن باغ کی روڈ R&B کی ہے، بہادرپورہ چوراستہ سے آرام گڑھ چوراستہ تک R&B کی ہے، چندرائن گٹہ کی مین روڈ R&B کی ہے۔ صاحب! آپ حکومت سے کہیے کہ یہ ساری سڑکیں آپ R&B سے نکالئے، GHMC کام کرنا چاہ رہی ہے، GHMC روڈ ڈالنا چاہ رہی ہے، مگر R&B کے روڈس ہونے کی وجہ سے یہ کام نہیں ہو رہے ہیں۔ آپ دیکھ سکتے ہیں محبوب نگر اور جڑچرلہ سے آپ جب حیدرآباد کو آتے ہیں، آرام گڑھ چوراستہ تک R&B کی اچھی سڑک ہے، اور یہاں کے نئے شہر کے جو بڑے بڑے لوگ ہیں، کروڑ پتی جو بڑے بڑے بنگلوں میں رہتے ہیں، ایرپورٹ کو جانا ہو تو P.V.Narasimha Rao Expressway سے چلے جاتے ہیں، پرانے شہر کے غریبوں کو جانے کے لئے آرام گڑھ چوراستہ سے لے کر پرانے پل تک R&B کی نئی روڈ بنائی گئی ہے، کئی مرتبہ نمائندگی کرنے کے بعد بھی حکومت کچھ نہیں کر رہی ہے۔ میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہ رہا ہوں کہ میں نے جو بھی مطالبات یہاں پر رکھے ہیں، ان سارے مطالبات پر فوری عمل کرنا چاہئے۔ شکریہ۔ خدا حافظ۔

ఫ్యాక్టరీ ఇంకా మొదలుకాలేదు. రైతులు గందరగోళ పరిస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం నడుపుతుందా, ప్రైవేట్ యాజమాన్యం వారు నడుపుతారా అని వారు గందరగోళంలో ఉన్నారు. మేనిఫెస్టోలో మాత్రం ప్రభుత్వమే నడుపుతుందని చెప్పారు. ప్రైవేట్ వాళ్లు నడిపితేనే రైతులకు వెసులుబాటు కలుగుతుందనే ఉద్దేశ్యంతో వారున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో తొందరగా నిర్ణయం తీసుకోవాలి. రైతులు చెరుకు పంట వేసే సీజన్ ఇది. కాబట్టి తొందరగా ఈ విషయంలో నిర్ణయం తీసుకోవాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను. రోడ్ల విషయానికి వస్తే, కోటి రూపాయల విలువైన రోడ్ కోసం, మా సహచర ఎంఎల్ఏ ఈశ్వర్ గారు, నేను, ఇది అత్యవసరమైన రోడ్ అని చెప్పినా కూడా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు కాకముందే నా నియోజకవర్గంలో పంచయాత్‌రాజ్‌కి సంబంధించి రూ.50 కోట్లు విలువైన వర్క్స్ వచ్చినందుకు నేను గర్వపడుతున్నాను. ఇన్ని వర్క్స్ వస్తాయని నేనే ఊహించుకోలేదు. ఆరు నెలల్లో ఇన్ని పనులు వస్తాయని అనుకోలేదు. ఈ సందర్భంగా నేను కేటీఆర్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఆర్ అండ్ బి రోడ్ల విషయానికి వస్తే యాభై కోట్ల రూపాయలకు సంబంధించి ప్రపోజల్స్ ఇచ్చాము, శాంక్షన్ అయ్యాయని ఇప్పుడే ఎస్.ఈ గారు చెప్పారు. ప్రతిపక్ష సభ్యులు ఒకసారి ఆలోచించాలి. మంచి పనులను సమర్థించకుండా, విమర్శిస్తుంటే మాకు బాధ అనిపిస్తుంది.

ఇరిగేషన్ విషయానికి వస్తే, కాకతీయుల కాలం నాటి చెరువులన్నీ మట్టితో కూరుకుపోయాయి. కేసీఆర్ గారు చెరువులను పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నారు. రైతులు ఎంతో సంతోషపడుతున్నారు. నీటి నిలువ పెరుగుతుంది. పంట పొలాలకు నీరు అందుతుంది. రైతులు ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. ఈ పనులు అవుతాయా అని రైతులు నన్ను అడిగినప్పుడు, తప్పకుండా అవుతాయి, టెండర్లు కూడా పిలవడం జరుగుతుందని చెప్పాను. ఇరిగేషన్ మినిస్టర్ గారు డిసెంబర్ నెలలో టెండర్లు పిలుస్తామని చెప్పినందుకు చాలా సంతోషం. నా నియోజకవర్గంలో కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపాలిటీలున్నాయి. ఆ మున్సిపాలిటీల పరిధుల్లో నీటి సమస్య ఉంది. వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేసినప్పటికీ, నీటిసరఫరా ఆలస్యం అవుతున్న దృష్ట్యా మెటపల్లిలో రూ. 5 కోట్లతో ఫిల్టర్‌బెడ్ ఏర్పాటు చేస్తే అక్కడి ప్రజలకు ప్యూరిఫైడ్ వాటర్ ఇవ్వగలుగుతామని మనవిచేస్తున్నాను. కోరుట్ల వాటర్ వర్క్స్‌కి సంబంధించి గతంలో ఫిల్టర్‌బెడ్స్ ఏర్పాటు చేసినప్పటికీ రిజర్వాయర్ ఏర్పాటు చెయ్యలేదు. దానికి తొమ్మిది కోట్ల రూపాయలు కావాలని విన్నవించడం జరిగింది. వర్షాలు తక్కువగా ఉన్నందున, రాబోయేది వేసవి కాలం కాబట్టి, నీటి ఎద్దడిని తట్టుకోడానికి పెంటనే తొమ్మిది కోట్ల రూపాయలు కోరుట్లకు, అయిదు కోట్ల రూపాయలు మెట్‌పల్లికి మంజూరు చేయాలని కోరుతున్నాను. పెన్షన్స్ విషయానికొస్తే, మేము దాదాపు అన్ని గ్రామాలు తిరిగాము. వారి ఆనందం అంతా ఇంతా కాదు. పెద్ద మనుషులు వచ్చి ఆశీర్వదించారు, కాళ్లు మొక్కారు. తల్లీ మాకు కాదు, మన నాయకుడిని ఆశీర్వదించండి, ఆయన పది కాలాల పాటూ బ్రతికితే ఇంకా పెన్షన్స్ పెరిగే అవకాశం ఉంటుందని చెప్పాను. రూ.200/- ఉన్న పెన్షన్‌ని రూ.1000/- చేసిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి దక్కుతుందని మనవిచేస్తున్నాను.

వ్యవసాయానికి వస్తే, మన ముఖ్యమంత్రి గారు కరీంనగర్‌లో ప్రకటన చేశారు. కాకతీయ కెనాల్ సామర్థ్యం పెంచి, చివరి గ్రామాలకు నీళ్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. వెంటనే ఆ దిశగా చర్య తీసుకోవాలని కోరుతున్నాను. తెలంగాణాలో జరుగుతున్న అభివృద్ధికి అందరూ సహకరించాలి. కామెంట్స్ చేయకుండా, టైం పాస్ చేయకుండా సభా సమయాన్ని వృథా చేయకుండా మంచి సూచనలివ్వాలని తెలియజేసుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

8.00 రా. శ్రీ చల్లా ధర్మారెడ్డి: అధ్యక్షా, నిజానికి తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడిన తరువాత ఒక వినూత్న రీతిలో మన గౌరవ ముఖ్యమంత్రి గారు తెలంగాణ రాష్ట్రాన్ని ముందు పథంలో నడిపించాలనే ఉద్దేశంతో నూతన పారిశ్రామిక విధానానికి రూపకల్పన చేసినప్పుడు కొత్తగా వచ్చిన యువ ఎమ్మెల్యేలు, యువ మంత్రులు, ప్రతిపక్ష సభ్యులంతా కూడా ఏకగ్రీవంగా నేడు ఆమోదించి ముఖ్యమంత్రి గారిని సపోర్ట్ చేసినందుకు, ముఖ్యంగా ప్రతిపక్ష సభ్యులు మరియు ఇతర సభ్యులందరికీ కూడా ఈ సందర్భంగా నేను ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నిజానికి, ఈనాడు ప్రతిపక్షంలో శ్రీ భట్టి విక్రమార్కగారు, శ్రీ జీవన్‌రెడ్డిగారు, శ్రీ రామచంద్రారెడ్డిగారు లాంటి సీనియర్ మాజీ మంత్రులు మరియు సీనియర్ శాసనసభ్యులు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఏ విధంగా మనమంతా కలసి పనిచేశామో అదే రీతిలో రాబోయే ఐదు సంవత్సరాలు గౌరవ ముఖ్యమంత్రిగారికి అన్ని రకాలుగా సహకారాన్ని అందించినట్లయితే ఆయన కన్న "బంగారు తెలంగాణ" కలను సాకారం చేసుకోవడానికి అవకాశముంటుందని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే ముందంజలో ఉంటుందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

నేను వ్యవసాయ రంగం గురించి, రహదారుల గురించి, నీటి సౌకర్యం గురించి మాట్లాడాలనుకున్నాను. వాటిపై చాలామంది సభ్యులు ఇప్పటికే మాట్లాడారు. నేను కూడా ఒకటి, రెండు సూచనలు ఇవ్వదలచుకున్నాను. తెలంగాణ ఉద్యమంలో గత ఆరేడు సంవత్సరాల నుంచి ఉన్నతాధికారులంతా ఆంధ్ర ప్రాంతం వారే ఉండడం వల్ల కొన్ని శాఖలను మనం ప్రక్షాళన చేసుకోవలసిన అవసరముందని కూడా నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గౌరవ మంత్రిగారు దయచేసి ఈ సూచనను స్వీకరించాలని నేను తమరిద్వారా వారిని కోరుతున్నాను.

ముందుగా, రెవెన్యూ శాఖ నేడు ఎంత అవినీతిలో కూరుకుపోయిందంటే, నిజానికి వారికి సూచనలు ఇవ్వలేక గతంలో ఆంధ్ర పాలకులు వారి ప్రాంత అభివృద్ధిని వారు చూసుకుని తెలంగాణ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల ఈరోజు వారికి ఏ పనులూ లేక ఇటు నిధులు రాక ఏ అధికారి కూడా పనిచేయలేని పరిస్థితిలో ఉన్నారు. రెవెన్యూ శాఖ వల్ల ఈరోజు రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 25 సంవత్సరాల క్రితం కొన్న భూములకు కూడా ఈనాటికీ పాస్‌బుక్‌లు ఇచ్చిన దాఖలాలు లేవు. ముందుగా రెవెన్యూ శాఖలో పనిచేస్తోన్న విలేజ్ రెవెన్యూ అధికారి నుంచి మండల రెవెన్యూ అధికారి వరకూ ప్రక్షాళన చేసి వారిని బదిలీలు చేయవలసిన అవసరముందని తమరిద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని, గౌరవ రెవెన్యూ మంత్రిగారిని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను. రైతుల రుణమాఫీ విషయంలో కూడా ఈ పహానీలు, పాస్‌బుక్‌లు సరిగా లేక అటు కౌలు రైతుకు చెందక, ఇటు రైతుకు చెందక వారు నానా విధాలుగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఈ సందర్భంగా తమరిద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పెన్షన్ల విషయంలో కూడా రెవెన్యూ మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు కూడా స్పష్టత లేకుండా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం చెప్పిన విధంగా అర్హత కలిగి, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ పెన్షన్‌ను అందించే విధంగా అధికారులకు సూచనలు ఇచ్చామని చెబుతున్నారు కానీ వారు ఇప్పటికి కూడా అదే విధంగా వ్యవహరిస్తున్నారు. అధికారులకు తక్షణమే సరైన సూచనలు ఇవ్వవలసిందిగా తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇప్పటివరకూ ప్రభుత్వానికి చెందిన కొన్ని చెరువులు మరియు భూములు అన్యాక్రాంతమవడం జరిగింది. వాటిని స్థలాల రూపంలో మార్చుకుని గత రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై ఆ స్థలాలను అమ్ముకున్న వారు కూడా చాలామంది ఉన్నారు. ఆ విధంగా అన్యాక్రాంతం అయిన భూములన్నింటినీ వాపసు తీసుకోవాలని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఎక్సైజ్ శాఖను కూడా ప్రక్షాళన చేయవలసిన అవసరముంది. ఎందుకంటే, ఈరోజు తెలంగాణ ప్రాంతంలో త్రాగుడుకు బానిసలుగా మారి అనేకమంది యువకులు చనిపోతున్నారు. నా నియోజకవర్గంలో నెలకు సుమారు ఐదు నుంచి పది మంది గుడంబా వల్ల చనిపోతున్నారు. 25 నుంచి 45 సంవత్సరాలలోపు వయస్సు గల యువకులు చనిపోవడం జరుగుతోంది. ఎటువంటి గుడంబా అంటే, పటిక బెల్లం, ఆ బెల్లంలో యూరియాను కలపడం, జీడిగింజలు కలపడం, గంజాయిని కలపడం, గంజాయి పూలు కలపడం, ఇంకా రకరకాల రసాయనాలతోపాటు చివరకు సెల్‌ఫోన్ తయారీలో ఉండే పౌడర్‌ను కూడా వాడి ఈనాడు గుడంబాను తయారుచేస్తున్నారంటే ఆ డిపార్టుమెంటు ఏ విధంగా పనిచేస్తోందో ఒక్కసారి ఆలోచించాలని ఈ సందర్భంగా నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈనాడు గ్రామాల్లో మహిళలు వితంతువులుగా మారుతున్నారంటే, యువకులు ఎక్కువగా చనిపోతున్నారంటే దానికి కారణం గుడంబా అని ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ మంత్రిగారికి, హోంశాఖా మంత్రిగారికి తమరిద్వారా నేను తెలియజేస్తున్నాను.

పోలీసు డిపార్టుమెంటు గురించి నేను ఒక ఉదాహరణను చెబుతాను. ఆత్మకూరు పోలీసు స్టేషన్‌లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గారి ముందు నేను ధర్నా చేసిన సందర్భంలో కూడా వాళ్లబాధలు చూడలేక గుడంబా షాపును బంద్ చేయిస్తే, ఆ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు నెల నెలా మామూళ్లు రావడం లేదని బలవంతంగా గుడంబాను పెట్టించిన దాఖలాలు కూడా ఉన్నాయి. ఈ విషయాన్ని హోం మంత్రిగారు నోట్‌చేసుకోవాలని ఈ సందర్భంగా నేను విజ్ఞప్తిచేస్తున్నాను. నిజంగా గుడంబా పెట్టడం వల్ల ఈరోజు పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖ బాగుపడుతున్నాయి తప్ప ప్రభుత్వానికి ఎటువంటి ఆదాయం రావడం లేదు. దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని నేను తమరిద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను.

పోలీసు శాఖలో కూడా క్షేత్ర స్థాయిలో మార్పులు తీసుకురావలసిన అవసరముంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు. పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఒక ఫిర్యాదును ఇవ్వాలంటే కొన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ప్రజలు భయభ్రాంతులకు

గురవుతున్నారు. అక్కడకు వెళితే కొడితే డబ్బులు, కొట్టడం ఆపితే డబ్బులు ఇంకా అనేక రకాలుగా ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వెంటనే పోలీసు శాఖ విషయంలో తప్పకుండా సరైన మార్పులు తీసుకురావాలి. ఎందుకంటే, మనమంతా "బంగారు తెలంగాణ" కావాలని కలలు కంటున్నాము. ఆ కలల సాకారం కోసం, రాబోయే తరాల కోసం అవసరమైన మార్పులు తీసుకురావాలని నేను ఈ సందర్భంగా తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు పోలీసులకు కొత్తవాహనాలను, అధునాతన సౌకర్యాలను కల్పిస్తున్నారు. అంతేగాక, వారికి ప్రోత్సాహకాలను ఇవ్వడంతోపాటు వారి జీతాలను కూడా పెంచుతున్నారు. ఇంకా వారికి ఏమి కావాలో ఒక్కసారి ఆలోచించవలసిన అవసరముందని ఈ సందర్భంగా తమరిద్వారా ప్రభుత్వానికి నేను గుర్తుచేస్తున్నాను.

ప్రతి నియోజకవర్గానికి ఒక డి.ఎస్.పి. ను నియమించాలి. మా నియోజకవర్గంలో నాలుగు మండలాలకు, ముగ్గురు డి.ఎస్.పి.లు, ముగ్గురు సి.ఐ. లు, ఐదుగురు ఎస్.ఐ.లు ఉన్నారు. ఒక దానికి మరోదానికి సంబంధం లేకుండా ఉంది. మా నాలుగు మండలాల్లో ఒక ఎస్.ఈ., ఇద్దరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, నలుగురు డి.ఈ. లు, నలుగురు ఏ.ఈ. లు, ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు నియోజకవర్గం హెడ్‌క్వార్టర్‌లో శాసనసభ్యుని కార్యాలయాన్ని నిర్మించబోతున్నారు. అలాగే అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు నియోజకవర్గం హెడ్‌క్వార్టర్స్‌లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని నేను తమరిద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను.

రవాణా వ్యవస్థ కూడా చాలా అధ్వాన్నంగా ఉంది. ఎన్నిసార్లు నేను ఆర్.ఎమ్. గారికి బస్సులను గ్రామాల్లోకి పంపించమని కోరినా, "రహదారులు సరిగాలేకపోవడం వల్ల బస్సులకు పదేపదే మరమ్మత్తులు చేయవలసి వస్తోందని, బస్సులను పంపించడం జరగదని" ఆయన నాకు చెప్పడం జరిగింది. అన్ని రహదారులకు మరమ్మత్తులు చేపట్టాలని ఈ ప్రభుత్వం మొన్ననే 19 వ తేదీన ఒక జి.ఓ.ను జారీచేయడం జరిగింది. రహదారుల శాఖను కూడా ప్రక్షాళన చేయవలసిన అవసరముందని నేను ఈ సందర్భంగా తమరి ద్వారా ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను.

ఈనాడు ప్రజలు ప్రయివేటు వాహనాలలో వెళ్లడానికి మొగ్గుచూపకుండా ప్రభుత్వ బస్సులలో వెళ్లేలా చేయడానికి ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ఆ మొయ్యి బస్సుల్లో కూడా ప్రయాణికులు కూర్చోవడానికి సీట్లు బాగా ఉండే విధంగా చూడాలని నేను తమరిద్వారా వారిని కోరుతున్నాను. గౌరవ మంత్రి శ్రీ మహేందర్‌రెడ్డిగారు పబ్లిక్‌ను కలవడానికి బస్సులో ఎక్కి వెళ్లడం టెలివిజన్‌లో నిన్ననే నేను చూశాను. మంత్రిగారు వస్తున్నారని బలవంతంగా పబ్లిక్‌ను ఉంచారని చూపించడం జరిగింది. ప్రజలు ఆర్.టి.సి. బస్సుల్లో వెళ్లాలంటే అధునాతన సౌకర్యాలు మరియు సీట్లు బాగుండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఆర్.టి.సి.కి ఎందుకు ఆదాయం తగ్గిందో ఒక్కసారి గుర్తుచేసుకోవాలి. ఆర్.టి.సి. ఆదాయం తగ్గడం వల్ల ఆర్.టి.సి. ప్రయివేటీకరణ అవుతుందని దుష్ప్రచారం జరిగింది. దీనికి కారణం, గత ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యమని చెప్పవచ్చు. ఎందుకంటే, ప్రభుత్వంలోని పెద్దలకు మాత్రమే, అది కూడా ఆంధ్రా పెత్తందార్లకు మాత్రమే, ఆంధ్రా నాయకులకు మాత్రమే ప్రయివేటు ట్రావెల్స్ ఉన్నాయి. జె.సి.ట్రావెల్స్, కేశినేని ట్రావెల్స్, కాళేశ్వరి ట్రావెల్స్, కావేరి ట్రావెల్స్, జబ్బార్ ట్రావెల్స్, ధనుంజయ ట్రావెల్స్ మొదలైనవన్నీ కూడా దొంగ పనులు చేయడం జరుగుతోంది. ఈరోజు ఆ ట్రాన్స్‌పోర్టు సంస్థల ద్వారా దొంగసరకులు, ప్రభుత్వానికి వచ్చే పన్నులు లేకుండా ఒక బస్సులో నాలుగు నుంచి ఆరు టన్నుల సరకును నేడు రవాణా చేస్తూ ఉన్నారు. ఆ సరకులకు బిల్లు లేని జీరో దందా చేస్తున్నారు. ఈ దందాను మనం వెంటనే అరికట్టవలసిన అవసరముందని ఈ సందర్భంగా నేను రవాణాశాఖా మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను. సరకుల రవాణాపై ప్రభుత్వానికి రావలసిన పన్నులు రాకపోవడం వల్ల ఆదాయం రావడం లేదు. ఆంధ్రా వాళ్లు చేసే ఈ పనులను వెంటనే అరికట్టవలసిందిగా నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గురించి నేను కొన్ని సూచనలు తమరిద్వారా చేయాలనుకుంటున్నాను. ఈనాడు ప్రయివేటు వాహనాలను నడుపుకుంటున్న ఆటో డ్రైవర్లు ఉన్నారు. వారి జీవనోపాధి కోసం వారు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వారు డిగ్రీ మరియు పి.జి. చదువు పూర్తిచేశారు. వారందరికీ మనం ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులను ఇప్పిస్తే బాగుంటుంది. ఎందుకంటే, దానివల్ల సుమారు రూ. 2 వేలు ఖర్చవవచ్చు కానీ, అతను ఏదైనా ఒక యాక్సిడెంట్‌చేస్తే అతని వల్ల ఒక కుటుంబం చనిపోతే డ్రైవింగ్ లైసెన్సు లేక, ఇన్సూరెన్సు రాక చాలా కుటుంబాల ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా తయారవుతోంది.

ఈ ఆటో అమ్మినా, వారి ఇల్లు అమ్మినా కనీసం రూ. 20 వేలు కూడా రాని పరిస్థితిలో వారున్నారు. నా నియోజకవర్గంలో ప్రమాదాలు జరిగినపుడు నేను వారి ఇంటికి వెళ్లి చూసినపుడు వీరి ఆర్థిక పరిస్థితులు చాలా దయనీయంగా ఉండడం చూశాను. అందువల్ల, ఇటువంటి వారందరికీ డ్రైవింగ్ లైసెన్సులను ఉచితంగా ఇప్పించాలని నేను తమరిద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

నేడు పన్నుల విషయంలో వ్యాట్ 5 శాతం, సి.ఎస్.టి. 2 శాతం, ఎక్సైజ్ డ్యూటీ 12 శాతం, ఎడ్యుకేషన్ సెస్ 2 శాతంగా ఉన్నవి. వీటిలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. టర్నోవర్ ట్యాక్స్ మన బడ్జెట్‌లో పెట్టారు. గత ప్రభుత్వం దీనిని పెట్టింది. రూ.50 లక్షల టర్నోవర్ వరకే 1 శాతం ట్యాక్స్ ఉంది. రూ. 5 కోట్ల టర్నోవర్ ఉన్న ప్రతి డీలర్ కూడా ఈనాడు రూ.50 లక్షలకే రిటర్న్స్ దాఖలు చేయడం జరుగుతోంది. దానివల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పోతోంది. రూ.50 లక్షల టర్నోవర్ దాటితే 5 శాతం పన్ను పెట్టారు. దీనిని వాణిజ్య పన్నుల శాఖామంత్రిగారు నోట్ చేసుకోవాలి. దొంగబిల్లుల వల్ల నేడు పన్నులు సరిగా వసూలు కావడం లేదు. దీని పరిమితిని మార్చడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని నేను ఈ సందర్భంగా తమరిద్వారా మనవి చేస్తున్నాను. రాష్ట్రసరిహద్దుల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి వాటికి సి.సి కెమెరాలను పెట్టాలి. అంతే కాకుండా రెండు ఏకీకృత చెక్‌పోస్టులు, రెండు సరిహద్దు చెక్‌పోస్టులున్నాయని చూపించారు కానీ వాటిని ఇంకా పెంచాల్సిన అవసరమున్నది. పన్నెండు సేల్స్‌టాక్స్ డివిజన్‌లు ఉన్నాయి, వాటికి అదనంగా ఇరవై పెంచితే దాని ద్వారా ప్రభుత్వానికి ఇంకా ఆదాయం వస్తుంది.

8.15 రా. ఈ రోజు బిజినెస్‌లో సికింద్రాబాదే తీసుకోండి రాణీగంజ్, ఎం జి రోడ్ అక్కడ ఎలక్ట్రిక్ గూడ్స్, మోటార్స్, పంప్‌సెట్లు రోజుకు దాదాపు రూ.100 కోట్ల టర్నోవర్ అవుతుంది మొత్తం జీరో దందా అధ్యక్షా. ఒక్క రూపాయి టాక్స్ కట్టడం లేదు. మనకు లాగా వ్యాట్, సేల్స్ ట్యాక్సు , టర్నోవర్ ట్యాక్స్, ఏవీ వుండవు. దానిని అరికట్టవలసిన అవసరం ఉంది అలాగే హైదరాబాద్‌లో ఉన్న ట్రూప్ బజార్లో ఎలక్ట్రికల్ వస్తువులు అమ్ముతారు. అక్కడ కూడా టోటల్ జీరో దందా జరుగుతుంది. దానిని మాయాబజార్ అంటారు దానిని పూర్తి స్థాయిలో అరికట్టవలసిన అవసరం కూడా ఉంది. ఆ టాక్సేషన్ వల్ల ఎంతో ఆదాయం లభిస్తుంది ఆన్ లైన్ ట్రేడింగు గురించి ఈ రోజే నమస్తే తెలంగాణ పేపర్లో వచ్చింది. దాని ద్వారా రోజుకు పదికోట్ల రూపాయలు టర్నోవర్ అవుతుందని చెప్పి పేపర్లో రాసారు. కాని అంతకన్నా ఎక్కువగా ట్రాన్‌శాక్షన్సు అక్కడ జరుగుతున్నాయి. ఈ రోజున చాలామంది ఎటియం కార్డుల ద్వారా, డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డుల ద్వారా కొనుగోళ్లు చేయడం జరుగుతూ ఉంది. దీనివలన ప్రభుత్వానికి ట్యాక్సుల రూపంలో వచ్చే ఆదాయం దాదాపు రూ.500 కోట్ల దాకా నష్టం జరుగుతూ ఉంది. నేను దానికి సంబంధించిన పత్రాలు కూడా చూపిస్తాను. దాని టర్నోవర్ అంత ఉంది. అలాగే యానంలో ట్యాక్సులు లేవు. మన రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే వస్తువులు, పక్క రాష్ట్రంనుంచి వచ్చే వస్తువులు యానం వరకు పోవడం లేదు. అక్కడకూడా టోటల్‌గా జీరో దందా జరుగుతూ ఉంది. ఈ "వే" బిల్లులను కూడా కలర్ జిరాక్సు తీసి, ఒక్కొక్క "వే" బిల్లును నాలుగుసార్లు, ఐదు సార్లు చూపిస్తున్నారు. ఎందుకంటే ఆ రాష్ట్రానికి పోయిన తరువాత ముద్ర పడకుండానే, సరుకు దిగంగానే అదే "వే" బిల్లును రిటర్న్ తీసుకుపోతున్నారు. ఏదైతే మనం తెలంగాణ గురించి కలలు కంటున్నామో, అది సాధించుకోవాలంటే, ఇన్‌కం సోర్సు పెంచుకోవాలంటే, ఇలాంటివి అరికట్టాలి. ఇదే విధంగా అసెంబ్లీలో చర్చలు హెల్తీ వాతావరణంలో జరగాలి ప్రతిపక్షాలు గౌరవ ముఖ్యమంత్రిగారికి , అధికారులకి సహకరించినట్లయితే, రాబోయే రోజులలో నిజంగా మనం కలలు కన్న బంగారు తెలంగాణ ఏర్పడుతుంది.

(అంతరాయం)

అధ్యక్షా, తెలంగాణ ఉద్యమంలో నేను కూడా పాల్గొన్నాను. ప్రజలు నన్ను కూడా గుర్తించి, గౌరవించారు. ఎవరు ఏమిటో కూడా ప్రజలకు తెలుసు. దయచేసి నేను చెప్పేది ఒక్కటే. మనం అంతా యూనిటిగా ఈ కొత్తరాష్ట్రాన్ని డెవలప్ చేసుకోవాలి బడుగు, బలహీన వర్గాల వారిలో మార్పు తీసుకురావలసిన అవసరం ఉన్నది. దయచేసి మనం అందరం బేషజాలకి పోకుండా, పేద ప్రజలకోసం పనిచేద్దాం. ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ముగిస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, శ్రీ ధర్మారెడ్డిగారు చాలా చక్కగా మాట్లాడారు. ఏ మెంబరైతే ప్రజలతో ఉంటాడో, ప్రజలతో మమేకమవుతాడో, గ్రామాల వారితో కలిసి ఉంటాడో ఆ సభ్యుడే ఆ రకంగా మాట్లాడగలుగుతాడు. I mean to say అందరూ వెళ్లరని కాదు, కాని వారి ప్రజంటేషను చాలా బాగుంది. మీ ద్వారా వారికి నా అభినందనలు తెలియచేస్తూ, ముఖ్యంగా వారు ఏ అంశాలనైతే ప్రస్తావించారో అంటే గుడంబా గాని, ఆటో డ్రైవర్లకు లైసెన్సుల విషయంగాని, లేదా ట్యాక్సేషను విషయంలో గాని, వారు మంచి సూచనలు ఇచ్చారు. మీ ద్వారా వారికి నేను చేసే విజ్ఞప్తి ఏమిటంటే గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి అంశాల వారిగా ఈ విషయాలన్నీ

తీసుకువెళతాను. డిపార్టుమెంటు వైజ్‌గా వారు ఒక లెటర్ రూపంలో అందించినట్లయితే తప్పకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

(అంతరాయం)

శ్రీ టి.రామ్‌మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఎందరో తెలంగాణ ముద్దుబిడ్డలు తమ చదువులను, ప్రాణాలను లెక్కచెయ్యకుండా స్వరాష్ట్రం కోసం అమరులయ్యారు. వారి త్యాగఫలితం నేటి తెలంగాణ కొత్త రాష్ట్రం. కావున వారికి నివాళులు అర్పిస్తూ, వారి త్యాగాలను గమనించిన శ్రీమతి సోనియాగాంధిగారి దయతో నేటి తెలంగాణ రాష్ట్రం సాధ్యమయ్యింది. కావున గౌరవనీయులు శ్రీమతి సోనియాగాంధిగారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. అదే విధంగా మా తాతగారు శ్రీ దమ్మన్న సుబ్బారెడ్డిగారు 1969 లో పరిగిలో తాసీల్దారు కార్యాలయం ద్గగర ఒకహర్తాల్‌నిర్వహించినందుకు వారిని ముషీరాబాద్ జైలులో పెట్టడం జరిగింది. ఆయన ఆశీస్సులతో ఈ రోజు మీ ముందు మాట్లాడుతున్నాను. అదే విధంగా నేను గౌరవనీయులు శ్రీ చిదంబరం గారి ప్రకటనకు ముందు పరిగి బస్టాండు దగ్గర, అప్పుడు మన గౌరవ ముఖ్యమంత్రిగారు దీక్షచేస్తున్న తరుణంలో మూడు రోజులు పచ్చిమంచినీళ్లు తాగకుండా నిరాహార దీక్ష చేయడం జరిగింది. నన్ను పోలీసులు అరెస్టు చేసి, నిమ్స్ ఆసుపత్రిలో అడ్మిట్ చేయడం జరిగింది. మా నియోజకవర్గంలో ఉప్పరి రమేష్ అనే ఒక విద్యార్థి పదవ తరగతి పరీక్షల్లో జై తెలంగాణ, జై తెలంగాణ అని రాసి, తన ఇంట్లోనే ఉరి వేసుకుని, అమరుడయ్యాడు. అతని సంస్మరణ సభకు నా మిత్రుడు, గౌరవ మంత్రి శ్రీ టి. హరీష్‌రావు గారు కూడా రావడం జరిగింది. ఆ విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం పది లక్షల రూపాయల సహాయం ప్రకటించినందుకు, ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. అదే విధంగా మన తెలంగాణలో ఒక సంస్కృతి ఉంది. మన గ్రామానికి ఎవరైనా వస్తే భోజనం పెడతాం . ఆ రోజు పరిగిలో మా ఇల్లు కన్‌స్ట్రక్షన్‌లో ఉన్న సమయంలో మా ఇంటికి మిత్రుడు శ్రీ హరీష్ రావుగారు భోజనానికి రావడం జరిగిందని గుర్తుచేస్తున్నాను. ఎందుకుచెబుతున్నానంటే మన రైతులమంతా వ్యవసాయం మీద ఆధారపడి బతుకుతున్నాం . ఇరిగేషన్ గురించి మాట్లాడుకుంటున్నాం కాబట్టి, నీళ్లు ఉంటేనే పంటలు పండుతాయి, ఎవరికైనా మనం భోజనం పెట్టగలం . అదే విధంగా టిఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకి నీరు, చెరువుల పునరుద్ధరణ మరియు నదీ జలాలతో అనుసంధానం , పోలవరం డిజైన్ మార్పుకోసం పోరాటం . పోలవరం విషయంలో ఈ సభలో ఒక తీర్మానం చేయడం జరిగింది. ఏడు మండలాలను మన తెలంగాణలోనే ఉంచుకోవాలని కాని ఇప్పుడు ఆ ఏడు మండలాలు సీమాంధ్ర రాష్ట్రానికి వెళ్లడం జరిగింది. అయినా సరే అక్కడున్న ప్రజలు మన వాళ్లు. వారి గురించి పోరాటం చేయవలసిన అవసరం ఉంది. ఆ డిజైన్ మార్పు గురించి, కేంద్ర ప్రభుత్వ పాకేజి క్రింద పోలవరానికి జాతీయ హోదాని ఇచ్చారు. మన తెలంగాణలో ఉన్న ప్రాణహిత చేవెళ్లకి మాత్రం జాతీయ హోదా రానేలేదు. దీనిని మనం సాధించుకోవాలి. అదే విధంగా పోలవరం కింద ముంపుకి గురి అయిన రైతాంగాన్ని కాపాడే బాధ్యత మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పైన ఉన్నది. పరిగి నా కర్మ భూమి. నీ కోసం జీవిస్తే నీలోనే మిగిలిపోతావు, జనం కోసం జీవిస్తే జనం గుండెల్లో మిగిలిపోతావు అని భారత రత్న డా.బిఆర్. అంబేద్కర్ గారు చెప్పిన నానుడితో బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి కోసం నేను తెలంగాణలో నాలుగు జిల్లాల్లో ఇంజనీర్లను, డాక్టర్లను, టీచర్లను తయారుచేయడం జరిగింది. మన నిజామాబాద్‌లో డెంటల్ కళాశాలను స్థాపించడం జరిగింది. ఇంజనీరింగ్ కళాశాలను కూడా స్థాపించడం జరిగింది. పదివేల మంది విద్యార్థులను దేశవిదేశాలకు పంపించి, ఎన్నో రంగాలలో వారు స్థిరపడేవిధంగా చేసి, తెలంగాణ ఖ్యాతిని పెంచాము. ఈ రాష్ట్ర అభివృద్ధికి నేను కూడా దోహదపడడం జరిగింది. అదే విధంగా నేనొకరైతును. నా కొడుకుకూడా రైతు కావాలని కోరుకునే వ్యక్తిని. ఈ రోజు దేశవ్యాప్తంగా ఋణాల మాఫీ చేయడం జరిగింది. ఎన్నికల మేనిఫెస్టోలో ఋణ మాఫీ గురించి పేర్కొన్నారు. కాని ఇరవై శాతం మాత్రమే అదికూడా పంట ఋణాలకు మాత్రమే మాఫీ చేయడం జరిగింది. చాలామంది రైతులు బ్యాంకుల చుట్టు తిరుగుతుంటే, బ్యాంకు అధికారులు మాత్రం వారికి సహకరించడం లేదు. నేను పరిగి మార్కెటు యార్డులో అధికారులను ఒక చోటకు పిలిచి, బ్యాంకు మేనేజర్లను కూడా పిలిచి, ఒక మీటింగు పెట్టడం జరిగింది. వ్యవసాయ శాఖ అధికారులను అడిగితే స్కీం గురించి చెప్పారు, కాని బ్యాంకు అధికారులు ఎవరూ సహకరించడం లేదు. రైతులు చాలా ఆందోళనలో ఉన్నారు. ఒక పక్క విద్యుత్తు లేక, మరోపక్క ఋణ మాఫి వంద శాతం అందక, అదే విధంగా పంటలు పండక, చాలా కష్టాలలో ఉన్నారు. రైతాంగాన్ని తగు రీతిగా ఆదుకోవాలని నేను కోరుతున్నాను. ఒక ప్రత్యేక పథకం ఏదైనా తీసుకురావాలని కోరుతునానను. అదే విధంగా కలలు కనండి, కలలు సాకారం చేసుకోండి అని మన రాష్ట్రపతి డా. అబ్దుల్ కలాం గారు చెప్పారు. ఆ విధంగా భారీ నీటి ప్రాజెక్టులకి పెద్ద ఎత్తున నిధులు కేటాయించుకోవాలి. భారీ, మధ్య తరహా ప్రాజెక్టులకి మనం

కేవలం రూ. 7250 కోట్లు కేటాయిస్తే, మన కంటే లోటు బడ్జెటులో ఉండి, మనకంటే ఎన్నో పెద్ద ప్రాజెక్టులు కలిగి , జాతీయ హోదా కలిగిన పోలవరం ప్రాజెక్టులు ఉన్నప్పటికి, మన కవల రాష్ట్రమయిన ఆంధ్రప్రదేశ్ రూ.7900 కోట్లు పెట్టుకోవడం జరిగింది. అలాగే భారీ ఆల్‌మట్టి ప్రాజెక్టుకి పొరుగు రాష్ట్రమయిన కర్నాటక పదివేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. గత ప్రభుత్వాలు, ముఖ్యంగా తెలుగు దేశం ప్రభుత్వం 1983 లో వచ్చినప్పటినుంచి ప్రజల కోరికల మేరకు ప్రజారంజకంగా బడ్జెటు వారు పెట్టుకోవడం మూలంగా అప్పటివరకు మంచిగా ఉన్న వ్యవసాయరంగం గాడి తప్పింది. పక్క రాష్ట్రాలయిన కర్నాటక, మహారాష్ట్రమనని అధిగమించి ముందుకెళ్లిపోయినాయనే విషయాన్ని మనం గుర్తుకి తెచ్చుకోవాలి. అదే విధంగా గౌరవనీయులు శ్రీ విద్యాసాగర్‌రావు గారు మన రాష్ట్రానికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు ఒక కార్యక్రమం ఏర్పాటు చేసారు. అప్పుడు ఇచ్చంపల్లికి జాతీయహోదాతో పాటు కేంద్రప్రభుత్వం నుంచి నిధులు తీసుకువస్తామని పౌర సన్మానం అప్పుడు చెప్పడం జరిగింది. కాబట్టి దీనిగురించి కూడా మనం పెద్ద ఎత్తున ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. అదేవిధంగా శ్రీరాం సాగర్, ఆలీ సాగర్ , గుప్తా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం , ప్రాణహిత, కొమరం భీం వంటి కేంద్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రాజెక్టులకు, ప్రైమ్ మినిస్టర్ స్కీకేజి క్రింద అప్పటి మాజీ ప్రధాని కీ..శే. శ్రీ పి.వి. నరసింహారావుగారు ఒక ప్రత్యేక పథకాన్ని, ఎక్కడైతే రాష్ట్రప్రభుత్వం ఏభై శాతం నిధులు ఖర్చుపెట్టిన ప్రాజెక్టులుంటాయో, అలాంటి ప్రాజెక్టులకి యాభై శాతం నిధులు కేంద్రప్రభుత్వం ఇచ్చే విధంగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దాని కింద ఈ ప్రాజెక్టులు పూర్తి చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా కృష్ణా నీటిలో అరవై శాతం మన వాటా ఉన్నప్పటికి మనం ముప్పై శాతం మాత్రమే వాడుకోగలుగుతున్నాం. అదే విధంగా రిటైర్డ్ ఇంజనీర్స్ ఫోరం వారు మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, సాగునీరు, తాగునీరు అందించే పాలమూరు, రంగారెడ్డిని యుద్ధ ప్రాతిపదికగా పూర్తిచేయవలసిందిగా కోరుతున్నాను. 8.8.2013 లో కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రూ. 7 కోట్లతో జీ.ఓ. వచ్చింది.

8.30 రా. అధ్యక్షా, టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీకి టెండర్లను రద్దు చేసి నామినేషన్ పద్ధతిలో రూ.5కోట్లు కేటాయించడం జరిగింది. గౌరవ గతంలో ఇంజనీరింగ్ ఫోరమ్ వాళ్లు డిజైన్ చేసినటువంటి డ్రాయింగ్స్ నాదగ్గరున్నాయి. ఇప్పుడు జరుగుచున్న సర్వే వలన నా పరిగి నియోజకవర్గంలోని పది గ్రామాలు ప్రజలు ముంపు గురించి భయాందోళనలు చెందుతున్నారు. గతంలో కోయిల్‌సాగర్ దగ్గర, మహమ్మదాబాద్ దగ్గర, ఇప్పాయి పల్లి కృష్ణసముద్రం దగ్గర, పెందుర్తి దగ్గర ఒక్కొక్క లిఫ్ట్‌లను గతంలో ప్రతిపాదన చేశారు. మీరు బడ్జెట్ పుస్తకంలో కూడా అవే పేర్కొనడం జరిగింది. కానీ, ఇప్పుడు అక్కడ జరుగుచున్నటువంటి సర్వే మాత్రం 3లిఫ్ట్‌లకు జరుగుతుంది. కోయిల్‌కొండ దగ్గర ఒక లిఫ్ట్, గండ్రేడుపల్లి దగ్గర ఒక లిఫ్ట్, లక్ష్మి దేవిపల్లి దగ్గర ఒక లిఫ్ట్ గురించి సర్వే జరుగుతుంది. అక్కడి సర్వే అధికారుల నుంచి నేను డ్రాయింగ్స్‌ను కలెక్ట్ చేసుకోవడం జరిగింది. దీంట్లో ముంపుబాధిత గ్రామాల లిస్ట్ కూడ ఇవ్వడం జరిగింది.

10గ్రామాల్లోని రైతులు చాలా ఆందోళన పడుతున్నారు. 18వేల కుటుంబాలు ముంపుకు గురైపుతున్నాయి. 3,368 కుటుంబాలు ఇండ్లను కూడా ఖాళీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఇరిగేషన్ శాఖామంత్రి గారిని కోరేదేమనగా రిటైర్డ్ ఇంజనీరింగ్ అసోసియేషన్ వారిచ్చిన సజెషన్స్ ప్రకారం మీరు చేసినట్లయితే ముంపుకు గురయ్యే గ్రామాలు చాలా తక్కువగా ఉంటాయి. కావున, ఆ విధంగా చేయాలని, ఈ ప్రాజెక్టు కింద 36 గ్రామాలు uncommendableగా ఉన్నా యని వాటిని కమాండబుల్‌గా చేయాలని, షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు లోపల మన ముఖ్యమంత్రి గారు ఆసరా పథకం ప్రారంభించిన సమయంలో పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు త్వరలో శంఖుస్థాపన చేస్తామని చెప్పడం జరిగింది. మా నియోజకవర్గంలోని గండ్రేడులోని, మహమ్మదాబాద్‌లోగానీ, గతంలో ఇంజనీరింగ్ ఫోరమ్ చేశారో అక్కడ కూడా ఒక ఫౌండేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని, నిర్వాసితులకు భూమికి భూమిని గ్రామాలకు గ్రామాలను కూడా ఏర్పాటుచేయాలని మీ ద్వారా ఇరిగేషన్‌శాఖా మంత్రి గారిని కోరుతున్నాను.

చేవేళ్ల-ప్రాణహిత ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలి, గతంలో రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వికారాబాద్‌లో జరగుతున్న ఒక సభకు కార్యకర్తలను తీసుకెళ్లి వాళ్లతో స్లోగన్స్ ఇప్పించి రాజశేఖర్ రెడ్డి గారి నోటి నుండి ఈ ప్రాణహితను పరిగి వరకు పొడిగిస్తామని చెప్పించడం జరిగింది. గూడూరు మండలానికి పాలమూరు-రంగారెడ్డి రావడం లేనందున ఈ ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టును గూడూరు మండలానికి ఎక్స్‌టెండ్ చేయాలని కోరుతున్నాను. ఈ ప్రాజెక్టుకు సపోర్ట్‌గా 400 kvs సబ్‌స్టేషన్‌కు నేను గతంలో ఫౌండేషన్‌ను వేయించడం జరిగింది. రంగాపురం గ్రామంలో లాండ్ అక్విసియేషన్‌కు సంబంధించి ట్రాన్స్‌కోకు రూ.8కోట్ల రూపాయాలు ఇవ్వవలసి సింది. కావున, ఆ

రూ.8కోట్లను ఇచ్చినట్లయితే ఈ ప్రాజెక్టు అనుకూలంగా ఉంటుంది. పరిగి నియోజకవర్గంలో గూడూరు మండలానికి సంబంధించిన ఎక్సైజ్ సి.ఐ.కి గూడూరు మండలంకు ఆయన పరిధి ఉన్నది. ఆ గూడూరును పరిగి సిఐ పరిధిలోకి తీసుకరావాలని ఎక్సైజ్ శాఖా మంత్రి గారిని, మా జిల్లా మంత్రిగారిని కోరుతున్నాను. గతంలో గూడూరు మండలం వికారాబాద్ నియోజకవర్గంలో ఉండేది. కావున, దానిని పరిగికి వెనకకు ఇచ్చేయాలని కోరుతున్నాను.

గూడూరు మండలంలో ఉన్నటువంటి అగ్రికల్చర్ ఆఫీసర్‌కు వికారాబాద్ ఏ.డి.కి రిపోర్ట్ చేస్తున్నారు. కావున, అతడిని కూడా పరిగికి రిపోర్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖా మంత్రిగారిని కోరుతున్నాను.

గూడూరులోని S.I. పరిగి C.I. కి రిపోర్ట్ చేయకుండా, చేవేళ్ల C.I. కి రిపోర్ట్ చేస్తున్నారు. కావున, అతడిని కూడా పరిగి C.I. కి రిపోర్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ మినిస్టర్ నాయిని నర్సింహారెడ్డి గారిని కోరుతున్నాను.

ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పాల ఉత్పత్తిదారులకు లీటర్‌కు రూ.4లు ప్రోత్సాహకంగా ఇస్తున్నది. కానీ, నల్లగొండ, రంగారెడ్డి, కరీంనగర్ మూడు జిల్లాల్లోని పాల ఉత్పత్తిదారులకు రూ.4 ప్రోత్సాహకంగా రావడం లేదు. ఈ మూడు జిల్లాలు కూడా మాక్స్ సొసైటీ కింద ఉండటం వలన ఇవ్వడం లేదు, కేవలం డైరీ డవలప్‌మెంట్ కార్పోరేషన్ కింద ఉన్న వాళ్లకుమాత్రమే ఇస్తున్నారు. కావున, ఈ మూడు జిల్లాల్లోని పాల ఉత్పత్తిదారులకు కూడా రూ.4లను ప్రోత్సాహకంగా ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

జనాబ్ కౌసర్ మొహియుద్దీన్(Janab Kausar Mohiuddin): సాహబ్! మేం హకూమత్ సే యహ కహనా చాహతా హూఁ కి రాషన్ కీ దుకానోం పర్ హర్ మహీనా దో సే పాఁచ్ తారీఖ్ తక్ జో కిరాసిన్ కా తేల్ ఔర్ చావల్ దియా జాతా హై, షహర్ హైదరాబాద్ మేం ఇన్ దుకానోం పర్ పంద్రహ్ తారీఖ్ తక్ కోఈ రాషన్ నహీం మిలతా, అగర్ మిల్ భీ తో ఇన్ కో ఆధా దియా జాతా హై, ఔర్ ఆధా బ్లాక్ కియా జాతా హై. ఇసీ తరహ్ సే సాబిఖ్ మేం జిన్ రాషన్ కార్డోం కే జో ఫార్మ్స్ లియే గఏ థే, ఆజ్ వహ్ సర్కిల్ ఆఫీస్ మేం రద్దీ కీ షక్ల్ మేం పడే హుయే హైం, ఔర్ ఇన్ ఫార్మ్స్ కీ కోఈ ఎంక్వాయిరీ నహీం హుఈ, ఔర్ ఎంక్వాయిరీ భీ హుఈ తో బిల్‌కుల్ లాపర్వాహీ సే ఎంక్వాయిరీ కీ గఈ హై. మైం ఆప్ కే జరియే హకూమత్ సే యహ కహనా చాహతా హూఁ కి షహర్ హైదరాబాద్ కే పురానే షహర్ మేం కఈ నఏ రాషన్ షాపోం కో లైసెన్స్ దియా జాయే. ఇసీ తరహ్ సే జో రాషన్ కీ పురానీ దుకానేం హైం, ఉన్ దుకానోం కో జో బ్లాక్ కరతే హైం, ఉన్ కో సీజ్ కియా జాయే. సాథ్ హీ సాథ్ జో old age pensions హైం, జైసా కి మాన్‌దరీన్ కే హైం, ఆఠ్ తారీఖ్ కో హర్ తహ్‌సీల్ ఆఫీస్ కే పాస్ జో పైసా భేజా జాతా థా, ఉన్ హాలాతోం మేం వహ్ ఆజ్ తక్ ముకమ్మల్ నహీం కియా గయా. ఉన్ pensions forms కీ pensions కీ ముకమ్మల్ ఎంక్వాయిరీ కీ జాయే, ఔర్ ఉన్ కో pensions దేనే కా ఇంతేజామ్ కియా జాయే. సాథ్ హీ సాథ్ మేం Income Certificates కే తఅల్లుఖ్ సే యహ కహనా చాహతా హూఁ కి ఎం ఆర్ ఓ ఆఫీస్ మేం హఫ్తా పంద్రహ్ దిన్ తక్ గరీబ్ అవామ్ లైన్ మేం లగా కర్ ఖడీ రహ్తీ హై ఔర్ ఉన్ కో కుఛ్ నహీం మిలతా హై, ఇస్ లియే మైం ఆప్ కే జరియే హకూమత్ సే యహ కహనా చాహతా హూఁ కి హర్ హల్‌కా అసెంబ్లీ మేం ఏక్ ఎం ఆర్ ఓ ఆఫీస్ షురూ కియా జాయే. ఇన్ గరీబ్ అవామ్ కో pensions ఔర్ కఈ ఇనకమోం సే ఫాయదా హోతా హై. సాథ్ హీ సాథ్ మేం యహ భీ కహనా చాహతా హూఁ కి ఆఠ్ దిన్ పహలే హమారే అక్బరుద్దీన్ ఔవైసీ సాహబ్ నే భీ గరీబోం కే పావర్ బిల్స్ ఔర్ వాటర్ బిల్స్ కో మాఫ్ కరనే కే తఅల్లుఖ్ సే కహా థా, క్యోంకి షహర్ హైదరాబాద్ కే గరీబ్ అవామ్ బహుత్ పరేషాన్ హాల్ మేం హైం, మైం ఇన్ కే పావర్ ఔర్ వాటర్ బిల్స్ కో మాఫ్ కరనే కీ హకూమత్ సే దర్‌ఖాస్త్ కరనా చాహతా హూఁ.

శ్రీ వై. అంజయ్య (షాద్‌నగర్): అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాల్లో 80శాతం ఉన్నటువంటి రైతుల, సమాజానికి అన్నం పెట్టే వ్యవసాయం గురించి మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు. వ్యవసాయాన్ని, వ్యవసాయదారులకు లబ్ధి కలగాలని మన ముఖ్యమంత్రిగారు రైతులకు రుణమాఫీ చేయడం జరిగింది. అదే విధంగా పంటలు ఎండిపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడిని, రైతులు వాడే ట్రాక్టర్‌లకు టాక్సీ మాఫీ చేయడం, గ్రౌండ్ వాటర్ తగ్గడం వలన బోరు వేసిన రైతులకు ఆ బోరు అప్పు తీరేలోపలే అందులో నీరు అయిపోతున్నందు వల్ల గ్రౌండ్ వాటర్‌ను పెంచాలని చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని, ఒక ప్రాజెక్టు ద్వార ప్రతి నియోజకవర్గానికి ఒక లక్ష ఎకరాలకు నీరందించాలని సంకల్పించిన ముఖ్యమంత్రిగారిని ఈ బడ్జెట్ తరుపున అభినందిస్తున్నాను.

వ్యవసాయ రంగ అనుభవం ఉన్నటువంటి వ్యక్తులు ఆ శాఖకు మంత్రులుగా ఉన్నారు. వ్యవసాయదారులు 365రోజులు కష్టపడి దుక్కులు చేసుకొని జీవిస్తారు, వీరికి ఆదివారాలు, సెలవు దినాలే ఉండవు. వీరికి ఏ భూమికి ఏ పంట వేయాలనే సూచనలు ఇచ్చేవారు లేరు. వ్యవసాయ శాఖా మంత్రి గారు ప్రతి నియోజకవర్గంలో భూసార పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేసి రైతులకు సూచనలు ఇప్పిస్తామని చెప్పినందుకు ధన్యవాదములు. రైతులకు నాణ్యమైన విత్తనాలు దొరకకా చాలా మంది రైతులు ఇబ్బంధులు పడుతున్నారు. విత్తనాలను వేస్తే ఒకసారి మొలకలు రావు, ఒక్కోసారి ఒక విత్తనాలను వేస్తే వేరే మొలకలు రావడం జరుగుతుంది. రైతులు కష్టపడి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వేసి పంటపండిస్తే సరైన దిగుబడి రాకపోవడం రైతులు నష్టపోవడం జరుగుతుంది. కావున, సరైన విత్తనాలను ఇవ్వనటువంటి ఈ విత్తనాల కంపెనీల నుండి రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

రైతులు విత్తనాలకు, ఎరువులకు లైన్లల్లో నిలబడాలి, రుణాలకోసం బ్యాంకులకు వెళితే లక్ష్యంగా రుణాలను టార్గెట్ చేస్తే మార్ట్‌గేజ్ చేస్తేనే లోన్లు ఇస్తారు. క్రాప్‌లోన్ తీసిన తరువాత మళ్లీ రుణానికి పోతే మళ్లీ అన్ని పత్రాలను తెమ్మంటారు. ఒకసారి బ్యాంకుకు మార్ట్‌గేజ్ చేసిన తరువాత అది వేరే వాళ్లకు అమ్ముకున్న మొదట మార్ట్‌గేజ్ చేసిన వాళ్లకే నష్టం జరుగుతది. కావున, బ్యాంకుల్లో ఆ సమస్యలు రాకుండా తీర్చాలని కోరుతున్నాను. ఈ సారి నా నియోజకవర్గంలో వర్షాభావ పరిస్థితుల వల్ల మొక్కజొన్న పంట పూర్తిగా ఎండిపోవడం జరిగింది. ప్రత్తి కూడా కొద్దికొద్దిగానే పండటం

జరిగింది. వర్షాపాతన్ని సూచించే మీటర్ గేజ్‌ను ప్రామాణికంగా చూడకుండా ఆ ప్రాంతంలో పంటలు ఏవిధంగా పండాయనే విషయాన్ని కూడా పరిగణలోకి తీసుకొని కరువు మండలాలను నిర్ధారించాలని కోరుకుంటున్నాను. ఈ రోజుల్లో ఒక ఊరిలో ఉన్న వర్షపాతం మరొక ఊర్లోపడటం లేదు. చాలా మంది వ్యవసాయ దారులు వరి పంటను వేసుకోవడం జరిగింది. ట్రాన్స్‌ఫార్మర్‌ల నిర్వహణ సరిగా లేకపోవడం ఫ్యూజ్‌లను వేసేటప్పుడు అనేకసార్లు రైతులు విద్యుత్ ప్రమాదాలకు గురై చనిపోవడం జరిగింది.

ముఖ్యమంత్రి గారి కమతాల ఏకీకరణ చేస్తామని చెప్పడం జరిగింది. దీని వలన వేరు వేరు ప్రాంతాల్లో భూములు ఉన్న రైతులకు ఖర్చులు తగ్గి దిగుబడులు కూడా పెరగడం జరుగుతుంది. ఖమతాల ఏకీకరణకు రెవిన్యూశాఖా చాలా అవసరం. ప్రతి గ్రామానికి ఒక విఆర్ఓ ఉండాలి. వాళ్లు మాత్రమే ఏ సర్వే నెంబర్‌లో ఏ పంట వేశారనేది చెప్పగల్గుతారు కానీ, అగ్రికల్చర్ ఆఫీసర్‌లకు వాటిపై సరైన అవగాహన ఉండదు. మా ఏరియాలో అగ్రికల్చర్ ఆఫీసర్‌లు ఆదర్శ రైతుల రిపోర్ట్‌ల ఆధారంగా మొక్క జొన్న పంట నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. పంట వేసిన వాడికి ఇయ్యలేదు , వేయనివాడికి ఇచ్చారు. కావున, ప్రతి గ్రామానికి ఒక విఆర్ఓని నియమిస్తే బాగుంటుంది. వ్యవసాయదారులు తమ భూములను తాము రక్షించుకోవడానికి చాలా ఇబ్బంధులు పడుతున్నారు. విఆర్ఓలు మూడునాలుగు గ్రామాలకు ఒకరుంటారు. వ్యవసాయ భూమి కాసాను ఎవరిదెవరికి రాస్తారో తెలియదు, భూమికి వేరే వారిపేరు కాసా రాస్తే క్రాప్‌లోన్ దొరకదు. రికార్డ్‌లు రాసేవారికి అనుభవం లేకపోవడం వలన ఒకరిభూమిని ఒకరికి వ్రాయడం జరుగుతుంది. మా మండలంలో జరిగిన ఒక సంఘటనను ఉదాహరణగా చెబుతాను. కొరెంగ పెంటయ్య తండ్రి చంద్రయ్య అనే వ్యక్తికి భూమి ఉన్నది. ఆ భూమి పక్కన్నే భర్కం చంద్రయ్య తండ్రి లచ్చయ్య ఉన్నారు. భర్కం చంద్రయ్య s/o లచ్చయ్య చనిపోతే, ఈ కొరెంగ పెంటయ్య s/o చంద్రయ్య చనిపోయినట్టుగా రికార్డుల్లో రావడం జరిగింది.

8.45 రా. ఆయన క్రాప్‌లోనుకి అవసరమైన నకలు కోసం ఎమ్మార్వో దగ్గరికి పోతే – నువ్వెక్కడ ఉన్నావ్, చచ్చిపోయావు కదా అని అంటే, సార్ నేను బతికే ఉన్నాను, నాపేరు పోరంట్ల పెంటయ్య, చచ్చిపోయింది బర్కం చంద్రయ్య అని చెప్పాల్సి వచ్చింది. రెవెన్యూ వాళ్లు చేసే తప్పిదాలకు వ్యవసాయదారులు శిక్షను అనుభవించాలంటే ఎక్కడ సాధ్యమవుతుంది అధ్యక్షా ! ఆర్డీఓ దగ్గరికి అప్పీల్‌కి వెళ్లమంటున్నారు, ఎవరు చేసిన తప్పుకి అప్పీల్‌కి వెళ్లాలి? గౌరవ వ్యవసాయ శాఖా మంత్రి గారికి ఇటువంటి విషయాలలో అనుభవం ఉంది కాబట్టి ఆ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను.

ఇక ధరల విషయానికి వస్తే – తక్కువ ఖర్చు పెట్టినపుడు ప్రతి క్వింటాలు రూ.5వేలు, రూ. 6వేలు పోయింది. ఇప్పుడు రూ.4వేలకు పోతోంది. వినియోగదారుల వస్తువుల ధరలు పెరుగుతూనె ఉంటాయి కానీ తగ్గవు. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పెరుగుతుంటాయి, తగ్గుతుంటాయి, రైతులు బాగా నష్టపోతున్నారు. ఇంటికి నలుగురు బంధువులు వస్తే కిలో రూ.30, రూ.40లున్న బియ్యం తెచ్చి అన్నం పెట్టవచ్చు, కానీ దాంతోబాటు మిగతా వస్తువులు కూడా కావాలి, అవి వందల్లో ఉంటాయి, ఖర్చు ఎక్కువ అవుతుంది. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని కోరుతున్నాను. వ్యవసాయోత్పత్తులకు కూడా గిట్టుబాటు ధర కల్పించాలని గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డ్రిప్ ఇరిగేషన్‌కి రూ.250కోట్లు కేటాయించారు. ఇంకా పెంచాలని కోరుతున్నాను. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నారు, అందుకు ధన్యవాదాలు . మైనర్ ఇరిగేషన్‌లో కుంటలను బాగు చేస్తే భూగర్భ జలాల మట్టం పెరుగుతుంది. మా షాద్‌నగర్ సముద్ర మట్టానికి చాలా ఎత్తులో ఉంటుంది, మా నియోజకవర్గంలో వ్యవసాయ పరిస్థితి సరిగా లేదు, మీకు పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లిస్తామంటున్నారు. ఈ పాలమూరు ఎత్తిపోతల పథకం మా కొందూరు మండలం, లక్ష్మీదేవిపల్లిలో ఉంది, దీని ద్వారా మా షాద్‌నగర్ నియోజకవర్గంలో భూములన్నింటికీ సాగునీరు అందివ్వాలి. కానీ కొత్తూరు మండలం హెచ్‌యండీఏ పరిధిలో ఉంది కాబట్టి అక్కడ సాగునీరు ఇవ్వమని అంటున్నారు. సభలో ఉన్న ఇరిగేషన్ మినిస్టర్ గారిని కోరుతున్నాను, మా షాద్‌నగర్ నియోజకవర్గం ఎండి ఎడారి అవుతోంది కాబట్టి కొత్తూరు ప్రాంతానికి కూడా సాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను.

చెరువుల్లో ఉండే సారవంతమైన పూడిక మట్టిని రైతులు తీసుకోవడానికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. పెన్షన్ల విషయానికి వస్తే – ప్రతి పేదవాడికి మనం నెలకి వెయ్యి రూపాయలు ఇస్తున్నాం . ఈ పెన్షన్ల పంపిణీని బ్యాంకులు, మహిళా సంఘాల ద్వారా చేపట్టడం వల్ల కొన్ని పొరపాట్లు జరుగుతున్నాయి. అలా గాకుండా గ్రామపంచాయతీ కార్యదర్శి ద్వారా వాటిని పంపిణీ చేయాలి. ఎందుకంటే గ్రామ కార్యదర్శికి జవాబుదారీతనం ఉంటుంది, అతను తప్పు చేస్తే ఎండిఓ యాక్షన్ తీసుకుంటారు. కావున ఈ పెన్షన్లను గ్రామ కార్యదర్శి ద్వారా పంపిణీ చేయడానికి

చర్యలు తీసుకోవాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, రెవెన్యూకిసంబంధించి 1932లో భూసర్వే జరిగింది. ఇంతవరకు పట్టాలు ఇచ్చే కార్యక్రమం అమలు జరగలేదు. వెంటనే భూసర్వే జరిపించి పట్టాలు ఇవ్వాలి. రెవెన్యూ కార్యాలయాలలో రికార్డులను భద్రపరచడానికి చర్యలు తీసుకోవాలి, కంప్యూటరైజేషన్ చేసి సాగుదార్లకి పట్టాలు ఇవ్వాలి. హక్కు పత్రాలు జారీ చేయాలి. గీత కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. గాయపడిన, మరణించినవారికి ఎక్స్‌గ్రేషియా వెంటనే ఇవ్వాలి. రవాణ విషయంలో ప్రైవేటు బస్సులను నియంత్రణ చేయాలి. ఈరోజు ప్రైవేటు బస్సులు ఇబ్బడిముబ్బడిగా రోడ్ల మీద తిరగుతున్నాయి, వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా అభివృద్ధి చెందుతోంది. ప్రైవేటు బస్సులు పెరగడంతోబాటు ప్రమాదాలు కూడా ఎక్కువగా జరుగుతున్నాయి. వాటిపై కంట్రోల్ లేదు. ఆర్టీసి బస్సులను పెంచాలి. డ్రైవర్స్, కండక్టర్స్‌ని రెగ్యులరైజ్ చేయాలి. ఆర్టీసి బస్టాండులలో కనీస వసతులు లేవు, అవి దుర్గంధపూరితంగా ఉన్నాయి. అక్కడ డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేదు, తాగడానికి మంచినీళ్లుండవు, కూర్చోవడానికి సీట్లుండవు, మహిళలకు ఇబ్బందికరంగా ఉంటోంది, పరిస్థితులను మెరుగుపరచాలి, ఆర్టీసిని కాపాడాలి. భద్రాచలం నియోజకవర్గకేంద్రం నుంచి హైదరాబాదుకి రావాలంటే ఏడెనిమిది గంటలు పడుతోంది. ఆ మార్గంలో రెండు ఎ.సి. ఇంద్ర బస్సులను ఏర్పాటు చేయాలని నేను ముఖ్యమంత్రి గారికి రాతపూర్వకంగా ఇచ్చాను. ఆ విషయాన్ని పరిశీలించి వెంటనే రెండు ఎ.సి. బస్సులను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో మహిళలపై నేరాలు, గృహ హింసలు యధేచ్ఛగా జరుగుతున్నాయి. వాటిని అరికట్టాలి. అత్యాచారాలు, వేధింపులను నివారించాలి. ప్రతి నియోజకవర్గంలో మహిళా పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయాలి. ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి కేసులను వెంటనే క్లియర్ చేయాలి. కోర్టులలో మహిళా కేసులు సంవత్సరాల తరబడి పెండింగులో ఉంటున్నాయి. వాటిని వెంటనే పరిష్కారం చేయాలి. తెలంగాణ ఉద్యమ సమయంలో పెట్టిన కేసులను ఏవిధంగానైతే ఎత్తేశారో, అదే విధంగా వివిధ సందర్భాలలో ప్రజా సమస్యలపై ఉద్యమించినపుడు పెట్టిన కేసులను కూడా వెంటనే ఎత్తేయాలని కోరుతున్నాను.

విద్య ఈరోజు కీలకమైనది. విద్యా వ్యవస్థ ఈరోజు చాలా అస్తవ్యస్థంగా ఉంది. గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలల్లో కనీస వసతులు లేవు. హైస్కూల్స్, యుపియస్ లలో మరుగుదొడ్లు లేవు. కనీస వసతులు లేవు. మధ్యాహ్న భోజన పథకానికి వంట పెడ్లు లేవు. టీచర్స్ లేరు. డియస్సి నిర్వహించి టీచర్స్ ఖాళీలను భర్తీ చేసేంత వరకు మండల, గ్రామ స్థాయిల్లో కనీసం సిఆర్‌టి, సిఆర్‌పి లను నియమించాలి. మా నియోజకవర్గంలో ఒక పెద్ద గిరిజన గ్రామం ఉంది, అది భద్రాచలానికి 400కిలోమీటర్ల దూరంలో ఉంది, ఇక్కడికి 850 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అక్కడ స్కూలున్నా, పిల్లలున్నా టీచర్స్ లేరు. మాకు పోస్టింగ్ అధారిటీ లేదంటున్నారు. ప్రస్తుతానికి ఇద్దరు సిఆర్‌టిలను పెట్టుకున్నారు. అక్కడ టీచర్స్‌ని నియమించవలసిన అవసరం ఉంది. విద్యా హక్కును అమలు చేయాలి . ఇంగ్లీష్ మీడియంను ఆరు, ఏడు తరగతుల నుంచి పెడతామంటున్నారు, అలా గాకుండా ఒకటో తరగతి నుంచే పెట్టండి. వృత్తి విద్యా కోర్సులను ప్రోత్సహించాలి. డిగ్రీలు, పి.జి.లు, డబుల్ ఎం.ఏ. లు చేసిన మన పిల్లలు గత 10, 15సంవత్సరాలుగా కస్తూర్బా, గురుకులం, రాజీవ్ విద్యా మిషన్ వంటి వివిధ విద్యా వ్యవస్థలలో సిఆర్‌టిలుగా కొనసాగుతున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ఎన్నికల ముందు టిఆర్ఎస్ హామీ ఇచ్చింది . అయ్యా, మాకు ఉద్యోగ భద్రత కల్పించండని కోరుతూ ఈ కస్తూర్బా, గురుకులం, రాజీవ్ విద్యా మిషన్ వంటి వివిధ విద్యా వ్యవస్థలలో సిఆర్‌టిలుగా చేస్తున్న 12వేల మంది హైదరాబాదుకు వచ్చారు. వారిని రెగ్యులరైజ్ చేయాలి. ఐటిడిఏ స్కూల్స్‌లో కూడా ఇబ్బంది ఉంది. గతంలో గెస్ట్ టీచర్స్‌గా పని చేసిన వారికి నెలకు రూ.7500లు ఇచ్చారు. కానీ ఇప్పుడు రూ.5వేలు ఇస్తున్నారు. ఇంత తక్కువ వేతనాలతో ఎంఏ, ఎమ్మెస్సీ బిఇడి చేసిన పిల్లలు ఎలా బతుకుతారు? ధరలకు అనుగుణంగా వారి వేతనాలు కనీసం రూ.12వేల నుంచి రూ.15వేల వరకుండాలి. వాళ్లను కూడా రెగ్యులరైజ్ చేయమని కోరుతున్నాను.

ఇక వైద్యం విషయం – మన ఉప ముఖ్యమంత్రిగారు ఆరోగ్య, వైద్య శాఖామంత్రిగా ఉన్నారు. నా నియోజకవర్గానికి కూడా వారు వచ్చారు. మా హాస్పిటల్‌ని రెవ్యూ చేశారు. కానీ వైద్యానికిసంబంధించి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది, డాక్టర్లు లేరు, మందులు లేవు, హాస్పిటల్స్‌లో సరైన వసతులు లేవు. అక్కడ సిబ్బంది సరిగా లేరు. భద్రాచలం ఏరియా హాస్పిటల్‌ను చూస్తే – ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఈ నాలుగు రాష్ట్రాల నుంచి ప్రతిరోజు వందల, వేల మంది రోగులు అక్కడికి వస్తుంటారు. వారికి కనీస

వసతులు లేవు. మంచినీళ్లు, పడకలు లేవు. డ్రెయినేజీ వ్యవస్థ నిర్వహణ సరిగా లేక కుళ్లి కంపుకొడుతోంది. దాన్ని రెండు వందల పడకల ఆసుపత్రి చేయాలి. హైదరాబాకు నిమ్స్, ఉస్మానియా ఆసుపత్రులు ఎలాగో మా నియోజక వర్గానికి ఆ ఏరియా హాస్పిటల్ కూడా అంతే. పేద రోగులు వచ్చే ఆ ఆసుపత్రి పరిస్థితిని మెరుగుపరచవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. గ్రామాలలో వైద్య సదుపాయాలు సరిగా లేవు, డాక్టర్స్ లేరు. ఈరోజు ఉదయం నాకు కుర్నపల్లి, శ్రీరామ్‌నగర్ నుంచి ఫోన్లు వచ్చాయి. డాక్టర్లు రావడం లేదు, మందులు లేవని చెప్పారు. వాతావరణం సరిగా లేదు, డయోరియా, మలేరియాతో గిరిజనులు బాధపడుతున్న పరిస్థితి ఉంది. సాక్షాత్తు హోం మినిష్టర్ గారే వైరల్ ఫీవర్‌తో హాస్పిటల్‌లో చేరారు. నేను కూడా 15, 20రోజుల పాటు నిమ్స్‌లో ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది. మనలాంటి వాళ్లపరిస్థితే అంతంత మాత్రంగా ఉంటే, గ్రామీణ ప్రాంతంలో ఉండే వాళ్లపరిస్థితిని ఒకసారి ఆలోచించమని కోరుతూ, వారికి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మందులు, డాక్టర్లు, సిబ్బందిని ఏర్పాటు చేసి వాళ్లను అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరుతున్నాను. ఆరోగ్యశ్రీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి. ప్రైవేటు హాస్పిటల్స్‌లో ఫీజులను నియంత్రించాలి.

ఈరోజు 100కి 80శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడిన గ్రామీణ వ్యవస్థ మనది. గ్రామీణ వ్యవస్థ ఈరోజు దెబ్బతింటోంది. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. నా నియోజకవర్గం నుంచి ఫోను వచ్చింది. గత సంవత్సరం పత్తి క్వింటాలు రూ.5వేలు ఉంటే ఈరోజు రూ.3000లు, రూ.2500లకు కూడా కొనే పరిస్థితి లేదు. ఉన్న మార్కెట్ యార్డుని ఒకరోజు ఓపెన్ చేశారు, ఆ తర్వాత మళ్లీ ఓపెన్ చేయలేదు. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదు కాబట్టి ఈ విషయంపై వ్యవసాయ శాఖా మంత్రి గారు స్పందించవలసిన అవసరం ఉంది. రైతుల ఆత్మహత్యలు యధావిధిగా జరుగుతున్నాయి. రేపటితో మన సమావేశాలు ముగుస్తున్నాయి. గతంలో చేసిన వ్యవసాయ అప్పుల వల్ల ఈ రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయా, లేక గతంలో జరిగిన తప్పిదాల వల్ల జరుగుతున్నాయా అన్నది అప్రస్తుతం . జయతీఘోష్ లాంటి నిపుణులు కూడా చెప్పారు. రైతుల ఆత్మహత్యల మీద ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాను. కౌలు రైతుల హక్కులు కాపాడాలి. వారికి కూడా రుణ మాఫీ సౌకర్యం కల్పించాలి, వారికి పంటల బీమా వర్తింపజేయాలి, బకాయిలు ఇప్పించాలి.

పశుసంవర్ధక విషయానికి వస్తే – చాలా చోట్ల పశువైద్యులు లేరు. డాక్టర్ కన్నా ఎక్కువ పని చేసే గోపాల మిత్రలకి నెలకు రూ.2500లు ఇచ్చేవారు, దాన్ని గత ఆరు మాసాల నుంచి ఇవ్వడం లేదు. చాలా ఇబ్బంది పడుతున్నారు, ఆ మొత్తాన్ని ఇపించవలసిందిగా కోరుతున్నాను.

అటవీ హక్కుల చట్టం అమలు కావాలి. కేసులు, నిర్బంధాలు జరుగుతున్నాయి. మంత్రిగారు స్పందించాలి. గతంలో మేము యుపిఏ ప్రభుత్వంతో పోరాటం చేసి తెచ్చుకున్న చట్టం ఇది. నిర్బంధాలు ఆపాలి, కేసులను ఎత్తేయాలి.

ఇరిగేషన్‌కి సంబంధించి ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలను సాగులోకి తీసుకొస్తామంటున్నారు. కొన్ని మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను 2005-06లో చేపట్టారు. మా ప్రాంతంలో కృష్ణాపురం మోడికుంట ప్రాజెక్టుని ఆనాడు రూ.119కోట్లు అంచనా వ్యయంతో చేపట్టాలని ప్రతిపాదిస్తే, ఈరోజు అది రూ.365కోట్లు అయింది. దానికి ఎటువంటి అతీగతీ లేదు. దీనికి ఇంతవరకు అటవీ, పర్యావరణ అనుమతులు రాలేదు. వాజేడు మండలంలో ఉన్న ఈ ప్రాజెక్టు వ్యవసాయానికి ఎంతో ఉపయోగపడే ప్రాజెక్టు. నేను ఐదు సంవత్సరాల క్రితం ప్రతిపాదించిన వెంకటాపురం మండలంలోని పల్లెవాగు చెక్‌డ్యాము ఆగిపోయింది. రూ.5కోట్లు ఖర్చు చేస్తే 800ఎకరాల గిరిజన భూములకు నీటిని అందించి సాగులోకి తీసుకరావచ్చు. నోరులేని మూగ జీవాలకు నీటి సదుపాయం కల్పించవచ్చు. అలాగే వడ్డిపాడు చెక్‌డ్యాము చాలా ముఖ్యమైనది. ఈ సంవత్సరం 22గిరిజన గ్రామాలు ఎడారిగా మారిపోయాయి, అక్కడ పంటలు లేవు.

9.00 రా. దుమ్ముగూడెం ఎత్తిపోతల పథకం నా నియోజకవర్గంలోని ప్రగడపల్లిలో నిర్మిస్తే, 35 గిరిజన గ్రామాల రైతులకు సాగునీరు వచ్చేది. లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఆగిపోయాయి, వాటిని పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ చిలుముల మదన్ రెడ్డి (నర్సాపూర్): అధ్యక్షా, మొట్టమొదటిసారిగా నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాకు ఎంఎల్‌ఏగా టికెట్ ఇచ్చినందుకు కేసీఆర్ గారికి, నన్ను గెలిపించిన నా నియోజకవర్గ ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఎన్నికలలో వాగ్దానం చేసిన విధంగా, ఒక కలంపోటుతో, మొదటి సంతకంతో, రూ.18,000/- కోట్లతో రుణమాఫీ చేయడంతో రైతులంతా ఆనందంగా ఉన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో

అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ముందుకు సాగుతోంది. ముఖ్యమంత్రి గారు, నీటిపారుదల శాఖా మంత్రి గారు మెదక్ జిల్లా నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న సందర్భంగా ప్రాణహిత చేవెళ్ల నీళ్లు వస్తాయని జిల్లా రైతాంగం ఎదురుచూస్తున్నారు. ముఖ్యమంత్రి గారు మంజీరా నదీ జలాలను తీసుకురావడానికి తీవ్ర ప్రయత్నం చేసిన విషయం మెదక్ జిల్లా ప్రజలకు తెలుసు. మా నర్సాపూర్ నియోజకవర్గంలో ఎస్.సి, ఎస్.టి రైతులు ఎక్కువగా ఉన్నారు. ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టు ద్వారా నీళ్లు అందిస్తామని ఎన్నికలప్పుడు ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆ నీళ్లు వస్తాయని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును గత ప్రభుత్వం చేపట్టిన విషయం అందరికీ తెలుసు. ఈ ప్రాజెక్ట్ తెలంగాణాకు జీవధార లాంటిది. అదిలాబాద్ జిల్లా తుమ్మిడిహట్టి గ్రామం వద్ద ప్రాణహిత నది నుండి 160 టీఎంసిల నీటిని ఎత్తి, అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, నల్గొండ జిల్లాలలోని దాదాపు 16 లక్షల ఎకరాలకు సాగునీరు, దారిపొడుగున గ్రామాలకు, పట్టణాలకు అందించేందుకు ఉద్దేశించబడిందని ప్రభుత్వం తెలిపింది. దాంతో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలకు ఈ ప్రాజెక్ట్ ద్వారా తాగునీరు, పరిశ్రమలకు నీరు కూడా అందిస్తామని చెప్పారు. అయితే తెలంగాణాలో సాగునీటి రంగంలో అత్యంత వెనుకబడిన జిల్లా మెదక్ జిల్లా. ఇక్కడ వర్షపాతం తక్కువ. ఉన్న ఒక్క నది అయిన మంజీర నది నీరు జిల్లాకు అందటం లేదు. సింగూరు నదీ జలాలను జంట నగరాల అవసరాలకు తరలిస్తున్నారు. మెదక్ జిల్లాకు న్యాయంగా అందవలసిన మంజీరా నీటిని అందించడానికి గత ప్రభుత్వాలు చేసింది ఏమీ లేదు. ఇప్పుడు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా మెదక్ జిల్లాకు సాగునీరు, తాగునీరు అందుతుందా, అందితే ఎప్పటిలోగా ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుంది? మెదక్ జిల్లాలో ఎన్ని ఎకరాలకు నీరు అందుతుంది? నా నియోజకవర్గం నర్సాపూర్‌లో ఎన్ని ఎకరాలకు నీరు అందుతుంది? కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాన్ని విభజించినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది. తెలంగాణలోని ప్రజలు ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును కూడా జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించమని ఎంత డిమాండ్ చేసినా పట్టించుకోలేదు. ఇది తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం చూపించిన వివక్ష కాదా? ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటింపచేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటో వివరించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అట్లాగే ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదిస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. అటువంటి తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విషయంలో అన్ని పక్షాలు సహకరించాలని వారికి కూడా మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, నేను మీ ద్వారా మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్ గారిని అడుగుతున్నాను. మొన్నటి రోజున ఒక సభ్యుడు ప్రశ్న అడిగారు. హైదరాబాదులో ఉన్నటువంటి ప్రభుత్వ వైద్యశాలలకు సంబంధించి, మెడికల్ సీట్లకు సంబంధించి మంత్రి గారు చేసిన కృషిని నేను అభినందిస్తున్నాను. బీబీనగర్‌లో నిమ్స్ హాస్పిటల్‌ని నిర్మించాలని గత ప్రభుత్వం హడావిడిగా ప్రారంభం చేసింది. 155 ఎకరాలలో, హైదరాబాదుకు 45 కిమీ దగ్గరలో 1000 బెడెడ్ హాస్పిటల్‌కు ప్లాన్ చేసినటువంటి విషయాన్ని మనం నెగ్లెక్ట్ చేస్తున్నాము. రూ.93 కోట్లతో ఆనాడు ఆ ప్రాజెక్టుని స్టార్ట్ చేసాము. రూ.72.86 కోట్లు కాంట్రాక్టర్‌కి ఇచ్చినప్పటికీ ఆ ఆసుపత్రిని పూర్తి చేయలేదు. పంజాగుట్టలోని నిమ్స్ హాస్పిటల్‌లో ఫోర్త్, ఫిఫ్త్ ఫ్లోర్స్ వేయడానికి కాంట్రాక్టికి ఇవ్వడం జరిగింది. రూ.4.49 కోట్లు, కాంట్రాక్టర్ తీసుకున్నప్పటికీ పనులు చేయలేదు. 2009లో స్వర్గీయ డా.వైఎస్. రాజశేఖర్‌రెడ్డిగారు దీనికి ప్రారంభోత్సవం చేశారు. ఒక వేళ ఈ ఆసుపత్రిని పూర్తి చేసినట్లయితే, నల్గొండ, పార్ట్ ఆఫ్ హైదరాబాద్ అయిన ఉప్పల్, వరంగల్, మహబూబ్‌నగర్ ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంటుంది. ఇక్కడ సుమారు పదకొండు మంది మంత్రులు కూర్చున్నారు. మేము కూడా మీ వెంట వస్తాము, ముఖ్యమంత్రి గారిని ఒప్పిద్దాము. వెంటనే హాస్పిటల్‌లో ఓపి బ్లాక్‌ను మొదలుపెట్టి, ప్రజల అవసరాలను తీర్చాలని కోరుతున్నాను. కాంట్రాక్టర్, రిటైర్డ్ ఇంజనీర్ ముజ్జారుద్దీన్‌ని, రిటైర్డ్ సూపరింటెండెంట్ భూపాల్‌రెడ్డిని హాస్పటల్ నిర్మాణం గురించి పెట్టారు. ఫిక్స్‌డ్‌గా టెక్నికల్ పర్సన్స్‌ని పెట్టలేదు. హైదరాబాద్ సిటీ సెంటర్‌లో చెస్ట్ హాస్పిటల్ ఉంది. సంజీవరెడ్డినగర్ దగ్గరలో అరుై నుండి ఎనభై ఎకరాల విస్తీర్ణంలో ఆ ఆసుపత్రి ఉంది. నిజాం కాలం నుండి ఈ హాస్పిటల్ ఉంది. దీనిని జనరల్ హాస్పిటల్‌గా మార్చాలని చాలాసార్లు ప్రపోజల్స్ వచ్చాయి. పేరుకు మార్చారు కాని ఏ ప్రభుత్వం కూడా దానికి నిధులు మంజూరు చేయలేదు. మొన్నటి రోజున మంత్రి గారు మాట్లాడుతూ చెస్ట్ హాస్పిటల్‌కి రూ. 10 కోట్లు శాంక్షన్ చేసామని చెప్పారు. ఆ విధంగా కాకుండా గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులలో ఏ రకంగా సౌకర్యాలు ఉన్నాయో ఆ రకంగా ఈ ఆసుపత్రిలో కూడా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. కూకట్‌పల్లి,

పటాన్‌చెరు, సనత్‌నగర్, బాలానగర్, పంజాగుట్ట, ఎల్లారెడ్డిగూడ, అమీర్‌పేట ప్రజలకు వైద్య సౌకర్యం అందే అవకాశం ఉంది. మంత్రి గారు చెప్పిన విధంగా ఆ రకంగా వీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. నీలోఫర్, క్యాన్సర్ హాస్పిటల్స్‌ను అప్‌గ్రేడ్ చెయ్యాలని నేను కోరుతున్నాను.

అధ్యక్ష, విద్య. మొన్నటి రోజున క్వశ్చన్ అవర్‌లో విద్యాశాఖ మంత్రి గారిని కొన్ని ప్రశ్నలు అడగడం జరిగింది. తెలంగాణాలో మొత్తం 28,728 పాఠశాలలున్నాయి, 1,28,000 మంది టీచర్లున్నారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని చెబుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విషయమై ఎలక్షన్ మేనిఫెస్టోలో కూడా చెప్పారు. కేజీ నుండి పీజీ వరకు ఆల్‌రెడీ ఉచిత విద్యను అందిస్తున్నాము. డిగ్రీ, ఇంజనీరింగ్, డాక్టర్, బి-ఈడీ కోర్సులు చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నాము. ఉచిత విద్యను అందిస్తున్నాము. గ్రామాలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అన్ని చోట్ల ఉన్నాయి. కాని మెయింటనెన్స్ లేదు. ఎంఎల్ఏలను వారి నియోజకవర్గంలో ఉన్న పాఠశాలలకు ఛైర్మన్లుగా చేయాలి. గర్ల్స్, బాయిస్‌కి టాయిలెట్స్, ఫ్యాన్స్, స్విచెస్, ట్యూబ్‌లైట్స్, బ్లాక్‌బోర్డ్స్, ప్లాట్‌ఫామ్స్, గ్రీనరీ, ల్యాండ్‌స్కేపింగ్, బుక్స్, టీచర్ సపోర్ట్, బ్యాగ్స్, పెన్సిల్స్, పెన్స్ వంటి వాటి గురించి కంపల్సరీ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఏదైతే మనం ప్లాన్ చేస్తున్నామో, మంత్రి గారు ఏదైతే ఆలోచిస్తున్నారో, ఆ అంశాన్ని ఎంఎల్ఏలకు అప్పజెప్పాలని కోరుతున్నాను. ఎంఎల్ఏలు వారి నియోజకవర్గాలలో ఉన్నటువంటి స్కూల్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, అక్కడ సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయాలి. హైదరాబాద్‌లోని నా నియోజకవర్గంలో నేను 11 ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి లోకల్‌గా ఉన్నటువంటి వారిని మోటివేట్ చేయడం జరిగింది. టీచర్స్‌ని అపాయింట్‌చేసే విషయంలో, విద్యా విషయంలో ముఖ్యంగా హైదరాబాద్‌లోని ఉర్దూ పాఠశాలలు ఏ రకంగా దిగజారిపోయాయో మంత్రి గారు శ్రద్ధ వహించాలి. ఉర్దూ టీచర్లను అపాయింట్‌చేసే విషయంలో, ఉర్దూ హైస్కూల్స్, ఉర్దూ ప్రైమరీ స్కూల్స్‌కి కావలసిన సౌకర్యాలపై మంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. రాజ్‌భవన్‌కి ఆపోజిట్‌లో రైల్వే గేట్ పక్కన ఉర్దూ హైస్కూల్ ఉంది. అందులో ఫెసిలిటీస్ లేవు. ఫర్నీచర్, బ్లాక్‌బోర్డ్స్ లేవు. 9, 10 వ తరగతి చదివే విద్యార్థులు నా నియోజకవర్గంలో 921 మంది ఉన్నారు. ప్రైవేట్ స్కూల్‌లో చదివే విద్యార్థులకు ఏమాత్రం తీసిపోని విధంగా ఉండాలని వారికి నేను ల్యాప్‌టాప్స్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాను.

9.15 రా. ల్యాప్‌టాప్స్ అంటే ఆర్డినరీ ల్యాప్‌టాప్స్ కాదు. మినిమం రూ.20,000/- నుంచి రూ.25,000/- వరకు వెచ్చించడానికి ఒక టెక్నికల్ టీమ్‌ను ఏర్పాటుచేసి 921 మంది విద్యార్థులకు ల్యాప్‌టాప్స్ ఇవ్వాలని సంబంధిత కలెక్టర్, డి.ఇ.ఓ దగ్గర మీటింగ్ పెట్టాను. దీనికి డెప్యూటీ డి.ఇ.ఓను ఇన్‌ఛార్జిగా వేసి 31 మార్చి వరకు పూర్తి చేయాలనే ప్రయత్నం చేస్తున్నాను. కాబట్టి దయచేసి ఎమ్మెల్యేందరు ఇదొక ప్రిస్టేజ్ ఇష్యూగా తీసుకొని మనం కలలు కంటున్న బంగారు తెలంగాణ రూపుదిద్దుకోవాలంటే విద్య మీద ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలి. విద్యాశాఖామాత్యులు మంచి యువకులు, అంతే కాకుండా చాలా ఉత్సాహంగా ఉండి తెలంగాణ పోరాటాన్ని ముందుండి సాగించినటువంటి వ్యక్తి. కాబట్టి విద్యలో విద్యార్థులను పూర్తిగా నేను చెప్పిన దిశలో తీసుకెళ్లాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

جناب سید احمد پاشاہ قادری (Janab Syed Ahmed Pasha Quadri): صاحب! میں پانچ issues پر ڈومنٹ آپ کے سامنے کچھ کہنا چاہتا ہوں۔۔۔

سری ٹی ہریش راؤ (Sri T.Harish Rao): ابھی ہمارے رام چندر ریڈی صاحب نے اردو ٹیچرس اور اردو میڈیم اسکولس کے بارے میں بات کی۔ جمیل اکبر صاحب نے اٹھ کے، بارہ بھون کے بارے میں بات کی۔ تلنگانہ میں تو بہت اچھی انگلو جمنی تہذیب ہے، آپ دونوں کا بہت بہت شکریہ۔

جناب سید احمد پاشاہ قادری (Janab Syed Ahmed Pasha Quadri): اردو پوری دنیا کی زبان ہے صاحب! ہر ملک میں بولی جاتی ہے، کسی مذہب کی زبان نہیں ہے، پوری دنیا میں بولی جاتی ہے، حیدرآباد تو اردو کا مسکن ہے۔ میں آپ کے ذریعہ کہنا چاہتا ہوں کہ ڈائپورٹ کے مسئلہ میں پرانے شہر میں منی بسوں کی ضرورت ہے۔ اس سے پہلے اکبر الدین اویسی صاحب کے کہنے پر ایک سو منی بسیں دی گئی تھیں جو اب ناکافی ہیں، اور وہاں پر بس شلٹرس ڈالنے کے لئے بہت سارے مقامات ہیں۔ ہو یہ رہا ہے کہ جو advertisement agency ہے، وہ جہاں چاہے بس شیلٹرس ڈال رہے ہیں، لیکن ہم لوگ جہاں بتاتے ہیں، جہاں پبلک کو سہولت ہے وہاں بس شیلٹرس نہیں ڈال رہے ہیں۔ پرانے شہر میں RTA Office کا کام شروع ہوا لیکن مکمل نہیں ہوا، کام رک گیا، بنڈلہ گوڑہ میں RTA Office کا کام شروع ہوا تھا لیکن وہ رک گیا، اس کام کو مکمل کروائیں تو بہتر ہوگا۔ اسی طریقہ سے Revenue سے متعلق میں کہوں گا کہ غریب عورتوں کے بارے میں ابھی جیسا کہ حال ہی میں ہمارے ڈپٹی چیف منسٹر صاحب کو توجہ دلائی گئی کہ پچھلے ڈیڑھ سال سے غریب بوڑھیوں کو، بیواؤں کو معذوروں کو وقت پر وظیفہ نہیں مل رہا ہے، وہ سو روپے کے لئے وہ تین تین سو روپے خرچ کرتے ہیں، پھر بھی ان کو وظیفہ کے پیسے نہیں ملتے، ان کے کئی وظیفے منسوخ ہو گئے، ان کو اتنا پھرایا گیا کہ میں آپ کو بتانا چاہتا ہوں کہ غریبوں کا پیسہ ریونیو ڈپارٹمنٹ کے لوگ کھاتے ہیں، حکومت کو کوئی دلچسپی نہیں ہے کہ وہ MRO Office میں چیک کرے کہ غریبوں کو پیسے مل رہے ہیں یا نہیں، یہ لوگ غریبوں کے لاکھوں روپے کھا چکے ہیں، میں نئی حکومت سے پر امید ہوں، درخواست کرتا ہوں کہ غریبوں کے جو وظیفے منظور ہو رہے ہیں، وہ بینکوں کے ذریعہ ان کو دیں اور ان کے بینک اکاؤنٹ نمبرس لے کر ان کے اکاؤنٹ میں وہ پیسے پہنچا دیں، تو ان کو آسانی سے وہ وظیفے مل سکتے ہیں۔ غریب لوگ پہلی تاریخ سے پانچ تاریخ تک روز چکر لگاتے ہیں، وہ لوگ معذور، عمر رسیدہ اور بیوہ ہیں، وہ چکروں پر چکر لگاتے ہیں لیکن ان کو وظیفہ وقت پر نہیں ملتا۔ پرانا طریقہ یہ تھا کہ رجسٹر میں entry کر کے دیتے تھے، وہ بھی درخواست کر دیا گیا، کم از کم یہ سہولت دیں کہ جس کو وظیفہ ہوتا ہے، وہ اپنا بینک اکاؤنٹ کھول لے تو آپ کے پاس سے ان کے بینک میں ان کا وظیفہ چلا جائے گا اور وقت پر ان کو وظیفہ ملے گا، یہ آپ کی حکومت کا نیا اقدام ہوگا اور آپ کو غریبوں کو دعائیں لگیں گی۔ دوسری بات یہ ہے کہ موسی ندی میں قبضے بڑھتے چلے جا رہے ہیں، RCC buildings بن رہی ہیں، کوئی موسی ندی کو دیکھنے والا نہیں ہے۔

میں اور کالج میں آج 250 seats خالی ہیں، تقرر کرنا ہے، وہاں ملازمین نہیں ہیں، ڈاکٹرس نہیں ہیں، اسٹاف نہیں ہے، لیکن اس پر کوئی توجہ دینے والا نہیں ہے۔ میری منسٹر صاحب سے گزارش ہے کہ آپ ہمارے ساتھ وہاں پر ایک بار visit کیجئے، اس دواخانہ کو بچایئے، طب یونانی کے ساتھ ہمیشہ تعصب برتا گیا، طب یونانی ایک قدیم طب ہے، اس سے لوگوں کو فائدہ پہنچتا ہے، شفا ملتی ہے، اور اس کا ایک تاریخی دواخانہ چارمینار کے پاس ہے، یعنی نظامیہ طب شفاخانہ، اس پر منسٹر صاحب کی توجہ کی ضرورت ہے۔ اسی طرح گورنمنٹ میٹرنٹی یا سجلل پیلہ برج، ایک بڑا دواخانہ ہے، وہاں پر روزانہ دو ڈھائی سو خواتین آتی ہیں، لیکن اس دواخانہ کی حالت اتنی خراب ہے کہ لڑکا پیدا ہوا تو پانچ سو روپے، لڑکی پیدا ہوئی تو تین سو روپے، جب تک پیسے نہ دیں، نومولود کو واپس نہیں کرتے، patient کے ساتھ ان کا رویہ غلط ہے، Class IV employees کے transfer کا قانون بنائیں تو وہاں کے حالات سدھر سکتے ہیں۔ آخر میں میں آپ سے یہ کہنا چاہتا ہوں کہ شہر حیدرآباد کے پرانے شہر کی برقی کی قلت کو ختم کرنے کے لئے ایک بڑا سب اسٹیشن اسدالدین اویسی، رکن پارلیمنٹ نے منظور کروایا تھا جو پیلہ برج میں تھا، آج دو سال سے وہ کام pending میں پڑا ہوا ہے۔ جاپان کی ایک ایجنسی کو وہ کام الاٹ ہوا۔ اگر اس سب اسٹیشن کا کام جلد ہوگا تو پرانے شہر میں برقی کی قلت کا مسئلہ بہت جلد دور ہو جائے گا، اس لئے میں آپ سے گزارش کروں گا کہ ان چند مسائل پر حکومت غور کرکے اقدام کرے تاکہ عوام کو زیادہ سے زیادہ سہولت ہو سکے۔ شکریہ۔ خدا حافظ۔

శ్రీ వి. శ్రీనివాస్‌గౌడ్ (మహబూబ్‌నగర్)ः అధ్యక్షా, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి గారు గౌరవ ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన లక్ష కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. గత అయిదు సంవత్సరాల నుంచి కోటి రూపాయలు రానటువంటి శాఖలలో ఇప్పుడు యాభై కోట్లు, వంద కోట్ల రూపాయలు వారి, వారి నియోజకవర్గాలకు వస్తున్నాయని ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పారు. ఇవన్నీ సక్రమంగా పూర్తి స్థాయిలో ఎలాంటి అవినీతి, అక్రమాలు లేకుండా అమలు కావాలంటే హోం శాఖ కీలకమైనది. సిబిసిఐడి, విజిలెన్స్, ఏసిబి, లా అండ్ ఆర్డర్ వంటి అనేక శాఖలు హోం శాఖ కంట్రోల్‌లో ఉంటాయి కాబట్టి హోం శాఖ పూర్తి స్థాయిలో అన్ని రకాల హంగులతో ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి గారు భావించి వారు అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే సుమారు మూడున్నర కోట్ల రూపాయలు కేటాయించి పోలీసు సిబ్బందికి కావలసిన వాహనాలు, ఇతరత్రా కావలసినవి కొనుగోలు చేసినందుకు మీద్వారా మరొకసారి ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గతంలో పోలీసు స్టేషన్‌లో ఒక పేపర్ కూడా అందుబాటులో ఉండేది కాదు. వారు ఉపయోగించే వాహనాలకు డీజిల్ కూడా ఉండేది కాదు. ఏదైనా క్రిమినల్ కేసు జరిగి పోలీస్ స్టేషన్‌కు వస్తే

راج شیکھر ریڈی صاحب نے Musi River Project بنایا تھا، وہ پراجیکٹ رک گیا، اب تک اس پر کوئی عمل نہیں ہو رہا ہے۔ حد تو یہ ہے کہ موسی ندی کے اندر ایک اسکول بلڈنگ بھی تعمیر کر دی گئی، پتہ نہیں یہ کس نے تعمیر کیا، G+4 Rajiv Vidya Mission School، حیرت کی بات ہے کہ موسی ندی میں RCC slabs ڈالے جا رہے ہیں اور قبضے پر قبضے بڑھتے چلے جا رہے ہیں۔ پچھلے 15 سال سے جو بھی حکومت تھی، جو بھی اس کے ذمہ دار تھے، وہ پورے کے پورے plotting کرکے موسی ندی کو بیچتے جا رہے ہیں۔ اب تھوڑی بہت زمین بچی ہے، پتہ نہیں اس کا کیا انجام ہوگا۔ میں حکومت سے درخواست کرتا ہوں کہ موسی ندی کا تحفظ کیا جائے۔ غیر پیٹ سے وقار آباد تک جو اس کی خوبصورتی ہے، اس کو بگاڑ کر رکھ دیا گیا۔ یہ کلکٹر حیدرآباد کے تحت آتا ہے، آج اس کا یہ عالم ہے کہ پوری موسی ندی میں encroachments بڑھتے جا رہے ہیں، حد تو یہ ہے کہ لائیٹ کا کنکشن بھی آ جا رہا ہے، نل کی لائین بھی آ جا رہی ہے، روڈس بھی ڈالے جا رہے ہیں، سب چیزیں ہو جا رہی ہیں، اس serious مسئلہ پر حکومت کو غور کرکے اقدام لینا چاہئے۔ محکمہ پولیس میں جو جوان ہیں، ان کی تنخواہوں پر نظر ثانی کرنی چاہئے، ٹرافک کے لوگ دن بھر دھوپ میں کھڑے ہو کر ڈیوٹی انجام دیتے، اور ایسے ہی ہوم گارڈس کا مسئلہ کئی سالوں سے pending ہے، اس کو حل کرنا چاہئے۔ ریاست تلنگانہ میں آپ مسلمانوں کو تناسب آبادی کے لحاظ سے محکمہ پولیس میں ملازمتیں دیجئے اور ہر پولیس اسٹیشن میں کم از کم ایک یا دو مسلمان پولیس کانسٹیبل یا سب انسپکٹر rank کے لوگوں کو رکھنا یا سرکل انسپکٹر کے rank کے لوگوں کو رکھنا بے حد ضروری ہے۔ تلنگانہ کے ہر ضلع میں مسلمانوں کا تقرر محکمہ پولیس میں ہونا، یہ وقت کا اہم ترین تقاضہ ہے، اور میں امید کروں گا کہ حکومت کی طرف سے اس پر غور کیا جائے گا۔ پولیس میں یقیناً انسانیت دوست، امن پسند دوست اور انصاف پسند دوست ہیں، ہم ان کی قدر کرتے ہیں، ان کو پہچانتے ہیں، ان کو جانتے ہیں، لیکن چند لوگ رہتے جو تنگ نظری سے پولیس میں ڈیوٹی کرتے، لوگوں کو ستاتے، harrassment کرتے، غریبوں پر ظلم کرتے، ایسے لوگوں کو ہم نہ کبھی پسند کرتے اور نہ ان کی تائید کرتے، لیکن محکمہ پولیس میں جو انسانی کام کرتے ہیں، ان کے لئے انسانی ہمدردی کے تحت ان کو خصوصی مراعات اور خصوصی سہولتیں دی جانی چاہئیں۔ حیدرآباد میں ٹرافک دن بہ دن بڑھتی چلی جا رہی ہیں، ہر جگہ ٹرافک جام ہے، ہر چوراستہ پر ٹرافک جام رہتی اور کونے میں کھڑے ہو کر ٹرافک پولیس والے چالانات کرتے رہتے۔ ان چالانات سے بچے پریشان ہیں اور لوگوں کو بڑی تکلیف ہوتی ہے۔ رات کے دو دو بجے barricades لگا کر چالانات کئے جاتے ہیں، ان چالانات کے سلسلہ میں تھوڑی نرمی پیدا کیجئے۔ ٹرافک کے جوانوں کو چوراستوں پر کیمرے دے کر کھڑا کر دیا گیا ہے، حد تو یہ ہے کہ ایک نوجوان جاتا ہے، کوئی خلاف ورزی نہیں کرتا، لیکن ٹرافک کا کانسٹیبل اس کی فوٹو لے کر اس پر کیس بک کر دیتا، پتہ نہیں کانسٹیبل کو کچھ percentage ملتا ہے، کیا ملتا ہے، نہیں معلوم، بے گناہ لوگوں پر جھوٹے کیسس بک کرکے لوگوں کو harrass کر رہے ہیں، اس پر حکومت کے چاہئے کہ نظر ثانی کرے۔ آخری بات میں یہ کہنا چاہتا ہوں کہ چارمینار کے پاس طب یونانی کا عظیم دواخانہ ہے، ہمارے ڈپٹی سی ایم صاحب جانتے ہیں کہ یہ ہندوستان کا پہلا، مشہور اور قدیم دواخانہ جس کو نظام سرکار نے تعمیر کیا تھا، اس دواخانہ میں کی حالت خراب ہو گئی تھی، مجلس کی نمائندگی پر، اکبرالدین اویسی صاحب کے کہنے پر اس کے لئے ساڑھے چار کروڑ روپے منظور ہوئے، ڈیڑھ دو سال سے وہ کام ہو رہا ہے، وہ کام ابھی تک مکمل نہیں ہوا۔ طب یونانی کے دواخانہ

వారికే ఒక పేపర్ బండిల్ తీసుకురమ్మని లేదంటే వాహనంలో డీజిల్ పోయించమని చెప్పేవారు. అటువంటి వాటికి స్వస్తి పలకాలనే ఉద్దేశంతో పోలీసులకు అధునాతనమైన వాహనాలను కొనిచ్చి వాటికి కావలసిన ఇతరత్రా మెయింటెనెన్స్‌కు సంబంధించి ప్రతి పోలీస్ స్టేషన్‌కు రూ.50,000/- ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. గతంలో అవినీతి పనులు చేసినవారే తిరిగి హోం శాఖను కాపాడుకునే పరిస్థితులుండేవి. కానీ ఇప్పుడు అటువంటి పరిస్థితులు లేవు. అవినీతి నిర్మూలన చేసేది హోం శాఖ కాబట్టి ఆ శాఖను ముందుగా ప్రక్షాళన చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ముందుకు రావడం చాలా అదృష్టంగా మేం భావిస్తున్నాం. కానీ ఆ శాఖ సమర్థవంతంగా అమలు కావాలంటే కానిస్టేబుల్ నుంచి పైస్థాయి అధికారుల స్థితిగతుల గురించి ఆలోచించాలి. ఎందుకంటే వాళ్లు ప్రశాంతంగా ఉంటే ప్రజలు ప్రశాంతంగా ఉండగల్గుతారు కాబట్టి పోలీసు సిబ్బందికి కూడా వారానికొక రోజు సెలవు ప్రకటించాలనే ఉద్దేశంతో ముందుగా పైలెట్ ప్రాజెక్టుగా నల్గొండ జిల్లాలో ప్రవేశపెడతామని చెప్పడం చాలా ఆనందంగా ఉన్నది.

సంబంధిత శాఖలో APSP, AR వంటి వివిధ శాఖలున్నాయి. ఒక్క లా అండ్ ఆర్డర్ తప్ప మిగతా శాఖలకు ఒక్కరోజు కూడా సెలవు ఉండదు. ఉదాహరణకు గన్‌మెన్‌లు ముప్పైకి ముప్పై రోజులు పనిచేస్తే వారి భార్యా పిల్లలు ఇబ్బంది పడుతారనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు పోలీసు శాఖను కూడా ఏకీకృత సర్వీసు కిందికి తీసుకొచ్చేందుకు ముందుకొచ్చినందుకు చాలా సంతోషం.

మరీ ముఖ్యంగా అవినీతిని అరికట్టడానికి ACB అనే డిపార్ట్‌మెంటు ఉన్నది. ACB అనే డిపార్ట్‌మెంటును కూడా ప్రక్షాళన చేయాల్సిన అవసరమున్నది. ఒక రిటైర్డ్ జడ్జీని కానీ ఎన్‌జీఓను కానీ ప్రతి శాఖ నుంచి నిజాయితీ కలిగిన అధికారులను ఏసీబీలో నియమించి ఆ సంస్థను స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థగా తీర్చిదిద్దాలి.

9.30 రా. ఇక్కడ సభలో చాలామంది ఉన్నారు. వాస్తవాలను ప్రజలకు తెలియచెప్పాల్సిన అవసరం ఉంది. ఇక్కడ సభ జరుగుతున్నప్పుడు కూడా మా మహబూబ్ నగర్‌జిల్లాలో పెన్షన్లు రాని చాలామంది ఆందోళన పడడం జరిగింది. అక్కడ చనిపోయిన వారి దగ్గరకు వెళ్లి వారిని ఇంకా ఆందోళనకు గురిచేసిన పరిస్థితి ఉంది. ఆ విషయం గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువెళితే, సభనుంచి బయటకు వెళ్లి, వెంటనే వీడియో కాన్ఫరెన్సు పెట్టి, అన్ని జిల్లా కలెక్టర్లతో మాట్లాడి, మరల రీఎంక్వయిరీ చేయండి, అందరికి ఇస్తామని చెప్పడం జరిగింది అధ్యక్షా. ఈ విషయం ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. మరో అంశం ఇండస్ట్రియల్ కారిడార్ గురించి అధ్యక్షా. మహబూబ్‌నగర్ జిల్లా అంటేనే వలసల జిల్లా. ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా ఇక్కడ వలస కూలీలు ఉంటారు. ఈ వలసలు ఆపాలంటే ఖచ్చితంగా అక్కడ పరిశ్రమలు రావాలి. ఈ రోజు మొదటి దశలో ఉన్నటువంటి హైదరాబాదు బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌ని మహబూబ్ నగర్ మీదనుంచి రాయచూర్ మీదుగా బెంగుళూరుకు తీసుకుపోవలసిన ప్రతిపాదన కూడా ఉంది. దానినే ఖరారు చేసి, అక్కడ ఇండస్ట్రియల్ కారిడార్‌ను అక్కడ ఏర్పాటుచేయవలసిన అవసరం ఉంది. ఇప్పుడు ఇంకొక విషయం అధ్యక్షా. గతంలో ఇక్కడ వాటర్ పెడ్లు ఉన్నాయి. 45,000 చెరువులు ఉన్నాయి. వీటని ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తామని ప్రభుత్వం చర్యలు చేపడుతుంది అధ్యక్షా.. గౌరవ మంత్రివర్యులుగారు కూడా దానిని సమీక్షిస్తున్నారు. మరి దీనిపై కూడా గతంలో మాదిరిగా వట్టి పూడిక తీయడమే కాకుండా, నీళ్లు వచ్చే కాలవలు, కుంటలు ఈ నీరు కూడా చెరువులోకి వచ్చే పద్ధతి మా చిన్నప్పుడు చూసాం. ఈ పూడిక పనులు సమర్థవంతంగా చేయవలసి ఉంది. ఇంకా అనేక అంశాలకు ప్రభుత్వం బడ్జెటులో నిధులు కేటాయించడం జరిగింది. ఇవన్నీ అమలు కావాలంటే ప్రభుత్వ పరిపాలనలో 9th షెడ్యూలు మరియు 10th షెడ్యూలులో ఉన్న సంస్థలన్నీ కూడా వేరు చేసి, తెలంగాణకు ప్రత్యేకమయిన అధికారులను నియమించి, మన పరిపాలన కొనసాగించవలసిన అవసరం ఉంది. ఈ రోజుకి రీ ఆర్గనైజేషన్ చట్టంలో ఉన్నప్పటికి, ఆ ప్రకారంగా విభజన కాకపోవడం మూలాన ఇక్కడి నిధులు ఆ ప్రాంతానికి జమ కావడం, మనం పోయి పోలీస్ కేసు పెట్టి, ఇలాంటివి చాలా జరుగుతున్నాయి కాబట్టి, వెంటనే 9th మరియు 10th షెడ్యూలు ప్రకారం పనులు పూర్తి చేసి, కమల్‌నాధన్ కమిటి పని పూర్తికావాలి. అలాగే ఏ ప్రాంతంలో ఉండే ఉద్యోగులు ఆ ప్రాంతంలో పనిచేసే వీలు కల్పించాలి. వెంటనే ప్రభుత్వం తగు చర్యలు చేసట్టవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను

శ్రీ చిట్టెం రామమోహన్ రెడ్డి (మక్తల్): అధ్యక్షా. మహబూబ్ నగర్ జిల్లాలో దాదాపు 272 స్కూళ్లకు టీచర్లు లేక మూతపడి ఉన్నాయి. వాస్తవంగా అవన్నీ ప్రైమరీ స్కూల్స్. ప్రతి మండలంలో 30, 40 మంది టీచర్లు లేరు. ఈ విషయం మొన్న కూడా నేను విన్నవించుకున్నాను. ముఖ్యంగా అక్షరభారతి క్రింద ఒక్కొక్క గ్రామంలో ఇద్దరిద్దరున్నారు. వారు రాత్రిపూట బడిలో చెబుతారొ

లేదొ తెలియదు. వాళ్లకు వేతనం మాత్రం అందుతూ ఉంది. వాళ్లని ఈ ప్రైమరీ స్కూల్స్‌కి పెడితే కనీసం సగం పూటయినా చదువు చేప్పే అవకాశం కలుగుతుందనే మీకు మనవి చేసుకుంటున్నా. ఇకపోతే ఇరిగేషన్ గురించి. మా దగ్గర అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు, మక్తల్ తాలుకా, మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం క్రింది భాగం అంతా మహారాష్ట్ర, కర్నాటక బోర్డర్ లో ఉంటుంది. నా నియోజకవర్గం భీమా , కృష్ణానది సంగమం జరుగుతా ఉంటుంది. దానిలొ భాగంగా భీమా ప్రాజెక్టు చేయడానికి అప్పుడున్న గౌరవ ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేసారు. అన్ని అనుమతులు ఉన్న ప్రాజెక్టు అది. కొద్దిలో అది నిలబడిపోయింది. పోయిన సారి శాసన సభలో టిడిపి వాళ్లు దాన్ని పట్టించుకోలేదు.. అయిదు సంవత్సరాల కాలం వేస్టు చేయడంతో ఆ ప్రాజెక్టు కొద్దిలో ఆగిపోయింది. మీ ద్వారా ఇరిగేషన్ మంత్రిగారికి విన్నవించుకునేదేమంటే దయచేసి ఆ భీమా ప్రాజెక్టు పూర్తి చేసినట్లయితే లక్ష ఎకారాలలో పంట పండించుకునే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా నా నియోజక వర్గంలో లెఫ్ట్ సైడు, రైట్ సైడు కర్నాటక ఉంటుంది మధ్యలో మా మక్తల్ తాలుకా ఉంటుంది. ఇంతకుముందు మా మహబూబ్‌నగర్ గౌరవ సభ్యుడు చెప్పినట్లు ఇండస్ట్రియల్ కారిడార్ రాయచూర్ ద్వారా ఉంటుందని చెప్పడం మాకు చాలా సంతోషంగా ఉంది. దానికి గౌరవ ముఖ్యమంత్రిగారికి, అధికారులకి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఎందుకంటే అవతల 2,500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో కర్నాటక రాష్ట్రం డెవలప్ చేస్తూ ఉంది. పవర్ ప్లాంటుకోసం మరో 3000 ఎకరాల భూమి సేకరించడం జరిగింది. మధ్యలో మనం ఉన్నందున పెద్ద ఎత్తున పరిశ్రమలు అభివృద్ధి చేసే అవకాశం ఉంటుంది. ఇకపోతే అన్నిటికంటే ముఖ్యమయినది మా ఎక్సైజ్ మంత్రిగారికి. పోయిన ఎలక్షన్లకి ముందు మా దగ్గర 25 క్వింటాళ్లసి.హెచ్ దొరికింది. మరల మొన్న 12 క్వింటాళ్ల సి.హెచ్ దొరికింది. అంటే ఇది బాంబే నుంచి వస్తున్నదా, మరెక్కడి నుంచి వస్తున్నదో తెలియదు ఇది ఎంత విషమో మనందరికి తెలుసు. దయచేసి దానిని పెంటనే అరికట్టే విషయంలో మనం ముందుకు నడవాలి. ఇకపోతే రోడ్ల విషయానికి వస్తే, గౌరవ మంత్రిగారు ఇక్కడే ఉన్నారు. మనం కర్నాటకకి బోర్డర్‌లో ఉన్నాం. వాళ్లు ఎంత రెవిన్యూ తీసుకుపోతున్నారో తెలియదుగాని, దయచేసి, తాండూర్ నుంచి గాని, కొడంగల్ నుంచిగాని , ఎక్కువగా కర్నాటక బస్సులు తిరుగుతూ ఉంటాయి. అలా కాకుండా మన బస్సులు తిరిగినట్లయితే, మనకే ఆదాయం లభిస్తుంది. ఇక మన హోం మినిష్టరుగారు. నాకు పితృసమానులు. మా నియోజక వర్గానికి ఒక ఫైర్ స్టేషను ఇప్పించవలసిందిగా కోరుతున్నాను. మా దగ్గర పత్తి పండించే రైతులు ఎక్కువ దయచేసి ఆ ఒక్క రిక్వెస్టుని పరిశీలించండి. ఈ రోజు భద్రాచలం, యాదగిరిగుట్టనే ఎండోమెంట్సు మినిస్టరుగారికి గుర్తుకువస్తున్నాయి, మా దగ్గర ఉన్న మన్నేం కొండ గుర్తుకు రాదు. దానిని మా దగ్గర గరీబ్ తిరుపతి అంటారు. చిన్న పిల్లలకి తలనీలాలు ఇక్కడ తీస్తాం, అయిదు కిలోమీటర్ల ఘాట్‌రోడ్డు ఉంటుంది. చూడటానికి బాగుంటుంది. దానిని డెవలప్ చేయవలసిన అవసరం ఉంది. ఇకపోతే మా మక్తల్ తాలుకా చాలా వెనుకబడి ఉంది. కర్నాటక బార్డర్‌లో ఉంది. ప్రతిదానికి, మేము రాయచూర్‌కి వెళ్లవలసి ఉంటుంది. కాబట్టి ఇక్కడ వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి. ఇక్కడ డాక్టర్ల సమస్య కూడా ఉంది. ఉన్న డాక్టర్లని కూడా ఇక్కడనుంచి తీసుకుపోయి డిఎం.అండ్ హెచ్.వోని చేయడంతో మాకు డాక్టరు లేకుండా పోయింది. సమగ్ర సర్వే రోజున కూడా రోడ్డు ప్రమాదంలో ఏడు మంది చనిపోతే వారికి పోస్టుమార్టం చేసే పరిస్థితి కూడా లేకుండా పోయింది. దయచేసి డాక్టర్ల కొరతని తీర్చవలెనని మీ ద్వారా ఆరోగ్యశాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, కృతజ్ఞతలు. Annual Financial Statement 2014-15 డిమాండ్స్‌పైన మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. సుదీర్ఘంగా ఈ సభ డిమాండ్స్‌పైన చర్చించింది. దీనిలో ప్రధానంగా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీనుంచి రెవిన్యూ, ఎక్సైజ్, ట్రాన్స్‌పోర్టు వంటి అంశాల మీద నన్ను మాట్లాడమని మా పార్టీ వారు చెప్పడం జరిగింది. రెవిన్యూ అనేది అత్యంత ప్రధానమైన అంశం . నూతనంగా ఈ రాష్ట్రం ఏర్పడిన తరువాత రెవెన్యూకి సంబందించి అనేక అంశాలను ఈ సభలో మనం చర్చించుకోవడం జరిగింది. వాటిలో ప్రధానంగా గత ప్రభుత్వం నియమించిన కోనేరు రంగారావు కమిటి, వారు చేసిన సిఫార్సులు. అందులో దాదాపు 69 సిఫార్సులను ప్రభుత్వం అంగీకరించింది. వాటిని తు.చ. తప్పకుండా అమలు చేస్తే, సకల పరిష్కారాలు కూడా ఈ కమిటి సిఫార్సులలో ఉన్నాయి. ఈ కమిటీ ఇచ్చిన రిపోర్టును అమలు చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇందులో రైతులకు సంబంధించి గౌరవ సభ్యుడు శ్రీ ధర్మారెడ్డిగారు కూడా చెప్పారు. మీ సేవలో సర్టిఫికెట్సుతీసుకోవడానికి వెళ్లినప్పుడు, పట్టాదార్ పాస్‌బుక్స్ ఉన్నప్పటికి కూడా, ప్రభుత్వ పరంగా వచ్చేటటువంటి అనేక లబ్ధికి చెందిన అంశాలకి, ఈ పహానీని కూడా అడుగుతున్నారు. చాలా సందర్భాలలో అది ఎంట్రీ కాలేదు. కంప్యూటరైజేషన్ జరగలేదు.

దానికి సంబంధించి రాష్ట్రప్రభుత్వం లోతుగా దృష్టిసారించి, చర్యలు చేపట్టాలి. అలాగే భూ భారతికి సంబంధించి ఈ పుస్తకంలో ఇచ్చిన సమాచారం గురించి నిజామాబాద్‌లో దీనిని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టడం జరిగింది. పూర్తి స్థాయిలో రాష్ట్రం మొత్తంలో దీనిని అమలు చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి. ప్రభుత్వానికి మేలు జరుగుతుందని నేను భావిస్తున్నాను. ఈ పుస్తకంలో తనిఖి పనులు రెనిన్యూ శాఖ వంద గ్రామాలలో ప్రారంభించింది. మొత్తం జిల్లాలో 30-4-2011 నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది అని ప్రింటయ్యింది బహుశా ఈ పుస్తకం ప్రింటు చేసేటప్పుడు ఆ శాఖ వారు చూసుకోకుండా ప్రింటు చేసారో, లేకపోతే కొత్తగా దృష్టిపెట్టకుండా, పాతదే యాజిటీజ్‌గా ప్రింటు చేసారో తెలియదు. ఈ రకంగా అక్కడక్కడా కొన్నికొన్ని పొరపాట్లున్నాయి. వాటిని కూడా సవరించుకోవాలి. ఇకపోతే కమర్షియల్ ట్యాక్సేస్‌కి వస్తే, ఈ రాష్ట్ర బడ్జెటుకి సంబందించిన ప్రధానమైన అంశం కాబట్టి, ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 1,00,600 కోట్ల బడ్జెటులో ప్రధానమైన వనరులు అందించే శాఖ ఈ కమర్షియల్ ట్యాక్సేస్‌ది. ఇందులో వ్యాట్‌గాని, సెంట్రల్‌సేల్స్ ట్యాక్సేస్‌గాని, ఎంటర్‌టెయిన్‌మెంటు, లగ్జరీ ట్యాక్స్ గాని, ఎంట్రీ ట్యాక్స్, ప్రొఫెషనల్ ట్యాక్స్‌గాని, చివరికి హార్స్ రేస్ గాని, బెట్టింగుల ద్వారా వచ్చేటటువంటి ఆదాయం ఇందులో 26,960 కోట్ల రూపాయలు ఈ శాఖ నుంచి అందుతాయని చూపించారు. నిజమే ఈ శాఖ ద్వారానే ప్రధానమైన ఆదాయం వచ్చేటటువంటి వనరులు ఉన్నాయి ఇక్కడ నాకు కొన్ని సందేహాలు ఉన్నాయి. ఇంత పెద్దమొత్తంలో రాబడిని ఆశించే ఈ శాఖ ద్వారా, గత అయిదు నెలలకు మనం చూసినట్లయితే, అక్టోబరు చివరకు కేవలం రూ. 11,500 కోట్లు వచ్చినట్లుగా మనకు తెలుస్తుంది. మనకు చూపించిన రూ. 26,950 కోట్లకి అయిదు నెలలో మనకి కేవలం రూ. 11,500 కోట్లు మాత్రమే వచ్చినట్లు తెలుస్తుంది. ఇవి లెక్కలు. ఇకపోతే రాబోయే అయిదు నెలలకు అంటే మార్చి చివరి నాటికి కనీసం రూ. 16,000 కోట్లు రావాలి అధ్యక్షా. ఆ రకంగా రూ. 16,000 కోట్ల రూపాయలు వస్తేనే మనం చూపించిన దానికి సరిపోతుంది. కాని నెలకి ఈ పది జిల్లాలకు కలిపి ఈ శాఖ ద్వారా సరాసరి రూ. 2,300 కోట్ల రూపాయలు మాత్రమే వస్తుంది అధ్యక్షా.

9.45 రా. అధ్యక్షా, రాబోయే ఐదు నెలలకు అప్‌టు మార్చి వరకు రూ.16వేల కోట్ల రూపాయల రాబడి రావాలి. ఈ రూ.16వేల కోట్ల రాబడి వస్తేనే మనం చూపించిన విధంగా లెక్క సరిపోతుంది. కానీ, 10జిల్లాలకు కలిపి ఈ శాఖ ద్వార నెలకు సరాసరి కేవలం రూ.2,300కోట్లు మాత్రమే రావడం జరుగుతుంది. రాబోయే ఐదు నెలలకు రూ.16,000 కోట్ల రాబడి రావాలంటే నెలకు ఏవరేజ్‌గా రూ.3,300కోట్ల రూపాయల రాబడి వస్తేనే తప్ప మనం అనుకున్న 26,963.30 కోట్ల రూపాయల టార్గెట్‌ను చేరుకోలేము. నెలకు అదనంగా కనీసం ఒకవెయ్యి కోట్ల రూపాయలను ఈ శాఖ నుంచి రాబట్టుకుంటేనే మీరనకున్న అంచనాలకు చేరుకుంటారు. అదేవిధంగా ఈ శాఖ నుంచి ప్రభుత్వానికి గతంలో వచ్చేదానికి అదనంగా మరొ వెయ్యి కోట్ల రూపాయలు వస్తాయని నేను అనుకోవడం లేదు, ఒకవేళ ప్రభుత్వానికి వస్తాయనే నమ్మకం ఉంటే కూడా నాకు అభ్యంతరం లేదు. ఆ విషయంలో నేను కరెక్ట్ చేసుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నాను. నేను ఎందుకు అంత నమ్మకం లేదని చెబుతున్నానంటే ఈ శాఖ ద్వారా వచ్చే ఆదాయంలో ప్రధానంగా 60శాతం డబ్బులు లిక్కర్, పెట్రోల్ ద్వారానే వస్తున్నాయి. ప్రపంచ దేశాల్లో క్రూడ్ ఆయిల్ రేట్లు తగ్గడం వలన దేశంలో, మన రాష్ట్రంలో కూడా డీజిల్, పెట్రోల్ రేట్లు తగ్గాయి.

ఒక లీటర్ డీజీల్‌కు రేటు ఒక రూపాయి తగ్గడం వలన మనకు నెలకు రూ.4కోట్ల ఆదాయం తగ్గుతుంది. అదేవిధంగా లీటర్ పెట్రోల్‌కు ఒక రూపాయి తగ్గడంవల్ల నెలకు రూ.2కోట్ల ఆదాయం తగ్గుతుంది. డీజీల్‌పై రేటు ఇప్పటి వరకు రూ.2.40పైసలు తగ్గింది. సబ్జెక్ట్ కరెక్షన్. పెట్రోల్ పై రూ.2.40 పైసలు తగ్గింది. ఈ విధంగా మనము లెక్క చేసిన ఏవరేజ్‌గా నెలకు పదహారుపదిహేడు కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతుంది. రాబోయే ఐదు నెలల్లో మనం అధనంగా సంపాదించాల్సిన రూ.వెయ్యి కోట్లలో ఈవిధంగా పదహారు నుంచి పదిహేడు కోట్ల రూపాయలు పోతున్నవి. కాబట్టి అదనంగా డబ్బు రావడానికి అవకాశం లేదని ఈ విషయాన్ని ఉదాహరణగా చెబుతున్నాను.

రాష్ట్రంలో ఉన్నటువంటి సుమారు రెండు వేల ప్రధాన కంపెనీల డీలర్స్ హిందుస్థాన్, ITC , సామ్‌సంగ్, కొన్ని సిమెంట్ కంపెనీలు కొత్త రాష్ట్రం ఏర్పాటు కావడం వల్ల అక్కడి క్యాపిటల్ పట్టణాల్లో తమ రిజిస్టర్డ్ ఆఫీసులను ఏర్పాటు చేసుకోవడం వలన మనకు వచ్చే ఆదాయం కూడా పెద్దఎత్తున పోతున్నందు వల్ల ఆ విధంగా కూడా మనం నష్టపోయే ప్రమాదమున్నది. గతంలో 2013-14లో ఆంధ్రప్రదేశ్‌లోని 13జిల్లాలో కమర్షియల్ టాక్స్ రూ.7,855కోట్లు వసూలు చేస్తే, తెలంగాణాలో హైదారాబాద్ సికింద్రాబాద్‌లు కలిపి రూ.42వేల కోట్ల రావడం జరిగింది. కానీ, ఈ సారి ఆవిధంగా రావడం లేదు. ఇక్కడ హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్నటువంటి 13జిల్లాలకు

సంబంధించిన 50శాతం ఆఫీసులను వారు షిఫ్ట్ చేయడం వల్ల గతంలో ఉన్నటువంటి ఆదాయంలో ఇప్పుడు 50శాతం మాత్రమే వస్తుంది. గతంలో ఉన్న ఆదాయం కంటే ఇప్పుడు తగ్గిందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచన చేస్తే బాగుంటుందని నేను ఆశిస్తున్నాను. మన రాష్ట్రానికి కమ్మర్షియల్ టాక్సెస్ ద్వారా వచ్చే రాబడులను పెంచుకునే ప్రయత్న చేయాలి. మనం అభివృద్ధికి పునాదులు వేస్తున్నామనే విషయంలో, ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి సాదించాలన్నా, మనం ఎస్టిమేషన్‌లో చూపించిన విధంగా రాబడులను పెంచుకోవడానికి ఇతర చర్యలను తీసుకోవాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈ విషయంలో నాకు తోచిన రెండు సూచనలను కూడా ప్రభుత్వానికి ఇవ్వాలనుకుంటున్నాను. నాకు తెలిసినంత వరకు ఈ రాష్ట్రంలో రూ.6 నుండి 10వేల కోట్ల రూపాయల టాక్స్ లిటిగేషన్‌లు ట్రిబ్యునల్, హైకోర్టులో, సుప్రీంకోర్టుల్లో పెండింగ్‌లు ఉన్నాయి. గతంలోప్రభుత్వాలు ఆయా డిపార్ట్‌మెంట్స్‌లో వన్‌టైమ్ సెటిల్‌మెంట్స్‌ను చేయడం ద్వారా డబ్బును సమకూర్చుకోవడం జరిగింది. మీరు కూడా ఆ విధంగా వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌లాంటి కార్యక్రమాలు చేసుకున్నట్లయితే ఈ ఫైనాన్షియల్ ఇయర్‌కు ఆ 6-10వేల కోట్ల రూపాయల్లో కొద్ది మొత్తాన్ని తెచ్చుకోవడానికి వీలవుతుంది. ఈ విషయంపై కూడా దృష్టిని సారించవచ్చని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

బార్డర్ చెక్‌పోస్టులను కూడా పెద్ద ఎత్తున పటిష్టపర్చాల్సిన అవసరమున్నది. ఇప్పుడున్నటువంటి చెక్‌పోస్టులు సరిపోవని నా అభిప్రాయం. అనేక సెంటర్స్ నుంచి ఈ రాష్ట్రంలోకి రావడానికి ఎక్కువ సంఖ్యలో రోడ్లు ఉన్నందున వాటన్నింపై దృష్టిసారించి పెద్ద ఎత్తున చెక్‌పోస్టులను ఏర్పాటు చేస్తే ఇంటర్ స్టేట్‌నుంచి టాక్స్ ఎక్కువ రావడానికి బెనిఫిట్ ఉంటుంది. గతంలో 4శాతం ఉన్నటువంటి సెంట్రల్ టాక్స్‌ను మూడు శాతంకు అక్కడ నుండి రెండు శాతంకు తగ్గించుకోవడం జరిగింది. ఆ విధంగా తగ్గించుకోవడం వల్ల కలిగిన ఆ నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం కంపెన్సేట్ చేస్తామని కూడా గతంలో చెప్పడం జరిగింది. కంబైన్డ్ స్టేట్‌లో ఈ డబ్బు సుమారు 12వేలకోట్ల వరకున్నది. కావున, మనకు 5-6వేల కోట్ల రూపాయలను ఈ విధంగా సమకూర్చుకునే అవకాశం ఉన్నది. ఈ సెంట్రల్ సేల్స్ టాక్స్‌ను తెచ్చుకునే విషయమై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి కేంద్రీకరిస్తే ఆవిధంగా కొంత డబ్బును సమకూర్చుకోవచ్చు. కొత్త రాష్ట్రం కావడం వలన గతంలో పెద్ద రాష్ట్రం మీద ఉన్నటువంటి డివిజన్‌లు వర్క్ కాన్సెట్రేషన్ మీద స్ట్రీమ్‌లైన్ చేసుకొని ఎక్కువ తెచ్చుకొనే అవకాశం ఉన్నది. కొన్ని డివిజన్‌లను డివైడ్ చేసి కొత్త డివిజన్‌లను తెచ్చుకోవచ్చు. ఖమ్మం ఇదివరకు వరంగల్ డివిజన్‌లో ఉండేది. కావున, ఖమ్మంను ఇంకొక డివిజన్‌గా చేసుకోవచ్చు. అదేవిధంగా మహబూబ్‌నగర్, నల్లగొండ, రంగారెడ్డిలోని కొంత పార్ట్‌ని డివైడ్ చేసుకోవచ్చు. అదే విధంగా సిటీలో కూడా మేజర్ రెవిన్యూ ఉన్నటువంటి డివిజన్స్‌లో కొత్తగా ఉద్యోగాలను సృష్టించే విధంగా చేసుకుంటే రెవిన్యూ పెరిగే అవకాశం ఉంటుంది.

ఆంధ్రలో రెండు మూడు రాష్ట్రాలను కలిపే హైవేస్ అధికంగా ఉండటం వల్ల అక్కడ ఉండే ట్రక్స్ డీజీల్ Consumption అధికంగా ఉండటం వలన ఆ రాష్ట్రంతో మన రాష్ట్రాన్ని పోల్చేకుంటే మనకు డీజీల్ విషయంలో టాక్స్ తక్కువగా వచ్చే అవకాశం ఉన్నది. రైల్వే వ్యాగన్స్ డీజిల్‌ను నింపుకునే విషయంలో కూడా మన రాష్ట్రంలో కాజీపేట ఒక్కటే ఉన్నది. కానీ, ఆంధ్రప్రదేశ్‌లో గుంతకల్లు, విజయవాడరెండుచోట్ల ఉన్నందున అక్కడ డీజీల్ Consumption అధికంగా ఉండటం వలన కూడా ఆ రాష్ట్రం కంటే మన రాష్ట్రానికి తక్కువ రాబడి వచ్చే అవకాశం ఉన్నది. కావున, ఆ లోటును కూడా పూడ్చుకునే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ కూడా మనకు ప్రధాన ఆదాయ వనరు, గౌరవసభ్యుడు ధర్మారెడ్డి గారు కూడా చాలా వాస్తవ విషయాలను సభ దృష్టికి తీసుకరావడం జరిగింది. ప్రభుత్వం, మనందరం కలిసి సమిష్టిగా ఆలోచించవలసిన అత్యంత ప్రమాదపరిస్థితి. ఇల్లిసిట్‌లిక్కర్ త్రాగి చాలా మంది చనిపోతున్నారు. ప్రధానంగా యుక్తవయస్సులో ఉన్నవాళ్లు చనిపోవడం వల్ల వారి మీద ఆధారపడిన భార్య, పిల్లలు సామాజికంగా, ఆర్థికంగా వేరే వారి ఆధారపడాల్సి రావడంతో సమాజానికి భారం కాబోయే విషయాన్ని కూడా ప్రభుత్వం ఆలోచించాలి. చాలా సార్లు లిక్కర్‌ను కంట్రోల్‌చేసేందుకు చర్యలు తీసుకున్నప్పటికి అవి సక్సెస్ కాలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో గవర్నమెంట్ IMFL ను తీసుకరావడం జరిగింది. ఈ విషయంలో బెల్ట్‌షాపులు నివారించడమా?

ఇల్లిసిట్ లిక్కర్‌కు దూరంగా ఉంచడానికి గవర్నమెంట్ ఐ.ఎం.ఎఫ్ లిక్కర్‌ను తీసుకరావడం జరిగింది. ఇల్లిసిట్ లిక్కర్ చాలా స్పూరియస్. ఈ ఇల్లిసిట్ లిక్కర్‌ను నాలుగైదు సంవత్సరాలు త్రాగినట్లయితే చనిపోవడం జరుగుతుంది. గ్రామాల్లో నివసించే పేదప్రజలు ఇల్లిసిట్‌లిక్కర్‌ను త్రాగితే చనిపోతామని తెలిసినప్పటికీ, తక్కువ రేటుకు వస్తుందని త్రాగి చనిపోవడం జరుగుతుంది.

పేదవాడల్లో పెద్దఎత్తున విడోపెన్షన్‌లు ఈ లిక్కర్ చావుల కారణాలే. ఇల్లిసిట్ లిక్కర్ చాలా ప్రమాదకరమయ్యింది. కావున, దీనిని అరికట్టాలంటే వినియోగదారులను అరికట్టడం ఒకమార్గం. రెండోది లిక్కర్‌షాపులో ప్రభుత్వం సూచించిన MRP రేట్లను లిక్కర్‌షాపులు వారు సిండికేట్‌గా మారి రేట్లను అమాంతం పెంచడం వలన వారు ఇల్లిసిట్‌లిక్కర్‌ను తీసుకునే ప్రమాదం ఉన్నది. ప్రభుత్వ రెగ్యులేటరి ఆధ్వర్యంలో MRP రేట్లను ఖచ్చితంగా అమలుచేస్తే ఇల్లిసిట్‌లిక్కర్ ద్వారా జరిగే మరణాలను కొంత వరకు తగ్గించవచ్చు. ఈ విధానం అమలు చేయకపోతే చాలా ఇండైరక్ట్ ఎఫెక్ట్ వస్తదని మనవి చేస్తున్నాను. ఇది చాలా సీరియస్ సబ్జెక్ట్. జగదీశ్వర్ రెడ్డిగారిని కూడా ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోమని చెబుతున్నాను. ఈ సందర్భంగా ఎక్సైజ్ మినిస్టర్ గారు కూడా ఉన్నారనుకుంటాను. Display of the price list of all popular brands in conspicuous place in short by way of flexi boards be ensured. ఇది మన యాక్ట్‌లోనే ఉన్నది. దీనిని కంపల్సరీగా ఇంప్లిమెంట్ చేయడం వలన కొంతలో కొంతైనా ఇల్లిసిట్ లిక్కర్ మరణాలు జరగకుండా చూడవచ్చు. ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని కోరుతున్నాను.

ట్రాన్స్‌పోర్ట్ కూడా అతి ముఖ్యమైన డిపార్ట్‌మెంట్. ఈ రాష్ట్రంలో బస్సులు సంవత్సరానికి 51.98కోట్ల కిలోమీటర్లు తిరుగుతున్నాయని లెక్కలు చెబుతున్నాయి. ఒక్కొక్క బస్సు రోజుకు 331km తిరుగుతూ 98.24లక్షల మందికి పెద్దఎత్తున ఉపయోగపడుతున్నాయి. పెద్ద ఎత్తున జనాభా ఈ ట్రాన్స్‌పోర్ట్‌ను ఉపయోగించుకుంటున్నారు. కొన్ని లక్షల మందిని సురక్షితంగా గమ్యాలకు చేర్చడమనే విషయం వాహనాల డ్రైవర్ చేతిలో ఉంటుంది. ఆటోల విషయాన్ని కూడా ధర్మారెడ్డి గారు చెప్పడం జరిగింది. డ్రైవర్‌లు చేసే రోడ్డు ప్రమాధాల వల్ల రెండో ప్రపంచ యుద్ధంలోచనిపోయిన వారి సంఖ్య కన్నా అధిక సంఖ్యలో జనాభా చనిపోవడం జరిగింది. ఈవిషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని రోడ్డు ప్రమాదాలు నివారించే ప్రయత్నాలను ఆలోచిస్తే డ్రైవింగ్ లైసెన్స్‌లను ఒక పద్ధతిని పాటించకుండా ఏమి డ్రైవింగ్ రాని వారికి కూడా ఇవ్వడం జరుగుతుంది. డ్రైవింగ్ సరిగా రానివాడు మెసన్‌లో నుంచి బుల్లెట్ లాంటివాడు ఎటైనా వెళ్లి తగలవచ్చు. డ్రైవింగ్ లైసెన్స్ ఎలా ఇచ్చారు, ఎవరిచ్చారని చెక్ చేసే సిస్టమ్ లేదు. అభివృద్ధి చెందిన దేశాల్లో డ్రైవింగ్ సిమ్యులేటర్ మీద లైసెన్స్ ఇచ్చే సమయంలో ప్రాపర్ గేర్ వేస్తున్నాడా, క్లచ్ వేస్తున్నాడా, లైన్ లెవల్‌ను చూస్తున్నాడా, అవతల వైపునుంచి వచ్చే బండ్లను సరిగా చూడగల్గుతున్నాడా లేదా అనే విషయాన్ని కంప్యూటర్‌ద్వారా చెక్ చేసి డ్రైవింగ్ లైసెన్స్‌ను ఇష్యూ చేస్తున్నారు.

10.00 రా. ఈ రాష్ట్రంలో డ్రైవింగ్ సిమ్యులేటర్స్‌ని ఇంట్రోడ్యూస్ చేస్తే భవిష్యత్తులో ఎక్కడైనా యాక్సిడెంటు జరిగినపుడు - ప్రాపర్‌గా డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చారా లేదా అనే రికార్డు కంప్యూటర్‌లో లభ్యమవుతుంది. ఇప్పుడు అటువంటి రికార్డు ఏమీ లేదు. ఇచ్చామంటే ఇచ్చాం, అసలు అతనికి డ్రైవింగ్ వచ్చో రాదో కూడా ఎవరికి తెలియదు. అటువంటి రికార్డుంటే జాగ్రత్తగా నేర్చుకుని లైసెన్స్ తీసుకుంటారు, తద్వారా ప్రమాదాలు నివారించడానికి ఉపయోగపడుతుంది. దాన్ని తప్పకుండా ఆలోచించమని కోరుతున్నాను.

విద్య అన్నది చాలా ప్రధానమైన అంశం . రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే హామీలు ఇచ్చింది. యల్‌కెజి నుంచి పి.జి. వరకు ఉచిత విద్యను అందిస్తామంటున్నారు, నేను అభినందిస్తున్నాను. అది నిజం కావాలని మనసా వాచా కోరుకుంటున్నాను. ఏదేశమైతే పూర్తి స్థాయి విద్యను అందిస్తుందో ఆ దేశం, సమాజం అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, దేశంగా గుర్తించబడుతుంది. కాబట్టి వెంటనే ఆ పథకాన్ని అమలు చేయడానికి ప్రయత్నం చేయండి. గతంలో జీవన్ రెడ్డిగారు ఈ సభ దృష్టికి తీసుకొచ్చారు. Right to Education Act ని యుపిఏ ప్రభుత్వ హయాంలో శ్రీమతి సోనియాగాంధీ గారు తీసుకొచ్చారు. దాని ప్రకారం ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రైవేటు స్కూల్స్‌లో తప్పనిసరిగా 25శాతం ఫ్రీ అడ్మిషన్స్ ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం దాన్ని ఖచ్చితంగా అమలు చెస్తే చాలా వరకు మనమీద భారం తగ్గుతుంది, చాలా మందికి ఉచిత విద్య కూడా అందుతుంది, దీని మీద సీరియస్‌గా దృష్టి పెట్టి అమలు చేయవలసిందిగా కోరుతున్నాను.

మిత్రులు ఆశన్నగారి జీవన్‌రెడ్డిగారు ఇంతకు ముందు మాట్లాడుతూ ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి చెప్పారు. ఆ సందర్భంగా పెద్దవాళ్ల గురించి మాట్లాడారు. సాగునీటి పారుదల ప్రాజెక్టులు ఆధునికదేవాలయాలని పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ గారు భావించి ఈరాష్ట్రానికి సంబంధించిన చాలా ప్రాజెక్టులకు పునాదులు వేసి నీళ్లిచ్చారు. యస్ఆర్‌యస్పి, నాగార్జునసాగర్ లాంటి పెద్ద ప్రాజెక్టులు వాళ్ల హయాంలోనే కట్టారు. వాళ్లు చాలా పెద్దవాళ్లు, వాళ్లు చేపట్టిన కార్యక్రమాలు ఈ రాష్ట్రాభివృద్ధికి ఎంతో ఉపయోగపడ్డాయి. శ్రీమతి సోనియాగాంధీగారి వల్లే ఈరోజు మనకి రాష్ట్రం వచ్చింది. అటువంటి పెద్ద వాళ్ల గురించి ఎవరైనా వేరేగా మాట్లాడి ఉంటే వాటిని రికార్డుల్లో లేకుండా expunge చేయవలసిందిగా మిమ్ములను కోరుతున్నాను.

ప్రతి నియోజకవర్గంలో ఒక లక్ష ఎకరాలకు సాగునీరు ఇస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో అదనంగా లక్ష ఎకరాలకు సాగునీరు అందివ్వడానికి మీకున్న నీటి వనరులు, నిధులు చూపించండి. తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలున్నాయ.. వాటిలో కనీసం 19 అర్బన్ నియోజకవర్గాలను తీసేసినా ఇంకా 100 నియోజకవర్గాలుంటాయి, ఒక్కొక్క నియోజవర్గానికి ఒక లక్ష ఎకరాలంటే, మొత్తం కోటి ఎకరాలకు అదనంగా, కొత్తగా సాగునీటి వసతిని కల్పిస్తామని అంటున్నారు.

శ్రీ టి. హరీష్ రావుః అధ్యక్షా, భట్టి విక్రమార్క గారు చాలా మంచి సూచనలు చేస్తున్నారు. ఇక్కడ పది మంత్రులం ఉన్నా వాళ్ల చెప్పిన దాన్ని ఏ ఒక్కరూ కూడా dispute చేయకుండా ఆయన చెప్పిన ప్రతి అంశాన్ని నోట్ చేసుకుంటున్నాం . But I would like to clarify one thing. ప్రతి నియోజకవర్గంలో ఒక లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలన్నది లక్ష్యంగా మా మేనిఫెస్టోలో చెప్పాం. 19నుంచి 20వరకు అర్బన్ నియోజకవర్గాలు, కొన్ని సెమి అర్బన్ నియోజకవర్గాలున్నాయి. కొన్ని నియోజకవర్గాలలో ఇప్పటికే లక్ష ఎకరాలు సాగులోకి వచ్చింది, కొన్ని నియోజకవర్గాలలో 50నుంచి 60శాతం వరకు వచ్చింది, అసలు లేని నియోజకవర్గాలు కూడా ఉన్నాయి. ఓవరాల్‌గా ప్రభుత్వ పాలసీ ఏమంటే – మేజర్ అండ్ మైనర్ ఇరిగేషన్ కావచ్చు, లిఫ్ట్ ఇరిగేషన్ కావచ్చు, వీటి ద్వారా ప్రతి నియోజకవర్గంలో సగటున ఒక లక్ష ఎకరాలకు సాగునీరు వచ్చే విధంగా చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన.

శ్రీ మల్లు భట్టి విక్రమార్కఃఆల్‌రెడీ సాగులో ఉన్న ఎకరాలను కూడా కలుపుకుని నియోజకవర్గానికిమొత్తం లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని అన్నారు, ఓ.కె. ఫైన్. ఉన్న దానికి యాడ్ చేయాలంటే దానికి కావలసిన లోకల్ వాటర్ సోర్సెస్, నిధులు ఉన్నాయా? ఆ విషయం బడ్జెటులో చూపించలేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉపయోగపడతాయని సూచనలు చేస్తున్నాను. ప్రతి నియోజకవర్గంలో వాగులు, వంకలు, నదులున్నాయి. చెరువుల పూడిక తీయండతోబాటు సాధ్యమైనంత వరకు వాటి మీద కూడా మీరు చెక్‌డ్యాములు కాకుండా ఆనకట్టలు కట్టి, కెనాల్‌సిస్టం ఎస్టాబ్లిష్ చేసి అమలు చేయగలితే లక్ష ఎకరాల లక్ష్యాన్ని సాధించడానికి అవకాశం ఉంటుంది. కాకపోతే దాని మీద ఇప్పటి వరకు బడ్జెటులో మెన్షన్ చేయలేదు. ఈ వాగులు, వంకలు, నదులు, అదర్ వాటర్ సోర్సెస్‌కి సంబంధించి అన్ని నియోజకవర్గాల నుంచి రిపోర్టులు తెప్పించండి. భవిష్యత్తులోనైనా ఆ వివరాలు శాసనసభకి తెలిస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

ఈ ప్రభుత్వం చెరువుల పునరుద్ధరణ మీద దృష్టిసారిస్తుందని చెబుతున్నారు. కాకతీయుల నాటి కాలంలో నిర్మించిన చెరువులు, అంతకు ముందున్న రాజులు, ఆ తర్వాత వచ్చిన వాళ్లు తప్ప మధ్యలో మిగతా వాళ్లు ఎవరు వచ్చినా ఎక్కడ తట్టెడు మట్టి తీయలేదు, పని చేయలేదని అన్నారు. అయితే కొన్ని సందర్భాలను సభా దృష్టికి తీసుకొస్తున్నాను. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రిగా కోట్ల విజయభాస్కర్ రెడ్డి గారున్నపుడు, బహుశా డాక్టర్ శంకర్ రావు గారు ఇరిగేషన్ మినిస్టర్‌గా ఉన్నారనుకుంటా, ఆ సంవత్సరాన్ని Year of Irrigation అని ప్రకటించి పెద్ద ఎత్తున కుంటలు, చెరువులను పునరుద్ధరించారని తెలియజేస్తూ, సమయం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, రాష్ట్రాభివృద్ధికి పునాదులు వేసే విధంగా మేము ఇచ్చిన సూచనలు, సలహాలను తప్పకుండా పరిగణన లోకి తీసుకుంటారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. పద్మారావు (అబ్కారీ శాఖ మంత్రి)ఃఅధ్యక్షా, మక్తల్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ, క్లోరల్ హైడ్రేట్ క్వింటాళ్లు క్వింటాళ్లు పెద్ద ఎత్తున వస్తోందని చెప్పారు. మొన్న ఈమధ్యనే నేను మీటింగు పెట్టి యస్‌టిఓలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశాల తర్వాత నేను పర్సనల్‌గా పర్యవేక్షణ చేస్తానని తెలియజేస్తున్నాను. పూడూరు మండలం గురించి చెప్పారు, లెటర్ ఇచ్చారు, ఆవిషయాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటాం . సీనియర్ శాసనసభ్యులు భట్టి విక్రమార్క గారు ఐడి లిక్కర్ గురించి చెప్పారు. వాస్తవానికి తండాలలో, జిల్లాలలో ఇది బాగా వస్తోంది, దీని మూలంగా కొన్ని గ్రామాలలో 70శాతం వరకు మహిళలు వితంతువులు అవుతున్నారనే విషయం మా దృష్టికి వచ్చింది. ఈ మధ్య కాలంలో దీని మీద దృష్టి సారిస్తున్నాం . ఆవివరాలు సభకు తెలియజేస్తాను. తెలంగాణాలోని 9 జిల్లాల్లో ఒక్క ఖమ్మం జిల్లాలో మాత్రం లిక్కర్‌కిసంబంధించి యంఆర్‌పి వాయిలేషన్ జరుగుతోందని చెప్పారు. ఈ నెల 8వ తారీఖున నేను ప్రత్యక్షంగా వాటిని చెక్ చేయడం జరిగింది. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్లతో మీటింగు పెట్టి వైన్ షాపుల్లో ఖచ్చితంగా యంఆర్‌పి ని డిస్‌ప్లే చేయాలని, యంఆర్‌పి కన్నా ఎక్కువ రేట్లకు అమ్ముతున్న వాళ్లమీద లక్ష రూపాయల జరిమానా విధించమని చెప్పాం, ఖమ్మం జిల్లాలో ఆ ప్రాసెస్ మొదలుపెట్టాం .

బిజెపి శాసనసభ్యులు ప్రభాకర్‌రావు, అదే విధంగా చాలా మంది సభ్యులు ప్రశ్నలు వేశారు కానీ సమాధానాలు వినడానికి సభలో వాళ్లెవ్వరూ లేరు. అధికార పక్షానికి చెందిన సభ్యులు, మంత్రులమే

ఎక్కువగా సభలో ఉన్నాం. కమ్యూనిస్టు పార్టీ సభ్యులు సున్నం రాజయ్య గారు టిసియస్ మెంబర్స్‌కి ఐ.డి.కార్డులు ఇవ్వాలని కోరారు. అన్ని జిల్లాల ఎక్సైజ్ సూపరింటెండెంట్లకు సీరియస్‌గా చెప్పడం జరిగింది, ప్రాసెస్ మొదలుపెట్టాం . కార్డులు లేని టిసియస్ మెంబర్స్ ఉంటే, ఆవిషయాన్ని మాదృష్టికి తీసుకొస్తే దాన్ని ప్రాసెస్ చేస్తాం . బెల్టు షాపుల గురించి చాలా మంది సభ్యులు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ చట్టం-1960, సెక్షన్-34(ఎ) క్రింద కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ఇవి నాన్-కాంపౌండబుల్, బెయిల్‌లేని కేసులు, మూడు నుంచి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించడం జరుగుతుంది. లైసెన్స్ రద్దు చేస్తూ, మొదటిసారి లక్ష రూపాయలు, రెండోసారి రెండు లక్షల రూపాయలు అపరాధ రుసుము విధించడం, అలాగే కొనసాగిస్తే వాళ్ల లైసెన్సుని రద్దు చేయడం జరుగుతోంది. అనధీకృత అవుట్‌లెట్స్‌ని తొలగించడానికి రాష్ట్రప్రత్యేక టాస్క్‌ఫోర్స్ యూనిట్లు, ఎన్‌ఫోర్స్‌మెంటు, అబ్కారీ మద్య నిషేధ ఇన్‌స్పెక్టర్ మరియు రెగ్యులర్ అబ్కారీ సిబ్బందిచే పని చేయించడం జరుగుతోంది. కేవలం జూన్ 09, 2014 నుంచి 11.8.2014 మధ్య కాలంలో ఎన్‌ఫోర్స్‌మెంటు పనితీరు ఈ క్రింది విధంగా ఉంది. ఐయంయఫ్‌యల్ బీరు-28,00,189 లీటర్లు, బీరు 234681 లీటర్లను జప్తు చేయడం జరిగింది. వారిపై కేసులు పెట్టడం జరిగింది. 2781 మందిని అరెస్టు చేసి ప్రాసిక్యూట్ చేయడం జరుగుతోంది. ఐ.డి. లిక్కర్‌కి సంబంధించి ఈ ఆరు నెలల లోపు 7133 కేసులు బుక్ చేసి 2880 మందిని అరెస్టు చేయడం జరిగింది. గుడుంబా కి సంబంధించి 1,11,121 లీటర్లను ధ్వంసం చేయడం జరిగింది. ఐ.డి.వాష్‌కి సంబంధించి 2783882 లీటర్ల ని ధ్వంసం చేయడం జరిగింది. 1425.96లీటర్ల విదేశీ మద్యాన్ని జప్తు చేయడం జరిగింది. 63799కేజీల నల్లబెల్లం, 341 స్థావరాలను జప్తు చేసి వారిని ప్రాసిక్యూట్ చేస్తున్నాం . మన ప్రభుత్వం వచ్చిన తర్వాత గత ఆరు మాసాల నుంచి వీళ్లెంత వరకు వీటిని కంట్రోల్ చేయడానికి ఎక్సైజ్ డిపార్టుమెంటు ప్రయత్నం చేస్తోంది. ఈ సమావేశాలు ముగిసిన తర్వాత అవసరమైతే తెలంగాణాలోని తొమ్మిది జిల్లాలలోని పరిస్థితిని నేను స్వయంగా పర్యవేక్షించి, రెయిడ్స్ నిర్వహించి ఐ.డి.లిక్కర్‌ని తగ్గించే ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. మహేందర్ రెడ్డి (రవాణా శాఖ మంత్రి): అధ్యక్షా, సభ్యులు రమేష్‌గారు, పద్మావతిగారు, ప్రభాకర్‌రావు గారు, ధర్మారెడ్డి గారు, పాషాఖాద్రీ గారు, రామచంద్రారెడ్డిగారు, భట్టి విక్రమార్క గారు మాట్లాడుతూ, ఆర్‌టిసికి సంబంధించిన విషయాలను అడిగారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం పదివేల బస్సులు అన్ని జిల్లాలలో తిరుగుతున్నాయి. రోజు 93లక్షల మంది వాటిల్లో ప్రయాణం చేస్తున్నారు. సిటీ ప్రాంతం చూస్తే, రంగారెడ్డిమరియు హైదరాబాదు జిల్లాలలో 35లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. ఆర్‌టిసి ని కొత్త పద్ధతుల్లో మెరుగుపరచవలసిన అవసరం ఉందని చెప్పారు. తప్పకుండా దాన్ని ఆలోచిస్తాం . గౌరవ సభ్యురాలు పద్మావతీ గారు మాట్లాడుతూ, బస్టాండులలో మహిళలకు కనీస వసతులు లేవు, టాయిలెట్స్ లేవు, వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 94 బస్టాండులున్నాయి. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వాటిల్లో టాయిలెట్స్, లైట్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది. బస్టాపులలో బస్సులను ఆపడం లేదని చెప్పారు, మహిళలకు ఇబ్బంది లేకుండా అవసరమైన చోట ఆపడానికి ఆదేశాలు ఇస్తాం . మినీ ఆర్‌టిసి బస్సులను నడిపితే బాగుంటుందని చెప్పారు. దాన్ని కూడా ఆలోచిస్తాం . సెంట్రల్ నుంచి జెయన్‌యన్‌యుఆర్‌యం క్రింద మన తెలంగాణ రాష్ట్రానికి 500 బస్సులు కొత్తగా రాబోతున్నాయి. అందులో భాగంగా వంద కొత్త ఓల్వో బస్సులను 29వ తేదీనాడు హైదరాబాదు నగరంలో ముఖ్యమంత్రిగారి చేతుల మీదుగా ప్రారంభించబోతున్నాం . ఖమ్మం, వరంగల్ లాంటి జిల్లా కేంద్రాలలో 500 కొత్త బస్సులను త్వరలో ప్రారంభిస్తాం . దీంతోబాటు మన ముఖ్యమంత్రి గారు బడ్జెటులో రూ.150కోట్లు ఇవ్వడం జరిగింది. దాంట్లో 400 పల్లె వెలుగు బస్సులను తీసుకుని ప్రారంభిస్తాం . వంద ఎ.సి. బస్సులను కూడా తీసుకోవడం జరుగుతోంది. ఇవి ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ నుంచి హైదరాబాదుకు రావడానికి అవకాశం కల్పిస్తాం.

10.15 రా. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ నుండి హైదరాబాదు రావడానికి ఏసి బస్సులను వేయడం జరిగింది. తిరుపతి, షిరిడీ వంటి దేవాలయాలను సందర్శించడానికి జిల్లాల నుండి వంద ఏసి బస్సులను త్వరలో నడపడం జరుగుతుంది. రోడ్లు బాగాలేవు కాని బస్సులున్నాయని ధర్మారెడ్డి గారు అన్నారు. బస్సు సౌకర్యం లేని 1500 గ్రామాలను ఇప్పటికే గుర్తించాము. రాష్ట్రప్రభుత్వం, పంచాయత్ రాజ్ రోడ్లకు సంబంధించి రూ. 5000 కోట్లు అదే విధంగా ఆర్ అండ్ బి రోడ్లకు సంబంధించి రూ.10,000 కోట్లు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. అన్ని గ్రామాలకు రోడ్లు వస్తాయని మనవిచేస్తున్నాను. పాషా ఖాద్రి గారు మాట్లాడుతూ సిటీలో మినీ బస్సులను నడపాలని అన్నారు. ఈ విషయమై తప్పకుండా ఆలోచిస్తాము. మినీ బస్సులు నడిపితే దూర ప్రాంతాలకు కూడా వెళ్లొచ్చని అన్నారు. మినీ బస్సులను ఏర్పాటు చేస్తే ఎక్కువ భారం

పడుతుందని, దీని విషయమై ఆలోచిస్తామని చెబుతున్నాను. రాజయ్య గారు ఆటో డ్రైవర్స్ వేధింపుల గురించి అడిగారు. ఆ విధంగా వేధించినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాము. భట్టి విక్రమార్క గారు చక్కగా మాట్లాడారు. లైసెన్స్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటాము, కరెక్ట్‌గా ఎవరైతే వాహనాలు నడుపుతారో వారికే లైసెన్సులు ఇస్తాము. కండక్టర్స్, డ్రైవర్స్ గురించి కూడా అడగడం జరిగింది. కొత్తగా 584 మంది డ్రైవర్లను, 4207 మంది కండక్టర్లను రెగ్యులరైజ్ చేశాము. రామ్మోహన్ రెడ్డి గారు కూడా అడిగారు. తాండూరు బార్డర్ నుండి కర్నాటక రాష్ట్ర బస్సులు ఎక్కువగా నడుస్తున్నాయని చెప్పారు. అటువంటి చోట్ల తెలంగాణ రాష్ట్ర బస్సులను తప్పకుండా నడుపుతామని చెబుతున్నాను. ఆర్‌టిసికి రూ.150 కోట్లు ఇచ్చారు. రాష్ట్రం విడిపోయిన దృష్ట్యా ఆర్‌టిసికి సంబంధించి కొన్ని ఇబ్బందులున్నాయి. దేశంలోనే మూడవ స్థానంలో మన తెలంగాణా రాష్ట్ర ఆర్‌టిసి ఉంటుందని మనవిచేస్తున్నాను. ప్రైవేట్ వాహనాల వల్ల యాక్సిడెంట్లు జరుగుతున్నాయన్నారు. వాటిని అరికడుతున్నాము. ప్రైవేట్ వాహనాలను ఇప్పటికే గుర్తించడం జరిగింది. చాలా మంది యాక్సిడెంట్స్ వల్ల చనిపోయారు. ఈ విషయమై ఆలోచించి తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి (వ్యవసాయ శాఖ మంత్రి): అధ్యక్షా, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మరియు వ్యవసాయ శాఖకు సంబంధించి నేను సమాధానం చెప్పవలసి ఉంది. మున్సిపల్ శాఖకు సంబంధించి గణేష్ గారు, వివేకానంద గారు, అజయ్‌కుమార్ గారు, రామచంద్రారెడ్డి గారు, శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడారు. వ్యవసాయ శాఖకు సంబంధించి చిన్నా రెడ్డి గారు, విద్యాసాగర్ రావు గారు, అంజయ్య గారు, రామ్మోహన్‌రెడ్డి గారు, సున్నం రాజయ్య గారు మాట్లాడారు. గౌరవ సభ్యులు కొంత మంది సభలో లేకపోయినా మేము అడిగిన ప్రశ్నలకు మంత్రులు ఏ విధంగా సమాధానం చెబుతారా అని ఇంటి దగ్గర ఉండి టీవీలలో అయినా చూస్తారని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే సమయం ఎక్కువ అయ్యింది. నేను గత ఇరవై సంవత్సరాలుగా చూస్తున్నాను. సమైక్య రాష్ట్రంలో సీమాంధ్ర, తెలంగాణ నాయకుల మధ్య పరస్పర వాదోపవాదాలుండేవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, తెలంగాణా బిడ్డలం అందరం కలిసి, పార్టీలకు అతీతంగా, గౌరవ స్పీకర్, డిప్యూటి స్పీకర్ ఆదేశాల ప్రకారం మనికిచ్చిన సమయంలో, మంచి సలహాలు, సూచనలతో వివర్శలకు తావివ్వకుండా మాట్లాడినందుకు గౌరవ సభ్యులకు అభినందనలు తెలియజేస్తున్నాను. ఇది మంచి సాంప్రదాయం. ఒకరినొకరు విమర్శించుకోవడం, అల్లర్లు చేసుకోవడం వల్ల ప్రజలు మనల్ని చూసి అసహ్యించుకునే పరిస్థితి వస్తుంది. ఎందుకంటే, అసెంబ్లీ ఈ విధంగా ఉంటుందని పాఠశాలల్లో, కాలేజీలలో మాక్ అసెంబ్లీ, మాక్ పార్లమెంట్‌లు ఏర్పాటు చేసుకొని నవ్వుకుంటున్నారు. ఈ శాసనసభ సమావేశాల ద్వారా ఆ విధమైన చిన్నచూపు తొలగిపోతుందని నేను భావిస్తున్నాను. అచ్చంగా తెలంగాణా బిడ్డలమై మనం ఇక్కడ కూర్చున్నాము కాబట్టి బంగారు తెలంగాణ సాధించుకుంటామని మనవిచేస్తున్నాను. మా సోదరీమణి పద్మ అక్కడ కూర్చున్నారు. ఆడబిడ్డ ఆమె ఒక్కామె సభలో ఉన్నారు. అధ్యక్షస్థానంలో మీరున్నారు. ఇద్దరు పద్మలు ఉన్నారు. వారికి ఎంత కమిట్‌మెంట్ ఉందో మనకు అర్థం అవుతుంది. గ్రామీణ ప్రాంతాలలో బస్సు సౌకర్యాల గురించి, మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చక్కగా మాట్లాడారు. మేము వినాలి, రాసుకోవాలి, అవసరాన్ని బట్టి సంబంధిత మంత్రులు ముఖ్యమంత్రి గారితో చర్చించి, రాత్రికి రాత్రికి కాకపోయినా సమస్యలను పరిష్కరించాలి. అందరూ మంచి సలహాలిచ్చారు. రామచంద్రారెడ్డి గారు చాలా విషయాలు మున్సిపల్ శాఖకు సంబంధించి మాట్లాడారు. మా జీవన్ రెడ్డి గారు అంకాపూర్ సీడ్స్ గురించి, ఫిష్ కల్చర్, సోలార్ ఇన్సెంటివ్, బర్రెలు, గొర్రెల గురించి మాట్లాడారు. సోలార్‌కి సంబంధించి లక్ష రూపాయల ఇన్సెంటివ్, సీడ్ డెవలప్‌మెంట్‌కి సంబంధించి రాష్ట్రాన్ని సీడ్ బౌల్ స్టేట్‌గా మార్చడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ సంవత్సరం రూ.89 కోట్లు సీడ్ ప్రొడెక్షన్ కోసం బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. ఏ రకమైన సీడ్ అయినా మన రాష్ట్రంలో మన రైతు ఉత్పత్తి చెయ్యాలి. రాష్ట్ర ప్రభుత్వం విత్తన ఉత్పత్తిని ప్రమోట్ చేస్తున్నాము. అంకాపూర్ విషయం గురించి చెప్పారు. వారికి అవసరమైన మేరకు రాష్ట్రప్రభుత్వం సహాయం చేస్తుంది. ఫిష్ కల్చర్, గొర్రెలు, బర్రెలు గురించి మొన్న చెప్పాను. ప్రతి వస్తువును పరిశ్రమల ద్వారా ఉత్పత్తి చేయగలుగుతాము. కాని రైతు ఉత్పత్తి చేసే వస్తువు మాత్రం పరిశ్రమల ద్వారా ఉత్పత్తి కాదు. రైతు కష్టపడి పంట పండిస్తేనే పంట పండుతుంది. పరిశ్రమ ద్వారా రాదది. కాబట్టి రైతుపక్షపాతిగా ఈ ప్రభుత్వం పనిచేస్తుంది. పాల ఉత్పత్తిని పెంచడం కోసం ఆడబిడ్డలకు ఈ సంవత్సరం నలభై వేల యూనిట్లను, అంటే ఒకొక్క ఆడబిడ్డకు రెండు గేదలు ఇచ్చే విధంగా ప్రణాళిక తయారు చేస్తున్నాము. ఇప్పటికే కొన్ని మండలాలలో ప్రారంభించాము. రాష్ట్ర వ్యాప్తంగా దీనిని విస్తరిస్తాము. పూడూరు ఏఓను పరిగి ఏడీకి అటాచ్ చెయ్యమని రామ్మోహన్‌రెడ్డి గారన్నారు. అది పెద్ద సమస్య కాదు. రెండు, మూడు రోజులలోనే ఆ

కార్యక్రమాన్ని పూర్తి చేస్తాము. లోన్ వేవింగ్ గురించి చెప్పారు. 36,00,000 మంది రైతులలో లక్షకు పైగా రైతులు రెన్యువల్‌కోసం ఇంకా బ్యాంకులకు వెళ్లలేదు. ఎందుకంటే వారు ఇంకా వడ్డీ కట్టలేదు. అటువంటి వారు 15-20 శాతం ఉంటారు. మిగిలిన రైతులు 29,00,000 మంది ఉంటారు. అందులో 23,50,000 మంది రైతులకు, రూ. 9,600 కోట్ల మేరకు రెన్యువల్ చేశారు. గౌరవ సభ్యులు చెప్పిన విషయంలో నిజం ఉంది. అక్కడక్కడా కొన్ని బ్యాంకులు సహకరించడంలేదు. నేను మొన్న జుక్కల్ నియోజకవర్గంలో పర్యటించాను. కొన్ని బ్యాంకులు బాగా పనిచేస్తున్నాయి. కొంత మంది బ్యాంకర్లకు అవగాహన లేక కొద్దిగా ఇబ్బంది వస్తుంది. రుణ మాఫీ గురించి ముఖ్యమంత్రి గారు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు కాబట్టి దానిని అమలు చేస్తాము. మేము బ్యాంకర్లకు చెప్పాము. ఇరవై అయిదు శాతం డబ్బు ప్రస్తుతం కట్టగా, మిగిలిన డెబ్భై అయిదు శాతాన్ని రెండు మూడు వాయిదాలలో వడ్డీతో సహా మేమే కడతామని చెబితే దానికి వారు ఒప్పుకున్నారు. దానికి తోడు రైతుకు రుణమాఫీ పత్రం ఇచ్చాము. కొన్ని జిల్లాలలో రుణమాఫీ పత్రాలను ఇప్పటికే అందజేశారు. నల్గొండ జిల్లాలో అయితే తొంభై శాతం వరకూ పత్రాలను అందజేశారని కలెక్టర్ గారు చెప్పారు. బ్యాంకర్స్ ఎక్కడైనా ఇబ్బంది పెడితే బ్యాంకు పేరును, బ్రాంచ్ పేరును మా దృష్టికి తీసుకొచ్చినట్లయితే హెడాఫీస్ నుండి వారికి ఆదేశాలిప్పించే ఏర్పాటు చేస్తాము. పాలకు సంబంధించి నాలుగు రూపాయల ఇన్సెంటివ్ గురించి అడిగారు. గత అనేక సంవత్సరాల నుండి రైతులు కోరుకుంటున్నారు. ముఖ్యమంత్రి గారిని అడిగిన వెంటనే ఫైనాన్స్ అధికారులకు ఈ విషయం గురించి చెప్పారు. బడ్జెట్‌లో పెట్టుకున్నాము. అది నిరంతరం కొనసాగుతుంది. రంగారెడ్డి, నల్గొండ, కరీంనగర్ జిల్లాల వారికి ఇస్తారా అని అడిగారు. ఆ విషయం జీఓలో మెన్షన్ చేసాము. విజయ డెయిరీకి సరఫరా చేసిన పాల ఉత్పత్తిదారులకి నాలుగు రూపాయల ఇన్సెంటివ్ ఇస్తామని ఉంది. మదర్ డెయిరీ, కరీంనగర్ డెయిరీలకు సంబంధించి గతంలో వాటిని మ్యాక్స్ చట్టం పరిధిలోకి తీసుకొచ్చి, ఈ డెయిరీలను బొంద పెట్టే ప్రయత్నం చేశారు.

10.30 రా. డైరీని డెవలప్‌మెంట్‌చేసుకోవడానికి, అందులో పని చేస్తున్న కార్మికులను కాపాడుకోవడానికి మేం నాలుగు రూపాయల ఇన్‌సెంటివ్‌ను ఇచ్చాం. వాస్తవానికి చిత్తూరు డైరీ కూడా నాశనమైంది. ఇక్కడ కూడా విజయ డైరీని బొంద పెట్టే ప్రయత్నం చేసినప్పుడు మేం దానిని కాపాడుకునే క్రమంలో అక్కడ కార్మికులకు ఉపాధి లేకుండా పోతోంది. విజయ డైరీని నమ్ముకుని పాలు పోస్తున్న పాల ఉత్పత్తిదారులు నష్టపోతున్నారు కాబట్టి రూ.4 ల ప్రోత్సాహకం విజయ డైరీకి పాలను సరఫరా చేసే పాల ఉత్పత్తిదారులకు మాత్రమే ఇవ్వాలని జి.ఓ.లో ఉంది, ఆ విధంగా ఇస్తున్నాము.

సభ్యులు శ్రీ అంజయ్యగారు భూసార పరీక్షల గురించి చెప్పారు. తప్పకుండా వచ్చే మూడు, నాలుగు సంవత్సరాలలో రాష్ట్రంలో 55 లక్షల వ్యవసాయ హోల్డింగ్స్ ఉన్నాయి. ఈ 55 లక్షల వ్యవసాయ హోల్డింగ్స్ గురించి కేంద్రప్రభుత్వ సంస్థకు అప్పజెప్పాము. రాష్ట్రప్రభుత్వ అధీనంలో 12 భూసార పరీక్షా కేంద్రాలు పనిచేస్తున్నాయి. 24 మార్కెట్‌కమిటీలలో 12 మార్కెట్‌కమిటీలు పనిచేస్తున్నాయి. మొబైల్ పరీక్షా కేంద్రాలు కూడా పనిచేస్తున్నాయి. వచ్చే మూడు, నాలుగు సంవత్సరాలలో ప్రతి సర్వే నెంబర్‌లో భూసార పరీక్షలను నిర్వహించి ఆ మట్టిలో ఏరకమైన పంటను పండించాలని ప్రతి రైతుకు సాయిల్ హెల్త్ కార్డులను అందిస్తాము. దానివల్ల రైతులకు ఆ మట్టిలో ఏ పంట వేసుకోవాలి, ఏ రకమైన ఫెర్టిలైజర్‌ను వాడుకోవాలనే విషయంలో వారికి సలహా ఇస్తాము. 55 లక్షల వ్యవసాయ హోల్డింగ్స్‌కు 55 లక్షల కార్డులను కూడా పంచుతామని నేను వారికి తెలియజేస్తున్నాను.

మంచి విత్తనాలు సరఫరా చేయడమే విత్తన ఉత్పత్తి లక్ష్యం. రైతులకు మంచి విత్తనాలు సరఫరా చేస్తాము. వ్యవసాయ అధికారులను నియమించాలని సభ్యులు చెప్పారు. మొన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదర్శ రైతులను అబాలిష్ చేస్తూ 4,442 మంది ఏ.ఈ.ఓ.లను నియమించడానికి అంగీకరించి ఫైలుపై సంతకం పెట్టారు. త్వరలోనే ఈ 440 మండలాల్లో 4,442 మంది ఏ.ఈ.ఓ.లు వస్తారు. అంటే, మండలానికి సుమారు 10 మంది ఏ.ఈ.ఓ.లు వస్తున్నారు. మీరు చెప్పినట్లుగా ఇకనుంచి పంట నష్టపోవడం జరిగినా, ఏ రకమైన పంటను వేసుకోవాలన్నా ప్రతి రెండు గ్రామాలకు ఒక అధికారి అందుబాటులో ఉంటారు. కాబట్టి, వ్యవసాయానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరలోనే ఈ నియామకాలన్నీ జరుగుతాయి. వచ్చే సంవత్సరం నుంచి ఈ వ్యవసాయాధికారులు రైతులకు అందుబాటులో ఉంటారని కూడా ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

సభ్యులు డ్రిప్ ఇరిగేషన్ గురించి అడిగారు. డ్రిప్ మరియు స్ప్రింక్లర్ ఇరిగేషన్ కోసం ఈ సంవత్సరం 1.60 లక్షల ఎకరాల్లో రూ. 455 కోట్లతో ఈ సంవత్సరం మార్చినెల వరకూ టార్గెట్ ఇచ్చారు. త్వరలోనే ఈ పనులన్నీ పూర్తిచేస్తాము. రైతులకు అనుకూలంగా ఉండే విధంగా విధివిధానాలను విడుదల చేసి ఈ పథకం

విజయవంతం అయ్యే విధంగా రాబోయే సంవత్సరం మార్చినెలలోపు రూ. 455 కోట్లను ఖర్చు చేస్తాము.

సభ్యులు శ్రీ సున్నం రాజయ్యగారు చెరకు రైతుల గురించి అడిగారు. ఆ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకువచ్చాము. వారియొక్క సూచనల మేరకు ఇది చేయడం జరుగుతుంది. పంటల గిట్టుబాటు ధర గురించి చెప్పారు. దానిని కూడా గౌరవ మార్కెట్‌శాఖ మంత్రి గారి సూచనల మేరకు పరిధాన్యానికి, ప్రత్తి మొదలైన పంటలకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి కొనుగోలు చేయడం జరుగుతుంది. దళారుల యొక్క బెడద లేకుండా రైతులను కాపాడతాము.

మునిసిపాలిటీల్లో అండర్ గ్రౌండ్ డ్రయినేజి విషయంలో కూడా భారతీయ జనతాపార్టీ మరియు ఎమ్.ఐ.ఎమ్. పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు అడిగారు. నల్గొండ జిల్లాలో రూ. 56 కోట్లతో మొదలుపెట్టినటువంటి అండర్ గ్రౌండ్ డ్రయినేజి పథకం revised estimate రూ. 90 కోట్లతో వచ్చే జూలై, 15 వ తేదీలోపు పనులు పూర్తవుతాయి. రూ. 45 కోట్లతో మొదలుపెట్టిన మిర్యాలగూడ అండర్ డ్రయినేజి పథకం revised estimate రూ. 78 కోట్లు. ఈ పథకం కూడా 15.07.2015 వ తేదీకి పూర్తవుతుంది. నిజామాబాదు అండర్ గ్రౌండ్ డ్రయినేజి రూ.94 కోట్లతో మొదలుపెట్టారు. అది నేడు రూ.203 కోట్లు అయింది. ఈ పనులన్నీ 15.07.2015 వ తేదీకి పూర్తిచేస్తాము. కరీంనగర్‌లో కూడా రూ. 76 కోట్లతో పనులను మొదలుపెట్టారు. నేడు దాని revised estimate రూ.78 కోట్లు అయింది. ఈ పనులు కూడా మార్చి, 2015 తో పూర్తిచేస్తాము. ఖమ్మం జిల్లాలో రూ.74 కోట్లతో ఏప్రిల్, 2015తో పూర్తిచేస్తాము. అర్బన్ సెంటర్లు, అర్బన్ ప్లానింగ్ గురించి సభ్యులు శ్రీ గణేష్ గుప్తాగారు కూడా అడిగారు. దానిని కూడా మేము తయారుచేస్తాము. మా రామచంద్రన్నగారు ఎల్.ఈ.డి. బల్బుల పరిశీలన, విద్యుత్ పొదుపుపై అడిగారు. ప్రస్తుతం మన హైదరాబాదు నగరంలో 3, 40,173 విద్యుత్ బల్బులున్నాయి. అవన్నీ కూడా సోడియం బల్బులు వాడుతున్నారు. వీటి కోసం నెలకు రూ.14 కోట్లు, సంవత్సరానికి సుమారు రూ. 160 కోట్లు కరెంటు బిల్లులను చెల్లిస్తున్నాము. విద్యుత్ పొదుపు అవసరాల దృష్ట్యా నగరంలో ఉన్న అన్ని విద్యుత్ బల్బులను ఎల్.ఈ.డి. బల్బులుగా మార్చుటకు ప్రయత్నం జరుగుతోంది. అందులో భాగంగా పైలట్ ప్రాజెక్టును చేపట్టి నగరంలోని ముఖ్యమైన ప్రాంతాలలో 750 లైట్లను బిగించి విద్యుత్ పొదుపును పరిశీలించగా 55 శాతం విద్యుత్ ఆదా అయినట్లుగా నిర్ధారణ జరిగింది. వీటిని అన్ని చోట్లకు విస్తరించడం జరుగుతుంది.

సభ్యులు శ్రీ రామచంద్రారెడ్డిగారు ఇంకా చాలా విషయాల గురించి అడిగారు. హుస్సేన్‌సాగర్‌కివస్తోన్న డ్రయినేజి నీటిని పూర్తిగా దారి మళ్లించి వేరే ప్రాంతాలకు తరలించాలి. ఎందుకంటే, గాలి వచ్చినపుడు ఒక్కొక్కసారి హుస్సేన్‌సాగర్ నీటి దుర్వాసన పది కిలోమీటర్ల వరకూ వ్యాపిస్తుంది. అందువల్ల డ్రయినేజి నీటిని హుస్సేన్‌సాగర్‌కు రానీయకుండా చేయడం మొదటి కర్తవ్యం. అదేవిధంగా, హుస్సేన్‌సాగర్ నీటిని క్లీనింగ్ చేయడం రెండవ కర్తవ్యం. ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ఈ పనులకు రూ. 100 కోట్లు కేటాయించడం జరిగింది. తప్పకుండా ఈ పనులను పూర్తిచేస్తాము.

హైదరాబాదును విశ్వనగరంగా అభివృద్ధి చేయడం గురించి సభ్యులు అడిగారు. హైదరాబాదును విశ్వనగరంగా అభివృద్ధి చేయడంలో ప్రపంచ నగరాలతో పోటీపడుతూ, ఆర్థికంగా పర్యావరణ సమతుల్యతను పాటిస్తూ, అభివృద్ధి చేయదలచుకున్నాము. దీనికోసం అత్యున్నత సాంకేతిక నిపుణులతో కూడిన ఒక ఉన్నతస్థాయి కమిటీతో ప్రణాళికలను రూపొందించడం జరుగుతుంది.

స్లాటర్ హౌజ్‌ల నిర్మాణం కూడా జరుగుతోంది. వాటి గురించి ఎం.ఐ.ఎం. సభ్యులు అడిగారు. నాలుగు ప్రదేశాలలో వాటి నిర్మాణం జరుగుతోంది. వాటికోసం మొత్తం వ్యయం రూ. 56 కోట్లు. అంబర్‌పేట్, రామంతపూర్ స్లాటర్ హౌజ్ నిర్మాణం పనులు పూర్తయ్యాయి. గౌలిపురలో పూర్తయినప్పటికీ హైకోర్టు ఆదేశాల కారణంగా ప్రస్తుతానికి ఆ పనులను నిలిపివేయడం జరిగింది. బోయిగూడలో రాబోయే రెండు నెలల్లో స్లాటర్ హౌజ్ పనులు పూర్తిచేస్తాము. జియాగూడలో రూ. 37 కోట్లతో స్లాటర్ హౌజ్ నిర్మాణం కోసం కొత్త ప్రతిపాదనలను కేంద్రప్రభుత్వానికి పంపించడం జరిగింది.

సభ్యులు వివేకానంద్ గారు చేపల మార్కెట్ గురించి అడిగారు. చేపల మార్కెట్ విషయంలో జాతీయ మత్స్యాభివృద్ధి బోర్డు ద్వారా నాలుగుచోట్ల మొత్తం రూ.10 కోట్లతో నాచారం, దోమలగూడ, కూకట్‌పల్లి, బేగంబజార్‌లలో మంజూరుచేయడం జరిగింది. నాచారం మరియు దోమలగూడలో స్థానిక ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాల కారణంగా ఆ పనులు ఇంకా ప్రారంభం కాలేదు. కూకట్‌పల్లిలో స్థల

సేకరణ సమస్య వచ్చింది. బేగంబజార్‌లో కూడా కొన్ని సమస్యల వల్ల ఆ మార్కెట్ పనులు ప్రారంభం కాలేదు.

సభ్యులు శ్రీ వివేకానంద గారు అనుమతులు లేని భవనాలపై ఏమి చర్యలు తీసుకున్నారని అడిగారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం అనుమతులు లేని భవనాల విషయంలో చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతూనే ఉంది. అనుమతులు త్వరగా రావడం లేదని వారు చెప్పారు. భవన అనుమతుల వివరాలను జి.హెచ్.ఎమ్.సి. వెబ్‌సైట్లో పెడుతున్నాము. అన్ని భవన అనుమతులను ఆన్‌లైన్లోలో పెట్టడానికి అన్ని రకాల చర్యలను తీసుకున్నాము.

సభ్యులు శ్రీ వివేకానంద గారు ఫుట్‌పాత్‌లపై ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలని అడిగారు. జి.హెచ్.ఎమ్.సి. లో ప్రతి సర్కిల్ విభాగంలో ఫుట్‌పాత్‌లపై ఉన్న అక్రమ కట్టడాలను తొలగించడం కోసం ప్రత్యేకసిబ్బందితో కూడిన వాహనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పోలీసుల సహాయంతో ఫుట్‌పాత్‌లపై ఉన్న అక్రమ కట్టడాలను తొలగించడం జరుగుతోంది.

నోబుల్ టాకీసు వద్ద రోడ్డు విస్తరణ పనుల గురించి సభ్యులు శ్రీ వివేకానంద గారు అడిగారు. మొహదీపట్నం నుంచి నోబుల్ టాకీసు వరకు రోడ్డు విస్తరణ పనులను జి.హెచ్.ఎమ్.సి. చేపట్టింది. అక్కడున్న 40 అడుగుల రహదారి 80 అడుగులకు విస్తరింపబడుతుంది. 115 ఆస్తులకు గాను 95 ఆస్తులను తీసుకోవడం జరిగింది. మిగతా 20 ఆస్తులలో 3 మత సంబంధ కట్టడాలున్నాయి. 7 కోర్టు సంబంధ కేసులున్నాయి. 10 భూసేకరణ సమస్యకు సంబంధించిన కేసులున్నాయి. త్వరలోనే ఈ రహదారి విస్తరణ పనులను పూర్తిచేస్తాము.

త్రాగునీటి గురించి కూడా సభ్యులు శ్రీ వివేకానంద గారు అడిగారు. హైదరాబాదులో సరఫరా అవుతున్న త్రాగునీటిలో వివిధ ప్రాంతాల నుంచి 342 ఎం.జి.డి.ల నీరు వస్తుంది. క్రిష్ణా ప్రాజెక్టు నుంచి 90 ఎం.జి.డి.ల సరఫరాకు సంబంధించిన పనులు పూర్తికావస్తున్నాయి. గోదావరి నుంచి 172 ఎం.జి.డి.ల నీరు వస్తుంది. క్రిష్ణా పనులకు రూ.100 కోట్లు ఈ సంవత్సరం కేటాయించాము. గోదావరి పనులకు రూ. 258 కోట్లు, ఇతర ప్రాజెక్టు పనులు పూర్తి చేయడానికి రూ. 42 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ పనులు పూర్తయిన తర్వాత సభ్యులు చెప్పిన సమస్యలను అధిగమించి త్రాగునీటిని పూర్తిగా అందించడం జరుగుతుంది.

మొత్తం 140 శ్మశాన వాటికలలో రూ. 34 కోట్లతో పనులు జరుగుతూ ఉన్నాయి. 2014-15 సంవత్సరానికి గాను రూ. 22 కోట్లతో శ్మశాన వాటికలలో సదుపాయాలను కల్పించడం కోసం పనులను చేపట్టడం జరిగింది.

ఎన్నికల గురించి సభ్యులు అడిగారు. మునిసిపల్ ఎన్నికల పదవీకాలం 03.12.2014 వ తేదీనాటికి పూర్తికానుంది. తదుపరి కౌన్సిల్ ఎన్నికల కొరకు అవసరమైన చర్యలు తీసుకుంటాము.

విద్యుదుత్పత్తి గురించి సభ్యులు అడిగారు. ఈ పవర్ ప్రాజెక్టు 11 మెగావాట్ల విద్యుత్‌కు సంబంధించి బీబీనగర్‌లో పనులను ప్రారంభించడం జరిగింది. మార్చి, 2015 కల్లా ఆ పనులు పూర్తవుతాయి. రెండవది, 19 మెగావాట్ల విద్యుత్‌కు సంబంధించి రాంకీ సంస్థతో మరో ప్రాజెక్టు పనులు కూడా ప్రారంభించడం జరిగింది. ఈ ప్రాజెక్టు పనులను కూడా త్వరలోనే పూర్తిచేస్తాము.

వృత్తిపన్ను, ఆటస్థలాలు మొదలైన అంశాల గురించి సభ్యులు చెప్పారు. ఇవన్నీ చాలా ఉన్నాయి. ఇప్పటికే కాలాతీతమైంది. సభ్యుల ఓపికను నేను పరీక్షించదలచుకోలేదు. వీటన్నింటి గురించి మా సహచరులు శ్రీ పద్మారావుగారు చెప్పమని అంటున్నారు. ఇంకా చాలామంది మంత్రులు మాట్లాడవలసి ఉంది కాబట్టి, ఇంత మంచి వాతావరణంలో సభ జరిగినందుకు గౌరవ స్పీకర్‌గారికి, డెప్యూటీ స్పీకర్‌గారికి నా అభినందనలు, ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, నాకు సహకారం అందించి, మంచి సలహాలను అందించిన గౌరవ సభ్యులకు మరొక్కసారి నా దన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

10.45 రా. శ్రీ కె. తారకరామారావు :- చాలా మంది పెద్దలు పంచాయతీరాజ్‌శాఖ గురించి మాట్లాడారు. కిష్టారెడ్డి, రాంచంద్రారెడ్డి, పాయం వెంకటేశ్వర్లు, సున్నం రాజయ్య అందరు మాట్లాడారు. వాటర్ గ్రిడ్, పంచాయతిరాజ్ రోడ్లు, గురించి షార్టు డిస్కషన్ వుంది. చర్వితచరణం కాకూడదు. పంచాయతి రాజ్ వ్యవస్థ పూర్తి ఆదర్శమైన ప్రణాళికతో ముందుకు పోతున్నాము. ప్రధానంగా మహాత్మాగాంధిగారు చెప్పినట్లు, గౌరవ ముఖ్యమంత్రి , ఈ బడ్జెట్ సమావేశాలు కొంత ఆలస్యంగా జరగడానికి ప్రధాన కారణం క్షేత్రస్థాయిలో ప్రజల ఇన్‌వాల్వుమెంటును కోరుకొంటున్నది. అనేక సార్లు ముఖ్యంగా చూసుకుంటె, మన బడ్జెట్, మన ప్రణాళికను తీసుకు వచ్చి ప్రజల ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రప్రభుత్వ బడ్జెట్ కూడా అనుగుణంగా వుండాలనే ఉద్దేశ్యంతో ఆ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. మన పూరు మన ప్రణాళికను

తయారు చేయడం జరిగింది. ఈ బడ్జెట్‌లో ప్రత్యేకంగా, ఈరోజు గ్రామ పంచాయతీరాజ్ ఆర్థిక శక్తిని పరిపుష్టం చేయడానికి కేంద్ర లక్ష్యంగా పెట్టుకున్నాము. 13వ ఆర్థిక సంఘం యొక్క నిధులు రాష్ట్రానికి వచ్చాయి. దాదాపు 497 కోట్లు వచ్చాయి. గత ప్రభుత్వం 50 శాతం నిధులను మాత్రమే డైరెక్టుగా ఇచ్చారు. ముఖ్యమంత్రిగారి మార్గనిర్దేశనంలో గ్రామ పంచాయతీ వ్యవస్థను పరిపుష్టం చేయడం, ఎన్నడూలేని విధంగా ఆర్థిక సంఘం నిధులు వచ్చాయి. చాలాకాలం రాష్ట్రంలో పంచాయతీరాజ్ ఎన్నికలు జరగకపోవడం, ఆలస్యం అయింది. గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పింది, క్షేత్రస్థాయిలో, స్థానిక సంస్థలు , స్థానిక ప్రభుత్వాలు వుండాలనే ఆలోచనతో 70 శాతం నిధులు వుండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. 497 కోట్లలో 348 కోట్లు డైరెక్టుగా గ్రామ పంచాయతీలకు విడుదల చేయడం జరిగింది. గ్రామ పంచాయతీరాజ్ గురించి చాలా మంది పెద్దలు మాట్లాడారు. సానుభూతి చూపారు. గ్రామ పంచాయతి వ్యవస్థ, ఎంపిటిసి, జడ్‌పిటిసి వారి గౌరవ వేతనాన్ని పెంచాలని కోరారు. 73-74 రాజ్యాంగం ప్రకారం పంచాయతీరాజ్‌ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవడానికి గవర్నమెంటు సిద్ధంగా వుంది. గ్రామ పంచాయతీలకు అధికారాలను దాఖలు చేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా వుంది. గౌరవసభ్యులు చెప్పిన విధంగా అధకారాలను పెంచుకుంటే సరిపోదు. బాధ్యతలు కూడా పంచుకోవడానికి ముందుకు రావలసిన అవసరం వుంది. గౌరవ వేతనాలు కోరుతున్నారు. వారు చెల్లించే బకాయిలు, ఇతర కార్యక్రమాలు, స్వయం సమృద్ధిగా వుండి, సాధించుకోవలసిన లక్ష్యాలు అన్నిటిని కూడా ప్రభుత్వం మోయలేదు. తప్పకుండా ఈ విషయాలను ఆలోచన చేయవలసిన అవసరం వుంది. కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకురావాలని వుంది. తప్పకుండా కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందిస్తామని తెలియచేస్తున్నాను. పాలనలో పారదర్శకత పెంచాలనే ఉద్దేశ్యంతో, పంచాయతీరాజ్‌లో కంప్యూటరైజేషన్, ఇ.సేవ ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ముందుకు పోతున్నాము. మొదటి ఫేజులో భాగంగా 2900 గ్రామ పంచాయతీలకు గ్రామీణ సమగ్ర సేవా కేంద్రంగా, వన్ స్టాప్ షాప్ ప్రవేశపెట్టడానికి మండలాలలో, మేజర్ పంచాయతీలలో సేవలు ఆంధించడం జరుగుతుంది. 300 పైచిలుకు సేవలు కాకుండా భవిష్యత్తులో పెన్షన్స్, ఇసిఎస్ పేమెంట్సుకూడా ఈ వన్ స్టాప్ షాప్ ద్వారా చెల్లించడం జరుగుతుంది. ప్రతి గ్రామానికి ఇంటర్‌నెట్ ఏర్పాటు చేసి, పాలనలో పారదర్శకంగా వుండడానికి, ప్రభుత్వం డైరెక్టుగా ప్రజల వద్దకు చేరువగా వుండాలనే లక్ష్యంతో వుంది. దశాబ్దాలకాలం నుంచి లంబాడ తండాలు, గూడెంలను గ్రామ పంచాయతీలను చేయాలని కోరడం జరిగింది. గ్రామ పంచాయతీలు ఒక సౌకర్యం కావాలని కోరుతున్నారు. ధర్నాలు చేస్తున్నారు. మా హక్కు మాకు కావాలని కోరారు. కాని గత ప్రభుత్వం స్పందించలేదు. హామి ఇచ్చిన విధంగా 500 జనాభా వున్న గిరిజన తండాలను, గూడెంలను, గ్రామ పంచాయతీలుగా చేయడానికి కేబినెట్‌లొ తీర్మానం చేయడం జరిగింది. పెద్దలు, సున్నం రాజయ్య ఎప్పటిలోగా పూర్తి అవుతుందన్నారు. తప్పకుండా హామీ ఇస్తున్నాను. రాబోయె కాలంలో కొత్త గిరిజన పంచాయతీలు వస్తాయని హామి ఇస్తున్నాను. ప్రారంభం అయింది, జిల్లాల వారీగా ఐడెంటిఫికేషన్ జరుగుతున్నది. గ్రామ పంచాయతీలకు సంబంధించి, విద్యుత్తు బిల్లులు, బకాయిల గురించి చాలా మంది పెద్దలు ప్రస్తావించారు. ఆ విషయంలో, ఇక్కడ వచ్చిన ఇబ్బంది ఏమిటంటే, 70 శాతం నిధులు విడుదల చేయడం జరిగింది. స్టేటు ఫైనానిషయల్ కమిషన్ నుంచి 98 కోట్లు విడుదల చేయడం జరిగింది. గ్రామ పంచాయతిలకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. 20 పర్సెంటు కరెంటు బిల్లులు కట్టాలని చెప్పాము. చాలా చోట్ల సమస్య వుంది. రెండు మూడు రోజులలో జీవో ఇస్తున్నాము. చాలా స్పష్టంగా డిస్కంలకు, ఎంపిటిసి, సిపిటిసిలకు గ్రామ పంచాయతీలకు కరెంటు కట్ చేయవద్దని అన్ని డిస్కంలకు ఆదేశాలు ఇవ్వబోతున్నాము. గౌరవవేతనాలు గురించి చాలా మంది పెద్దలు ప్రస్తావించారు. 12-15 లక్షల ఖర్చుతో రాబోయె రెండు సంవత్సరాలలో , రాష్ట్రంలో పూర్తిగా వున్న 8685 గ్రామాలను పుర్తిగా గుర్తించడం జరిగింది. 55 పర్సెంటు గ్రామపంచాయతీలకు భవనాలు లేవు. వున్నా డిలాపిడేటెడ్ కండిషన్‌లో వున్నాయి. అన్నిటికి కూడా ఖచ్చితంగా తిరిగి నిర్మాణం చేయాలని, ఈ కార్యక్రమాన్ని రెండు సంవత్సరాలలో పూర్తి చేసి ఏ గ్రామానికి కూడా గ్రామపంచాయతీ భవనం లేదనే వ్యవస్థ వుండకూడదని ముందుకు పోతున్నాము. ఆర్‌జిపిఎస్ఎ మన దగ్గర 35 లక్షలు వున్నాయి. ఫైనాన్సు కార్పొరేషన్ ద్వారా వెంటనే ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీలకు భవనాల కోసం ఖర్చు చేస్తున్నాము. ఒక కొత్త సాఫ్ట వేర్‌ను రూపొందిస్తున్నాము. ఎక్కడ ఏ రూపాయి ఖర్చు అవుతుందో తెలుసుకోవడానికి , పూర్తి, సమగ్రమైన విధంగా ఏర్పాటు చేస్తున్నాము. ప్రతి పైసాకు జవాబుతనం వుండాలని ప్రత్యేకమైన సాఫ్ట వేర్ తో అమలు చేస్తున్నాము. గ్రామాభివృద్ధి విషయం అసెంబ్లిలో కూడా చర్చించాము. ఆసరా రూపంలో ఈరోజు నిజంగా, నిస్సహాయులకు అండగా వుండాలనే ఉద్దేశ్యంతో 380 శాతం గత ప్రభుత్వం ఇచ్చిన

దానికంటె పెంచి , వెయ్యి రూపాయలు, 1500 పెంచి పెన్షన్ ఇస్తున్నాము. లోటుపాట్లు వున్న మాట వాస్తవం . గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పిన విధంగా అర్హులు , అర్హురాలు అయిన వారికి దృఢ సంకల్పంతో35 లక్షల మందికి ఎంతో ఆర్థిక భారం అయినా ఇవ్వడానికి సిద్ధంగా వుంది. చాలా మంది చాలా సూచనలు ఇచ్చారు. వాటిని పరిగణలోకి తీసుకుంటాము. బృహత్తర కార్యక్రమాన్ని తీసుకున్నప్పుడు గ్రౌండు లెవెల్‌లో కొన్ని ఇబ్బందులు వుంటాయి. అర్థం చేసుకోవాలి. బృహత్తర కార్యక్రమాన్ని తెలంగాణలో 150 మండలాలలో 642 కోట్లు గ్రామీణ మహిళలు, నిరుపేదలకు వారి జీవన భృతిని పెంచడానికి హామి ఇవ్వడం జరిగింది. ఎంప్లాయ్‌మెంట్ డెవలప్‌మెంటు రిసోర్సెస్ సమకూర్చడానికి తెలంగాణ లో ప్రతిస్టాత్మకంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయబోతున్నాము. శ్రీనిధి, అభయహస్తం, ఆమ్ ఆద్మీ భీమ యోజన గాని తెలియచేస్తూ, దానిని ఏ విధంగా కొనసాగిస్తామని ఆలోచిస్తూ, ఇంకా రెండు విషయాలు చెప్పుతాను. మహాత్మాగాంధి ఉపాధి హామి పథకం సంబంధించి ఇదే శాసనసభలో తీర్మానం చేయాలని కోరడం జరిగింది. మనకు అవకాశం వుంది. కేంద్ర ప్రభుత్వం స్పందన సానుకూలంగా వుంది. తప్పకుండా కేంద్ర మంత్రిని కలువడం జరుగుతుంది. దాదాపు 75 కోట్లతో 181 మెట్రిక్ టన్నులు పట్టే గొడౌను ఏర్పాటు చేయడానికి కేటాయించాము. జీవో విడుదల చేశము. ఫారెస్టు డిపార్టుమెంటుతో కలిసి హరిత వనం పథకం కింద 200 కోట్లుతో 40 కోట్ల మొక్కలు పెంచాలని నర్సరీలను ఇప్పటికే ఐడెంటిఫై చేయడం జరిగింది. గౌరవ సభ్యులు సున్నం రాజయ్య గారు మాట్లాడిన సందర్భంలో ఈ ప్రకటన చేద్దామని అనుకున్నాను. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామిపథకం వల్ల మన రాష్ట్రంలో ఇబ్బంది వచ్చింది. బైఫర్‌కేషన్ వల్ల ఇబ్బంది వచ్చింది. మనకు రాష్ట్రం జూన్ 2న వచ్చింది. మన రాష్ట్రం వచ్చిన వెంటనే జూలై మాసంలో పెంచడానికి జీవో విడుదల చేశాము. రెండు నెలల అనంతరం దాదాపు 24.8 లక్షల మందికి ఉపాధి హామి పథకం క్రింద కూలీలకు లబ్ధి చేకూరింది. ఇందిర జల ప్రభ , ఎలక్ట్రిఫికేషన్‌కు సంబంధించి బోరు బావులలో ఎలక్ట్రిఫికేషన్ చేయలేదు అన్నారు. ఈ వారం రోజులలో ట్రాన్సుకో ఛైర్మన్‌తో సమావేశం పెట్టుకుని ముందుకు పోతాము. చాలా కాలాతీతం అయిపోయింది. రెండు కార్పొరేషన్లను ఏర్పాటు చేయబోతున్నాము. రూరల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ద్వారా గ్రామీణ రహదారులను బ్రహ్మాండంగా గత 50 ఏళ్లలో జరగని విధంగా చేయడం జరుగుతుంది. ఈ రోజు 18869 కి.మి. బిటీ రోడ్లు వుంటె, 14000 బిటీ రోడ్లను రెన్యువల్ చేయాలని సంకల్పంతో నిర్ణయాన్ని ఈ రాష్ట్రప్రభుత్వం తీసుకున్నది. ఆర్ అండ్ బి రోడ్లను దీనిలో కలుపుతూ రూరల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయబోతున్నాము. పాత రోడ్లను, బిటి రోడ్లను రెన్యుయల్ చేస్తూ, కొత్తగా 4 వేల కి.మి రోడ్లను 250 కోట్లతో కాజ్‌వేలు, బ్రిడ్జిలు, మట్టి రోడ్లు పూర్తి స్థాయిలో పటిష్టం చేయడం జరుగుతుంది. ముఖ్యమంత్రిగారు సిద్దిపేటలో ఇంటింటికి నీరు అందించారు. ఆ స్ఫూర్తిని తీసుకుని తెలంగాణ వ్యాప్తంగా వాటర్ గ్రిడ్‌ను ఏర్పాటు చేసి ఇంటింటికి నీరు అందించే సంకల్పంతొ పోతున్నాము. డొమెస్టిక్ కనసమ్‌షన్ కాకుండా మహిళా సంఘాన్ని క్షేత్రస్థాయిలో ఇన్‌వాల్వు చేస్తూ, ఇండస్ట్రీని మహిళా సంఘాలకు ఇస్తూ, ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకుపోతున్నాము. తెలంగాణలో శానిటేషన్ అద్భుతంగా చేయబోతున్నాము. 2018 వరకు ప్రతి ఇంటిలో, స్కూలులో మురుగుదొడ్లు వుండె విధంగా స్పష్టమైన లక్ష్యంతో వున్నాము. ఈ సభలో వచ్చిన తరువాత ప్రతి ఒక్కరు కూడా ప్రజల పక్షాన వుండాలనే దోరణి వుండాలి. బంగారు తెలంగాణను సాధించడానికి సహకారం కోరుకుంటూ మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

11.00 రా. శ్రీ జోగు రామన్న (అటవీ శాఖ మంత్రి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులందరికి నమస్కారాలు. ఈ రోజు ఫారెస్ట్‌శాఖా గురించి వేములవాడ శాసనసభ్యులు రమేష్‌గారు, సున్నం రాజయ్య గారు వేసిన ప్రశ్నలకు గురించి, RFR, పట్టాల గురించి, పెండింగ్ ఉన్నటువంటి పట్టాల గురించి సర్వే చేయలని చెప్పడం జరిగింది. ఇప్పటికే సర్వే జరుగుతున్నది, పూర్తిస్థాయిలో వివరాలు వచ్చిన తరువాత వారికి ఎప్పుడు ఇవ్వాలనే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ఈ రోజు ములుగులో కూడా ఫారెస్ట్ కాలేజీ విషయంలో ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం ప్రకారం ....

పక్షులు, జంతువులు, మానవులు చెట్ల ద్వారా ప్రాణ వాయువుని పీల్చుకుంటున్నారు. అయినప్పటికి కూడా గత ప్రభుత్వాలు, ప్రజలందరూ కూడా ఫారెస్ట్‌లను విస్మరించడం జరిగింది. అందువల్ల మన ముఖ్యమంత్రి గారు రాబోయే సంవత్సరం నుంచి అధికారిక కార్యక్రమం ద్వారా 3 సంవత్సరాలల్లో 2.30కోట్ల మొక్కలను నాటాలనే నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి తప్పకుండా అందరు సభ్యులు పార్టీలకతీతంగా సహకరించాలి. ఇప్పటికే అటవి సంపద చాలా వరకు నశించిపోతుంది, అడవులు తగ్గడం వల్ల వర్షాలు అనేక వ్యాధులు కూడా వస్తున్నాయి. కావున, ప్రభుత్వం ఈ మంచి కార్యక్రమాన్ని వచ్చే జులై మాసం నుంచి చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. ప్రైవేట్ ఇనిస్టిట్యూషన్స్,

ఫారెస్ట్ ఏరియాలోనే కాకుండా ఫారెస్టేతర ఏరియాలో కూడా కోటి ముప్పై లక్షల మొక్కలను నాటే కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది.

ఫారెస్ట్ శాఖని అందరూ నిర్లక్ష్యం చేయడం వల్లనే అడవులు నశించిపోతున్నాయి. ముఖ్యమంత్రి గారు ఈ శాఖా అభివృద్ధికి, ఉద్యోగాల భర్తికి తగిన చర్యలు తీసుకుంటున్నారు. పార్టీలకతీతంగా నాయకులందరూ ప్రజల పక్షాన ఉన్నవారే కాబట్టి అటవి సంపద, కాలుష్య నివారణ గురించి ముఖ్యమంత్రి గారు జులై మాసంలోచేపట్టే ఈ కార్యక్రమానికి అందరం కూడా పెద్దఎత్తున సహకరించి 3 సంవత్సరాల్లో 2.30 కోట్ల మొక్కలను నాటి వాటిని విజయవంతంగా సంరక్షించుకుంటే రాబోయే రోజులలో వాతావరణ కాలుష్యం లేకుండా వాతావరణ సమతుల్యాన్ని కాపాడుకోవచ్చని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నాయిని నర్సింహ్మారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు శ్రీమతి పద్మావతి గారు గ్రామాల్లోని మహిళకు రక్షణ కల్పించాలని, మొబైల్ వ్యాన్‌లను కూడా ఏర్పాటుచేయాలని అడగడం జరిగింది. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పోలీస్ స్టేషన్‌కు ఒక కొత్త జీపును ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. పట్టణాలల్లో మహిళల రక్షణకి, మత సామరస్యాని కాపాడటానికి, లా అండ్ ఆర్డర్‌ను మెయింటేన్ చేయడానికి 1600 ఇన్నోవా వెహికల్స్‌ను, 1500 మోటార్ సైకిళ్లను కూడా కొనివ్వడం జరిగింది. అదేవిధంగా గ్రామాల్లో పెట్రోలింగ్ ఏర్పాటు చేసి మహిళల రక్షణ కోసం, ప్రజల ప్రాణ రక్షణకు పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాము. కానీ, ధర్మారెడ్డి గారు పోలీస్‌లు గుడంబాని ఎంకరేజ్ చేస్తున్నారని అనడం జరిగింది. అది కరెక్ట్ కాదు. ఎక్కడైన ఒకట్రెండు అలాంటి చర్యలు జరిగితే వాటిని పదిలేయం, క్రమ శిక్షణ చర్యలు కూడా తీసుకుంటాం. అదే విధంగా పోలీస్ స్టేషన్స్ కు వెళితే మర్యాద పాటించడం లేదన్నారు. మేము ఈ మధ్యనే సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లతో సమావేశం జరిపి, ప్రభుత్వం మారింది మీరు కూడా మారాలని, పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి ఎవరొచ్చిన మంచిగా, మర్యాదగా కుర్చి వేసి కుర్చోబెట్టి సావధానంగా సమస్యలను పరిష్కారం చేయాలని చెప్పి వారందరికి ఆదేశాలు ఇస్తున్నాం.

గతంలో ఎవరైనా పోలీస్ స్టేషన్స్‌కు ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్లితే వారినే పేపర్‌లు, స్టేషనరి తదితరాలను కొనుకొమ్మని చెప్పడం జరిగేది. కానీ, ఇప్పుడు అలా కాకుండా మా ముఖ్యమంత్రి సిటీ, టౌన్, మున్సిపాలిటి పోలీస్ స్టేషన్స్‌కు రూ.50వేలను, గ్రామీణ పోలీస్ స్టేషన్‌లకు రూ.25వేలను స్టేషనరీ, ఫిర్యాదు దారుల మర్యాద కొరకు కేటాయించడం జరిగింది. ఆ విధానం అవులు కూడా జరుగుతుంది. ఎవరిని కూడా స్టేషనరి కోసం డబ్బులు అడగకుండా ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించేందుకు పోలీస్‌లను మార్చే ప్రయత్నం చేస్తున్నాము, తప్పకుండా మారుతారని మేము కూడా భావిస్తున్నాం, పోలీస్ స్టేషన్స్‌లో మర్యాద తప్పకుండా దొరకాలి. పాషా ఖాద్రి గారు ముస్లింలను కూడా పోలీస్‌లుగా నియమించాలని అన్నారు. ఇప్పటికే ముస్లింలు కూడా పోలీస్‌లుగా ఉన్నారు.

پاشاہ قادری صاحب کو معلوم ہے کہ ابھی بہت سے پولیس اسٹیشنوں میں مسلمان ہیں۔ اگر نہیں ہیں تو ہم پاشاہ قادری صاحب سے وعدہ کر رہے ہیں کہ ضرور محکمہ پولیس میں مسلمانوں کو اہمیت دیں گے تقرر کریں گے۔ ان کو بھی پولیس اسٹیشنوں میں رکھا جائے گا۔ ان کو نوکری دی جائے گی، نوکری نہ دیں تو کیسے رکھ سکتے؟

గౌరవసభ్యులు శ్రీనివాస్ గౌడ్ గారు ప్రభుత్వం మంచి పనులు చేస్తుందని ముఖ్యమంత్రిగారిని, ప్రభుత్వాన్ని అభినందించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో పోలీస్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు బడ్జెట్‌ను కేటాయించడం జరిగింది. ప్రతి పోలీస్ స్టేషన్‌లో పెట్రోలింగ్‌కు, ఏఎస్పీ, డిఎస్పీలకు కొత్త వాహనాలను ఇవ్వడం జరిగింది.

جناب احمد بن عبداللہ بلالہ (Janab Ahmed Bin Abdullah Balala): صاحب! مسلمان بچوں کی ایک ہی کیس کی وجہ سے روڈی شیٹس کھول دی گئی ہیں۔ آپ ان کو بند کیجئے۔

శ్రీ నాయిని నర్సింహారెడ్డి (Sri Naini Narsimha Reddy): దేఖిఏ రోడ్డీ షీట్ ఖోలనే కీ నౌబత్ కియా హై, కిస్ వజహ్ సే హై, హమ్ ఇన్‌కోయిరీ కరేంగే. వైసే ఏక్ హీ కేస్ హో తో రోడ్డీ షీట్ నహీం ఖోలీ జాతీ, కమ్ సే కమ్ తీన్ కేస్ హోం తో హీ రోడ్డీ షీట్ ఖోలీ జాతీ హై. అగర్ వైసా నహీం హై తో హమ్ ఫర్ ఇన్‌కోయిరీ కరేంగే ఔర్ ఇన్ లోగోం కే సాథ్ ఇన్‌సాఫ్ కరనే కీ కోషిష్ కరేంగే.

గౌరవసభ్యులు రామ మోహన్ రెడ్డిగారు ఫైర్ స్టేషన్స్ విషయం గురించి అడగడం జరిగింది. ఫైర్ స్టేషన్స్ కోసం మా ముఖ్యమంత్రి గారు రూ.40కోట్లను కేటాయించడం జరిగింది. ప్రతి నియోజకవర్గంలో కూడా ఫైర్ స్టేషన్ ఏర్పాటుచేయడం

జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఫైర్ స్టేషన్స్ లేని చోట వాటి కోసం మీరు అప్లికేషన్స్ ఇచ్చినట్లయితే వాటిని ఇమ్మీడియేట్‌గా సాంక్షన్ చేయడం జరుగుతుంది. మనందరం కూడా పోలీస్‌వాళ్లనే తిడుతుంటాం. కానీ, పోలీస్‌లు లేకపోతే మనకు పని నడవదు. పోలీసుల్లో కూడా మార్పు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాము. మీరందరూ సహకరిస్తే తప్పకుండా మార్పు వస్తుంది. ఇక్కడ నుంచి విదేశాలకు విద్యార్థులు వెళ్లుతుంటారు. అక్కడ పోలీసులే వాళ్లకు రక్షణగా ఉంటారు. అదే విధంగా మన హైదరాబాద్‌లో కూడా రక్షణ ఏర్పాటుచేయడం జరుగుతుంది. లా అండ్ ఆర్డర్‌ను పకడ్బందీగా అమలు చేసి మత సామరస్యాన్ని కాపాడి హిందూ ముస్లింలకు గంగజమున తహజీబ్ ఏర్పాటుచేసి అందరికి చట్టప్రకారం న్యాయం అందించడం జరుగుతుంది.

సెంట్రల్ సిటిలో వెయ్యి కెమరాలు అమర్చడం జరిగింది. ఉదాహరణకు మొన్న బ్రహ్మానందరెడ్డి పార్కు దగ్గర ఓబులేష్ అనే వ్యక్తి తుపాకీతో కాల్పులు చేసిన సందర్భంలో బ్యాగులో దొరికినటువంటి పర్చేస్‌స్లిప్ ఆధారంగా పోలీస్ స్టేషన్‌లో ఈ సీసీటివిలలోని పుటేజ్‌ని చూసి నిందుతుడిని ఒక్కరోజులో పట్టుకోవడం జరిగింది. సిటీలో 3వేల సిసి కెమెరాలను ఏర్పాటుచేయాలని నిర్ణయించడం జరిగింది. అదే విధంగా ప్రతి షాపు వాళ్లు కూడా తమ ఎంట్రెన్స్‌లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని గత శాసనసభా సమావేశాల్లో చట్టం కూడా చేయడం జరిగింది. ఆ చట్టాన్ని ఇంప్లిమెంట్ చేయడం జరుగుతుంది. ప్రజలకు అన్ని విధాల రక్షణ కల్పించడానికి మన తెలంగాణ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని చెబుతున్నాను. అదేవిధంగా మిత్రులు అడిగిన విషయంలో గూడూరు గ్రామ పోలీస్ స్టేషన్ చండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నది, ఆ స్టేషన్‌ను పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోకి మార్చడానికి కొన్ని చట్టపరమైన ఇబ్బందులుంటాయి, ఆ విషయమై ఎస్పిగారితో మాట్లాడి తప్పకుండా మార్చే ప్రయత్నం చేద్దాం. అయ్యప్పస్వాముల దీక్ష ధరించిన పోలీసుల విషయం గురించి గౌరవసభ్యులు ఇప్పటివరకు మాట్లడలేదు, అడగలేదు. ఒకవేళ గౌరవసభ్యులు అడిగితే చట్టపరంగ అయ్యప్ప స్వామి డ్రెస్‌ను ధరించి లా అండ్ ఆర్డర్‌ను మెయింటేన్ చేయగలుగతాడా? యూనిఫామ్ లేకపోతే ప్రజలు పోలీస్‌లకు భయపడుతారా? లేదా? మీరు ఇప్పుడే కమీషనర్ గారికి చెప్పారు. ఆ విషయాన్ని చట్టపరంగా ఎంక్వైరీ చేస్తాం, తప్పకుండా వాళ్లకు న్యాయం చేసే ప్రయత్నం చేస్తాం.

అదే విధంగా హోమ్‌గార్డుల విషయమై ముఖ్యమంత్రి గారికి నేను కూడా రికమెండ్ చేస్తున్నాను. డిజిపి గారు హోమ్‌గార్డులను పిలిపించి మాట్లాడటం జరిగింది. హోమ్‌గార్డులు కూడా పోలీస్‌లతో సమానంగా పని చేస్తున్నారు. వారి జీతాల పెంపు విషయం, బస్‌పాస్‌లను కోరే విషయం, మరికొన్ని కోరికలను అడుగుతున్నారు. ఈ విషయాల గురించి ముఖ్యమంత్రి గారి వద్దకు వారి యూనియన్‌ల నాయకులను పిలిపించి మాట్లాడి వారికి న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ జి. జగదీష్ రెడ్డిः అధ్యక్షా, గౌరవసభ్యులు వంశీచందర్ రెడ్డిగారు, బలాలా గారు, మోహన్‌రెడ్డిగారు, సతీష్‌గారు, పాషా ఖాద్రి గారు, చిట్టెం మదన్‌మోహన్ రెడ్డి గారు, సున్నం రాజయ్య గారు, చెన్నమనేని రమేష్ గారు, చింతల రామచంద్రారెడ్డి గారు, మల్లు భట్టివిక్రమార్క గార్లు లేవనెత్తిన అంశాలకు సంబంధించి ఈ సభ అనుమతిస్తే ఒక్కొక్కరికి కాకుండా అందరికి కలిపి చెప్పాలనుకుంటున్నాను. విద్యా శాఖకు సంబంధించి అందరికి కలిపి సమాధానం చెప్పాలనుకుంటున్నాను. ప్రధానంగా ప్రాథమిక విద్యకు సంబంధించి, వసతుల గురించిన అంశాలను సభ్యులు లేవనెత్తడం జరిగింది. పాఠశాలల్లో మూత్రశాలలు మొదలైన వాటి గురించి అడగటం జరిగింది. దాదాపుగా 2,150 పాఠశాలల్లో పూర్తిగా మూత్రశాలలు లేవు. ఇంకొన్ని పాఠశాలల్లో మూత్రశాలలు ఉన్నప్పటికి కూడా RTE యాక్ట్ ప్రకారం ఉండాల్సినన్ని లేవు. 12వేల అదనపు మూత్రశాలలు కావాలి. ఆ మూత్రశాలను కూడా వచ్చే సంవత్సరం ఆగస్ట్ నాటికి అన్ని స్కూల్స్‌లో పూర్తి చేయాలని ప్రభుత్వం టార్గెట్‌ని పెట్టుకోవడం జరిగింది. మంచి నీటి వసతి కూడా దాదాపుగా 4వేల పాఠశాలల్లో లేవు. మంచి నీటి సౌకర్యాన్ని కూడా ఆగస్ట్‌లోగా పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగింది. కొన్ని పాఠశాలల్లో తరగతి గదులు లేవు. ఈ సంవత్సరం దాదాపు 2,900పైగా తరగతి గదుల నిర్మాణం చేపట్టడం జరిగింది.

11.15 రా. ఇంకా ఎక్కడైనా వీటి నిర్మాణం పూర్తయినా లేదా ప్రారంభోత్సవాలు పూర్తయినా నిర్మాణాలు మధ్యలో ఉన్నా, మా డిపార్టుమెంటు ఎప్పటికప్పుడు చెక్ చేస్తూ ఉంటుంది, ఎక్కడ అవసరముంటే అక్కడ చేపట్టడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను. ఉర్దూ మీడియం విషయాన్ని గౌరవ సభ్యులు లేవనెత్తారు. పాషా ఖాద్రీ, బలాల, చింతల రామచంద్రారెడ్డి తదితరులు ఈ విషయం గురించి అడిగారు. వాటికి సంబంధించి టీచర్ల నియామకం గురించి అడిగారు. 2012 డియస్సీలో రిజర్వేషన్ విషయంలో కొన్ని ఆటంకాలు వచ్చాయని చెప్పారు. వాటిని పరిష్కారం చేసి త్వరలో ఆ ఉపాధ్యాయ నియామకాలను పూర్తి చేస్తాం. ఈలోపు ఇబ్బంది ఉంటే టెంపరరీగా ఉపాధ్యాయులు

పెట్టుకోవడానికి అనుమతి ఇవ్వడం జరుగుతుంది. పాఠశాలల స్థలాల ఆక్రమణ విషయాన్ని గౌరవ సభ్యులు లేవనెత్తారు. స్పెసిఫిక్‌గా ఎక్కడా ఉంటే వాటిని మాదృష్టికి తీసుకొస్తే వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకుని, ఎవరి చేతుల్లో ఉన్నా, కబ్జాలో ఉన్నా ప్రభుత్వం వాటిని స్వాధీనం లోకి తీసుకుంటుందని తెలియజేస్తున్నాను.

ఉన్నత విద్య, సాంకేతిక విద్యకి సంబంధించి గౌరవ సభ్యులు ప్రశ్నలు వేయడం జరిగింది. ఉన్నత విద్యకి సంబంధించి యూనివర్శిటీలు రన్ కావడానికి గతంలో పెట్టిన పద్ధతుల్లో పూర్తిగా బడ్జెటు ఇవ్వడం జరిగింది. ఏ యూనివర్శిటీకి కూడా అడిగిన దానికి తక్కువగా ఇవ్వలేదు. తక్కువ పడే పరిస్థితులుంటే, అన్నీ సజావుగా నడిచే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇంజినీరింగ్ మరియు పాలిటెక్నిక్ కళాశాలల గురించి వంశీచంద్ రెడ్డి గారు అడిగారు. ఈ సంవత్సరం కొత్తగా ఏడు ఇంజినీరింగ్ కాలేజీలు పెట్టడానికి ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. ఇప్పటికే 59 నియోజకవర్గాలలో పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగింది. రాబోయే మూడు సంవత్సరాల కాలంలో అన్ని నియోజకవర్గాలలో ఈ కాలేజీలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో అన్ని రకాలుగా ప్రమాణాలు పెంచాలని గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా పట్టుదలతో ఉన్న సంగతి గౌరవ సభ్యులందరికీ తెలుసు . జెయన్‌టియు టాస్క్‌ఫోర్స్ కమిటీలు తనిఖీ చేసి అనుకున్న పద్ధతుల్లో సరైన వసతులు, సౌకర్యాలు లేనిఈ సంవత్సరం దాదాపు 174కాలేజీలకు అనుమతులు నిరాకరిస్తే, దానికి ప్రభుత్వం పూర్తిగా మద్దతు ఇచ్చి, ప్రభుత్వం ఎటువంటి జోక్యం చేసుకోకుండా, వారి మీద ఒత్తిడి పెట్టకుండా, మన విద్యార్థులందరూ కూడా మొత్తం ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యా ప్రమాణాలు పెంచాలనే కృత నిశ్చయంతో ఉంది. ఈ సందర్భంగా ఒక విషయాన్ని గర్వంగా చెప్పదలుచుకున్నాను. మా సహచర మంత్రి మహేందర్ రెడ్డి గారి బంధువులకు సంబంధించిన మూడు కాలేజీలు, అదే విధంగా పెద్దపల్లి నియోజకవర్గ గౌరవ సభ్యులు దాసరి మనోహర్ రెడ్డి బంధువులకు సంబంధించిన రెండు కాలేజీలు – జెయన్‌టియు అనుమతులు నిరాకరించిన కాలేజీల జాబితాలో ఉన్నప్పటికీ నామీద గానీ, ముఖ్యమంత్రి గారి మీద గానీ ఎటువంటి ఒత్తిడి తీసుకరాలేదు. ఈ సందర్భంగా నేను నిజంగా మా మంత్రివర్గ సహచరులను మనస్ఫూర్తిగా అభినంధిస్తున్నాను. ఒక పూట కడుపు ఎండబెట్టయినా ఈ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కొరకు పని చేయాలని మొదటి రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు ఏదైతే ఉద్బోధించారో దాన్ని తు.చ. తప్పకుండా పాటించడానికి ప్రభుత్వానికి సహకరించినందుకు మన మిత్రులందరికీ మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మన విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడకి వెళ్లినా, ప్రపంచంలోని ఏ దేశంలో యూనివర్శిటీలోనైనా మన విద్యార్థులు ప్రవేశం పొందేలా మన విద్యావిధానం ఉండేలా ప్రమాణాలను ఆ స్థాయికి పెంచాలని ముఖ్యమంత్రిగారు ఏదైతే ఆశిస్తున్నారో, దానికి అనుగుణంగా ఈ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. వాస్తవంగా చిన్నచిన్న లోపాలున్నప్పటికీ వాటిని అధిగమించడానికి ప్రయత్నం చేస్తున్నాం, మన ప్రభుత్వం, అలాగే పాఠశాలలు రెండూ ఒకేసారి మొదలయ్యాయి. మన ప్రభుత్వం జూన్ రెండో తారీఖున మొదలైతే, జూన్ 12న పాఠశాలలు మొదలయ్యాయి, అందుకే మనం అనుకున్న మార్పులు తీసుకరాలేకపోయాం .

ఇంగ్లీష్ మీడియాన్ని ప్రాథమిక దశలో ప్రవేశపెట్టే ఆలోచన ఉందా? అని ఒక గౌరవ సభ్యుడు అడిగారు. దాన్ని కూడా ప్రభుత్వం ఆలోచిస్తోంది. రెండు రకాల వాదనలు ముందుకు వస్తున్నాయి కాబట్టి దాని మీద సంపూర్ణంగా చర్చ చేసి, సభ్యులందరి అభిప్రాయాలు తీసుకుని, ప్రజల అవసరాలు, ప్రజల డిమాండుని బట్టి నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. వచ్చే విద్యా సంవత్సరానికి ప్రభుత్వం అనుకున్న పద్ధతుల్లో ప్రాథమిక దశలో, కెజి నుంచి పిజి వరకు అన్ని స్థాయిల్లో ప్రమాణాలు పెంచడానికి, అదృష్టవశాత్తు హైదరాబాదులో వస్తున్న ఐటిఐఆర్ ప్రాజెక్టులో కూడా ఎక్కువ ఉద్యోగాలు తెలంగాణ విద్యార్థులు పొందడానికి కావలసిన పద్ధతుల్లో మన విద్యా విధానాన్ని అభివృద్ధి చేయడానికి ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. గౌరవ సభ్యులందరూ పార్టీలకు అతీతంగా వారి వారి సలహాలు ఇవ్వాలని, ప్రభుత్వంలో మేమున్నా, ప్రతిపక్షంగా ఇతర పక్షాలుగా మీరున్నా అందరమూ కలిసి ఈ తెలంగాణాని బంగారు తెలంగాణ చేయడానికి, ప్రపంచంలో తెలంగాణాని గొప్ప జాతిగా నిలబెట్టడానికి అందరమూ కలిసి ప్రయత్నం చేద్దామని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను, జై తెలంగాణ .

శ్రీ టి. హరీష్ రావుః అధ్యక్షా, పదమూడున్నర గంటల నుంి ఏకధాటిగా ఈ సభ జరుగుతోంది. ఉదయం పది గంటలకు మొదలైంది, పదమూడు గంటల పాటు ఈ సభ ఇంత వరకు బాగా జరిగిందంటే, దానికి శాసనసభసిబ్బందిని, శాసనసభచుట్టూ డ్యూటీ చేస్తున్న పోలీసు అధికారులను, ఈ సభలో చర్చలో పాల్గొన్న సభ్యులందరినీ అభినందించక తప్పదు.

గౌరవనీయులు, యువ శాసనసభ్యులు జీవన్ రెడ్డి గారు మూడు అంశాలు చెప్పారు. యస్ఆర్ఎస్పి ప్రాజెక్టు ముంపు

గ్రామాల ప్రజలు దశాబ్దాలు గడచినా ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని మాదృష్టికి తీసుకొచ్చారు. అటువంటి కేసులుంటే, కేస్ బైకేస్ మా దృష్టికి తీసుకొస్తే తక్షణమే దాని మీద ప్రత్యేకమైన చొరవ చూపి పరిష్కరిస్తామని తెలియజేస్తున్నాను. చెరువుల పునరుద్ధరణ కార్యక్రమంలో తమకు సహకారం అందించాలని కోరారు. ఎల్లుండి దాని మీద చర్చ ఉంది, అప్పుడు డీటెయిల్‌గా చెబుతాను. ప్రభుత్వం ఒక ఆలోచనతో ఉంది. ప్రతిపక్షమూ లేక ప్రభుత్వ పక్షమూ అన్నది లేకుండా ప్రజల పక్షంగా ఈ రాష్ట్రంలో ఉన్న నియోజకవర్గాలు, మండలాలలో ఉన్న చెరువుల పునరుద్ధరణను వచ్చే ఐదు సంవత్సరాలలో పూర్తి చేయాలనుకుంటున్నాం. ప్రతి సంవత్సరం 20శాతం చొప్పున చేస్తాం. మీ నియోజకవర్గంలో మిమ్ములను సంప్రదించి, మీరు సూచించిన చెరువులనే తీసుకోవడం జరుగుతుంది. 12 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు మా నియోజకవర్గంలో పని చేయడంలేదు, వాటిని పూర్తి చేసి పని చేయించగలిగితే మా ప్రజలకు ఎంతో లాభం చేకూరుతుంది, ఖచ్చితంగా చేయాలని వారు కోరారు. మా అధికారులను ఆదేశించి, అంచనాలు తయారు చేయించి వాటిని పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయించి పని చేసేలా చేస్తామని తెలియజేస్తున్నాను.

ہمارے معظم خاں صاحب electricity کے بارے میں تھوڑے issues پوچھتے تھے کہ پرانے شہر میں بہت power cuts ہیں، اور cables کو جلد سے جلد replace کرنے کے بارے میں بتائیے۔ جو اسٹاف کا shortage ہے، بہت سی جگہ AEs اور Linemen نہیں ہیں بول کر بتائیے، اور additional transformers کی بات بتائیے، اور ایک transformer بنڈلہ گوڑہ میں قائم کرنے سے فائدہ ہوگا، مرمت کے لئے ایرہ گڈہ تک جانا پڑ رہا ہے بول کر بتائیے repairing center، underground cable works بھی شروع کئے لیکن وہ مکمل نہیں ہوئے، بہت دن سے pending ہے بول کر بتائیے، اور قادری صاحب بھی یہی بات بتائیے کہ جو سب اسٹیشن کا sanction ہوا، جلد سے جلد اس کام کو پورا کرنے کے لئے بتائیے۔ ان پوری چیزوں کو میں نے لکھ لیا ہے، پرسوں یہ اسمبلی ہونے کے بعد electricity کے CMD صاحب کو بلا کر میں ان کو پورے طریقے سے instructions دیتا ہوں، آپ لوگوں کو بلا کر بات کرکے، میٹنگ کرکے ان پورے issues کو resolve کریں گے۔

రామ్మోహన్ రెడ్డిగారు మొదటిసారి సభలో మాట్లాడినా చాలా ఓపిగ్గా ఇంతసేపు కూర్చొని దాదాపు మంత్రులందరినీ ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టుకోగలిగారు. పాలమూరు ఎత్తిపోతల పథకానికి సంబంధించి కొన్ని వివరాలు కోరారు. పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా రంగారెడ్డి జిల్లాలో 2.70లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వడం జరుగుతుంది. ఈ పథకం ద్వారా చేవెళ్ల, ఇబ్రహీంపట్నం, పరిగి, తాండూరు, వికారాబాదు – ఐదు నియోజకవర్గాలకు నీరు ఇవ్వడం జరుగుతుంది. పరిగి నియోజకవర్గంలో దోమ, గండేడు, కులకచెర్ల, పరిగి, పూడూరు ఈ ఐదు మండలాలలో 83371 ఎకరాలకు సాగునీరు అందించే విధంగా ప్రాథమిక అంచనాలు రూపుదిద్దుకుంటున్నాయి. గౌరవ మంత్రివర్యులు మహేందర్‌రెడ్డి గారి నియోజకవర్గంలో 12421ఎకరాలకు – బషీరాబాదు, పెద్దవేములు, తాండూరు, యాలాల మండలాలలో సాగునీరు అందించడం జరుగుతుంది. వికారాబాదు నియోజకవర్గంలో 66965 ఎకరాలు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 11539ఎకరాలు, మొత్తంగా రంగారెడ్డి జిల్లాలో 2.70లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఆలోచనతో ఈ ప్రాజెక్టుకి ప్రతిపాదనలు తయారీలో ఉన్నాయి. రామ్మోహన్‌రెడ్డిగారు నిర్వాశితుల గురించి ప్రశ్నించారు. వారికోసం ఈ మధ్యనే గౌరవ ముఖ్యమంత్రి గారు కొత్త యాక్ట్‌ని ఆమోదించడం జరిగింది. దానికి నోటిఫికేషన్ ఇచ్చాం, వచ్చే రెండు, మూడు రోజుల్లో నోటిఫికేషన్ అయిపోతే కొత్త యాక్ట్ ప్రకారం మూడింతలు పరిహారం ఇచ్చే విధంగా, ముఖ్యంగా భూమి కోల్పోయిన యస్సీ యస్టీలకు ఇంకా ఎక్కువ పెంచి, అంటే నాలుగింతలు నష్టపరిహారం ఇచ్చేలా కొత్త యాక్ట్‌కి రూపకల్పన జరిగింది. రూ.8కోట్లు ఇస్తే 400కెవిఏ సబ్‌స్టేషన్ పూర్తవుతుందని చెప్పారు, దాన్ని పూర్తి చేస్తాం .

షాద్‌నగర్ శాసనసభ్యులు వై. అంజయ్యగారు మాట్లాడుతూ, కొత్తూరు మండలం హెచ్‌యండిఏ పరిధిలో ఉన్నందున దానికి నీళ్లివ్వడం లేదని చెప్పారు. దాన్ని పరిశీలించి ఏమాత్రం అవకాశం ఉన్నా పూర్తిగా సహకరిస్తామని తెలియజేస్తున్నాను. సభ్యులు సున్నం రాజయ్య గారు మాట్లాడుతూ – మోడికుంట వాగు ప్రాజెక్టు చాలా ఆలస్యమైంది, దీంతో ప్రాజెక్టు కాస్ట్ రూ.300కోట్లకి పెరిగిందని చెప్పారు. దానికి సంబంధించి గతంలో భూసేకరణ, అటవీ అనుమతులపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టకపోవడం వల్ల ఆలస్యమైన మాట వాస్తవం . దాని మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టడానికి ప్రయత్నం చేస్తాం . కొన్ని చెక్‌డ్యాములు, లిఫ్ట్ ఇరిగేషన్‌లో మోటర్ల మరమ్మత్తుల గురించి చెప్పారు. ప్రతిపాదనల రూపంలో ప్రభుత్వానికి అందిస్తే తప్పకుండా పరిశీలిస్తాం . నర్సాపూర్ శాసనసభ్యులు గౌరవ మదన్‌రెడ్డిగారు సభలో మొట్టమొదటిసారిగా మాట్లాడినా చాలా చక్కగా రైతులకు సంబంధించిన విషయాలపై మాట్లాడడం జరిగింది. ప్రాణహిత –చేవెళ్ల ప్రాజెక్టులో నర్సాపూర్ నియోజకవర్గాన్ని చేర్చాలని

ఆ ప్రాంత ప్రజలు గతంలో పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేసిన విషయం ఆ జిల్లాకి చెందిన శాసనసభ్యునిగా, మంత్రిగా నాకు బాగా తెలుసు. మదన్‌రెడ్డిగారు శాసనసభ్యులు అయిన తర్వాత మొదటిసారిగా ముఖ్యమంత్రి గారిని కలిసి - మీరు నా నియోజకవర్గానికి ఏమి చేసినా చేయకపోయినా ఫర్వాలేదు, ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నీళ్లు తమకు రావాలని గట్టిగా కోరారు. ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి, మాతో ఒక సమావేశం ఏర్పాటు చేసి ఆ నియోజకవర్గాన్ని కవర్ చేయాలని ఆదేశించారు. అందులో భాగంగా జిల్లాలో రెండు చోట్ల రిజర్వాయర్స్ కెపాసిటీ పెంచాలని ఆలోచన చేసి తడకపల్లి రిజర్వాయర్ కెపాసిటీ పెంచుతున్నాం, పాములపర్తి రిజర్వాయర్ కెపాసిటీ కూడా పెంచి దాని నుంచి నర్సాపూర్ నియోజకవర్గానికి గ్రావిటీ ద్వారా నీరు అందించడానికి ముఖ్యమంత్రి గారు సూత్రప్రాయంగా అంగీకరించి, దానికి అంచనాలు తయారుచేయమని మమ్ములను ఆదేశించడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మహబూబ్‌నగర్ శాసనసభ్యులు శ్రీనివాస్‌గౌడ్ గారు మాట్లాడుతూ, పెద్ద చెరువుని మినీ ట్యాంక్‌బండ్ చేయాలని ప్రతిపాదన పంపించారు. గతంలో కూడా ఈవిషయాన్ని వారు నా దృష్టికి తీసుకొచ్చారు. శ్రీనివాస్‌గౌడు గారూ, మీ ఇ.ఇ. గారు ఆ చెరువు కట్ట మీదకి డాంబర్ రోడ్లు వేశారు, అటువంటివి మేము ఇరిగేషన్ డిపార్టుమెంటులో చేయలేం . దానికి రెండు సాంకేతిక సమస్యలున్నాయి. అయినా మీరు కోరారు కాబట్టి ఆ పెద్ద చెరువుని మినీ ట్యాంక్‌బండ్‌గా చేయడానికి ఇరిగేషన్ శాఖే పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేసి ఆ పనిని చేస్తుందని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారు చాలా మంచి సూచనలు చేశారు. వారికి ఈ ప్రభుత్వం తరపున, ఈ సభాపక్షం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వారు ప్రతిపక్షంలో ఉన్నా, విమర్శనా ధోరణితో కాకుండా నిజంగా ఈ ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరాలని చాలా చక్కని సూచనలు ఈరోజు అందించడం జరిగింది. ఆదాయ వ్యయ విషయాలను వారు బాగా స్టడీ చేశారు. బహుశా బడ్జెట్ బుక్కులు బాగా చదివి, గత ప్రభుత్వంలో డెప్యూటీ స్పీకర్‌గా పని చేశారు కాబట్టి వారికున్న అనుభవంతో మంచి సూచనలు అందించారని భావిస్తున్నాం. సెంట్రల్ ఎక్సైజ్, పెట్రోలియం ఉత్పత్తుల విషయంలో కావచ్చు, కమర్షియల్ ట్యాక్సెస్ తదితరవాటిల్లో ఆదాయం రావడానికి ఎలా అవకాశం ఉందో చాలా చక్కగా సూచనలు చేశారు. వన్ టైమ్ సెటిల్‌మెంటు, బోర్డర్ చెక్‌పోస్టులు, సెంట్రల్ సేల్స్ ట్యాక్స్, కేంద్రం నుంచి రావలసిన నిధులను రాబట్టడంలో గాని, steamline of taxes.... కొత్త డివిజన్లను ఏర్పాటు చేసే విషయంలో చాలా మంచి సూచనలు చేశారు. తప్పకుండా ఈ సూచనలను గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళతాం . ఆదాయం పెరిగితే మీ లక్ష్యాలు నెరవేరుతాయి, బడ్జెటులో చెప్పిన ప్రతి దాన్ని నెరవేర్చాలంటే ఆదాయం కూడా పెంచుకోవలసిన ఆవశ్యకత ఉంటుందని చెప్పారు. అందరూ సమస్యలు చెప్పారు గానీ, మీరు సమస్యలతోబాటు ఆదాయాన్ని పెంచుకుని పూర్తి స్థాయిలో లక్ష్యాలను నెరవేర్చడానికి మంచి సూచనలు ఇచ్చారు. మీకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, వీటిని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ఎక్కడెక్కడ ల్యాప్సెస్ ఉన్నాయో వాటిని నివారించి అవసరమైన నిధులు రాబట్టడానికి ప్రభుత్వం కృషిచేస్తుందని మనవి చేస్తున్నాను. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు, ఆనకట్టల గురించి కూడా చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఛత్తీస్‌ఘడ్ వెళ్లి వచ్చిన తర్వాత, నన్ను మా ఇంజినీర్లను పిలిచి ఒక సమావేశం ఏర్పాటు చేసి ఆదేశాలు ఇచ్చారు. ఛత్తీస్‌ఘడ్ కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత, గోదావరి నది మీద ఎక్కువ ఆనకట్టలు కట్టడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు.

11.30 రా. వారు ఒక ఫామ్ హౌస్‌కి వెళ్లి అగ్రికల్చర్ ఫీల్డ్స్‌ని చూసారు. అక్కడరైతులతో ఇంటరాక్ట్ అయ్యారు. ఆనకట్ట నిర్మించిన తరువాత పెద్ద ఎత్తున నీళ్లు వచ్చాయని అక్కడి రైతులు చెప్పిన విషయాన్ని ముఖ్యమంత్రి గారు మనకు చెప్పారు. మన దగ్గర కూడా ఆ విధంగా అవకాశాలున్న ప్రాంతాలను ఐడెంటిఫై చేయమని మన డిపార్ట్‌మెంట్ అధికారులను గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. ఆ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఈ రాష్ట్రంలో ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ, చెరువుల పునరుద్ధరణతోబాటు, వాగులు, వంకలపై కొత్త చెక్ డ్యామ్‌లను నిర్మించడం, అవకాశం ఉన్నచోట ఆనకట్టలు కట్టడం, ఉన్నటువంటి చెక్‌డ్యామ్‌ల ఎత్తును పెంచి గ్రౌండ్‌వాటర్ సామర్థ్యాన్ని పెంచాలనేదే ప్రభుత్వ లక్ష్యం. కొన్ని నియోజకవర్గాలలో ఎంత ప్రయత్నం చేసినా నీళ్లు రావు. అటువంటి చోట్ల చెరువుల పునరుద్ధరణ చేసి, చెక్‌డ్యామ్‌లు, ఆనకట్టల ద్వారా లక్ష్యాన్ని చేరుకునే దిశగా ప్రభుత్వం పయనిస్తుందని తెలియజేస్తూ ఇంత ఆలస్యమైనా చాలా ఒపిగ్గా చర్చలో పాల్గొన్నందుకు సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

తమ పెన్షన్ ను క్రమబద్ధమైన పద్ధతిలో బ్యాంక్ ద్వారా పొందే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇక మూసీ నదిని ప్రక్షాళన చేయడం గురించి మాట్లాడారు. ఇది ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్న సమస్య. ఈ నదిని ప్రక్షాళన చేయడానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. ఈ నదిని ప్రక్షాళన చేయడానికి ఎన్నో కమిటీలు వేశారు

కల్పిస్తే ఆ రిజర్వేషన్‌లకు అనుగుణంగా బడ్జెట్ ఫలితాలను అందించాలనే లక్ష్యంతో ఈరోజు ఒక చక్కటి బడ్జెట్‌ను ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అనగారిన వారి బ్రతుకులను, దళిత వాడల్లో ఉన్న దారిద్ర్యాన్ని పారద్రోలడానికి లక్ష కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు కేసీఆర్ గారికి హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ దాంట్లో ప్రత్యేకంగా రాబోయే అయిదు సంవత్సరాల కాలంలో రూ.50 వేల కోట్లు దళితులకు, రూ.25 వేల కోట్లు బి.సిలకు, రూ.15 వేల కోట్లు గిరిజనులకు, రూ.10 వేల కోట్లు మైనారిటీలకు ఖర్చు పెట్టాలనే ఉద్దేశంతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. కేవలం ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ వర్గాలనే కాకుండా అగ్రవర్ణాల వారిని, పారిశ్రామికవేత్తలను దూరం చేసుకోకూడదని సింగిల్ విండో సిస్టమ్‌ను తీసుకొచ్చి తెలంగాణను ఒకసామాజికతెలంగాణగా గుర్తించే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

నాకున్న 30 సంవత్సరాల వైద్య వృత్తి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకొని ముఖ్యమంత్రి గారు నాకు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించినందుకు వారికినా హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేసుకుంటున్నాను. వైద్య, ఆరోగ్య శాఖ చాలా నిరాదరణకు గురవడమే కాకుండా, సమాజంలో ఉన్న ప్రజలందరికీ అభద్రతా భావాన్ని కలిగించే విషయం. It is a white collar crime in the medical profession. ఇది చాలా బాధతో చెబుతున్నాను. గత అయిదు నెలల కాలంలో దాదాపు 96 సమావేశాలలో డాక్టర్లకు అవేర్‌నెస్ తీసుకరావడం కోసం అక్కడ చెప్పినటువంటి మాటలు I want to elevate the position doctors. At the same time you must feel responsible regarding your duties and social responsibilities. ఏ ఒక్క ఆస్పతిల్రో డాక్టర్లు గానీ మందులు గానీ అందుబాటులో ఉండవు. మెడికల్‌కి సంబంధించి ఖర్చుతో కూడుకున్న అభివృద్ధి కార్యక్రమం, మానవతా దృక్పథంతో, సేవా దృక్పథంతో కూడుకున్న కార్యక్రమం, అంకిత భావంతో కూడుకున్న కార్యక్రమం ఏదైనా ఉన్నదంటే అది వైద్య ఆరోగ్య శాఖ అని చెప్పవచ్చును. నేను ఇందాకవైట్‌కాలర్ క్రైమ్ అని ఎందుకు అన్నానంటే ఉదాహరణకు ఉపాధ్యాయులు ఉదయం తొమ్మిది గంటలకు స్కూలుకు వెళ్లి సాయంత్రం అయిదు గంటల వరకు డ్యూటీ చేస్తున్నారు. అదే విధంగా ఎమ్మార్వోలు, ఎం .పి.డి.ఓలు, పోలీసు సిబ్బంది వంటి వారందరూ కరెక్ట్ డ్యూటీ చేస్తున్నారు. నేను చాలా బాధతో చెబుతున్న విషయమేమిటంటే హైదరాబాదు నగరం నడిబొడ్డున ఉన్న ఆస్పత్రులకు కూడా డాక్టర్లు సరైన సమయానికి డ్యూటీకి వెళ్లడం లేదు. అందుకోసమే వాళ్లలో చైతన్యం తీసుకరావాలనే ఉద్దేశంతో అనేక సందర్భాలలో వారిని మోటివేట్‌చేసే కార్యక్రమాలు చేపట్టి కొంతవరకు సక్సెస్ అయ్యాము. అయినా కూడా మొక్కవోని ధైర్యంతో వారిని చైతన్యపరచి సమాజానికి ఉన్నతమైన సేవలు అందించాలనే ఆశయంతో ముందుకు పోవడమే కాకుండా భారతదేశంలో ఎక్కడా లేని విధంగా పెద్దలు కేసీఆర్ గారు స్వయంగా నేను చెప్పిన మాటలను అర్థం చేసుకొని ఏయే ఆస్పత్రులకు ఏయే అవసరాలున్నాయో తెలుసుకొని వాటిని సమకూర్చడం కోసం అనేక రకాలైన కార్యక్రమాలను చేపట్టారు. ప్రభుత్వం వివిధ రకాల ఆస్పత్రులు ఏర్పాటు చేయాలని అనేక పిటిషన్‌లు వస్తున్నాయి. లేదంటే ఇప్పుడున్న ప్రైమరీ హెల్త్ సెంటర్‌లను అప్‌గ్రేడ్ చేయాలని పిటిషన్‌లు వస్తున్నాయి. ముందుగా ప్రభుత్వ ఆస్పత్రుల మీద నమ్మకం పెరిగి ప్రజలలో ఉన్న అభద్రతా భావాన్ని తొలగించాల్సిన అవసరమున్నది. ఏది ఏమైనా అవుట్ పేషంట్లు ఎక్కువగా వచ్చే దగ్గర మంచాలు ఎక్కువ కావాలని అడిగితే బాగుంటుంది. ఒక్కొక్క ప్రాథమిక హెల్త్ సెంటర్‌లో కనీసం ముప్పై మంది పేషెంట్లు కూడా రాకపోయినా యాభై పడకల ఆస్పత్రి కావాలని అడుగుతున్నాను. అయినప్పటికీ మనం బడ్జెట్‌లో వీటన్నింటికి కేటాయింపులు చేసుకోవడం జరిగింది. మనకు ఇప్పుడు స్టేట్ ఫైనాన్స్ గ్రాంట్స్ కింద 42 కొత్త పి.హెచ్.సిలు మంజూరు అవుతున్నాయి. ఎక్కడైతే సబ్ సెంటర్లలలో అవుట్ పేషెంట్లు ఎక్కువ ఉన్నారో లేదంటే ఏ పెద్ద గ్రామంలో ఇప్పటి వరకు పి.హెచ్.సి లేదో దానికి సంబంధించిన పూర్తి వివరాలతో వస్తే తప్పనిసరిగా కొత్త పి.హెచ్.సిని మంజూరు చేసే అవకాశముంటుంది. అదే విధంగా ఉన్న పి.హెచ్.సిని అప్‌గ్రేడ్ చేయడం కోసం రూ.10 కోట్లు కేటాయించాం. మామూలుగా పి.హెచ్.సి అంటే ఆరు పడకలు ఉంటాయి. దానిని ముప్పై పడకలు చేస్తే అప్‌గ్రేడ్ అంటారు. అప్‌గ్రేడ్ కావాలనుక్కున్న వారు సంబంధిత పూర్తి వివరాలతో వస్తే తప్పనిసరిగా అప్‌గ్రేడ్ చేసే అవకాశముంటుంది.

అదే విధంగా పి.హెచ్.సి నుండి సి.హెచ్.సిలుగా మార్చుకోవడం కోసం రూ.20 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. ఇప్పటివరకు మనకు సుమారు 67 సి.హెచ్.సిలు ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా కేటాయించిన నిధుల ద్వారా కొత్తగా పదిహేను, పదహారు సి.హెచ్.సిలు ఏర్పాటు చేసుకునే అవకాశమున్నది కాబట్టి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా ఒక్కొక్క

ఏరియా ఆస్పత్రి కోసం కోటి రుసాపాయలను బడ్జెట్‌లో కేటాయించుకున్నాం. మనకు ఇప్పటివరకు 42 ఏరియా ఆస్పత్రులు ఉన్నాయి. వాటిని అప్‌గ్రేడ్ చేసుకోవడంతోబాటు మౌలిక సదుపాయాలు అంటే ల్యాబ్ ఫెసిలిటీ, ఎక్స్‌రే, సోలార్ సిస్టం, పారా మెడికల్ సిబ్బందిని నియామకం వంటివన్నీ చేసుకోవడానికి అవకాశముంటుంది. ఆ రకంగా ముందుకు వెళ్లాలనే ఆలోచనతో డీసెంట్రలైజేషన్ ఆఫ్ ది మెడికల్ సిస్టం అంటే అన్ని జిల్లాలల ప్రజలు హైదరాబాదులో ఉండే కార్పోరేట్ ఆస్పత్రులకు వస్తున్నందున వాటికి ప్రెజర్ ఎక్కువ కాకూడదనే ఆలోచనతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను, ఏరియా ఆస్పత్రులను, జిల్లా కేంద్రాలలో ఉన్న ఆస్పత్రులలో చూపించుకున్న తరువాతనే హైదరాబాదులోని కార్పోరేట్ ఆస్పత్రులకు రావాలి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్కొక్క ప్రభుత్వ ఆస్పత్రికి రూ.550 కోట్లు ఇవ్వడం జరిగింది. గాంధీ ఆస్పత్రికి రూ.100 కోట్లు, ఉస్మానియా ఆస్పత్రికి రూ.100 కోట్లు, ENT ఆస్పత్రికి రూ.10 కోట్లు, నీలోఫర్ ఆస్పత్రికి రూ.30 కోట్లు, చెస్ట్ ఆస్పత్రికి రూ.10 కోట్లు, సరోజినీదేవి కంటి ఆస్పత్రికి రూ.10 కోట్లు, ఫీవర్ ఆస్పత్రికి రూ.5 కోట్లు, పేట్ల బురుజు మెటర్నిటీ ఆస్పత్రికి రూ.25 కోట్లు, సుల్తాన్‌బజార్ మెటర్నిటీ ఆస్పత్రికి రూ.25 కోట్లు, నిమ్స్ ఆస్పత్రికి రూ.200 కోట్లు, ఖమ్మం ఆస్పత్రికి రూ.10 కోట్లు, ఆదిలాబాద్ ఆస్పత్రికి రూ.10 కోట్లు, కాళోజీ యూనివర్సిటీకి రూ.5 కోట్లు కేటాయించడం జరిగింది. ఇవన్నీ నేనెందుకు చెబుతున్నానంటే ఆరోశ్రీ నిధులను మనం 25% నుంచి 30% మాత్రమే వాడుకుంటున్నాం కాబట్టి దాదాపు 50% నుంచి 60% వరకు ప్రభుత్వ ఆస్పత్రులే చేయాలనే లక్ష్యం ప్రభుత్వానికున్నది. ఇందులో డాక్టర్లకు ఇన్‌సెంటివ్స్ వస్తాయి. డాక్టర్లు విధులు సక్రమంగా నిర్వర్తిస్తారని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ అమలు పెంచాలనే ప్రయత్నం చేస్తున్నాము. ఆరోగ్యశ్రీ అమలు చేయాలంటే 50 పడకల కంటే ఎక్కువగా ఉండాలి. అదే విధంగా జాతీయస్థాయిలో ఉన్న RSGY ఆస్పతులలో పది పడకల ఆస్పత్రులకు కూడా వర్తించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఎంప్లాయీ హెల్త్ స్కీంను కూడా ప్రవేశపెట్టడం జరిగింది. డాక్టర్లను ఎలివేట్ చేయాలనే లక్ష్యంలో భాగంగా ఇన్‌సెంటివ్స్‌ను ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాం. మండల స్థాయిలో ఉన్న పి.హెచ్.సిలలో పనిచేస్తున్న డాక్టర్లకు ప్రోటోకాల్ లేదు. ఎమ్మార్వోలు, ఏ.ఇలు స్టేజి మీద కూర్చుంటే మెడికల్ ఆఫీసర్లు స్టేజి కింద కూర్చుంటున్నారు కాబట్టి ఒక స్పెషల్ జీ.ఓను తీసుకొచ్చి ఎమ్మార్వోలు, ఏ.ఇలతోబాటు మెడికల్ ఆఫీసర్లు కూడా స్టేజి మీద కూర్చునే అవకాశాన్ని కల్పించాలి.

పాషాఖాద్రీ గారు యునానీ ఆసుపత్రి గురించి అడిగారు. ఆయుశ్ గురించి రూ.12 కోట్లు మంజూరు చేయడం జంగింది. ఆయుశ్ చికిత్స గురించి ఇంకొక యునానీ, ఆయుర్వేదిక్, సిద్ధ, నేచురోపతి వంటి వాటికి పూర్తి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది.

అదే విధంగా సున్నం రాజయ్య గారు వైరల్ ఫీవర్స్ గురించి, డెంగ్యూ జ్వరాల గురించి ఎప్పుడూ మాట్లాడుతుంటారు. ఏ ప్రభుత్వ ఆస్పత్రిలోనైనా పది రోజుల నుంచి పదిహేను రోజుల వరకు మందులు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆరకంగా ఇప్పటికే మందులు ఇస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో మందులకు కొరత లేదు. ప్రతి పి.హెచ్.సిలో కుక్క కాటుకు, పాము కాటుకు కూడా మందులు ఉన్నాయి, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ఒకవేళ ఏ ప్రభుత్వ ఆస్పత్రిలోనైనా సరే పేషెంటు వెళ్లినప్పుడు డాక్టరు లేకపోతే వెంటనే డి.ఎం.హెచ్.ఓకు గానీ కలెక్టర్‌కు గానీ ఫోన్ ద్వారా తెలియజేస్తే అటువంటి వారి మీద వెంటనే చర్యలు తీసుకుంటారు. సుమారు పదహారు వేల మంది డాక్టర్లు ఉద్యోగంలో చేరడానికిసిద్ధంగా ఉన్నారు కాబట్టి డ్యూటీ సరిగా చేయని వారి మీద చర్యలు తీసుకుంటే కొత్త వారికైనా అవకాశము దొరుకుతుంది.

అదే విధంగా మెడికల్ ఎడ్యుకేషన్‌కు ఈసారి రూ.152 కోట్లు కేటాయించి, ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వ సీట్లు 200, ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో 350 సీట్లు సాధించుకోవడం జరిగింది. అదే విధంగా నేషనల్ హెల్త్ మిషన్ కింద తల్లి మరణాలు, శిశు మరణాలు, ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు పెరగడం కోసం రూ.680 కోట్లు ఈసారి మంజూరు చేశాం. గత ప్రభుత్వం అలసత్వం వల్ల దాదాపు రూ. 500 కోట్లు నేషనల్ రూరల్ మిషన్ కింద నష్టపోయాం. దాదాపు 2000 మందిని సెకండ్ ఏఎన్ఎమ్‌లుగా రిక్రూట్ చేసుకోవలసి ఉండగా రిక్రూట్‌చేసుకోలేకపోయాము. అంతే కాకుండా జాతీయ పథకాలను వాడుకోకపోవడం వల్ల కూడా దాదాపు రూ.500 కోట్లు నష్టపోయాం కాబట్టి ఈసారి ఆ విధంగా జరగకుండా ఇప్పోటికే రూ.680 కోట్లు మంజూరు చేసుకొని ఆ దిశగా సమరవంతంగా ముందుకు తీసుకెడుతుందని తెలియజేస్తున్నాను. అదే విధంగా నిమ్స్ రంగాపూర్ గురించి సభ్యులు రాంచంద్రారెడ్డిగారు అడిగారు. 2009 నుంచి 2014 వరకు ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. నేను సంబంధిత శాఖ చార్జ్ తీసుకున్న తరువాత నేను స్వయంగా రెండుసార్లు అక్కడికి వెళ్లి స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధుల సహకారంతో రెవ్యూ ఏర్పాటు చేసి రూ.5 కోట్లు మంజూరు చేయించి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. రూ.200 కోట్లతో అలకేషన్

మొదటి పెట్టి రూ.93 కోట్లకు టెండర్లు పిలవడం జరిగింది. దాంట్లో రూ.73 కోట్లు ఖర్చు అచయింది. మిగతావి కూడా త్వరలోనే ఔట్ పేషెంటు బ్లాకును గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. నిన్న మొన్నటివరకు జూనియర్ డాక్టర్లు స్ట్రైక్‌లో ఉన్నారు కాబట్టి కొంత ఇబ్బంది జంగింది. డి.ఎం.ఐ నుంచి కొంత మంది డాక్టర్లను అక్కడికి డెప్యూటేషన్‌పై పంపిస్తున్నారు. మిగతా పారామెడికల్ సిబ్బందేమో నిమ్స్ నుంచి వస్తున్నారు. అంబులెన్స్‌లు కూడా నిమ్స్ నుంచి వస్తాయి. నాలుగవ తరగతి ఉద్యోగులనేమో లోకల్ కలెక్టర్ ద్వారా తీసుకునే అవకాశమున్నది. మన ముఖ్యమంత్రి గారి ఆశీస్సులతో అతి త్వరలోనే ఓ.పి క్లినిక్ కూడా మొదలుపెడతాం. డెంగ్యూ ఫీవర్ విషయంలో ముఖ్యమంత్రి గారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఎవరికైనా విషజ్వరాలు వస్తే హెలికాప్టర్‌లోనైనా వారిని తీసుకొచ్చి మంచి ఆసుపత్రిలో వైద్యం చేయిస్తానని చెపారు క్నా పేషెంటు దగ్గరే వైద్యం అందే విధంగా హెలికాప్టర్‌ను ఇచ్చి మెడికల్ సిబ్బందితోబాటు నేను కూడా అక్కడికి వెళ్లి వైద్యానికి కావలసిన మిషన్‌లను కూడా ఆదిలాబాద్ జిల్లాకు తీసుకెళ్లి వాటిని ఇన్‌స్టాల్ చేసి ప్రజల వద్దకే ఆరోగ్యం అనే విధంగా సదుపాయాలు కల్పించాం. వీటన్నింటి కోసం ముఖ్యమంత్రి గారు వెంట్నే ఏడున్నర కోట్ల రూపాయలను మంజూరు చేసి ఇరవై అయిదు మిషన్‌లను కొనుగోలు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ రకంగా మా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో కార్పోరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రజలను ఆరోగ్య తెలంగాణలో భాగంగా బంగారు తెలంగాణ చేయాల్నే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు పోతున్నది. సభ్యులను కోరుతున్నదేమిటంటే మీ ప్రాంతాలలో ఉన్న ఆస్పత్రులను మోనిటరింగ్ చేయాల్సిన బాధ్యత మీ మీదనే ఉంటుంది. ప్రభుత్వాన్ని విమర్శించడం కాకుండా మీ ప్రాంతాలలో ఉన్న ఆస్పత్రులకు ఏమేం వసతులు కల్పించాలి, ఏయే సమస్యలున్నాయనేది నా దృష్టికి తీసుకొస్తే తప్పనిసరిగా వాటిని పరిష్కరించడం కోసం కృషిచేస్తామని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

12.00 రా. శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల): దానికి తోడు ఈ కోతులు. వాటిని ఏమన్నా చేద్దామంటె మరి ఆంజనేయస్వామి అంటారు. మరి ఆంజనేయస్వామిని ఏం చేసుడో, అడవి పందిని ఏం చేసుడో ఈ రెండిటి గురించి మీరు ఏదన్నా స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం చేపట్టండి. నాకు తోచినంతవరకు ఈ ఆంజనేయస్వామికి, అడవిపందులకు ఫామిలి ప్లానింగ్ ఆపరేషన్ చేస్తేనే తప్ప, ఇంకో మార్గం లేదు.

(అంతరాయం)

అందుకే అంటున్నా. అనుభవిస్తున్నాం కాబట్టి చెబుతున్నా. ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి తరలించి, ఏదో జంగల్‌లో వేసివస్తున్నారు. అవి మళ్లీ తిరిగి వస్తున్నాయి. చంపుదామంటే ధైర్యం రావటంలేదు. కాబట్టి పునరుత్పాదనని ఆపి, కోతుల నివారణ చెయ్యాలి. ఈ అడవి పందుల విషయంలో, వీటిని ఫారెస్టు ఏక్టు నుంచి తప్పించి, ఏదో ఒక మార్గం చేపడితే బాగుంటుంది. ఈ రెండు నివారణ చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను. ఇకపోతే హార్టికల్చర్ ఇన్‌పుట్‌సబ్సిడి గురించి శాసనసభ ఆరంభ సందర్భంగా పదిహేనురోజుల్లో నిధులు విడుదల చేయడం జరుగుతుందని చెప్పారు. దయచేసి ఈ విషయాన్ని ఫాలోఅప్ చేసి, ఇన్‌పుట్‌సబ్సిడి రిలీజ్ చేస్తే బాగుంటుంది. అలాగే "మ్యాక్స్" కోపరేటివ్ సొసైటీ క్రింద వచ్చే డైరీ ఫారమ్స్. వాస్తవంగా విజయాడైరి. కానీ, చట్టంలో ఏది అడ్వాంటేజో ఏది డిస్ అడ్వాంటేజో తెలియదు గాని, కరీంనగర్ జిల్లా ఇందులో ఇరికిపోయి ఉంది. ప్రభుత్వం ఇచ్చే నాలుగు రూపాయల ఇన్సెంటివ్‌ని కరీంనగర్ జిల్లా పాడి రైతాంగం పొందలేకపోతున్నారు. దానిని ఒకసారి పరిశీలించి, ఏ విధంగా వారికి లబ్దిచేయగలుగుతారో ఆలోచిస్తే బాగుంటుంది. అలాగే విద్యా శాఖకి సంబందించి విద్యా వాలెంటీర్స్. ప్రాధమిక స్థాయిలోగాని, హైస్కూల్స్‌లోగాని, ఉపాధ్యాయులు లేనందున, మనం గతంలో విద్యా వాలెంటీర్సుని అప్పాయింట్ చేసుకున్నాం జిల్లా విద్యాశాఖాధికారులు మీకు నివేదికలు కూడా సమర్పించారు. దాదాపు సగం కాలం గడిచిపోయింది. కాలం వెనక్కువచ్చేది కాదు. కాబట్టి ఏ విధంగానైనా విద్యావాలంటీర్సు నియామకానికి అనుమతి ఇచ్చినట్లయితే, కొంత బోధన సౌకర్యాన్ని మెరుగుపరచుకునే అవకాశం ఉంటుంది. దానికి తోడు కరీంనగర్ జిల్లాలో ఒక చిన్న ఉదాహరణ చెబుతున్నాను. కిచెన్ షెడ్సు నిర్మాణానికి గత సంవత్సరం ఎనిమిది కోట్ల రూపాయల నిధులు విడుదల అయినవి. వాటికి కిచెన్ షెడ్డు ప్లానే ప్రభుత్వపరంగా అందటంలేదు కాబట్టి ఆ నిధులు వెచ్చించడం లేదు. ఇవి జిల్లా పరిషత్తు మీటింగులో చర్చించడం జరిగింది. అక్కడ ఏమంటున్నారంటే, ఈ ప్లాన్ ఏదయితే ఉందో, అది ప్రభుత్వం నుంచి రావాలి, అప్పుడే మేము చెపట్టగలుగుతాం, అందుచేత ఆ ఎనిమిది కోట్ల రూపాయలు సంవత్సరం నుంచి అలాగే ఖర్చు కాకుండా ఉండిపోయాయి. దానికి తోడు ఈ పాఠశాల భవన నిర్మాణానికి సంబంధించి కూడా నిధులు విడుదల చేయడం జరిగింది. అవి కూడా ఎగ్జిక్యూషన్‌లో పంచాయతీరాజ్ శాఖకి , విద్యాశాఖల మధ్య సమన్వయం కుదరక, ఆ ఎనిమిది కోట్ల రూపాయలు కూడా ఖర్చు చేయలేని పరిస్థితి ఉందని జిల్లా పరిషత్తు సమావేశంలో చర్చించడం

జరిగింది. కాని సరైన పరిష్కారం కనుగొనలేకపోయాము. దానికి తోడు 108 ని ఏ విధంగా పటిష్టం చేయడం జరుగుతుందో చెప్పారు. ఇది ప్రస్తుతం GVK వారి నిర్వహణలో కొనసాగుతోంది. గత ప్రభుత్వం హయాంలో వారితో ఒప్పందం చేసుకుని ఉండొచ్చు. మనం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నాం, ఇంకా ఆంధ్రావాళ్ల అవసరం ఉంటుందని నేను అనుకోవడం లేదు. పోనీ అదికూడా సరిగా నిర్వహిస్తే పరవాలేదు. మంచిమంచి మెహికిల్స్ అక్కడకు పంపుతూ, బ్రేక్‌డౌన్ అయిన మెహికిల్స్ మనకు పంపుతున్నారు. డీజిల్ సప్లై చేయలేక ఇరవై రోజులపాటు మొత్తం అంబులెన్సులు నిలిచిపోయాయి. టైర్లు లేక, వేతనాలు లేక, GVK కి లబ్ధి చేయడం దేనికి. మీరు ప్రభుత్వ పరంగా నిర్వహించండి, లేదా సరైన రీతిలో నిర్వహించేలా చూడండి. ఇది సరైన విధానం కాదని నేను భావిస్తున్నాను. గత ఆరు మాసాలుగా పారిశుధ్యానికి సంబంధించి, ఔట్‌సోర్స్ ఎంప్లాయిస్‌కి వేతనాలు లేవు. నర్సింగ్ స్టాఫ్ ఏదయితే ఉందో, మాకు ఏరియా డెవలప్‌మంటు హాస్పిటల్లో వేరే నిధులు కూడా లేవు. గత నాలుగు మాసాలుగా వాళ్లు పేమెంటు గురించి బతిమిలాడుకుంటున్నారు. దయచేసి అవి ఎందుకు నిలిపివేయబడ్డాయి, విడుదల చేయకపోవడానికి కారణాలు ఏమిటనేది పరిశీలించండి. చివరగా రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు మనకు తెలియనివి కావు. వాస్తవంగా 450 మండలాల్లో, 350 మండలాలు కరువు మండలాలుగా ఉన్నాయి. మీరు త్వరితగతిన ఈ కరువు మండలాల ప్రకటనపై ఒక నిర్ణయం తీసుకుంటే ఆ గ్రామాలలో సహాయ కార్యక్రమాలు చేపట్టబడతాయి. మనకు లోన్ పెయివర్ స్కీంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం ఇరవై ఐదు శాతం చెల్లిస్తుంది. ఇంకా డెబ్భై ఐదు శాతం దశలవారీగా చెల్లించవలసి ఉన్నది. ఈ కరువు మండలాలు డిక్లేర్ చేయబడినట్లయితే, మన లోన్ రీషెడ్యూల్ చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. ఒకసారి లోన్ రీషెడ్యూలు చేసుకోగలిగినట్లయితే రాబోయే సంవత్సరం లోపల, పూర్తిగా కొత్త బుణం చేపట్టబోయే కార్యక్రమం మొదలుపెట్టవచ్చు. గౌరవ రెవిన్యూ శాఖ మంత్రిగారు ఈ విషయం గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి, తగు చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. తారకరామారావు : అధ్యక్షా, గౌరవ పెద్దలు శ్రీ జీవన్ రెడ్డిగారు చాలా సూటిగా కొన్ని ప్రశ్నలు అడిగారు. క్లుప్తంగా సమాధానాలు చెప్పే ప్రయత్నం చెస్తాను. ఏకగ్రీవ పంచాయతీలు 500 పై చిలుకు ఉన్నాయి. ఈ బడ్జెటులో కూడా మనం మోడల్ గ్రామ పంచాయతీలు అనే పేరు మీద ఒక 23 కోట్ల రూపాయలు కేటాయించుకోవడం జరిగింది. ఈ మొతాన్ని కూడా వాటికి సర్దుబాటు చేయడంతో పాటు, ఇంకా కొంత మొత్తాన్ని అంటే మరో 12 కోట్ల రూపాయలు అవసరం పడేలా ఉంది. దానితోపాటు మీరు "అభయ హస్తాన్ని" గురించి అడిగారు. దీనికి, ఇప్పుడు మనం చేస్తున్న ఆసరా కార్యక్రమానికి ఏ రకమైన క్లాష్ లేదండి. అభయహస్తం లో వచ్చే పెన్షన్ ఒకవైపు వస్తూ, ఇంకోవైపు ఇంట్లో 65 ఏళ్లు పైబడిన వారెవరైనా ఉంటే వారికి కూడా ఇస్తాం . "ఆసరా"కి "అభయ హస్తాని"కి ఏ విధమైన క్లాష్ లేదు. పార్ట్‌టైం స్వీపర్సు గురించి మీరు లేవనెత్తిన ప్రశ్న. ఇక్కడ 1993 లో ఒక జి.ఓ వచ్చింది. అది 112, 212 దాని ప్రకారం మీరు అడిగినారు. కరీంనగర్ జిల్లాకు సంబంధించి, మొన్ననే ఉత్తర్వులకు సంబంధించి ఒక కాపీని తెప్పించుకోవడం జరిగింది. నాకు తెలిసి వారు వందకి తక్కువగానే ఉన్నారు. డెఫినెట్‌గా త్వరలోనే మీకు ఆ జీ.ఓ.ని కూడా అందచేస్తాం. పెన్షన్ల పంపిణిని త్వరలో మార్చబోతున్నాం, ఈ విధానంలో పెన్షను డబ్బు డైరెక్టుగా బ్యాంకు లేదా పోస్టాఫీసుల్లో జమ చేయడం జరుగుతుంది. దీనివలన గతంలో జరిగిన అవినీతికి తావుండదు. వ్యక్తిగత మరుగు దొడ్లకి సంబంధించి నిజానికి మన రాష్ట్రప్రభుత్వం చేసిన డిమాండ్ మేరకే కేంద్రప్రభుత్వం వారు ఒక సమావేశం పెడితే, రాష్ట్రప్రభుత్వం తరపున నేనే హాజరుకావడం జరిగింది. ఈ విషయంలో వారు గైడ్‌లైన్సు ఇచ్చారు కాని, ఇంకా జీ.ఓ రాలేదు. ఆ జీ.ఓ వచ్చిన తరువాత, మనం కూడా ఒక జి.ఓ. ఇచ్చి, 2018 కల్లా మొత్తం రాష్ట్రంలో మరుగుదొడ్డిలేని ఇల్లు లేదు అనే ఒక లక్ష్యాన్ని కూడా పెట్టుకున్నాం .

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, సీనియర్ సభ్యులు శ్రీ జీవన్ రెడ్డిగారు అడవి పందులు, కోతుల నివారణ గురించి అడిగారు. అయితే కోతులను చంపడం పాపం, ఆంజనేయస్వామి అనే సెంటిమెంట్ ఒకటి ఉంది. అయితే కొన్ని గ్రామాలలో ప్రాక్టికల్‌గా చేసినదేమంటే కోతులున్న చోట , అక్కడ ఒక కొండెంగని తీసుకొచ్చి వదిలిపెడితే, కోతులు పారిపోతాయి. తరువాత హార్టికల్చర్‌లో ఇన్‌పుట్ సబ్సిడి గురించి అడిగారు. ఫైల్ సర్కులేషన్‌లో ఉంది. వచ్చేస్తుంది. మూడవది డైరీ గురించి. విజయ డైరీ కి పోసిన పాడి ఉత్పత్తిదారులకు మాత్రమే ఆ నాలుగు రూపాయల ఇన్సెటివ్ చెల్లించడం జరుగుతుంది. అది జీ.ఓ. లోనే క్లియర్‌గా మెన్షన్ చేయడం జరిగింది. విజయ డైరీకి పాల ఉత్పత్తి, పాల సరఫరా తగ్గుతున్నటువంటి పరిస్థితులలో రైతులను ఎంకరేజ్ చేయడానికి,

ఉత్పత్తి తగ్గిపోతే విజయ డైరీలో సమస్య వస్తుంది. అక్కడ కార్మికులు ఉద్యోగస్తులు రోడ్డున పడే పరిస్థితి వస్తుంది. అందుకని ఆ సంస్థను కాపాడుకోవడం కోసం, సుమారుగా రెండు వేల మంది కార్మికులు, ఉద్యోగులు పనిచేస్తున్నారు. వారిని కాపాడుకోవడం కోసం గౌరవ ముఖ్యమంత్రిగారు అడిగిన వెంటనే నాలుగురూపాయల ఇన్సెంటివ్ ఇచ్చారు. విజయ డైరీకి పాలు పోసే వ్యక్తులు, రైతులు ఎంతమందయినా సరే, ఎన్ని లీటర్లయినా సరే, రాష్ట్రప్రభుత్వం నాలుగు రూపాయల ఇన్సెంటివ్ ఇస్తుంది.

శ్రీ జోగు రామన్న : అధ్యక్షా, గౌరవ జీవన్ రెడ్డిగారు అడిగినట్లు కోతుల గురించి మా శాఖ నుంచి ఒక బృందం ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్, చండిఘడ్ వెళ్లి వాటిని కంట్రోల్ చేసే విధానాల గురించి పరిశీలిస్తున్నారు. అడవి పందుల గురించి కూడా 400 నుంచి 500 వరకు ఒకచోట గ్రూప్‌గా చేరి, పంటలను నాశనం చేస్తున్నాయి. వాటి గురించి ఒక టీంను తీసుకువచ్చి, చర్యలు తీసుకుంటాం .

శ్రీ రామచంద్రారెడ్డి : అధ్యక్షా. గౌరవసభ్యులు శ్రీ జీవన్‌రెడ్డిగారు శానిటేషన్ చేస్తున్న వారికి జీతాలు రావడం లేదని అడిగారు. జూన్ రెండో తారీఖుకి ముందు, అంటే ఏప్రిల్, మే రెండు నెలలకి మాత్రమే వేతనాలు రాలేదు. దాని తరువాత ఎక్కడైతే శానిటేషన్‌కి సంబంధించి, ఎక్కడైతే కోర్టులో కేసుందో అక్కడ తప్ప, మిగతా అన్ని చోట్ల వారికి వేతనాలు అందాయి. దీనికి పర్మనెంటు సొల్యూషన్ ఉండాలనే ఉద్ధేశ్యంలో, కోర్టులో కేసులున్నా, టెండర్లు పిలిచి రెండు, మూడు నెలలకివేతనము ఇచ్చే కార్యక్రమం చేపడుతాం. 108కి సంబంధించి, GVK విషయంలో వెహికిల్స్ విషయమై వారిని తీవ్రంగా మందలించడం జరిగింది. ఆ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. అవసరమైతే ప్రభుత్వమే సమర్థవంతంగా నడిపించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ జీవన్‌రెడ్డిగారు అడిగినట్లు కిచెన్ షెడ్లకి సంబంధించి త్వరలోనే అందరూ పని ప్రారంభించేటట్లు చేస్తాం . అలాగే విద్యా వాలంటీర్ల కి సంబంధించి సబ్జెక్టులలో పిల్లలు వెనుకబడకూడదనీ, ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగింది అధ్యక్షా.

12.15 రా. **శ్రీ సిహెచ్. రామ చంద్రారెడ్డి :** అధ్యక్షా, 64వేల కిలోమీటర్ల రోడ్లలో ఈ 5సంవత్సరాల్లో అంటే రాబోయే 4.5 సంవత్సరాల్లో, 2014-15 ఆర్థిక సంవత్సరానికి ప్రధాన మంత్రి సడక్ యోజన కింద రూ.938 కోట్లువస్తాయి. ఫ్యూచర్ ప్లాన్‌లో మన రాష్ట్ర తరపున మొత్తం కలిపి 64వేల కిలోమీటర్లు పూర్తి చేస్తామా? అని పంచాయతీరాజ్ మినిస్టర్ గారిని అడుగుతున్నాను. మనకున్నటువంటి 62 మున్సిపాల్ కార్పోరేషన్‌లలో పార్కులను ఏమైనా డెవలప్ చేస్తున్నామా? అదే విధంగా ఉన్నటువంటి 5కార్పోరేషన్‌లలో కూడా బ్యూటిఫికేషన్ కింద ఏమైనా పెద్ద పార్కులను డెవలప్ చేస్తున్నామా? అనే విషయాన్ని మున్సిపల్ మినిస్టర్ శ్రీనివాస్ రెడ్డి గారిని అడుగుతున్నాను. గర్ల్స్‌కి, బాయ్స్‌కి సపరేట్‌గా టాయిలెట్స్‌ను ఏర్పాటు చేస్తున్నారా? వాటి కోసం ప్లాన్స్ ఏమిటి, మెయింటనెన్స్, సెక్యురిటికి ఏ విధంగా ప్లాన్స్ చేస్తున్నారని విద్యాశాఖా మంత్రిగారిని అడుగుతున్నాను. ప్రతి హైస్కూల్‌కి సంవత్సరానికి రూ.7500 మెయింటనెన్స్ కింద ఇవ్వడం జరుగుతుంది. హోం మంత్రి గారు ప్రతి పోలిస్‌స్టేషన్‌కు మెయింటనెన్స్‌కు రూ.50వేలు ఇస్తామని చెప్పడం చాలా సంతోషం. 500-600మంది విద్యార్థులకు ఇచ్చే ఈ మెయింటనెన్స్‌ను ఏమైనా పెంచుతారా? 470 MEO పోస్టులుంటే 435 ఖాళీలు ఉండటం జరిగింది. ఈ విషయలపై విద్యాశాఖా మంత్రిగారేమైనా తెలియజేస్తున్నారా? అని అడుగుతున్నాను.

